

ఉప వేదాంగాలు
దర్శన, భాష్య, బ్రహ్మ సూత్రాలు
బ్రహ్మ సూత్రములు-2 భాగము


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరవిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలుపైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలుపైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2040100028450

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

బ్రహ్మసూత్రములు

నరహరి రంగయ్యశెట్టిచే రచింపబడిన

అర్థతాత్పర్యములు

(ద్వితీయభాగము)

Edited by

P.T.G. Rangaramanujacharyulu

హరిప్రియా ప్రకాశనము

తిరుపతి

2000

శ్రీమతే రామానుజాయ నమః

బ్రహ్మసూత్రములు

తృతీయాధ్యాయము - ప్రథమపాదము

69. తదంతరప్రతిపత్త్యధికరణము (3-1-1)

288. తదంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యామ్ (3-1-1)

అర్థము - తదంతర - దేహాంతరముయొక్క, ప్రతిపత్తౌ - ప్రాప్తికాలమందు, సంపరిష్వక్తః - ఇంద్రియములతో గూడినవాడై, రంహతి - పోవుచున్నాడు ప్రశ్ననిరూపణాభ్యాం - ప్రశ్నప్రతి వచనములచేత తెలియబడును. జీవుడు దేహాంతరమును పొందేకాలమందు దేహమునకు కారణమైన భూతసూక్ష్మములతో కూడినవాడైపోవునా లేదా యని సంశయము. దేహాంతరమునకు అచ్చటచ్చట భూతసూక్ష్మములు సులభత్వములగుటవలన.

సిద్ధాంతము - పంచాగ్నివిద్యయందు "వేత్థ యథా పంచమ్యామాహుతావాపః పురుషవచసో భవంతి" అని ప్రశ్నప్రతివచనమందు చెప్పబడుచున్నది. దేహారంభకమైన ఉదకము త్రివృత్కరణముచేత భూతాంతరసంసృష్టములై స్వర్లోకపర్జన్యభూమిపురుషరూపాగ్నులయందు జీవునితో ప్రవేశించినవై పంచమియైన ఆహుతియందు యోషిదగ్నిప్రవేశకాలమందు పురుష శబ్దముచే చెప్పుటకు అర్హములౌచున్నవని ప్రసిద్ధము. పురుషాకారత్వమును పొందుచున్నదని తాత్పర్యముగనుక భూతసూక్ష్మములచే కూడినవాడగుచున్నాడు.

సూత్రార్థము - [తదనంతరప్రతిపత్తౌ] సంజ్ఞామూర్తిక్లుప్తి' అనుచోట మూర్తిశబ్దముచే దేహము ప్రసక్తము, తచ్ఛబ్దముచేత దేహము పరామర్శ చేయబడు చున్నది. దేహాంతరప్రాప్తికాలమందు, [రంహతి పరిష్వక్తః] జీవుడు భూతసూక్ష్మములతోగూడినవాడగును. ఎట్లన్న [ప్రశ్ననిరూపణా భ్యామ్]

పంచాగ్నివిద్యాంతర్గతప్రశ్నప్రతివచనములచే తెలియబడుచున్నాడని యర్థము. ఏ ప్రకారము విశేషరహితమైన అప్ఛబ్దముచే సమస్తము చెప్ప డమని ఆశంకచేసి చెప్పుచున్నాడు

289. త్ర్యాత్మకత్వాత్తు భూయస్త్వాత్ (3-1-2)

అర్థము - త్ర్యాత్మకత్వాత్తు - త్రివృత్కరణరూపమందైతే, భూయస్త్వాత్ - అధికోపదేశమువలన. తుశబ్దము శంకానివృత్త్యర్థము. ఉదకములకు త్రివృత్కరణముచేత మూడింటితో గూడియుండుటవలన ఆప: యని భూతాంతరసంసృష్టమైన ఉదకముచెప్పబడు చున్నది. ఉదకభాగము భూయస్త్వాత్ అతిశయించి యుండుటవల్ల అపచ్ఛబ్దముచే పేర్కొన బడును

290. ప్రాణగతేశ్చ (3-1-3)

అర్థము - ప్రాణగతేశ్చ - ప్రాణగతివలన. ఇచ్చుటగూడ భూతసూక్ష్మ ములతో గూడినవాడయ్యేను. "తముత్క్రామంతం ప్రాణోఽనూ త్క్రామతి ప్రాణమనుత్క్రామంతం సర్వే ప్రాణా అనుత్క్రామంత" అని ప్రాణము లకు, ఇంద్రియములకు జీవునితో సహగమనమువినబడుటచే ఇంద్రియము లకు దేహాశ్రయత్వముండుటచే ఆ దేహమున్ను భూతసూక్ష్మరూపముచే పోవుచున్నదని తెలియ బడుచున్నది. స్మృతియు "మనష్షష్ఠానీంద్రి యాణి ప్రకృతిస్థాని కర్షతి" ఇత్యాదులచే విశదమగును.

291. అగ్న్యాదిగతిశ్రుతేరితి చేన్న, భాక్తత్వాత్ (3-1-4)

అర్థము - అగ్న్యాది - అగ్న్యాదులకు, గతి - గమనముయొక్క, శ్రుతే: - శ్రుతివలన, ఇతిచేన్న - ఇటులగూడదు, భాక్తత్వాత్ - దాని యందభిమానముగల దేవతావాచిత్వమువలన. "యత్రాస్య పురుషస్య

మృతస్యాగ్నిం వాగప్యేతి వాతం ప్రాణశ్చక్షురాదిత్యమ్" అని మరణవేళ యందు వాగాదులకు అగ్న్యాదులయందులయమువినబడుటవలన జీవు నితో సహగమనముచెప్పెడిశ్రుతి మరియొక ప్రకారము బోధించుచున్న దని చెప్పగూడదు. [భాక్తత్వాత్] అచ్చట వాగాదిశబ్దమునకు వాగాద్యభిమా నిదేవతావిషయమువలన అచ్చట వాగాదులకు "ఓషధీర్లోమాని వనస్పతీ న్కేశా: అని వానితోగుడ సహపాఠముండుటవలన.

292. ప్రథమేఽశ్రవణాదితి చేన్న తా ఏవహ్యుపపత్తే: (3-1-5)

అర్థము - ప్రథమే - మొదట, అశ్రవణాత్ - వినబడకపోవుటవలన, ఇతి చేన్న - అనకూడదు, ఉపపత్తే: - ప్రశ్నోత్తరములకు ఉపపత్తివలన, తా ఏవ - అవే శ్రద్ధాశబ్దముచేత చెప్పబడును. ప్రథమే - ద్యులోకా గ్నిహోమమందు ఉదకమునకు శ్రవణములేకపోవుటవలన ఆ ఉదకములు భూతాంతరసంసృష్టములైపోవుచున్నవని చెప్పడమునకు శక్యముకాదు. అచ్చట "తస్మిన్నగ్నౌ దేవాశ్శ్రద్ధాం జుహ్వతి" అని శ్రద్ధయే హోమముచే యుటక్షముగా వినబడుచున్నదని చెప్పగూడదు. ఆ ఉదకము శ్రద్ధాశబ్దము చేత చెప్పబడుచున్నది. ఉత్తరమునకు ప్రశ్నానుగుణముసంభవించుటచే "వేత్థ యథా పంచమ్యామాహుతావాప: పురుష వచసో భవంతి" అని ఉద కములతోగూడిన పురుషవిషయమునుగూర్చి అడిగేప్రశ్నకు ఆ విషయక మైన ప్రత్యుత్తరము చెప్పతగినది. కావున శ్రద్ధాశబ్దముచే ఆఉదకముతో గూడిన పురుషుని చెప్పుచున్నది "శ్రద్ధా వా ఆప." అని శ్రుతి గలదు

293. అశ్రుతత్వాదితి చేన్నేష్టాదికారిణాం ప్రతీతే: (3-1-6)

అర్థము - అశ్రుతత్వాత్ - వినబడకపోవుటవలన, ఇతి చేన్న - ఇట లవగూడదు, ఇష్టాది కారిణాం - జీవులకు, ప్రతీతే: - ప్రసిద్ధివలన "ఆప: పురుషవచసో భవంతి", "శ్రద్ధాం జుహ్వతి" అని అంతరిక్షాదులందు ఉదక

ములే పోవుచున్నవని వినబడుచున్నది. వానితో పరిష్వక్తుడై జీవుడును పోవడమనేది లేదు ఆ కారణమువలన ప్రశ్నోత్తరములయందు జీవునికి ఉనికిలేకపోవుటవలన ఉదకములతో పరిష్వక్తుడై జీవుడుపోవుచున్నాడని చెప్పుట యుక్తముగాదని చెప్పినట్లైతే అట్లా చెప్పరాదు. [ఇష్టాదికారిణాం ప్రతీతే:] ముందర "అథ య ఇమే గ్రామ ఇష్టా పూర్తే దత్తమిత్యుపాసతే తే ధూమమభిసంభవంతి" ఇత్యాదులందు జీవులకు స్వర్గలోకాది గమనము పునరావృత్తిప్రకారవచనమందు ద్యులోకాగ్నిసంబంధమై చంద్రుని పొందిన అప్ఛబ్దవాచ్యానికి ప్రతీతియుండుటవలన ఇచ్చట అప్ఛబ్దము చేత వానితోగూడిన జీవుడేచెప్పబడుచున్నాడు. "ఆకాశాచ్చంద్రమస ఏష సోమో రాజా దేవానామన్నం తం దేవా భక్షయంతి" అని ధూమాది మార్గ ముచేత పోయినవానికి దేవతలచే భక్షణము వినబడుటవలన జీవునికి భక్ష ణానర్హముచే జీవుడచ్చట చెప్పబడినవాడు కాదనే శంకకుత్తరము చెప్పు చున్నారు.

294. భాక్తం వా నాత్మవిత్త్వాత్తథా హి దర్శయతి (3-1-7)

అర్థము - అనాత్మవిత్త్వాత్ - బ్రహ్మవేత్తృత్త్వము లేకపోవుటవలన, భాక్తం వా - భక్ష్యత్వ వచనమువలన దేవభృత్త్యభావముగా, తథా - ఆ ప్రకారము, దర్శయతి - శ్రుతి చెప్పును. వాశబ్దము శంకా నివృత్త్యర్థము. "తం దేవా భక్షయంతి" అని భక్ష్యత్వవచనము పొందడమని అర్థము కేవల ఇష్టాదికారులైన జీవులకు బ్రహ్మ వేత్తృత్వము లేకపోవు టచేత దేవతలకు ఉపకారము అగుననెడు అభిప్రాయము గల్గును. ఆత్మవే త్తలు కానివారు కేవలఇంద్రాదిదేవతలను పూజించి దేవతలను పొందినవా రికి ఉపకరణములౌచున్నారు ఈ అర్థమునే శ్రుతి చెప్పుచున్నది. "యథా పశురేవం స దేవానామ్" అని భూతసూక్ష్మములచే గూడినవాడై జీవుడుపోవుచున్నాడు

అధికరణ సంగ్రహము - జీవుడు సుకృతకర్మపలానుభవార్థం దేహాద్దేహాంతరప్రవేశము చేయుతరి ఆ స్థలమందును దేహారంభకభూతసూక్ష్మములు లభించుటచే పూర్వదేహస్థభూత సూక్ష్మసంపరిష్వక్తుడైపోవలసినది లేదని శంకించి పంచాగ్నివిద్యోక్తప్రక్రియవలన పూర్వదేహస్థభూత సూక్ష్మ సంపరిష్వక్తుడై దేహాద్దేహాంతరప్రవేశము చేయుచున్నాడని నిర్ణయింపబడినది. ఈ యధికరణమున కాదాచిత్కముగనైనను భూతసూక్ష్మసంపరిష్వంగం లేకనే నిర్దు:ఖుడైయుండుటకు అవకాశము లేదని వైరాగ్యజననార్థము యావన్మోక్షం ప్రకృతి సంబంధమవర్జనీయమైనదని నిష్కృష్టమైనది. "కిం చ భాక్తం వా నాత్మవిత్వాత్" అను సూత్రంలో దేవభృత్యభావమునవలంబించి తత్ప్రయుక్త క్లేశకరంభితమైయుండు స్వర్గభోగానుభవముయొక్క క్షయిష్ణుత్వము, సాతిశయమునా విష్కృతము

70. కృతాత్యయాధికరణము (3-1-2)

295. కృతాత్యయేఽనుశయవాన్ దృష్టస్మృతిభ్యాం యదేతమనేవం చ

(3-1-8)

అర్థము - కృత - పుణ్యముయొక్క, అత్యయే - అంత్యమందు, అనుశయవాన్ - కర్మశేషముగలవాడై వెనుకకు తిరుగును, దృష్టస్మృతిభ్యామ్ - శ్రుతిస్మృతులుండుటవలన, యధేతమనేవంచ - పోయిన మార్గముచేతను, మరియొకదోవగూండావచ్చును. ధూమాదిమార్గ గతుడైవెనుకకుతిరిగినజీవుడు కర్మశేషముగలవాడైనివర్తించునా కాదాయనిసంశయము కాదని పూర్వపక్షము. "యావత్సంపాతముషిత్వా" , "ప్రాప్యాంతం కర్మణా" ఇత్యాది శ్రుతులచేత సమస్తమైనకర్మయొక్క అనుభవముగా ప్రతీతియుండుటవలన కర్మశేషముగలవాడై వెనకకు తిరగడు

సిద్ధాంతము - "తద్య ఇహ రమణీయచరణా ఆభ్యాసోహయత్తేరమణీయాన్ యోనిమాపద్యేరన్ బ్రాహ్మణయోనింక్షత్రియయోనిం వైశ్యయోనింవా అథ య ఇహ కపూయచరణా అభ్యాశోహ యత్తేకపూయాం యోని

మాపద్యేరన్ శ్వయోనింవా సూకరయోనింవా చండాలయోనింవా" అని రమణీయ్యకర్మగలవారు బ్రాహ్మణయోనియు, కపూయచరణా: - కుత్సితకర్మగలవారు సూకరాదియోనియు పొందుతారనియు శ్రుతియుండుటవలన "ప్రాప్యాంతం కర్మణ" అనుశ్రుతి ఫలదానమందు ప్రవర్తించినకర్మవిషయమని కర్మావశేషమయ్యే వెనుకకు తిరుగును.

సూత్రార్థము - [కృతాత్యయే] కృతస్య - చేయబడినపూర్వకర్మనాశమందు, అనుశయ: - అనుభవించి మిగిలినకర్మ ఆదిగలవాడై వెనుకకు తిరుగును. ఎట్లన్న దృష్టస్మృతిభ్యామ్ - శ్రుతిస్మృతులచే తెలియబడుచున్నది. "తద్య ఇహ రమణీయచరణా" ఇత్యాదిశ్రుతులు "తత: పరివృత్తౌ కర్మఫలశేషేణ జాతింరూపం" ఇత్యాదిస్మృతులు [యథేతమనేవంచ] ఆరోహణ ప్రకారముచే మరియొకరీతిచేతను వెనుకకుతిరుగుచున్నాడు. "చంద్రమసస్థానాదాకాశమ్" అని ఆరోహక్రమముచేత అవరోహణముచేయును, వాయుధూమాభ్రాదులప్రకారాంతముచేత వెనుకకు తిరుగుచుందురు.

296. చరణాదితిచేన్న తదుపలక్షణార్థేతికార్ష్ణాజిన: **(3-1-9)**

అర్థము - చరణాత్ - చరణశబ్దమువలన పుణ్యపాపరూపకర్మలు, ఇతిచేన్న - అనియనరాదు, తదుపలక్షణార్థేతి - చరణశ్రుతికర్మకు ఉపలక్షణమని, కార్ష్ణాజిని: - కార్ష్ణజన్యాచార్యులు తెలియుదురు. "రమణీయ్యచరణా" అనిస్మృతియందు చెప్పబడినరమణీయాచారమునకు బ్రాహ్మణ్యాదిప్రాప్తిసాధనత్వశ్రవణమువలన కర్మసహితుడైవెనుకకుతిరుగునని చెప్పగూడదని యన్నట్లైతే అట్లుచెప్పరాదు. చరణశ్రుతికర్మోపలక్షణార్థమని కార్ష్ణాజినాచార్యులుతెలియుదురు. పుణ్యకర్మకే సుఖప్రాప్తియందు కారణత్వముండుటవలన.

297. ఆనర్థక్యమితి చేన్న తదపేక్షత్వాత్ (3-1-10)

అర్థము - తదపేక్షత్వాత్ - ఆచారాపేక్షవలన, ఆనర్థక్యమితిచేన్న - వ్యర్థత్వమనిచెప్పగూడదు. స్మృతివిహితమైన ఆచారమునకు అకించిత్క రత్వముగా వ్యర్థత్వముప్రసక్తమౌనని అంటే అట్లు చెప్పరాదు. తదపేక్ష త్వాత్ - ఆచారాపేక్షయందును సుఖసాధనభూతమైన పుణ్యకర్మకు "సన్ధ్యాహీనోऽశుచిర్నిత్యమనర్హస్సర్వకర్మసు" అని సర్వమునకు పుణ్య కర్మాచారాపేక్షయేయని కార్ష్ణాజినుల మతము.

298. సుకృతదుష్కృత ఏవేతి తు బాదరిః (3-1-11)

అర్థము - సుకృతదుష్కృత ఏవేతి తు - పుణ్యపాపరూపకర్మలు చెప్పబడునని, బాదరిః - బాదరాచార్యులు తెలియుదురు. తు శబ్దము పూర్వమతమును వ్యావృత్తి చేయుచున్నది. "రమణీయ్యా చరణాః", "కపూ యచరణాః" యనిచరణశబ్దముచే సుకృదుష్కృత కర్మలే ప్రతి పాదించు చున్నవి. పుణ్యకర్మాచరతీయని పుణ్యకర్మధాతువుకు కర్మయందే ప్రసిద్ధ ముండుటచే లక్షణయోగ్యముకాదని బాదరాచార్యులు తెలియుదురు. ఇదే సూత్రకారులకు ఇష్టము.తుశబ్దం చేత పూర్వమతమునకంటే వ్యావృత్తి యుండుటవలన సుకృతదుష్కృములేయని వ్యావర్తనమువలన. "ఆనర్థ క్యమ్" అనిచెప్పకూడదు. ఆచారాపేక్షత్వముండుటవలనయని స్వీకరింప బడినది.

అధికరణసంగ్రహము - స్వర్గానుభవానంతరం జీవుడైనవాడు కృత్స్నకర్మ ఫలమును భుక్తము అయినందువలన కర్మసంబంధరహితుడై దిగుచున్నా డనిశంకించి రమణీయచరణులు రమణీయ యోనులనుపొందుచున్నారు కపూయచరణులు కుత్సితయోనులను పొందుచున్నారు. అనిశ్రుతి చెప్పు టచే కర్మసంబంధముగలవాడయ్యేదిగుచున్నాడని నిర్ణయింపబడినది. దీనిచే సూక్ష్మ దేహమునకు కారణతయా సకలసంసారనిదానకర్మసంబం

డము ముక్తిపర్యంతము అనువృత్తమై యున్నదనిసంసారదోషము చెప్పడమైనది

71. అనిష్టాదికార్యధికరణము (3-1-3)

299. అనిష్టాదికారిణామపి చ శ్రుతమ్ (3-1-12)

అర్థము - అనిష్టాదికారిణామపి - పాపకర్ములకును, శ్రుతం - చంద్రగమనమువినబడుచున్నది. అవిహితకర్మగలవారు నిషిద్ధసేవయందాసక్తులు పాపకర్మములుగలవారు ధూమాదిమార్గంచేత చంద్రునిబొంది వెనుకకుతిరుగుదురాలేదాయని సంశయము. పొందివెనుకకుతిరుగుదురని పూర్వపక్షము. "యేవైకేచాస్మాల్లోకాత్ప్రయంతి సర్వే గచ్ఛంతి" యనిసమస్తులకువిశేషములే కనే చంద్రప్రాప్తిచెప్పుటవలన.

సిద్ధాంతము - "అథ య ఇమే గ్రామ ఇష్టాపూర్తిదత్తమత్యుపాసతే తే ధూమమభిసంభవంతి" యనిధూమమార్గంచేత చంద్రగమనమునకు పుణ్యకర్మఫలత్వం చెప్పుటవలనపుణ్యరహితులు పాపకర్ములుగలవారు పొందేదిలేదు "యేవైకేచ" అనెడివచనముసమస్తపుణ్యకర్మగలవారికి చంద్రగమనముచెప్పుచున్నది.

సూత్రార్థము - [అనిష్టాదికారిణామపిచ శ్రుతం] ఇష్టాపూర్తాదికర్మలుచేయువారికి పాపిష్టులకు చంద్రగమనముకలదు. "యేవైకేచాస్మాల్లోకాత్ప్రయంతి" అని అవిశేషముచేతశ్రుతియుండుట వలన. ఇట్లుచెప్పినపక్షమందు పుణ్యపాపములుచేసినవారికి విశేషములేనిగతికానియనగా ఆ ప్రకారముకాదనిచెప్పుచున్నారు.

300. సంయమనే త్వనుభూయేతరేషామారోహావరోహౌ తద్గతిదర్శనాత్ (3-1-13)

అర్థము - ఇతరేషాం - పాపిష్ఠులకు, సంయమనే - యమశాసన మందు, అనుభూయ - యాతననుయనుభవించి, ఆరోహావరోహౌ - ఆరోహావరోహములు, తద్గతిదర్శనాత్ - యమ ప్రాప్తివినబడుటవలన తుశబ్దముశంకనువ్యావర్తిచేయుచున్నది ఇతరేషాం - అనిష్టాదికారులకు చంద్రునియొక్క ఆరోహావరోహములు, సంయమనే - యమశాసన మందు, యాతనాది - దు:ఖమును, అనుభూయైవ - అనుభవించే, ఎట్లన్న తద్గతిదర్శనాత్ - పాపిష్ఠులకు యమసదనప్రాప్తి వినబడుటచే "వైవస్వతం సంగమనంజనానామ్"ఇత్యాదులయందుసిద్ధము.

301. స్మరంతి చ **(3-1-14)**

అర్థము - స్మరంతి చ - స్మృతులచేతను తెలియబడుటవలన ఇదే యర్థము "సర్వే చైతే వశం యాంతిమస్యభగవన్కల" ఇత్యాదులలో పరా శరాదులుస్మరించుదురు.

302. అపి సప్త **(3-1-15)**

అర్థము - అపిసప్త - సప్తనరకములు. సప్తాపి - పాపకర్మగలవారికి పొందుటకు యోగ్యముగా సప్తరౌరవనరకాదులను స్మరించుచున్నారు. ఓయీ సప్తనరకాదులందు పోయేవారికి ఏ ప్రకారముయమపురిప్రాప్తియ నగా చెప్పుచున్నారు

303. తత్రాపి తద్వ్యాపారాదవిరోధ: **(3-1-16)**

అర్థము - తత్రాపి - ఆనరకములందును, తద్వ్యాపారాత్ - యమ వ్యాపారమువలన, అవిరోధ: - విరోధములేదు. ఐనచో రౌరవాదినరకలోక ములందును, తద్వ్యాపారాత్ - యమునియాజ్ఞచేతపోవుటవలన విరోధ ములేదు. కావునఅనిష్టకర్మచేసినవారికిని యమలోకం పొంది యాతనను

యనుభవించిన అనంతరం చంద్రారోహావరోహములుయౌచున్నవి. ఇట్లని పూర్వపక్షమువచ్చినయెడలచెప్పుచున్నారు.

304. విద్యాకర్మణోరితి తు ప్రకృతిత్వాత్ (3-1-17)
అర్థము - విద్యాకర్మణో. - విద్యాకర్మకుఫలమనిచెప్పుటవలన, ఇతి తు - యేప్రకారమనగా ప్రకృతత్వాత్ - ఈ ప్రకారముచెప్పుటవలన. తు శబ్దముపక్షమును వ్యావృత్తిచేయుచున్నది. పాపకర్మగలవారికి అర్చరాది మార్గముచేత చంద్రప్రాప్తియు సంభవించదు. ఆ విద్యాకర్మకు ఫలమగుట వలన ఏ ప్రకారముదానిఫలముతెలియుచున్నదంటే [ఇతి ప్రకృతత్వాత్] ఈ ప్రకారము ప్రకృతముండుటవలన. విద్యాకర్మలకు ప్రకృతమందు వానికి ఫలముగా రెండు గతులనుచెప్పుచున్నది. "తద్య ఇత్థం విదుర్యేచే మేఽరణ్యే శ్రద్ధాతప ఇత్యుపాసతే తేఽర్చిషమభిసంభవంతి" అని "అథ య ఇమే గ్రామఇష్టాపూర్తేదత్తమిత్యుపాసతే తే ధూమమ భిసంభవంతి" అనియు పాపిష్ఠులకు విద్యారహితత్వముచేత బ్రహ్మలోకప్రాప్తిలేనట్లే పుణ్యకర్మ లేనివారికి చంద్రగమనమున్ను సంభవించదనియర్థము. "పంచ మ్యామాహుతావాప పురుష వచసో భవంతి" అని పంచమాహుతిచే దేహారంభశ్రవణంవల్ల వారికిచంద్రగమనపూర్వకంగా పాపిష్ఠులకున్ను దేహారంభముకొరకు చంద్రప్రాప్త్యవశ్యంకాదగినదన్నచెప్పుచున్నారు.

305. న తృతీయే తథోపలబ్దే: (3-1-18)
అర్థము - తృతీయే - తృతీయస్థానమైన స్వర్లోకమందు, న - పంచ మాహుత్యపేక్షలేదు, తదోపలబ్ధే: - ఆ ప్రకారము ప్రత్యక్షముండుటవలన. కేవలం పాపకర్మగలవారికి తృతీయ స్థానమందు దేహారంభముకొరకు పంచమాహుతియపేక్షలేదు. [తథోపలబ్ధే:] "వేత్థ యథా కేనా సౌలోకో న సంపూర్యతా ఇతి" ద్యులోకముపొందనివాడెవడనెడి ప్రశ్నకు ఉత్తరమైన

"అథైతయోః పథోర్నకతరేణ చ తానీమాని క్షుద్రాణ్యసకృదావర్తీని భూతాని భవంతి జాయస్వ మ్రియస్వేత్యేతత్తృతీయం స్థానం తే నాసౌలోకో సంపూర్యత" అని తృతీయస్థానమైన స్వర్లోక అప్రాప్తిశ్రవణమువలన వాని దేహారంభమందు పంచమాహుతియొక్క అపేక్షలేదు

306. స్మర్యతేపి చ లోకే (3-1-19)

అర్థము - లోకే - శిష్టలోకమందు, స్మర్యతేపి చ - స్మరింపబడుచున్నది. పుణ్యకర్మగల ద్రౌపతిమొదలగు కొందరి దేహారంభమందు పంచమాహుత్యపేక్షలేదని పెద్దలుచెప్పుదురు.

307. దర్శనాచ్చ (3-1-20)

అర్థము - దర్శనాచ్చ - శ్రుతియందుకనబడుచున్నది. కొందరికి దేహారంభమందుపంచమాహుతి అపేక్ష శ్రుతియందు చూడబడుచున్నది. "తేషాంఖల్వేషాం భూతానాం త్రీణ్యేవబీజాని భవంతి అణ్డజంజీవజముద్భిజమ్" అని స్వేదజోద్భిజాలయొక్క దేహారంభమందు పంచమాహుతి అపేక్షలేదు. అణ్డజంజీవజముద్భిజమనే స్థలమందు స్వేదజమునకు గ్రహణంలేదన్న చెప్పుచున్నారు.

308. తృతీయశబ్దావరోధస్సంశోకజస్య (3-1-21)

అర్థము - తృతీయశబ్దాత్ - ఉద్భిజశ్శబ్దమువలన, సంశోకజస్య - స్వేదజమునకు, అవరోధః - సంగ్రహము "అండజంజీవజముద్భిజమ్" అనుశ్థలమందు మూడవఉద్భిజశబ్దం చేత సంశోకజస్య - స్వేదజమునకు, అవరోధః - సంగ్రహమనియర్థము. గాన కేవలపాపకర్మ కలవారికి చంద్రారోహావరోహములు సంభవించవు.

అధికరణసంగ్రహము - అనిష్టాదికారకులైన పాపకర్ముకున్ను చంద్రప్రాప్తియున్నదనిశంకించి ఇష్టాపూర్తాదిసత్కర్మరహితులకు పితృయాణమార్గద్వా

రాగమనము లేనందున చంద్రప్రాప్తిలేదని నిర్ణయించబడినది ఇందు "గ్రామంగచ్ఛన్వృక్షమూలాన్యుపసర్పతి" యనే న్యాయంచేతనైనా స్వర్గ ప్రాప్తిలేదు యమసదనమందున్ను, రౌరవాదినరకములందున్ను మిక్కిలి యాతనానుభవం కీటాదిజన్మప్రాప్తిగలదని సంసారదోషమువ్యక్తముగాకీర్త నచేయబడిననది

72. తత్స్వాభావ్యాపత్త్యధికరణము (3-1-4)

309. తత్స్వాభావ్యాపత్తిరుపపత్తే: (3-1-22)

అర్థము - తత్స్వాభావ్య - ఆకాశాదిస్వభావమునకు, ఆపత్తి: - ప్రాప్తి:, ఉపపత్తే. - ఉపపత్తివలన ధూమాదిమార్గముచేత చంద్రునిపొందినవారికి అవరోహణప్రకారం చెప్పబడుచున్నది. "యథేతమాకాశమాకాశాద్వాయుం వాయుర్భూత్వాధూమోభవతి ధూమో భూత్వాఽభ్రంభవతి అభ్రంభూత్వా మేఘోభవతి మేఘోభూత్వా ప్రవర్షతి" అనియిచ్చట ఆకాశదులభావము దేవమనుష్యాదిభావమువలె ఆకాశాదిశరీరత్వమాలేక దానిసాదృశ్య ప్రాప్తియా యని సంశయము. ఆకాశాదిశరీరత్వమని పూర్వపక్షము. శ్రద్ధకు సోమరాజభావమువలెఅచ్చట తచ్ఛరీరత్వమే చెప్పబడుచున్నది

సిద్ధాంతము - ఆకాశాదిప్రాప్తియందు సుఖదు:ఖాదులయనుభవములేకపో వుటవలనవానియొక్క సామ్యప్రాప్తియే సుఖదు:ఖానుభవముకొరకుసోమా దిశరీరత్వము

సూత్రార్థము - తత్స్వాభావ్యాపత్తి. - ఆకాదివస్తువులసాదృశ్యప్రాప్తి, ఉప పత్తే - సుఖదు:ఖాది అనుభవములేకపోవడమునకు ఉపపత్తియగుటవలన.

అధికరణ సంగ్రహము - శ్రుతిసిద్ధమైన ఆకాశాదిభావము జీవునికి దేవమ నుష్యాదిభావమువం లేనందున తత్సామ్యాపత్తియేగాక తచ్ఛరీరత్వములే దనినిర్ణయింపబడినది ఇందు స్వర్గావరో - హణంచేయువారికి ఆకాశాది బాంప్రశ్రవణముచే తదభిమానిదేవతలవలె ఆకాశాదిశరీరప్రయుక్తమైన

కొన్నిదివ్యభోగములు ఉంటాయనుశంకానివృత్త్యర్థంగా ఆకాశాదిసంశ్లేష మాత్రమేయున్నదని చెప్పుటచేత దోషకీర్తనముస్ఫుటము

73. నాతిచిరాధికరణము (3-1-5)

310. నాతిచిరేణ విశేషాత్ (3-1-23)

అర్థము - విశేషాత్ - విశేషవచనమువలన, అతిచిరేణ - బహుకాలము, న - జీవునికి నిశ్క్రమణములేదు. ఆకాశవాయుధూమాభ్రమేఘవర్షప్రాప్తియందు అచ్చటచ్చటబహుదినములు ఉండేదిలేదా లేక నియమములేదయని సంశయము. అనియమమని పూర్వపక్షము. నాతిచిరేణయని విశేషవచనములేకపోవుటవలన.

సిద్ధాంతము - ఉత్తరత్ర వ్రీహ్యాదిభావమందు "అతో వై ఖలు దుర్నిష్ప్రపతరం" అని అచిరేణ గమనవచనముండుటనుబట్టి ప్రాచీనులు అచిరగమనమును సూచించుచున్నారు.ఆకాశాది యావద్వ్రీహ్యాదులభావప్రాప్తివరకు అచిరంబుగనుండును.

అధికరణ సంగ్రహము - ఆకాశవాయుధూమాభ్రమేఘవర్షప్రాప్తిగల్గినపుడు ఆయా స్థలముల్లో అతిశీఘ్రముగా జీవునికి గమనములేదనేనియమములేదు తద్ధేతువులేనందునయనిశంకించి ఉత్తరత్రవ్రీహ్యాదిప్రాప్తిలో "అతోవైదిర్నిష్ప్రపతరం" అనివిశేషించికృచ్ఛ్రనిష్క్రమణంచెప్పుటవలనఆకాశాదిప్రాప్తిలో అచిరనిష్క్రమణమేయున్నదని నిర్ణయించబడినది దీనియందాకాశాది అవస్థానవిళంబనియమనిరసనవ్యాజేన వ్రీహ్యాదులందుసుఖభోగములేక అచిరావస్థానరూప దోషముద్భృతమైనది

74. అన్యాధిష్ఠితాధికరణము (3-1-6)

311. అన్యాధిష్ఠితే పూర్వవదభిలాపాత్ (3-1-24)

అర్థము - అన్యాధిష్ఠితే - ఇతరజీవునిచేతవుంచబడినదానియందు సంబంధము, పూర్వవత్ - ఆకాశాదిభావమువలెనే, అభిలాపాత్ -

చెప్పుటవలన. దిగుచూనుండెడుజీవులు వ్రీహ్యాది భావముచేతపుట్టుచు న్నారని వినబడుచున్నది. "మేఘో భూత్వా ప్రవర్షతి త ఇహ వ్రీహియవా ఓషధివనస్పతయస్తిలమాషా ఇతి జాయంత" అని ఆ జీవులువ్రీహ్యాదిశరీ రకులైపుట్టుచుందురా లేక అన్యులైన జీవులచేత వ్రీహ్యాదుశరీరములు అధిష్ఠించియుండబడినవ్రీహ్యాదులను ఆలింగనము చేసుకొందురా యని సంశయము. "జాయంత" అనువచనమువలన వ్రీహ్యాదిశరీరం నందు భోక్త లైయుత్పన్నులౌతారని పూర్వపక్షము.

సిద్ధాంతము - వ్రీహ్యాదిజన్మమందు హేతువైన కర్మవిశేషంకు వినికిలేక పోవుటచేవ్రీహ్యాదుల సంశ్లేషమాత్రమేయున్నది "జాయంత" యనిజన్మవ చనమౌపచారికము. బ్రాహ్మణాదిశరీరభావం నందు "రమణీయ చరణా:", "కపూయచరణా:" యనిజన్మహేతుభూతములైనపుణ్యాపాపరూప కర్మము లువినబడుచున్నవి.

సూత్రార్థము - అన్యాధిష్ఠితే - అన్యుడైనక్షేత్రజ్ఞునిచేత అధిష్ఠింపబడి నవ్రీహ్యాదులయందు సంశ్లేషము ఎట్లన్న పూర్వమందుచెప్పబడిన ఆకాశా దిభావములవలె వ్రీహ్యాదిభావములు చెప్పబడియున్నవి. జన్మహేతువులై న కర్మలను చెప్పకపోవుటవలన యని యర్థము.

312. అశుద్ధమితి చేన్న శబ్దాత్ (3-1-25)

అర్థము - అశుద్ధం - పూర్వమందుచెప్పబడినకర్మకారణము, ఇతిచేన్న - అనియనరాదు, శబ్దాత్ - అహింసత్వాదిశబ్దమువలన. ఎట్లైనను వ్రీహ్యాదిభావముచేత పుట్టుచున్నాడనుచోట జన్మమైనహేతువుకు కర్మవి నబడలేదో అట్లే పూర్వముచెప్పబడిన ఇష్టాదులగుఅగ్నిషోమీయాది కర్మా దులు హింసాగర్భమౌటచేత అశుద్ధములు. హింసాత్వముచేత అపరిశుద్ధ మైన వ్రీహ్యాది జన్మమందును హేతుగర్భముకలదని చెప్పినట్లైతేఅట్లు చెప్పరాదు అహింసశబ్దముండుటచే. పశువులయొక్క హింసకు స్వర్గప్రా

ప్తిసాధనభావవాదిశబ్దమువినబడుచున్నది. "హిరణ్యశరీర ఊర్ధ్వస్స్వర్గంలో కమేతి న వా ఉ ఏతన్ మ్రియసేనరిష్యతి" ఇత్యాదులు.

313. రేతస్సిగ్యోగోऽథ (3-1-26)

అర్థము - అథ - వ్రీహ్యాదిస్వరూపప్రాప్త్యనంతరం, రేతస్సిగ్యోగ: - పురుషసంశ్లేషమాత్రం వినబడుచున్నది. దీనికంటే వ్రీహ్యాదులయొక్కసంశ్లేషమాత్రమే వ్రీహ్యాదిభావముకంటే అనంతరమందు రేతోరూపయోగంవినబడుచున్నది. "యో యోహ్యాన్నమత్తి యోఽయో రేత: స్సించతి తద్భూయయేవ భవతి" అనియిచ్చటపురుషసంశ్లేషమాత్రమే వినబడుచున్నది. ఈ ప్రకారం వ్రీహ్యాదిభావమందునుతెలియబడుచున్నది.

314. యోనేశ్శరీరమ్ (3-1-27)

అర్థము - యోనే: - యోనిప్రాప్తివలన, శరీరమ్ - శరీరసంబంధంవినబడుచున్నది. యోని ప్రాప్తికంటే అనంతరమందు దిగుచూనుండెడు జీవునికి శరీరసంబంధముకల్గును. అచ్చటనే సుఖ దు:ఖములయొక్క అనుభవముండును. కనుక పూర్వమందాకాశాదుల్లో సంశ్లేషమాత్రమే అనియభిప్రాయము.

అధికరణ సంగ్రహము - స్వర్గావరోహముచేయుజీవులకు వ్రీహ్యాదిజన్మహేతుభూతకర్మవిశేషం అశ్రుతమైనందున అన్యజీవాధిష్ఠితవ్రీహ్యాదులలో సంశ్లేషమాత్రమేయున్నదని నిర్ణయించిరి. అందుచే వ్రీహ్యాదిభావేనజననమన్నచో తల్లవణపర్యంతమాత్రమే దు:ఖముక్తమై అట్లుగాక సంశ్లేషమాత్రమని నిర్ణయించినదీనిచే శోషణకుస్థూలావస్థాపనావహననఫలీకరణపాకభక్షణాది దశలయందుఅనువృత్తిసిద్ధించుటచేతభక్షణవిషయకముగాకయుండెడువ్రీహ్యాదులలోనుపరిణామపరంపరయా సంశ్లేషము సిద్ధించుటవలన దోషకీర్తనమతిస్ఫుటము.

తృతీయాధ్యాయమున ప్రథమపాదము ముగిసెను.

తృతీయాధ్యాయము - ద్వితీయపాదము

75 సంధ్యాధికరణము (3-2-1)

315. సంధ్యే సృష్టిరాహ హి (3-2-1)

అర్థము - సంధ్యే - స్వప్నమందు, సృష్టి - విచిత్రనిర్మాణం జీవుని చేతచేయబడినదికాదని, ఆహ హి - ఈ అర్థమును శ్రుతిచెప్పును గదా. "న తత్ర రధానరధయోగాన పంథానో భవంత్యథరధాన్రథయోగా న్పధ సృజ్యత" అనియారంభించి "అధ వేశాన్పుష్కరిణ్యస్స్రవంత్య సృజ్యతే సహి కర్తా" అనిస్వప్నమందనుభవింపబడినపదార్థములకు నిర్మాతజీవుడా పరమాత్మా యనిసంశయము. స్వప్నముజూచెడిజీవునికి సన్నిధానమువలన "సహికర్తా" అనియతడే కర్తగా పరామర్శచేయబడుచున్నది. జీవునకిసత్యసంకల్పత్వము ప్రజాపతివాక్యముచే చెప్పబడినది గావున అతడే సృష్టించునని పూర్వపక్షము.

సిద్ధాంతము . జీవునకు సత్యసంకల్పత్వము సిద్ధమయిననూ సంసారదశయందు పరమపురుషునియొక్క సంకల్పముచేత తిరోహితమయిన జీవుని సంకల్పమాత్రముచేత నిర్మాతృత్వము యుపపన్నము కానేరదు. ఈ కారణమువలననే పరబ్రహ్మ సకలేతర పురుషుల యొక్క అనుభవములకు విషయముగా ఆయాపురుషులచేతనే యనుభవించుటకు యోగ్యమయిన ఆయాకాలముననుసరించి స్వప్నార్థములను నిర్మాణము చేయును

సూత్రార్థము . సంధ్యే - స్వప్నమందుశ్రూయమాణమైన రథాదులయొక్కసృష్టుస్వప్నదృష్టి గల జీవునిచే తనేచేయబడినది. ఎట్లన్న ఆహ హి - అతడే కర్తయని ఆ జీవునికే పరామర్శ ఉండుననియర్థము.

316. నిర్మాతారం చైకే పుత్రాదయశ్చ (3-2-2)

అర్థము -- ఏకే - కొన్ని శాఖలు, నిర్మాతారం - ఈ జీవునిని స్వప్న పదార్థములయందు కర్తగా చెప్పును పుత్రాదయశ్చ - కామశబ్దముచేత పుత్రాదులను హరించునని చెప్పబడినది. ఇదే జీవుని స్వప్నార్థముగా కొన్ని శాఖలుచెప్పుచున్నవి. "య ఏషు సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణ" అనియిచ్చటకామశబ్దముచేత నిర్దిష్టమైన వస్తువులు కూరుటకు యోగ్యమైటచేత పుత్రాదులగును. చ శబ్దము అవధారణార్థము ఇచ్చట "సర్వాన్ కామాన్" అని కామశబ్దముచేత ప్రసక్తులైన "శతా యుషఃపుత్రపౌత్రాన్ వృణీష్వ" అనగా దీర్ఘాయుస్సుగల పుత్రపౌత్రాదులను వరించునని వివేచనచేయబడుచున్నది.

317. మాయామాత్రం తు కార్త్స్న్యేనానభివ్యక్తస్వరూపత్వాత్ (3-2-3)

అర్థము - మాయామాత్రం - ఈశ్వరమాయమాత్రమే, కార్త్స్న్యేన - సమస్తమునకు, అనభివ్యక్తస్వరూపత్వాత్ - అభివ్యక్తముగానిస్వరూపమౌటవలన జీవుడుస్వప్నసృష్టిచేయడు. తుశబ్దమువలన పక్షముతిరుగు చున్నది. స్వప్నమందుండేపదార్థములు జీవునిచేతనే సృష్టింప బడినది కాదు, మరేమంటే ఈశ్వరునియొక్కమాయామాత్రమే సకలేతరపురుషుల అనుభవమునకు గోచరమై జీవునొకనిచేతనే అనుభవించుటకర్హమైన తత్కాలమందే సరిపుచ్చ బడిన ఆశ్చర్యరూపమైన అర్థసమూహములను ఈశ్వరుడే నిర్మాణముచేయుననియర్థము. జీవునికిసత్యసంకల్పత్వాదులుసమస్తసంసారదశయందభివ్యక్తంగానిస్వరూపముమైయుండుటచే అతనికి సంకల్పత్వమాత్రంచేతనే నిర్మాతృత్వము ఉపపన్నముకానేరదు. "కామం కామం పురుషో నిర్మిమాణ" యని పరమపురుషునే నిర్మాణకర్తగా చెప్పినది. "య ఏషు సుప్తేషు జాగర్తి" ,"తస్మింల్లోకాశ్శ్రితాస్సర్వే తదు నాత్యేతి కశ్చన" యని ఉపక్రమోపసంహారములందు పరమపురుషునికనే

ారణములైన ధర్మములను చెప్పుటవలన. "సహి కర్త" అని దానితో ఐక కంర్యమువలన పరమపురుషునే చెప్పుచున్నది.

తాత్పర్యము : జీవునివలన స్వప్నమందనుభవించదగిన ఆశ్చర్యరూప మైన అర్థసముదాయము లను సర్వేశ్వరుడు సృజనచేయుచున్నాడు. జీవుడు 'సృష్టిచేయజాలడు. జీవునికి సత్య సంకల్పత్వాదిగుణములు స్వాభావికములైనయెడల ఏ ప్రకాము అభివ్యక్తముకాలేదనగా చెప్పుచు న్నారు.

318. పరాభిధ్యానాత్తు తిరోహితం తతోహ్యస్యబంధవిపర్యయౌ (3-2-4)

అర్థము - పర - పరబ్రహ్మ, అభిధ్యానాత్ - సంకల్పమువలన, తిరో హితం - ఆచ్ఛాదితం అయిన, తత: - సంకల్పమువల్లనే, అస్య - ాజీవునికి, బంధవిపర్యయౌ - బంధ మోక్షములు వినబడును. తు శబ్దము శంకా నివర్తకము. పరమపురుషుని అభిధ్యానమువలన ఈ జీవు నికి స్వాభావికమయినరూపము అనాదికర్మప్రవాహమువలన కృతాపరాధు నిచేత తిరోహితమయినది. (తతో హ్యస్య బంధవిపర్యయౌ) తత: పరమపురుషసంకల్పమువలన ఈ జీవునకు బంధవిపర్యయౌ సంసా రమోక్షములు వినబడుచున్నవి. "కో హ్యేవాన్యాత్ క: ప్రాణ్యాత్ ఏష ఆకాశ ఆనందో న స్యాత్, ఏష హ్యేవానందయాతి", "పరం జ్యోతిపురసం పద్య స్వేన రూపేణాభినిష్పద్యత" ఇత్యాదులలో నీయర్థము స్ఫుటము.

తాత్పర్యము . పరబ్రహ్మసంకల్పమువలన ఈ జీవునకు స్వాభావికమ యిన రూపము అనాదికర్మప్రవాహముచేత తిరోహితమయినది. అందువ లన పరమపురుషసంకల్పమువలన ఈ జీవునకు బంధమోక్షములు వినబడుచున్నవి. తిరోధానప్రకారమును చెప్పుచున్నారు.

319. దేహయోగాద్వా సోఽపి (3-2-5)

అర్థము - సోऽపి - అతిరోభావము, దేహసంబంధమువలననె అగుచు న్నది వాశబ్దము వికల్పార్థము వ్యవస్థచేయబడినది వికల్పము సృష్టివేళ యందుదేవమనుష్యాదులయొక్క దేహాకారముగా పరిణతమైన అచిత్తు యోగమువల్ల, ప్రళయకాలమందు నామరూపవిభాగమునకనర్హ మైన సూక్ష్మదశనుపొందిన అచిత్సంబంధముచేతనౌను

320. సూచకశ్చ హి శ్రుతేరాచక్షతేచ తద్విద: (3-2-6)

అర్థము - శ్రుతే: - స్వప్నశ్రుతులను, సూచకశ్చహి - శుభాశుభసూచక ములని, తద్విద: - అభిజ్ఞులు, ఆచక్షతే - చెప్పుదురు ముందున్న స్వప్నమందురథాదులుజీవసంకల్పముచే చేయబడినవికావు ఎందువల్ల నంటే స్వప్నముశుభాశుభములకు సూచకమని శ్రుతులవలన తెలియబడు చున్నది "యదా కర్మసు కామ్యేషు స్త్రియం స్వప్నేషు పశ్యతి। సమృద్ధిం తత్ర జానీయత్తస్మింత్స్వప్ననిదర్శనే॥", "అథ స్వప్నే పురుషం కృష్ణం కృష్ణదంతం" ఇత్యాదుల్లో స్వప్నాధ్యాయవేత్తలు చెప్పు చున్నారు. జీవసంకల్పముచేత చేయబడినయెడలసూచకత్వము సంభవిం చదు తన సంకల్పముచేత చేయబడినయెడల శుభములకు సూచకమైన అర్థమును నిర్మాణముచేసి జీవుడు చూచును కనుక స్వప్నమందు ప్రత్య క్షమయ్యేడు అర్థములకు పరమ పురుషుడే నిర్మాత

అధికరణ సంగ్రహము - స్వాప్నసృష్టిప్రకరణమందు జీవుడు సన్నిహితుండౌ టచేత, తత్సృష్టి జీవకర్తృకమనిశంకించి సంసారదశలో స్రష్టుత్వోపయుక్త సత్యసంకల్పత్వాదులు కర్మతిరోహిత స్వరూపుడైన జీవునికి గూడనం దున స్వాప్నసృష్టిజీవకర్తృత్వముగాదు. పరమాత్మకర్తృకమని నిర్ణయించబ డినది

76. తదభావాధికరణము (3-2-2)

321. తదభావో నాడీషు తచ్ఛ్రుతేరాత్మని చ (3-2-7)

అర్థము - తదభావ. - స్వాప్నాభావముసుషుప్తియని అర్థము, నాడీషు - నాడులయందు, ఆత్మని చ - ఆత్మయందును, తచ్ఛ్రుతే: - సుషుప్తిస్థానత్వముగాశ్రుతులు చెప్పును. నాడులు పురీతద్బ్రహ్మయును సుషుప్తిస్థానత్వముచే వినబడుచున్నవి. వీనికి వికల్పమా లేక సముచ్చయమాయని సంశయము. వికల్పమనిపూర్వపక్షము. "ఆసు తదానాడీషు సుప్తో భవతి", "తాభి: ప్రత్యవసృప్యపురీతతి శేతే", "సతా సోమ్య తదా సంపన్నో భవతి" యని మూటికిని నిరపేక్షత్వము తోచుటవలన.

సిద్ధాంతము - ప్రాసాదముఖట్వము పర్యంకాదులవలె కార్యభేదముచే సముచ్చయము సంభవించుచుండ గపాక్షికబాధగర్భవికల్పము యుక్తము గాదు సముచ్చయమే యోగ్యము. ఏ కారణమువలన పర్యంకమువలె బ్రహ్మముసుషుప్తికిస్థానమౌనో అందువలన పర్యంకస్థానీయం బ్రహ్మము.

సూత్రార్థము - తదభావ - స్వప్నాభావ:, సుషుప్తియని తాత్పర్యము. సుషుప్తినాడులలో ఆత్మయందును చకారముచేత పురీతతియందును తచ్ఛ్రుతే - మూటికిసుషుప్తిస్థానత్వము యొక్క శ్రవణముండుటవలన చెప్పబడిన న్యాయముగా సముచ్చయము యోగ్యమని అభిప్రాయము.

322. అత: ప్రబోధోఽస్మాత్ (3-2-8)

అర్థము - అత. - అందువలన, అస్మాత్ - ఈబ్రహ్మమువలన, ప్రబోధ: - ప్రబోధశ్రుతి ఉపపన్నమౌను. అత: - ఆ కారణమువలన, అస్మాత్ - ఈబ్రహ్మవలన, ప్రబోధశ్రుతి. - ప్రబోధకశ్రుతి, వ్యపదిశ్యతే - ఉపపన్నమగుచున్నది. "స త ఆగమ్య న విదుస్సత ఆగచ్ఛామ: అని.

అధికరణ సంగ్రహము - నాడులేమి, పురీతత్ప్రదేశమేమి, బ్రహ్మమేమి, ఈ మూడున్ను నైరపేక్ష్యేణ సుషుప్తిస్థానత్వముగా శ్రుతమగుటవలన తత్స్థానత్వము వికల్పముగావచ్చునని శంకించి ప్రాసాదట్వాపర్యంకముల

వలె కార్యభేదేన సముచ్చయమే కూడినట్లుండగా పాక్షిబాధ గర్భవికల్పము అయుక్తమగుటచే సముచ్చయమే యుక్తమని నిర్ణయింపబడినది.

77. కర్మానుస్మృతిశబ్దవిధ్యధికరణము (3-2-3)

323. స ఏవ తు కర్మానుస్మృతిశబ్దవిధిభ్య: (3-2-9)

అర్థము - కర్మ - జన్మాంతరకర్మచేతను, అనుస్మృతి - ప్రత్యభిజ్ఞ చేతను, శబ్ద - శబ్దముల చేతను, విధిభ్య: - ఉపాసనచేత, స ఏవ - ఆ జీవుడేయని అర్థము. సుషుప్తుడైనవాడేప్రబోధ కాలమందు పైకిలేచునా లేక అతడా అన్యుడాయని నియమములేదని సంశయము.సుషుప్తుడు అయినవానికి సర్వోపాధివినిర్ముక్తమైన బ్రహ్మయందు సంపత్తిగల్గియుండుటచే ముక్తునికంటే వైలక్షణ్యములేదుగనుక పూర్వశరీరంయొక్క సంబంధంలేకపోవుటచే అతడేననే నియమము సంభవించదని పూర్వపక్షము. సుషుప్తుడైనవానికి బ్రహ్మజ్ఞానములేకపోవుటచేత పూర్వమందు చేయబడినకర్మకు అతనిచేతనే అనుభవింపబడుటవలన వాడేననెడి ప్రత్యభిజ్ఞవలన "త ఇహ వ్యాఘ్రోవా సింహోవా" అనియారంభించి "యద్యద్భవంతి తథా భవంతి" అనుశబ్దమువలన మోక్షమునకు సాధ్యమైనవిద్యకు వ్యర్థత్వముసంభవించుటచే అతడేలేస్తున్నాడనిసిద్ధాంతము. జీవుడు శరీరేంద్రియములతేత వినిర్ముక్తుడుకాడు, మరేమనిన కరణకళేబరములయొక్క ప్రవర్తనవల్ల అయాసమును ఊరటను పొందుటకొరకు బ్రహ్మమందు లయమునుపొందకయే తిరిగి ఊరడించుకొనినవాడై పైకిలేచునని చెప్పవలెను.

అధికరణ సంగ్రహము - సుప్తుడే ప్రబోధకాలమందు ఉత్థితుడౌతాడని అనరాదు, సుప్తునకు సర్వోపాధివినిర్మోకపూర్వకబ్రహ్మసంపత్తివచ్చుటచేతనని శంకించి సుషుప్తికిముందే ఆరబ్ధమైన క ర్మము ఉత్థితునివలన సమాపనముచేయబడుటచే సోహమని సుప్తుడేయుత్థితుడని ప్రత్యభిజ్ఞ వచ్చుటచేత ఇత్యాదియుక్తులచే సుప్తునికేయుత్థితత్వము సమర్థింపబడినది.

78. ముగ్ధాధికరణము (3-2-4)

324. ముగ్ధేऽర్ధ సంపత్తి: పరిశేషాత్ (3-2-10)

అర్థము - ముగ్ధే - మూర్ఛయందు యే అవస్థోయది, పరిశేషాత్ - మరణజాగ్రదవస్థలు రెండు గానందున, అర్థసంపత్తి: - మరణముకొరకు, అర్ధసంపత్తనిభావము. మూర్ఛ - మరణంకంటే భిన్నమా, మరణమేనా యని సంశయము సమస్తేంద్రియములు ప్రాణములయొక్క వ్యాపార సమాప్తివలన మరణమేనని పూర్వపక్షము. ఆకారమునకు వైరూప్యములేక పోవుటచే సూక్ష్మ ప్రాణముంటుందని అంగీకరించుటచే మరణమందర్ధసంపత్తని సిద్ధాంతము..

సూత్రార్థము - ముగ్ధే - మూర్ఛనొందిన పురుషునియందు ఏ అవస్థో అది మరణముకొరకు అర్ధసంపత్తి, ఎట్లన్న [పరిశేషాత్] ప్రాణాదులయొక్క సర్వవ్యాపారములు శాంతములగుటవలన జాగ్రదవస్థకాదు. గతమైన ప్రాణంగలయవస్థయుగాదు. ఆకారవైలక్షణ్యంచేత సూక్ష్మప్రాణాలకు స్థితి నంగీకరించుటవలన మూర్ఛపొందినవారుతిరిగి బ్రతుకుటవలన మరణముకాదు పరిశేషమువలన మరణముకొరకు అర్థసంపత్తియని తెలియబడుచున్నది

అధికరణ సంగ్రహము - మూర్ఛ - సర్వేంద్రియప్రాణవ్యాపారోపరతిదశగానుండుటచేత మరణమనిశంకించి ఆకారవైరూప్యముచే సూక్ష్మప్రాణావస్థిత్వముచే అవగతమైనందువల్ల మరణాయార్ధసంపత్తిమూర్ఛయని నిర్ణయింపబడినది.

79. ఉభయలింగాధికరణము (3-2-5)

325. న స్థానతోऽపి పరస్యోభయలింగం సర్వత్ర హి (3-2-11)

అర్థము - పరస్య - బ్రహ్మమునకు, న స్థానతోऽపి - ఆయా స్థానములందుండుటవలన, దోషము సంభవించదు, సమస్తస్థలములందును, ఉభలింగం హి - దోషరహితత్వకల్యాణ గుణవత్త్వరూపమైన రెండు

లింగములుండుటవలన. జీవునివలె అంతర్యామియైన పరబ్రహ్మకు జాగ్రాదిప్రయుక్తములైన దోషములు సంభవించునా లేదాయని సంశయము. "య: పృథివ్యాం తిష్ఠన్", "యశ్చక్షుషీ తిష్ఠన్", "యో రేతసీ తిష్ఠన్" ఇత్యాదులలో జీవునివలెనే సర్వావస్థలందును స్థితిచెప్పుటవలన. తన ఇచ్ఛనుబట్టి పూయశోణితాదులందు మజ్జనము అపురుషార్థమైనను సమస్త దోషములు సంభవించునని పూర్వపక్షము.

సిద్ధాంతము - "అపహతపాప్మా", "నిరవద్యం నిరంజనమ్", టసత్యకామ స్సత్యసంకల్ప:", "యస్సర్వజ్ఞస్సర్వవిత్", "యోమామజమనాదిం చ వేత్తిలోకమహేశ్వరమ్", "పర: పరాణాం సకలాయనత్ర క్లేశాదయస్సంపతి రాపరేశ:" ఇత్యాదిశ్రుతిస్మృతుల్లో నిరస్తనిఖిలదోషగంధముగల సర్వజ్ఞసత్యసంకల్పత్వాద్యుభయలక్షణస్వరూపమవగతమౌటచేపరబ్రహ్మకుస ర్వాంతర్యామిత్వం చేత అవస్థితమైన దోషగంధముసంభవించదు. మరేమ నిన సర్వనియమనరూపలీలారసమును వహించడమే.

సూత్రార్థము - [న స్థానతోఽపి పరస్య] పృథివ్యాదులందతర్యామిగానుం డునను, పరబ్రహ్మ ఆయా స్థానములందుండుటచే జీవునికి ఏ దోషాలుచె ప్పబడినవో అవు సంభవించవు. ఎట్లన్న [ఉభయలింగం సర్వత్ర హి] హి - హేతువు ఏ కారణమువల్ల, సర్వత్ర - శ్రుతిస్మృతులయందును నిరస్తనిఖిలదోషత్వసమస్తకల్యాణగుణాత్మకత్వరూపోభయలింగమో ఆ హేతువునుబట్టి ఉభయ లక్షణముగల పరబ్రహ్మమని తెలియబడినది.

326. భేదాదితిచేన్న ప్రత్యేకమతద్వచనాత్ (3-2-12)

అర్థము - భేదాత్ - స్థితిభేదమువలన, ఇతిచేన్న - జీవునివలె పర మాత్మకి దోషముకూడదు, ప్రత్యేకం - ప్రతిపర్యాయము, అతద్వచ నాత్ - దోషాభావముచెప్పటవలన. ఏ ప్రకారము జీవుడు స్వత: అపహ తపాప్మత్వాదిగుణములుగలవాడైనను దేవాదిశరీరసంబంధస్థితివల్ల చెప్ప

బద్ధదోషసంబంధిత్వంగలదో ఆ ప్రకారమే పరబ్రహ్మకును "యస్య పృథివీశరీరమ్" ఇత్యాదుల్లో " స త ఆత్మా అంతర్యామ్యమృత:" అని అంతర్యామికి దోషత్వముచెప్పుచున్నది. జీవునికి పరమాత్మసంకల్పమువల్ల స్వరూపమాచ్ఛాదితమని చెప్పబడుచున్నది. గాన శరీరసంబంధం ఉండినను పరబ్రహ్మకాదోషములు సంభవిచవు.

327. అపి చైవమేకే (3-2-13)

అర్థము - ఏకే - కొన్నిశాఖలు, ఏవమపి చ - ఇదే ప్రకారము చెప్పును. మరియు ఈ జీవ పరమాత్మలకు ఏకశరీరమునందే శరీరులుగానుండుటచే దోషసంబంధిత్వం, దోషరహితత్వం ఏది చెప్పబడినదో అదే అర్థమును కొన్నిశాఖలు స్వశబ్దముచే చెప్పుచున్నవి. "ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానంవృక్షం పరిషస్వజాతే। తయోరన్యం పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్ అన్యోభిచాకశీతి" అని. మనుష్యాది శరీరములందు శరీరియగు జీవునికి నామరూపములు పొందటముచేత కర్మవశ్యత్వమందు హేతువగును. అది పరబ్రహ్మకు కర్మవశ్యత్వముచేత ఏ ప్రకారము కర్మమఫలము అనుభవమనగా చెప్పుచున్నారు.

328. అరూపవదేవహి తత్ప్రధానత్వాత్ (3-2-14)

అర్థము - తత్ - పరబ్రహ్మ, ప్రధానత్వాత్ - నియామకత్వమువలన, అరూపవదేవ హి - రూపరహితమగును. మనుష్యాదిశరీరములందు శరీరిగాయుండినను ఆ బ్రహ్మ రూపరహితమై నదే. ఎట్లన్న ప్రధానత్వాత్ - నిర్వాహకత్వమువలన, జీవునికి నామరూపప్రాప్తిపూర్వకముగా కర్మఫలానుభవమును నిర్వహింపజేయుటకు పరబ్రహ్మ ఆయా శరీరములయందు శరీరిగా ఉండును. "యస్య పృథివీ శరీరమ్,

యస్యాత్మా శరీరమ్, య· ఆత్మానమంతరో యమయతి" "అంత. ప్రవిష్ట శ్శాస్తా జనానాం సర్వాత్మా" అని కావున ఉభయలింగము పరబ్రహ్మమే
తాత్పర్యము - దేహాంతప్రవిష్టుడై, అన్యులకదృష్టుడై పరమాత్మ శాసన ముచేయుచుండును "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" అని ప్రకాశమొ క్కటే బ్రహ్మస్వరూపమని చెప్పబడుచున్నది ఎట్లు ఉభయలింగమనగా చెప్పుచున్నరు

329. ప్రకాశవచ్చావైయ్యర్థ్యాత్ (3-2-15)
అర్థము - ప్రకాశవత్ - ప్రకాశమునకు బ్రహ్మస్వరూపమువలె, అవై యర్థ్యాత్ - వైయర్థ్యము లేకపోవుటవలన కల్యాణగుణవత్వము స్వీక రింపబడును. ఏ ప్రకారము "సత్యంజ్ఞానమ్" అను వాక్యమునకు వ్యర్థత్వ ములేకపోవుటకు ప్రకాశమే బ్రహ్మస్వరూపమని తెలియబడుచున్నదో ఆ ప్రకారము "యస్సర్వజ్ఞస్సర్వవిత్ పరాశ్యశక్తిర్వివిధైవ శ్రూయతే" అనువా క్యానికి వైయర్థ్యము లేకపోవుటవలన కల్యాణగుణాకరత్వమున్ను బ్రహ్మకు స్వరూపమని తెలియుచున్నది. కావున ఉభయలింగము పరబ్ర హ్మమే.
తాత్పర్యము - శ్రుతులయందు వైయర్థ్యములేనందున బ్రహ్మమునకు కల్యాణగుణాకరత్వము గ్రహింపబడుచున్నది.

330. ఆహ చ తన్మాత్రమ్ (3-2-16)
అర్థము - తన్మాత్రమ్ - ప్రకాశస్వరూపమాత్రమునే, ఆహ చ - సత్యమనెడి శ్రుతి చెప్పు చున్నది. "సత్యంజ్ఞానమ్" అనువాక్యము, బ్రహ్మ జ్ఞానస్వరూపమని ఇంతమాత్రంచెప్పినది. మరల కల్యాణగుణాకర త్వబ్రహ్మస్వరూపమును నిషేధించదు.

331. దర్శయతిచాథోऽపి స్మర్యతే (3-2-17)

అర్థము - దర్శయతిచ - శ్రుతులు చెప్పును, అథాపి - అనంతర మందును, స్మర్యతే - స్మృతులున్ను చెప్పుచున్నవి వేదాంతవాక్యస మూహము నిరస్తనిఖిలదోషత్వము, కల్యాణ గుణాకరత్వమును చూపించు చున్నవి "నిష్కళం నిష్క్రియంశాంతం నిరవద్యం నిరంజనమ్" "తమీశ్వ రాణాం పరమ మహేశ్వరమ్। తం దేవతానాం పరమం చ దైవతమ్" ఇత్యాదులు. "యో మామజమనాదిం చ వేత్తి లోకమహేశ్వరమ్", "అహం కృత్స్నస్య జగతః ప్రభవ. ప్రళయస్తథా। మత్తః పరతరం నాన్యత్"" ఇత్యా దులు

332. అతఏవ చ ఉపమా సూర్యకాదివత్ (3-2-18)

అర్థము - అతఏవ చ - అకారణమువలన, సూర్యకాదివత్ - జల సూర్యాదులవలెనే, ఉపమా - సాదృశ్యము అనగా సూర్యప్రతిబింబసా దృశ్యమని తెలియవలయును ఏ కారణమువల్ల పరబ్రహ్మకు నిరస్తసమస్త దోషములచేత, కల్యాణగుణాశ్రయత్వముచేత ఉభయలింగత్వమువల్ల పృదివ్యాది స్థానములయందుండినను వానివలన ప్రయుక్తమైన దోషసం బంధములేదో ఆ కారణమువలన శాస్త్రములయందు జలసూర్యాదుల యొక్క సాదృశ్యము చెప్పబడియున్నది "ఆకాశమేకం హి యథా ఘటా దిషు పృథగ్భవేత్। తదాత్మైకోప్యనేక జలాధారేష్వివాంశుమాన్" ఇత్యాదు లు

తాత్పర్యము - పరబ్రహ్మమునకు నిరస్తనిఖిలదోషభావముచేతను, కల్యా ణగుణాకరత్వము చేతను. పృదివ్యాదిస్థానమునందుండినను తత్ప్రయుక్త దోషము ఆకాశసూర్యాదులవలె సంభవించదు.

333 అంబువదగ్రహణాత్తు న తదాత్వమ్ (3-2-19)

అర్థము - అమ్బువత్ - ఉదకమందు సూర్యునివలె, అగ్రహణాత్ - గ్రహణంలేకపోవుటచే, న తథాత్వమ్ - తద్రూపత్వములేదు. తుశబ్దము చోద్యమును సూచనచేయుచున్నది ఉదకమందున్న తెట్టువలె గ్రహణము లేకపోవుటచే ఏ ప్రకారం ఉదకమందు సూర్యుడు లేకపోయినను భ్రాంతి చేత అచ్చటనుండువానివలె గ్రహింపబడునో గ్రహింపబడునో ఆ ప్రకారం పృథివ్యాదులందు పరమాత్మ గ్రహింపబడడు "య· పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యామంతర" యని పరమార్థత్వముగా స్థితిగ్రహింపబడును కనుక యారీతికాదు. సూర్యునివలె తత్ప్రయుక్త దోషంయొక్క అభావము పరమాత్మకులేదు, యదార్థముగానుండుటచే పరిహరించుచున్నారు.

334. వృద్ధిహ్రాసభాక్త్వమంతర్భావాదుభయసామంజస్యాదేవం దర్శనాచ్చ **(3-2-20)**

అర్థము - అంతర్భావాత్ - పరమాత్మకు పృథివ్యాదులందు అంతర్భావమువలన, వృద్ధిహ్రాస భాక్త్వం - వృద్ధిక్షయప్రాప్తిని నివారణచేయబడును. ఇదెట్లుతెలియబడునన్న, ఉభయసామంజస్యాత్ - రెండు దృష్టాంతమువకు సమంజసమువలన, ఏవం - ఈ ప్రకారం, దర్శనాచ్చ - సాదృశ్యముచెప్పుటవలన. పృథివిమొదలైన విషమస్థానములందుండినను పరమాత్మకు తదంతర్భావాత్ - అక్కడ అంతర్భావము వలన దానివలన సంభవించిన వృద్ధిక్షయములను పొందడము. "జలధారేష్వివాంశుమాన్"అనే దృష్టాంతముచేత నివర్తింపజేయబడును. ఇదెట్లు తెలియునన్న [ఉభయ సామంజస్యాదేవం] ఉభయదృష్టాంతముల ఉపాదానసమంజసత్వము వలన ఈ ప్రకారము తెలియబడుచున్నది. "ఆకాశమేకం హి యథా ఘటాదిషు పృథగ్భవేత్" అని ఘటకరకాదులలో విషమంబుగనుండు ఆకాశమును, "జలాధారేష్వపివాంశుమాన్" అని యదార్థముగాలేని సూర్యుని ఈ యుభయమును దృష్టాంతంగా తీసుకొని "తథాత్మేకోప్యనేకస్థ" అని నిగమనముచేయుటవలన ఆయా స్థానప్రయుక్తవృద్ధి

ప్రాసప్రాప్తినివర్తనమాత్రమే వివక్ష చేయబడినదని తెలియబడుచున్నది. మరియొకస్థలమందు దృష్టాంతదార్ష్టాంతములకు సర్వ సామ్యమభావమైనను సింహైవమాణవక ఇత్యాదుల్లో దృష్టాంతోపాదానముయొక్క దర్శనంచే తెలియబడుచున్నది. "అధాత ఆదేశో నేతి నేతి" ఇత్యాదులచే పూర్వమందు ప్రకృతమైన మూర్తామూర్తరూపమైన ప్రపంచమునకు బ్రహ్మస్వరూపముయొక్కనిషేధత్వమువల్ల నిష్ప్రపంచమైన సన్మాత్రమే బ్రహ్మము. ఉభయలింగముగలదిగాదనిశంకించి సమాధానము చెప్పుచున్నారు

335. ప్రకృతైతావత్వం హి ప్రతిషేధతి తతో బ్రవీతి చ భూయ: (3-2-21)

అర్థము - ప్రకృత - పూర్వమందు స్మృతమైన, ఏతావత్త్వం - ఇంతమాత్రంబ్రహ్మమునకు నిషేధమగును, తత: - పూర్వమందుచెప్పబడినటువంటిదన్నను, భూయ - అధికంగా, బ్రవీతిచ - చెప్పుచున్నది. హి శబ్దం హేతువాచకము "ద్వేవావ బ్రహ్మణోరూపే మూర్తంచామూర్తమేవ చ" ఇత్యాదులందు స్థూలసూక్ష్మప్రపంచమునకు బ్రహ్మరూపత్వముచే ప్రమాణాంతరమందు చెప్పబడనిదానికచ్చట ఏరూపముగా ఉపదేశముండుటవలన నిషేధము సంభవించదు. ప్రకృతమందింతమాత్రమే బ్రహ్మమునకు నిషేధంకల్గుచున్నది. పూర్వమందుప్రకృతమైనంత మాత్రం కల్గినది బ్రహ్మముకాదని "అదాత ఆదేశో నేతి నేతి" అనుస్థలమందు ప్రతిపాదించ బడినదనియర్థము. [తతో బ్రవీతి చ భూయ:] తత - పూర్వోక్తమైన ఆధిక్యమును వాక్యశేషమును చెప్పుచున్నది "నహ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్తి అధనామధేయం సత్యస్య సత్యమితి ప్రాణావై సత్యం తేషామేషసత్యమితి" ఇని నేతినిర్దిష్టమువల్ల బ్రహ్మమునకన్యము లేదనియర్థము. సత్యస్య సత్యమని బ్రహ్మయొక్క నామధేయము, దానివల్ల నిశ్చయకధనము ప్రాణావై సత్యమ తేషామేవసత్యమని ప్రాణసాహచర్యమువలన జీవాత్మలు ప్రాణములు అవి అంతరిక్షాదులవలె ఉత్పత్తికనర్హములగుటచే

సత్యము. వానికంటే ఇతడు సత్యము. వారు కర్మానుగుణమైన దేహసంబంధముచేత జన్మగలవారు. అవి ఇతనికి లేవుగనుక వారియందు ఇతడు సత్యము. జ్ఞానసంకోచాదివికారములును సంభవింపవు. ఈ కారణంచే ప్రమాణాంతరం చేత తెలియబడనిస్వరూపముగలబ్రహ్మమునకు మూర్తామూర్తప్రపంచక్రమముచేత ఉపదేశము ఉండుటచే మరియొకప్రకారవిశేష ఉపదేశమువల్లను "అథాత ఆదేశో నేతి నేతి" అని పూర్వ ప్రకృమైన ఇయత్తాబబ్రహ్మమునకు నిషేధముచెప్పబడుచున్నదనియర్థము. ఓయీస్వభావంగా ప్రత్యక్షమువల్ల నిర్విశేషచిన్మాత్రమే గ్రహింపబడుచున్నది. దానికంటే అతిరిక్తమైనభ్రాంతిచేత తోచెడివిశేషమునారోపముచేసి "నేతినేతి" యని నిషేధముచెప్పుచున్నదన్న చెప్పుచున్నారు

336. తదవ్యక్తమాహ హి (3-2-22)

అర్థము - తత్ బ్రహ్మము, అవ్యక్తం - అస్ఫుటమని, ఆహ హి - శ్రుతిచెప్పెను. ఆ బ్రహ్మము ఏ ప్రమాణముచేతనూ వ్యక్తముకాదు. అట్లే శ్రుతిచెప్పుచున్నది. "న సంధృశే తిష్ఠతి రూపమస్య" ఇత్యాదులందు.

337. అపి సంరాధనే ప్రత్యక్షానుమానాభ్యామ్ (3-2-23)

అర్థము - ప్రత్యక్షానుమానాభ్యాం - శ్రుతిస్మృతులచేతను, సంరాధనేఽపి - ధ్యానమందు పరమాత్మతెలియునని నిశ్చయింపబడినది. మరియు సంరాధనమందే పొందబడుచున్నది. సంరాధనం - చక్కగా ప్రీతితో గూడినభజనము, ఉపాసనమని తాత్పర్యము ఉపాసనరూప భగవత్ప్రీతిజనకమైన నిమిత్తమువినా మరిదేనిచేతను పొందబడెడువాడుకాడని శ్రుతిస్మృతుల చేత తెలియబడుచున్నది. "నాయమాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన యమేవైషవృణుతే తేన లభ్య:", "నాహం వేదర్నైతపసా న దానేన న చేజ్యయా - భక్త్యాతు అనన్య

యాశక్య:" అని కనుక ఏ ప్రమాణముచేతను అవ్యక్తరూపముకలవాడగుట చేతను బ్రహ్మకు "ద్వావే బ్రహ్మణో రూపే" ఇత్యాదులందు బ్రహ్మము నకు ప్రకారతయా జగదైశ్వర్యము ఉపదేశముచేయహడినది. "నేతినేతి" అని నిషేధింపబడలేదు మరేమనిన ప్రకృత ఇయత్తామాత్రమే నిషేధింప బడుచున్నది

338. ప్రకాశాదివచ్చావైశేష్యం ప్రకాశశ్చ కర్మణ్యభ్యాసాత్ (3-2-24)

అర్థము - కర్మణి - ధ్యానకర్మయందు, అభ్యాసాత్ - అభ్యాసము వలన, ప్రకాశశ్చ - దర్శనంకల్గి, ప్రకాశాదివత్ - జ్ఞానానందాదుల వలె, అవైశేష్యం విశేషాభావం తోచుచున్నది. ఈ కారణమువలన జ్ఞానానందాదువలె జగదైశ్వర్యమున్ను బ్రహ్మయొక్కరూపము ఏ వామదే వాదులకు ధ్యానరూపకర్మయందభ్యాసమువలన ప్రకాశముకల్గనేమో, దర్శనముబుట్టెనో వారలదర్శనమందు ప్రకాశాదివత్ - జ్ఞానాదులకు న్నట్లే జగదైశ్వర్యమునకు అవిశేష్యము తోచుచున్నది. "తద్ధేతత్పశ్యన్నృ షిర్వామదేవ: ప్రతిపేదే అహం మనురభవం సూర్యశ్చాహం కక్షీవాన్" ఇత్యాదులందు.

339. అతోనంతేన తథాహి లిఙ్గమ్ (3-2-25)

అర్థము - అత. - ఆ కారణమువలన, అనంతేన - కల్యాణగుణసమూ హముచేత యోగము సిద్ధించెను, తథా - అట్లైనను, లింగంహి - ఉభయలింగముగలదే బ్రహ్మ. అత:, అనంతేన - కల్యాణగుణసమూహ ముచేతయోగము బ్రహ్మకు సిద్ధించెను. ఆ ప్రకారమైన ఉభయలింగమే పరబ్రహ్మ. అధికరణసంగ్రహము - జీవునివలేపరమాత్మకు జాగరాదిస ర్వావస్థల్లో అవస్థానముక్తమైనందున తత్ప్రయుక్తదోషాలు సంభవించునని శంకించి సర్వావస్థావస్థితమైన బ్రహ్మమునకు అఖిలహేయ ప్రత్యనీకత్వక

ల్యాణైకతానత్వములనే ఉభయలింగము శ్రుతిశతసమధిగతమౌటచే తత్ప్రయుక్త దోషములు సంభవించదనినిర్ణయింపబడినది.

80. అహికుండలాదికరణము (3-2-4)

340. ఉభయవ్యపదేశాత్త్వహి కుండలవత్ (3-2-26)

అర్థము - అహి - సర్పమునకు, కుండవలత్ - కుండలబావము వలె బ్రహ్మస్వరూపమునకు అచిద్రూపముచేతస్థితి, అచిత్తునకు బ్రహ్మ రూపముచేతస్థితి, ఉభయవ్యపదేశాత్ - ఏకత్వ నానాత్వవ్యపదేశమువ లన అగును "ద్వేవావ బ్రహ్మణో రూపే" ఇత్యాదులలో చెప్పబడిన అచి ద్వస్తువునకు బ్రహ్మరూపత్వము, బ్రహ్మస్వరూపమునకు అచిద్వస్తువుచే పరిణామముచే అగుచున్నదా లేక పరబ్రహ్మయందు అచిద్వస్తువుయం దును ఏకజాతియోగమువలననా లేక జీవునివలె బ్రహ్మశరీరత్వముచేత బ్రహ్మశరీరత్వముచేతనాయని సంశయము. భిన్నత్వ అభిన్నత్వరూపోభ యవ్యపదేశములకు ఉపపత్తికొరకు బ్రహ్మఅచిద్రూపముచేత పరిణ మించు చున్నదని మొదటిపక్షము. ఆ ప్రకారమైనను బ్రహ్మకు నిర్దోషత్వా దులు బాధపెట్టుచున్నదని ఏకజాతియోగముచేతనని రెండవపక్షము. ఇట్లైన "ఆత్మైవేదం సర్వమ్", "బ్రహ్మైవేదం సర్వమ్" అని బ్రహ్మస్వరూ పమునకే సర్వశబ్దవాచ్యత్వముయొక్క వ్యపదేశమునకుబాధకలగని లోక మందొక్కగోవు ఖండమనియు, ముండమనియు, పూర్ణశృంగమనియు సర్వ గోవ్యక్తులకు వాచకమైన శబ్దముచేత చెప్పబడుచున్నది. కావిన జీవునికి అట్లే బ్రహ్మశరీరత్వముచేతను అచిద్వస్తువుకు బ్రహ్మంశత్వమని సిద్ధాం తము. సూత్రార్థము - తుశబ్దమవధారణార్థకము సర్పమునకు కుండలభా వంవలే బ్రహ్మస్వరూపానికి అచిద్రూపముచేతస్థితి ఎట్లన్న ఉభయవ్యప దేశాత్ - నానాత్వైత్వవ్యపదేశములను చెప్పుటచే.

341. ప్రకాశాశ్రయవద్వా తేజస్త్వాత్ (3-2-27)

అర్థము - తేజస్త్వాత్ - తేజస్త్వముచేత, ప్రకాశాశ్రయవద్వా - ప్రకాశాశ్రయమువలె, ఏకజాతి యోగముండును వా శబ్దము అనంతరమందు చెప్పబడినదానికి వ్యావృత్తమనియర్థము.ఏ ప్రకారము ప్రకాశమునకు తదాశ్రయవస్తువునకు తేజస్త్వముచేత ఏకజాతియోగమువలన అభిన్నత్వము భిన్నత్వము రెడుయున్నదో ఆ ప్రకారము అచిద్బ్రహ్మలకుండును

342. పూర్వవద్వా (3-2-28)

అర్థము - పూర్వవద్వా - పూర్వము బ్రహ్మకు నిర్దోషత్వముచెప్పబడిన ప్రకారంగనైనను. వాశబ్దము పక్షద్వయవ్యావృత్తిఫలకమనియర్థము. పూర్వవత్ - ఏ ప్రకారం "అంశో నానావ్యపదేశాత్" ప్రకాశాదులకొరకు బ్రహ్మకు నిర్దోషత్వము సిద్ధించెడికొరకు ప్రకాశజాతిగుణ - శరీరము వలె భిన్నముగానుండడమునకు అర్హమైన విశేషణత్వముచే జీవునికి బ్రహ్మాంశత్వం చెప్పబడినదో అట్లే అచిద్వస్తువుకు అచిద్వాచకశబ్దము చేత అచిద్విశిష్టమైనవస్తువే బ్రహ్మమని చెప్పబడినది. "ఆత్మైవేదం సర్వమ్" అని అభేదవ్యపదేశమునకుపపత్తి విశేషణవిశేష్యములకు స్వరూపస్వభావములయొక్క భేదజ్ఞానముకొరకు విసేషణవిశేష్యములభేదముచే వ్యపదేశము ఉపపన్నమౌను. "క్షరంత్వవిద్యాహ్యమృతం తు విద్యా విద్యా విద్యే ఈ శయతే యస్తుసోన్య" అని బ్రహ్మమునకు నిర్దోషత్వము చెప్పబడెను.

343. ప్రతిషేధాచ్చ (3-2-29)

అర్థము - ప్రతిషేధాచ్చ - బ్రహ్మమునకచిద్ధర్మనిషేధమువలన. "స వా ఏషమహానజ ఆత్మాஉజరోஉమర:", "న్యాసజరయైతజ్జీర్యతి", "విజరరో విమృత్యు:" ఇత్యాదులందు బ్రహ్మకు అచిద్ధర్మములయొక్క నిషేధముచే విశేషణవిశేష్యభావములచే అంశాశీభావమనితాత్పర్యము. అధికరణ

సంగ్రహము - అచిద్వస్తురూపేణ పరిణతము బ్రహ్మమే తాగావలెను లేక బ్రహ్మయందును, అచిద్వస్తువందును, ఏకజాతియోగముచేత ఐకజాతికవస్తువుతాగావలెను భిన్నాభిన్నత్వోభయవ్యపదేశముగూడా కావలసిన దనిశంకించి "అంశోనానావ్యపదేశాత్" అనే అధికరణన్యాయముచే జీవుని వలె శరీరాత్మభావముకల్గినదై అందుచే భిన్నాభిన్నత్వవ్యపదేశము కూడుటచే అచిద్వస్తువు బ్రహ్మశరీరమని నిర్ణయించబడినది

81. పరాధికరణము (3-2-5)

344. పరమతస్సేతూన్మానసంబంధ భేదవ్యపదేశేభ్య: (3-2-30)

అర్థము - అత: - ఈ బ్రహ్మకంటే, పరం - వ్యాప్యమైన వస్తువున్నదనియు, సేతు - సేతువని, ఉన్మాన - అపరిమితమననియు, సంబంధ - సంబంధముగలదనియు, భేద - భేదముగలదనియు, వ్యపదేశేభ్య - చెప్పుటచేననియొకడు తెలియును. "యతో వా ఇమాని" ఇత్యాదుల్లో జగజ్జన్మాదికారణత్వము చెప్పబడినబ్రహ్మకంటే భిన్నమైన మరో తత్వమున్నదా లేదాయని సంశయము. ఇంతకంటే పరము ఉన్నదని పూర్వపక్షము. "అథ య ఆత్మా స సేతు." అని దీనికి సేతుత్వవ్యపదేశమువలన "ఏతం సేతుం తీర్త్వా" అని దీన్నిదాటుటకు యోగ్యమైన ప్రకారము చెప్పటవలన దీనికంటే భిన్నమున్నదని తెలియబడుచున్నది "చతుష్పాత్ బ్రహ్మశోడశకలం " అని పరిమితవ్యపదేశమువలన అపరిమితమైనది మరియొకటియున్నదని తోచుచున్నది "అమృతస్యైష సేతు:" అని ప్రాపకత్వము చెప్పుటచే దీనిచేత ప్రాప్యమైనది మరియొకటున్నదని ప్రాప్యప్రాపకరూపమైన సంబంధమువలన తోచు చున్నది. ఆ ప్రకారము "తేనేదం పూర్ణం పురుషేణ సర్వం తతో యదుత్తరతరమ్" అని పురుషశబ్దముచే చెప్పబడినబ్రహ్మకంటే ఉత్తరత్వముచే భేదముచెప్పుటచే మరియొకటున్నది. సిద్ధాంతము - "నహ్యేతస్మాదితి నేత్యన్యపరమస్తి" ఇతి

నేతియని నిర్దిష్టమైన మూర్తామూర్త రూపమైనబ్రహ్మకంటే మరియొకపరం లేదని పరతత్వంయొక్క నిషేధముచే కారణమైన బ్రహ్మ కంటే భిన్న మైన పరవస్తువులేదు. సేతువ్యపదేశమందునను "ఏషాం లోకానామసంభే దాయ" అనగా ఈ లోకములకు అసంకరత్వముచేత జేయబడినది. "ఏతం సేతుంతీర్త్వా" యని తరతి ధాతువునకు వేదమును దాటును యనే ప్రకారము ప్రాప్తివాచకము, " చతుష్పాద్బ్రహ్మ శోడశకలం " అని యున్మానవ్యపదేశమున్ను - " వాక్పాదశ్చక్షు:పాద: " యను ప్రకారము పాసనము కొరకు - అపరిమితమైనను తత్తద్దేశ సంబంధిత్వముచే వున్మితత్వాను సంధానము సంభవిస్తున్నది " అమృతస్యైష సేతు: " యని తనకే యమృతత్వ స్వరూపమునకు తానే ప్రాపకమని చెప్పబడుచున్నది. "యమేవైషవృణుతే తేసలభ్య " ఇత్యాదిశ్రుతులందు "తతో యదుత్తర తరం" అనియూ "తేనేదం పూర్ణం" అని నిర్దుష్టుడైనపురుషునికంటే అన్య మున పరతత్వము చెప్పలేదు మరేమనిన "తమేవం విద్వానమృత ఇహ భవతి। నాన్య.పంధా విద్యతే అయనాయ" అని పూర్వమందు ప్రతిజ్ఞచే యబడినది పురుషజ్ఞానమునకు అమృతత్వ హేతుత్వము అన్యమునక మూర్ధత్వము ఈ రెంటిని సహేతుకముగా ఉపసంహారము చేయుచు న్నది "యస్మాత్పరం నాపరమస్తి కిఞ్చిత్" అనియారంభించి "తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్" అని పురుషునికి సమస్తంకంటే పరత్వము అన్యమునకు పరత్వాభావము ప్రతిపాదించి తత. - అహేతువునిబట్టి ఉత్త రతరం శ్రేష్ఠమైన పురుషత్వమున్ను అదేరూపము అనామయము. "య ఏతద్విదు అమృతాస్తే భవంతి అథేతరేదు: ఖమేవాపి యన్తి" అని పూర్వము ప్రతిజ్ఞచేయబడినదే ఉపసంహారముచేయబడినది.

సూత్రార్థము - [పరమత·] "జన్మాద్యస్య యత " అనియారంభించి "అతోఽనంతేన తథాహి లింగమ్" అనువరకు ప్రతిపాదనచేయబడినసమస్త జగత్తుకు కారణము సర్వాంతర్యామి. నిఖిలనిరస్తదోషగంధముగల అనవధి

కాతిశయము అనంతకల్యాణగుణాలకు ముఖ్యాధారుడైన పరబ్రహ్మకంటే పరమైనవస్తువున్నదని ఒకరు తెల్పును. ఎట్లన్న [సేతూన్మానసంబంధభేద వ్యపదేశేభ్య] అని వీనియర్థము పూర్వమే వ్యాఖ్యానముచేయబడినది

345. సామాన్యాత్తు (3-2-31)
అర్థము - సామాన్యాత్తు - సేతుసాదృశ్యమువలన పరబ్రహ్మకంటే పరములేదు. తుశబ్దము పక్షమును వ్యావృత్తిచేయుచున్నది. సేతుత్వవ్యపదేశమైతే ఆ బ్రహ్మకంటే పరును తోపింప చేసేదిలేదు. సేతుసామాన్యాత్ - సాదృశ్యరూపమువలన, అనగా జగద్ధారణరూపమైన సాదృశ్యమువలన బ్రహ్మమునకు ఆప్రకారము వ్యపదేశమని శ్రుతియే సేతుశబ్దమును చెప్పుచున్నది "అథ య ఆత్మా స సేతుర్విధృతిరేషాం లోకానామసంభేదాయ" అని యేయే స్వభావముగల లోకములు సృజింపబడినవో ఆయా స్వభావములుగల అసాంకర్యముకొరకు సమస్తలోకములను భరించునుగనుక సేతువువలె సేతువని చెప్పబడుననియర్థము

346. బుద్ధ్యర్థ: పాదవత్ (3-2-32)
అర్థము - పాదవత్ - వాక్పాదశ్చక్షుపాదమువలె, బుద్ధ్యర్థ: - ఉపాసనకొరకైనది. "చతుష్పాద్ బ్రహ్మ" , "పాదోస్య విశ్వా భూతాని" అనే ఉన్మానవ్యపదేశము అట్లు సంధానముకొరకు "వాక్పాదశ్చక్షుపాద:" అను ప్రకారమని తెలియవలయును. అపరిమితస్వరూపంగల బ్రహ్మకు అనుసంధాలముకొరకైనను ఏప్రకారం పరిమితత్వమనగా చెప్పుచున్నారు.

347. స్థానవిశేషాత్ప్రకాశాదివత్ (3-2-33)
అర్థము - ప్రకాశాదివత్ - ప్రకాశము మొదలైనవానివలె, స్థానవిశేషాత్ - ఆయాస్థానాలయొక్క విశేషంవల్ల పొందబడిన వాగాది స్థానవిశేషంయొక్క సంబంధంచే ఆయాస్థానసంబంధిత్వంచే అవచ్ఛిన్నమైన అను

సంధానముగూడుచున్నది ఏ ప్రకారము విస్తారమైన ప్రకాశమునకు ఆకాశ మునకు గవాక్షిఘటాదులవలె

348. ఉపపత్తేశ్చ (3-2-34)

అర్థము - ఉపపత్తేశ్చ - ఉపపత్తిసంభవించుటవలన. "అమృతస్యైష సేతు " అని అమృతమైన తనకుతానే ప్రాపకుడని సేతుత్వవ్యపదేశము నకు ఉపపత్తికల్గుటచే మరొక పరమున్నదనే కల్పనగూడదు. "నాయ మాత్మా ప్రవచనేన లభ్యో న మేధయా న బహునా శ్రుతేన। యమేవైష వృణుతే తేనలభ్య. తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్" అన్నచో ఇదే అర్థము ధృవమౌచున్నది

349. తథాన్యప్రతిషేదాత్ (3-2-35)

అర్థము - తదా - ఆప్రకారము, అన్య - పరమపురుషునికంటే అన్యునికి, ప్రతిషేధాత్ - నిషేధమువలన. "తేనేదం పూర్ణం పురుషేణ సర్వం తతో యదుత్తరతరమ్" అని పరమపురుషునికంటే అనుయ్నుకు పరత్వముచెప్పలేదు "నతస్యే శేకశ్చన","నహ్యేతస్మాత్" అని దీనికంటే పరములేదు "యస్మాత్పరం నాపరమస్తి కించిద్యస్మాన్నాణీయో న జ్యాయోస్తి కశ్చిద్యస్మాదపరం పరంనాస్తి" అని. ఇత్యాదులందు పురుషుని కంటే అన్యమునకుప్రతిషేధం చేయుటనుబట్టి "తతో యదుత్తరతరమ్" అని ఏ కారణమువలన పురుషత్వముశ్రేష్ఠమో ఆ హేతువువలన ఉత్తరత రమైన పురుషత్వము అదేరూపము అనామయమని వ్యాఖ్యానము చేయ బడినది "య ఏతద్విదురమృతాస్తేభవంతి" అని "తమేవం విదిత్వాతిమృ త్యుమేతి నాన్య పంథాయనాయ విద్యతే" అని ప్రతిజ్ఞచేయబడినదే ఉప సంహారముచేయబడినది "న తస్యేశకశ్చన తస్య నామమహద్యశ:" అని పురుషతత్వమును చెప్పుచున్నది అనంతరం "అద్భ్యస్సంభూతో హిర

ణ్యగర్భ ఇత్యష్టావ" అని అని పురుషతత్వవాచకములైన వాక్యాలతో ఏక వాక్యత్వాంగీకారమువలన "అద్భ్యస్య పారే యమంతస్సముద్రే కవయోఽవయంతి" అని ఉపక్రమమువలన.

350. అనేన సర్వగతత్వ మాయామశబ్దాదిభ్య: (3-2-36)

అర్థము - అనేన - బ్రహ్మచేతసమస్తమునకున్ను, గతత్వం - వ్యాప్తత్వం, ఆయామశబ్దాదిభ్య: -సర్వవ్యాప్తవాచిశబ్దాదులవల్ల తెలియబడును "తేనేదం పూర్ణం పురుషేణ సర్వమ్", "అంత: బహిశ్చ తత్సర్వం వ్యాప్య నారాయణ. స్థిత.", "నిత్యం విభుం సర్వగతంసూక్ష్మంతదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యంతి ధీరా:" అనే అనేక ఆయామశబ్దములచేత సర్వవ్యాప్తివాచకాలు అయిన వాటిచేత తెలియబడెడిదై ఇతనికంటే పరమును వారించుచున్నదని అర్థము. ఆది శబ్దమువలన "ఆత్మైవేదం సర్వమ్" ఇత్యాదులు గ్రహింపబడుచున్నవి. అత: - ఈ కారణంచే "యతో వా ఇమాని భూతాని" అనువాక్యాలచే తెలియబడినజగత్తుకు నిమిత్తోపాదానకారణ - భూతమైనబ్రహ్మకంటే పరమైనదిలేదు.

అధికరణ సంగ్రహము - జగజ్జన్మాదికారణతయా దృష్టపరబ్రహ్మవస్తువు కంటే పరవస్తువును సేతూన్మానసంబంధభేదవ్యపదేశములు చేయుచున్నదనిశంకించి కారణవస్తువుకంటే వస్త్వంతరమునకు పరత్వము "యస్మాత్పరతరం నాపరమస్తికించిత్" ఇత్యాది శ్రుతినిషిద్ధం అగుటచే సేతుత్వవ్యపదేశము సర్వలోకాసాంకర్యహేతుత్వప్రయుక్తమైనందునను, అపరిచ్ఛిన్న వస్తువుకు ఉన్మానవ్యదేశము ఉపాసనార్థమైనందునను సంబంధవ్యపదేశము తనకే ప్రాప్యత్వ - ప్రాపకత్వప్రయుక్తమౌటచేత "తతోయదుత్తరతరం" అను శ్రుతికి భేదవ్యపదేశము అర్థము కానందున జగత్కారణవస్తువుకంటే పరవస్తువులేదని నిర్ణయింపబడినది.

82. ఫలాధికరణము (3-2-7)

351. ఫలమత ఉపపత్తే: (3-2-37)

అర్థము - అత: - బ్రహ్మవలన, ఫలం - మోక్షాదిరూపఫలము, ఉప పత్తే - ఉపపత్తివల్ల అని భావము వేదమందు చెప్పబడిన యాగము, దానము, హోమము మొదలగు ఉపాసనలు "యజేత", "ఉపాసీత" అని కామికిని ముముక్షువునకు కర్తవ్యత్వముచే వినబడుచుండెడు కర్మ అపూర్వద్వారముగా భోగాపవర్గపూరఫలమునిచ్చునా లేక వానియొక్క ఆరాధన చేత సంతుష్టుడైన పరమపురుషుడే ఫలమునిచ్చునాయని సంశయము. కర్మమే ఇచ్చునని పూర్వపక్షము. లోకమందు పొందుటకుయోగ్యమైన కృషిమొదలైన కర్మములకు సాక్షాత్తుగానైనను పరంపరలచేతనైనను ఫల ప్రదత్వమువినబడుటవలన వేదమందు "యజేత స్వర్గకామ:", "ఆత్మాన మేవ లోకముపాసీత" అని కామికిని, ముముక్షువునకును కర్తవ్యత్వము చేత వినబడెడు కర్మ ఆయాఫలమందు సాధనమని తెలియబడినది. క్షణికమైనను అపూర్వము అనెడి ద్వారముచేత భోగాపవర్గమైన సమస్తఫలము నిచ్చును

సిద్ధాంతము - కర్తవ్యత్వముచేత తెలియబడినయాగాదులందు ఉపాసన యున్ను "యజ - దేవ పూజాయాం" అని తెలియబడినధాత్వర్థస్వభావ ముగల్గినదౌటవలన "వాయుమేవ స్వేన భాగధేయనోపధావతి స ఏవైనం భూతింగమయతి" అని వాక్యశేషమున్ను ""ఇష్టాపూర్తం బహుధాజాతం జాయమానం విశ్వం బిభర్తి వనస్యనాభి:", "తదేవాగ్నిస్తద్వాయుస్తత్సూర్య - స్తదుచంద్రమా:", "య తయా శ్రద్ధాయయుక్తస్తస్యారాధమీహతే। లభతే చ తత: కామాన్ మయైవ విహితాన్హితాన్" , "అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ।", "స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విందతి మానవ ", "మత్ప్రసాదాత్పరాంశాంతిం స్థానం ప్రాప్స్యసి సశాశ్వతమ్" ఇత్యాదిశ్రుతిస్మృతులవలన పరమపురుషుడే కర్మలచేత ఉపాసనచేత

పూజచేయబడినవాడై భోగాపవర్గరూపమైన ఫలమునిచ్చును. లోకమందు కృష్యాదికర్మలచేత సస్యాదులనుపుట్టించి దానిచేత భృత్యమూలముగనైనను సాక్షాత్తుగానైనను రాజును సంతోషింపజేసి వానివలననే ఇష్టార్థమును పొందుచున్నాడు. ఆప్రకారముగా పరమపురుషుడే ఫలము నిచ్చును.

సూత్రార్థము - అత· -పరబ్రహ్మకర్మలచేత ఉపాసనచేత ఆరాధితుడై తద్వారా భోగాపవర్గమైన ఫలమునిచ్చును ఎట్లన్న ఉపపత్తే· - కర్మక్షణ ధ్వంసియౌటచేత కాలాంతరములో కల్గెడిఫలం కొరకు ఉత్పాదకముకానేరదు. కనుక సర్వజ్ఞుడై సర్వశక్తిగల పరమకరుణాశాలియైన మహా ఉదారత్వముగల ఆద్యంతరహితుడైన సర్వనియామకుడైన పరబ్రహ్మతన ఆరాధనరూపమైన కర్మచేత పూజచేయబడినవాడై పలమునిచ్చునని ముఖ్యమైన ఉపపత్తిగల్గును

352. శ్రుతత్వాచ్చ (3-2-38)

అర్థము - శ్రుతత్వాచ్చ - శ్రుతియందు చెప్పుటవలనను. "స వా ఏష మహానజ ఆత్మాన్నాదో వసుదాన:", "ఏష హ్యేవానందయాతి" అని భోగాపవర్గరూపమైనఫలమును పరబ్రహ్మ ఇచ్చునని తెలియబడుచున్నది.

353. ధర్మం జైమినిరతఏవ (3-2-39)

అర్థము - అతఏవ - ఉపపత్తివలననే, ధర్మం - యాగాదిధర్మఫలమునిచ్చునని, జైమిని· - జైమినులు చెప్పుచున్నారు. యాగాదికము ఉపాసనాస్వరూపమైన ధర్మమేఫలమునిచ్చునని జైమిన్యాచార్యులు తెలియుదురు. అతఏవ - అననగా ఉపపత్తికి శ్రవణముండుటవలనయని అర్థము. లోకమందు మొదలైన కర్మలకు సాక్షాత్తుగాగాని పరంపరచేతగాని ఫలదాతృత్వ దర్శనముండుటవలన వేదమందునను ఇదేప్రకారము యుక్తమని ఉపపత్తిచేయుచున్నది. అపూర్వరరూపమైన మార్గంచేతనే సాధన

త్వము ఉపపన్నమగును. "యజేత స్వర్గకామ:", "బ్రహ్మవిదాప్నోతిప రమ్" అని కామికి కర్తవ్యత్వముచేత కర్మవిధానంతప్ప మరియొకప్రకారం ఉపపత్తిలేకపోవుటచేత కర్మయే అపూర్వద్వారముగా ఫలసాధనముగా ఫలసాధనమని తెలియబడుచున్నది

354. పూర్వం తు బాదరాయణో హేతువ్యపదేశాత్ (3-2-40)

అర్థము - పూర్వం - పూర్వం చెప్పబడిన, హేతువ్యపదేశాత్ - బ్రహ్మకు జగత్కారణత్వం చెప్పటచే, బాదరాయణ: - పరమపురుషుడే ఫలప్రదుడని బాదరాయణులు తెలియుదురు. తు శబ్దము పక్షమునతు వ్యావృత్తిజనకము. పూర్వమందు చెప్పబడిన పరమపురుషునికే ఫలప్రద త్వమును శ్రేష్ఠులైన బాదరాయణులు తెలియుదురు. ఎట్లన్న హేతువ్యపదే శాత్ - "వాయుమేవ స్వేనభాగధేయోనోపధావతి స ఏవైనం భూతిం గమయతి" అని వాయ్వాది స్వరూపముచేతనుండెడు పరమపురుషునికే ఫలప్రదత్వముయొక్క వ్యపదేశము "యోవాయౌ తిష్ఠన్" అని అతదే వాయువునందుండెడువాడని తెలియబడుచున్నది. "తదేవాగ్నిస్తద్వాయు: తత్సూర్యస్తదుచంద్రమా:" అని దీనిపరిత్యాగమందపూర్వమునకు ఫలసా ధనత్వకల్పనంచేసిన యెడల శ్రుతమునకు హానియు అశ్రుతమునకు కల్పనయునగును విధిచే అపేక్షితమైన ఫలసాధనత్వముయొక్కక్రమము వాక్యశేషముచేత తెలియబడినదైనను ఫలసాధనత్వప్రకార - కల్పనము చేయడముయుక్తముకాదు. ఎట్లైతే రాత్రియందజ్ఞాదులందు అధికారకల్ప నమో అట్లేయని అర్థము.

అధికరణ సంగ్రహము - యాగదానహోమోపాసనాది వైదికకర్మములు క్షణధ్వంసులైనను తజ్జన్యాపూర్వద్వారాభోగాపవర్గరూపసర్వఫలసాధనము లనిశంకించి కర్తవ్యతయా అవగతయా - గోపాసనాదులకున్ను ఫలప్ర దుడు పరమపురుషుడేయని శ్రుతిస్మృతిసిద్ధమైనందుచేత పరమపురు షుడే ఫలప్రదుడని నిర్ణయించబడినది.

తృతీయాధ్యాయమున ద్వితీయపాదము ముగిసెను.

తృతీయాధ్యాయము - తృతీయపాదము

83. సర్వవేదాంతప్రత్యయాధికరణము (3-3-1)

355. సర్వవేదాంతప్రత్యయం చోదనాద్యవిశేషాత్ (3-3-1)

అర్థము - సర్వవేదాంత - సమస్తవేదాంతశ్రుతులందు, ప్రత్యయం - ప్రతిపాదితమైనది, చోదనాద్యవిశేషాత్ - చోదనము మొదలైనవానికి విశేషములేకపోవుటవలన ఒక్కటనే తెలియవలయును సమస్తవేదాంతములయందు వినబడేదహరవిద్య ఒక్కటాలేకవిద్యాంతరమా అని సంశయము. అవిశేషపునశ్రవణమునకు ప్రకరణాంతరమునకున్ను విద్యాభేదమందు హేతుత్వమువల్ల విద్యాంతరమనిపూర్వపక్షము చోదనపలసంయోగరూపమైన ఆఖ్యగలవాటికి విశేషములేకపోవుటవల్ల తెలిసేవానివల్ల తిరిగి శ్రవణమునకు ఉపపత్తిగల్గుటవచే అంతమాత్రం చేతనే ప్రకరణాంతరత్వములేనిదానివల్ల విద్యలకు ఏకత్వమని.

సిద్ధాంతము - విద్యలయందుగుణములయొక్క ఉపక్రమోపసంహారచింతనకొరకు మరోశాఖ యొక్కఅధికరణమునందుచెప్పబడినన్యాయమందు సిద్ధమైనఫలముస్థిరముచేయబడినది.

సూత్రార్థము - సమస్తవేదాంతములచేతప్రత్యయమైనది ఒకదైనదహరాద్యుపాసనమే. ఎట్లన్న చోదనాదులవలెవిశేషములేకపోవుటచే

356. భేదాన్నేతిచేదేకస్యామపి (3-3-2)

అర్థము - భేదాత్ - భేదముతెలియుటవల్ల, నేతిచేత్ - విద్యలకైక్యములేదని చెప్పగూడదు, ఏకస్యామపి - ఒక్కటైనవిద్యయున్నందున అవిశేషపునశ్రుతిచే విద్యాభేదముతెలియుటవల్ల విద్యకైక్యములేదని చెప్పగూడదు. ఒకవిద్యయందును మరోశాఖయందు ప్రతిపత్పృభేదమువల్ల తిరిగిమధ్యే ప్రయోజనముగల్గినదేగాని విద్యాభేదములేదు.

తాత్పర్యము - శ్రుత్యాదివిద్యలకు భేదముండుటచే విద్యలకు భేదము గలదు, లేదని శంకించి ఒక్కవిద్యయందే శాఖాంతరముల్లో అధ్యేతృభేద మువల్ల బేదమేకాని విద్యాభేదములేదు. "తేషామేవైతాం బ్రహ్మవిద్యాం వదేత శిరోవ్రతం విధివద్యైస్తుచీర్ణం" అని అధర్వణికులకు శిరోవ్రతము యొక్క విద్యోపదేశమందు అంగత్వనియమదర్శనము విద్యాభేదమును చూపుచున్నది విద్యలకు ఐక్యమంటే అధర్వణికులకేయను నియమము ఉపపన్నముకానేరదు అనిఆసంకచేసి చెప్పుచున్నారు

357. స్వాధ్యాయస్య తథాత్వేహిసమాచారేధికారాచ్చ సవవచ్చతన్నియమ: (3-3-3)

అర్థము - స్వాధ్యాయస్య - స్వాధ్యాయమునకు, తథాత్వేహి - దాని వల్లపుట్టినసంస్కారప్రాప్తి ఉండినచో దానినియమము, సమాచారే - గ్రంథవిశేషమందు, అధికారాచ్చ - అధికారంవల్ల, సవవత్ - సవహో మము మొదలైనవానివలె, తన్నియమ - అచ్చట ఏ నియమము సంభవిం చును శిరోవ్రతము విద్యకంగముగాదు. మరేమన్న స్వాధ్యాయస్య తథా త్వే హి - స్వాద్యాయమునకు దానివల్ల పుట్టిన సంస్కారప్రాప్తియుండి పక్షమున దానినియమము "నైతత్ అచీర్ణవ్రతో ధీయతే" అని అధ్యయన సంబందమువల్ల గ్రంథవిశేషమందు "ఇదమపి వేదవ్రతేన వ్యాఖ్యాతం" అని వేదవ్రతత్వము తెలియుటచే "బ్రహ్మవిద్యాం"అనగా వేదవిద్యయని అర్థము సవవచ్చ తన్నియమ - ఏప్రకారం సవహోమములు సప్తసూ ర్యులు మొదలుగా గల్గిన విశతౌదనపర్యంతములైన అధర్వణిక ఏకాగ్నిసం బంధులచ్చట ఏమగుచున్నవో ఆ ప్రకారమే ఇదినూ అధర్వణవేదసంబం దిత్వముచేత అచ్చటనేయౌచున్నవి

358. దర్శయతి చ (3-3-4)

అర్థము - దర్శయతిచ - శ్రుతులయందీసంగతి తెలియబడుచున్నది ఉపాసనకుసమస్తవేదాంత ప్రత్యయమును శ్రుతిచూపించుచున్నది ఛాందోగ్యములో దహరవిద్యయందు "తస్మిన్యదంత" అనిచెప్పబడిన అపహతపాప్మత్వాదిగుణాష్టకములను తైత్తిరీయమందు ముఖ్యముగా "తస్మిన్ యదంతస్తదుపాసితవ్యమ్" అనిచెప్పబడినదిగనుక ఉభయస్థల మందును విద్యకైక్యము సంభవించుచున్నది

359. ఉపసంహారోऽర్థాభేదాద్విధిశేషవత్సమానేచ (3-3-5)

అర్థము - అర్థ - ఉపకారమునకు, అభేధాత్ - భేధము లేకపోవుట వలన, విధిశేషవత్ - విధిశేషత్వము చేత చేయబడిన గుణమునకు వలే, సమానేచ - దహరాద్యుపాసనము సమానమౌచునుండగా, ఉపసంహార - ఉపసంహారము చేయదగినది. ఆప్రకారము సమస్త వేదాన్తములందు దహరవిద్యయొక్క యుపాసనము సమానమైన పక్షము ఆయాయుపాసన ములందు ఒక వేదాంతమునందు చెప్పబడిన గుణమునకు అన్య వేదాం తమందుపసంహారము కర్తవ్యము ఏమనగా అర్థభేధాత్ - ఆవిద్యకంగ మౌటవలన యుపకారమునకు అభేధముండును. (విధిశేషవత్) ఒక వేదాం తమునందే వైశ్వానర విద్యాదివిధి నిషేధముచే జెప్పబడిన గుణమునకు దాని యుపకారముకొరకు యుపసంహారమగును ఆప్రకారమే మరియొక వేదాంతమందునుఆవిద్యకు అంగముకావడం అందు విశేషము లేకపో వుట వలన యుపసంహారముయుక్తము.

అధికరణ సంగ్రహము - అనేకశాఖాధీతవైశ్వానరాదివిద్యాదులు చోదనా ద్యవిశేషమువల్ల ఏకమని శాఖాంతరాధికరణన్యాయమును వక్ష్యమాణోర్థో పయుక్తంగా విద్యయందు చూపబడినది.

84. అన్యథాత్వధికరణము (3-3-2)

360. అన్యథాత్వం శబ్దాదితిచేన్నావిశేషాత్ (3-3-6)

అర్థము - శబ్దాత్ - శబ్దమువల్ల,అన్యథాత్వం - భేదముసంభవించు నని, ఇతిచేన్న - అట్లన రాదు, అవిశేషాత్ - విశేషములేకపోవుటచే. ఉద్గీదవిద్య ఛందోగులకున్ను వాజులకున్ను ఉన్నది. వాజులకైతే "హంతా సురాన్యజ్ఞఉద్గీథేనాత్యయామ" అనియారంభించి ఉద్గీథమందు ప్రాణదృష్టి చేత ఉపాసనముశత్రువులకు పరాభవమును కలుగజేయుచున్నది. ఛందో గులకున్ను "తద్ధదేవాఉద్గీథమాజహ్రురనేనైనానభిహనిష్యామ:" అనియా రంభించి ఉద్గీదమందుప్రాణదృష్టిచే ఉపాసనమే శత్రుపరాభవముఫలించు నని చెప్పబడినది. రెండుస్థలములందును విద్యకైక్యమా లేక విద్యలకు భేదమాయని సంశయము. చోదనాదులకు విశేషములేకపోవుటచే విద్యకై క్యము అని పూర్వపక్షము.

సిద్ధాంతము - ఎట్లైనను రెండుస్థలములందును ఉద్గీథయందు ప్రాణ దృష్టిచేత ఉపాసనము అవిశిష్టంగా చెప్పబడినది. ఐననుఛందోగులకు "ఓమిత్యేతదక్షరం ఉపాసీత" అని ఉపక్రమించి "ఉద్గీథమాజహ్రురనేనైనా భిహనిష్యామ·" అని ఉద్గీధావయవమైన ప్రణవమందు ప్రాణదృష్టిచేత ఉపాసనంచెప్పబడినది. వాజులకైతే "హంతాసురాన్యజ్ఞోద్గీథేనాత్య యామ" అనేయుపక్రమంచే సమస్తోద్గీథమందును విశేషంలేకనే ప్రాణదృ ష్టిచేత ఉపాసనము చెప్పబడినది. "అధ హ ఏవాయం ముఖ్య: ప్రాణస్త ముద్గీథముపాసాంచక్రిర" అని ఛందోగులకు ఉద్గానకర్మయందు ఉద్గీథావ యవమైన ప్రణవమందు ప్రాణదృష్టియొక్క విధానమువల్ల వాజిసమూహా మునకైతే "అద హేమమూసన్యం ప్రాణమూచుస్త్వం న ఉద్గాయేతితధే భ్య ఏష ప్రాణఉదగాయత్" అని సమస్త ఉద్గీథమునకు కర్తయందు ప్రాణ దృష్టియొక్క విధానమువల్ల రెండుచోట్లను రూపభేదంచే సంభవించును.

సూత్రార్థము - అన్యథాత్వం శబ్దాదితిచేత్ - ఈ సిద్ధాంతచ్ఛాయచే పరిచోదనముచేసి, విశేషాత్ అని పూర్వపక్షినిపరిహారముచేయుచున్నారు. "అద హ య ఏవాయంముఖ్య. ప్రాణ తముద్గీథముపాసాంచక్రిరే", "అథ

హేమమాసన్యం ప్రాణమూచుస్త్వం ఉద్గాయేతి తథేతి తేభ్య ఏష ప్రాణ ఉదగాయాత్" అనియొకచోట ఉద్గీథమందు ప్రాణదృష్టి శబ్దంవల్లను, రూపమునకు భేదముసంభవించుచున్నదని చెప్పినయెడల రూపభేదము సంభవించదు ఎట్లన్న అవిశేషాత్ - ఉపక్రమమందు విశేషములేకనే "ఉద్గీథేనాత్యయామ ఉద్గీథమాజహ్రురనేనైనాభిహనిష్యామ:" అని ఉద్గీథముచే ఉపాస్యత్వప్రతీతయుండుటచే "త్వం న ఉద్గాయేతి తథేతి తేభ్య ఏష ప్రాణ ఉదగాయతి" అని కర్మయందే ఉద్గీథమందు కర్తృత్వము ఉపచరింపబడుననియుక్తము. లేనిపక్షము ఉపక్రమమునకు విరోధముకల్గును.

361. నవా ప్రకరణభేదాత్పరో వరీయస్త్వాదివత్ (3-3-7)

అర్థము - ప్రకరణభేదాత్ - ప్రకరణభేదమువల్ల, నవా - ఈ అర్థము సంభవించదు, పరోవరీయస్త్వాదివత్ - పరోవరీయస్త్వము మొదలైన గుణవిశిష్టదృష్టివిధానంవల్ల. ఉపాస్యము యొక్క ఐక్యమువల్ల విద్యైక్యమనునది ఏదికలదో అదిలేదు. ఎందువల్లనంటే [ప్రకరణభేదాత్] ఛాందోగ్యమందు "ఓమిత్యేతదక్షరం ఉద్గీథముపాసిత" అని ఉద్గీథమునకు అవయవభూత ప్రణవమును ఉపాస్యంబుగచెప్పి "ఉద్గీథమాజహ్రు" అనువాక్యమువల్ల ఉద్గీథమునకు అవయవభూతప్రణవమే చెప్పబడినదని ఉద్గీథశబ్దముచేత తెలియబడుచున్నది. వాజసనేయక మునందైతే విశేషంలేకనే "ఉద్గీథేనాత్యయామ" అని ఉపక్రమంవల్ల సమస్తమైన ఉద్గీథమే ఉపాస్యమని చెప్పబడినది. ఆ కారణంవల్ల ఉద్గీథమందు ప్రాణదృష్టికి విశేషంలేకపోయినను రూపభేదంవల్ల విద్యలకు భేదంగల్గును. [పరోవరీయస్త్వాదివత్] ఏ ప్రకారమొకశాఖయందే ఉద్గీథమునకవయవమైన ప్రణవమందు పరమాత్మదృష్టిని చేయుటసామ్యమైయుండినను హిరణ్మయపురుషదృష్టివిధానంవల్ల పరోవరీయస్త్వాదిరూపమైన గుణవిశిష్టదృష్టివిధానము అంతర్ధానమనే రూపభేదమో ఆ ప్రకారమిచ్చటను ఇట్లు ప్రకరణభేదంచేత ఉపక్రమందొక్కచోట ఉద్గీథావయవమునకు విషయత్వంచేతను మరోచోట సమ

స్తమైన ఉద్గీథమే విషయమనియు ఉపాసనభేదం సిద్ధమౌచుండగా ఉప సంహారమందుండెడు కర్మవిషయము కర్తృవిషయమైన ప్రాణదృష్టువిధా నము యథాశ్రుతమగునట్లు అవస్థితముగానేయుండునని అభిప్రాయము.

362. సంజ్ఞాతశ్చేత్తదుక్తమస్తితు తదపి (3-3-8)

అర్థము - సంజ్ఞాత - సంజ్ఞకు ఏకత్వంవల్ల, తత్ - విధేయవిద్యకేక త్వంచెప్పినను, తదపి - సంజ్ఞకు ఏకత్వమున్ను, అస్తితు - విధేయ భేదమునందుననుయున్నది. ఉద్గీథవిద్యయని సంజ్ఞకు ఏకత్వంవల్ల విధే యవిద్యకేకత్వంచెప్పినపక్షము, తత్ - ఆ సంజ్ఞకేకత్వము విధేయభే మందునను, అస్తితు - ఉన్నదని అర్థము. ఏ ప్రకారం నిత్యాగ్నిహోత్ర మందు, అయనాగ్నిహోత్రమందును ఛాందోగ్యప్రథమప్రపాఠకమందు చేయబడిన అనేకవిద్యలందు ఉద్గీథవిద్యయని సంజ్ఞజ్ఞకేకత్వమున్నదో.

363. వ్యాప్తేశ్చ సమంజసమ్ (3-3-9)

అర్థము - వ్యాప్తేశ్చ - ఉపాస్యత్వవ్యాప్తివల్ల, సమంజసం - యోగ్యము. ప్రదమప్రపారకం నందు ఉపక్రమమందున్నట్లు ఉత్తరములైన ఉద్గీథవిద్య లందు ఉద్గీథావయవమైన ప్రణవమినకే ఉపాస్యత్వంయొక్కవ్యాప్తికి మద్యనుండెడుదానికి "తద్ధదేవా ఉద్గీథమాజహ్రు:" అని ఉద్గీథ శబ్దమునకు ప్రణవవిషయత్వమే సమంజసము.

అధికరణ సంగ్రహము - ఛాందోగ్యవాజసనేయములందు శ్రుతమైన ఉద్గీ థవిద్యయందు ప్రాణదృష్ట్యుపాస్తి చోదనాద్యవిశేషముచేత ఏకమని శంకించి ఒకచోట ఉద్గీథావయవమైన ప్రణవమందు ప్రాణదృష్టియును వేరోచోట కృత్స్నోద్గీథమందు ప్రాణదృష్టియైయుండుటచే రూపభేదాద్వి ద్యాభేదమని నిర్ణయించబడినది.

85. సర్వాభేదాదికరణము (3-3-3)

364. సర్వాభేదాదన్యత్రేమే (3-3-10)

అర్థము - సర్వ - సమస్తమునకు, అభేదాత్ - భేదములేకపోవుట వల్ల, అన్యత్ర - మరో విద్యయందు, ఇమే - ఇది ఉన్నది "యోహవై జ్యేష్ఠంచ శ్రేష్ఠంచ వేద్యజ్యేష్ఠశ్చ హవైశ్రేష్ఠశ్చ భవతి ప్రాణోవావజ్యేష్ఠశ్చ శ్రేష్ఠశ్చ" అని ఛందోగులకు కౌషీతకులకు ప్రాణవిద్యచెప్పబడినది. అచ్చట ఛాందోగ్యమందు, వాజసనేయమందు సమస్తమందు సామ్యముండుటచే ప్రాణవిద్యకు ఏకత్వమని కౌషీతకీ ప్రాణవిద్యకు దానికి భేదముండునా లేదాయని సంశయము. భేదము ఉన్నదని పూర్వపక్షము. ఎట్లైనను అనిచోట్లను జ్యైష్ఠశ్రైష్ఠమైనగుణముగలప్రాణమే ఉపాసన చేయదగినది. ఐనను ఛందోగులకు వాజసనేయులకు జ్యైష్ఠశ్రైష్ఠ్యమైనగుణముగలప్రాణానికి వాగాదులనుపొందిన వశిష్ఠత్వము మొదలైన గుణములసంబంధమున్ను శబ్దంవల్లే తెలుస్తోంది. కౌషీతకులకైతే అట్లుగాదు రూపభేదంవల్ల విద్యలకు భేదమున్నది.

సిద్ధాంతము - కౌషీతకీ ప్రాణవిద్యయందు వాగాదులను పొందిన వశిష్ఠత్వాదిగుణములయొక్క సంబంధమును ప్రాణశబ్దంవల్ల చెప్పబడలేదు. అట్లైనను అచ్చట ప్రాణానికి జ్యైష్ఠశ్రైష్ఠ్యంను చెప్పుట వాగాదులస్థితికిని తత్కార్యములకు ప్రాణాధీనత్వంచేతనని తదవశిష్టమని వాగాదులను పొందిన వశిష్ఠత్వాదులకును ప్రాణహేతుకత్వానుసంధానంచేతవినా జ్యైష్ఠశ్రైష్ఠ్య అనుసంధానముపపన్నంకాదని కౌషీతకీ ప్రాణవిద్యయందు వాగాదులనుపొందినవశిష్ఠత్వాదులకు సంబంధిరైన ప్రాణమే ఉపాసనచేయతగినదని రూపానికి అభేదమైన విద్యకైక్యంచెప్పబడినది.

సూత్రార్థము - [సర్వాభేదాదన్యత్రేమే] అన్యత్ర - కౌషీతకీప్రాణవిద్యలో ఈ వశిష్ఠత్వాదులు ఉండనేయున్నవి. ఎందువల్లనంటే సర్వాభేదాత్ - ప్రాణజ్యేష్ఠశ్రైష్ఠ్యయుపపాదనప్రకారమైన సమస్తమునకు అచ్చట భేదం లేకపోనవుటచే వాగాదులస్థితికిని కార్యమునకు ప్రాణము హేతువుగనుక ప్రాణాన్ని జ్యైష్ఠశ్రైష్ఠ్యంగా ఉపపాదనచేయబడింది కనుకవాగాదులను

పొందిన కార్యసామర్థ్యరూపవిశిష్టత్వాదులయొక్కసంబంధిత్వం ప్రాణాని కందునుచెప్పబడినదనియర్థము

అదికరణ సంగ్రహము - వాజసనేయఛాందోగ్యములలోను కౌషీతకీబ్రాహ్మణమునందు శ్రుతమైన ప్రాణోపాసనము రూపభేదంచే భిన్నముకావలయును ఛాందోగ్యవాజసనేయముల్లో జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యగుణకమయిన ప్రాణుని వాగాదిగతవశిష్టత్వాదిగుణసంబంధిత్వము వినబడుట వలన కౌషీతకీబ్రాహ్మణమునందది వినబడలేదని శంకించి, కౌషీతకమునందు వినబడు ప్రాణునియొక్క జ్యైష్ఠ్యశ్రైష్ఠ్యములు వాగాదిగతవశిష్టత్వాదిగుణానుసందానమునకును సూచనమౌటచే దానియందును వాగాదిగతవశిష్టత్వాదిగుసంబంధము ప్రాణునికి సిద్ధించుటచే రూపైక్యమని నిర్ణయించబడినది

86. ఆనందాద్యధికరణము. **(3-3-4)**

365. ఆనందాదయ: ప్రధానస్య **(3-3-11)**

అర్థము - ప్రదానస్య - బ్రహ్మమునకు సమస్త విద్యలయందేకత్వము వలన, ఆనందాదయ: - ఆనందము మొదలైన సమస్తమందుపసంహారము చేయదగినది. జ్ఞానానందామలత్వ అనంతత్వ రూపములైన బ్రహ్మస్వరూపమును చెప్పెడు గుణములు సమస్త విద్యలయందును ఉపసంహారము చేయదగినవా కాదా యని సంశయము. ఉపసంహారముచేయదగినదికాదని పూర్వపక్షము. ప్రకరణమందు చెప్పబడినవానికి ఉపసంహారమందు ప్రమాణములేకపోవుటచే బ్రహ్మగుణములకసంఖ్యేయత్వంవల్లను ఉపసంహారమందు శక్తిలేకపోవుటవల్లను.

సిద్ధాంతము - జ్ఞానానందాదిగుణములకు బ్రహ్మస్వరూపమునుప్రతిపాదనచేసే సామర్థ్యంచేత ఆ గుణములువినా బ్రహ్మస్వరూపానుసంధానమునకు ఉపపత్తిసంభవింపకపోవుటచే సమస్త విద్యలయందును ఉపసంహారముచేయదగినది

సూత్రార్థము - "సర్వాభేదాదిత్యతోఽభేదాదితివర్తయతే" అనుసూత్రమం దుండెడు అభేదాత్ అనపపదమును అధ్యాహారముచేయతగినది ఆనం దము మొదలైనగుణములు అన్నిచోట్లను ఉపసంహారంచేయదగినవి ప్రధా నస్య - గుణవంతుడైనబ్రహ్మకు సమస్తవిద్యలందును అభేదంచే సమస్త మైనపరవిద్యలందుబ్రహ్మయొక్కటియే అనియనుసంధానముచేయతగి నది. ఏ గుణాలు వినా బ్రహ్మస్వరూపంను అనుసంధించుటకు ఆవశ్యక మౌనో ఆ జ్ఞానానందాదులనుసంధానం చేయతగినవియని అర్థము

366. ప్రియశిరస్త్వాద్యప్రాప్తిరుపచయాపచయౌ హి భేదే (3-3-12)

అర్థము - ప్రియశిరస్త్వ - ప్రియశిరస్త్వము మొదలైనవాటికి, అప్రాప్తి: - ప్రాప్తిలేదు, భేదే - శిర:పక్షభేదముగలది స్వరూపమౌచుండగా, ఉపచ యాపచయౌహి - వృద్ధిక్షయములు సంభవించును ఆనందాదులప్రాప్తి యందును "తస్య ప్రియమేవ శిర: మోదోదక్షిణ: పక్ష:" అని ప్రియశిరస్త్వా దులకు ప్రాప్తిగల్గదు. వానికి బ్రహ్మస్వరూపగుణత్వంలేకపోవుటచే బ్రహ్మ యొక్క శిర:పక్షాదులచేత భేదముకల్గినటువంటిది స్వరూపమౌచుండగా బ్రహ్మకు వృద్ధిక్షీణత్వములు సంభవించనితర్వాత "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ". "ఆనందోఽజర" అనేశ్రుతులకు విరోధం సంభవించును. ప్రియ స్త్వాదులకంఃంటే ఆనందాదిగుణములకు విశేషమును చెప్పుచున్నారు

367. ఇతరేత్వర్థసామాన్యాత్ (3-3-13)

అర్థము - ఇతరే - ఆనందము మొదలైనవి, అర్థసామాన్యాత్ - బ్రహ్మస్వరూపసామాన్యంచే సమానములు. ఇతరే - ఆనందాదిగుణ ములు, అర్థసామాన్యాత్ - బ్రహ్మస్వరూపసామాన్యంచే సమస్తస్థలము లందనుర్తించుచున్నది. బ్రహ్మయొక్క స్వరూపనిరూపకములైన ధర్మము లుకనుక బ్రహ్మస్వరూపంతో అవిసమానములు. ప్రియస్త్వాదులు మొదలై

సదర్మములు బ్రహ్మస్వరూపం నుచెప్పేడివిగాకపోయినను ఎందుకుచె
ప్పరన్న చెప్పుచున్నారు.

368. ఆధ్యానాయ ప్రయోజనాభావాత్ (3-3-14)
అర్థము - ఆధ్యానాయ - అనుచింతనముకొరకు, ప్రయోజనాభావాత్ - మరియొకప్రయోజనం లేకపోవుటచే. ధ్యాయానముకొరకు దానినిచెప్ప డంతప్ప మరోప్రయోజనంలేకపోవుటచే, అనగా "బ్రహ్మవిదాప్నోతిప రమ్" అని తెలుసుకొనేవరకు యోగ్యముగా ఉపదేశముచేయబడినబ్రహ్మ ఆనందస్వరూపమైనది ప్రియమోదాదులరూపంచే విభాగంచేసి శిర:పక్షా దులుగా తెల్సుకొని బుద్ధియందు ధ్యానముచేయుటకొరకని అర్థము.

369. ఆత్మశబ్దాచ్చ (3-3-15)
అర్థము - ఆత్మశబ్దాచ్చ - ఆత్మశబ్దానికి శ్రవణంవల్లను. "అన్యోఽన్తర ఆత్మా ఆనందమయ." అని ఆత్మశబ్దంవల్ల ప్రియశిరస్త్వం మొదలైన బ్రహ్మస్వరూపధర్మాలుకావు శిర:పక్షాదులున్న ఆత్మధర్మాలుకావు.
తాత్పర్యము - ఆత్మశబ్దమువల్ల ప్రియశిరస్త్వాదులు బ్రహ్మస్వరూపధ ర్మాలుకావు. శిర పక్షాదులు ఆత్మధర్మాలుకావు.

370. ఆత్మగృహీతిరితరవదుత్తరాత్ (3-3-16)
అర్థము - ఇతరవదుత్తరాత్ - మరోశ్రుతియందు పరమాత్మను గ్రహిం చునట్లు, ఆత్మ గృహీతి - ఆత్మశబ్దంచేతపరమాత్మగ్రహించబడును. "అన్యోఽంతరఆత్మా ఆనందమయ " అని ఆత్మశబ్దంచేత పరమాత్మకే గ్రహణము. ఇతరమువలె "ఆత్మా వా ఇదమేకమేవ అగ్ర ఆసీత్" అని ఆత్మశబ్దంచేత ఏ ప్రకారం పరమాత్మకు గ్రహణమో అప్రకారం ఇదియే ప్రకారమని తెలియబడుచున్నదనిన, ఉత్తరాత్ - దానికి సమానార్థకమైన ఉత్తరంవల్ల "సోఽకామయత ప్రజాయేయేతి" అనేవాక్యంవల్ల.

371. అన్వయాదితిచేత్స్యాదవధారణాత్ (3-3-17)

అర్థము - అన్వయాత్ - అన్వయంవల్లనిర్ణయంగలదు, ఇతిచేత్ - అనియంటే, అవధారణాత్ - నిశ్చయంవల్ల, స్యాత్ - ఔను పూర్వ మందు "అన్యోంతరాత్మా ప్రాణమయ." ఇత్యాదివాక్యము లందు ఆత్మ స్వాత్మశబ్దములకు అన్వయమువల్ల ఏ ప్రకారం ఉత్తరవాక్యమువల్లనిశ్చ యమంటే "తస్మాద్వా ఏతస్మాదాత్మన: ఆకాశస్సంభూత:" అనిప్రకృతు డైన ఆత్మకే ఆనందమయమే కొనగాగల ప్రాణమయాదులందు ఆత్మ శబ్దంచేత తెలియుటవల్ల నిశ్చయమౌచున్నది. ఆ కారణం చేత ప్రియశిర స్త్వాదులకు ఆత్మధర్మత్వమునుబట్టి జ్ఞానానందాదులకాత్మస్వరూపమును చెప్పెడి ధర్మత్వమువల్ల వానికో సర్వత్ర ఉపసంహారము.

తాత్పర్యము - శ్రుతియందాత్మశబ్దాన్వయమువల్ల ఉత్తరవాక్యనిర్ణయమె టులౌనానిశంకించి ఉత్తర వాక్యమందాత్మశబ్దంచేత ప్రాణమయాదులందవ ధారణమువల్ల నిర్ణయమౌను.

అధికరణ సంగ్రహము - సత్యజ్ఞానత్వాదిగుణములు ప్రకరణాధీనములైనం దున సర్వవిద్యల యందును అనుపసంహార్యంబులనిశంకించి బ్రహ్మస్వ రూపమువలె సత్యజ్ఞానత్వాదిగుణములు ప్రకరణాధీనములైనను సర్వవి ద్యానుయాయులని నిర్ణయించబడినది.

87. కార్యాఖ్యానాధికరణము (3-3-5)

372. కార్యాఖ్యానాదపూర్వమ్ (3-3-18)

ఛాందోగ్యవాజసనేయములందు జేష్ఠశ్రేష్ఠమైనప్రాణమును ఉపాస్యము చేసి "స హోవాచ కింమే వాసోభవిష్యతీత్యాప" అనియుదకములకు ప్రాణ వాస్త్వముచెప్పి "తస్మాద్వా ఏతదశిష్యంత. పురస్తాచ్చోపరిష్టాచ్చాద్భి: పరిదధతిలంభుకోహవా సోభవత్యనగ్నోభవతి" అని ఛాందోగ్యము నందును అప్పులకు ప్రాణవాంస్త్వంచెప్పి "తస్మాదేవం విదశిష్యన్నాచా మేదశిత్వా చాచామేదేత మేవతదనమనగ్నంకురుత" అని. ఆచమనమునే

ప్రాణమును అనగ్నముగాచేయబడియని అర్థము. ఇచ్చ ఆచమనముకంటే ముందుగానే ఆచమనముప్రాణవిద్యాంగం చేయబడుచున్నదా లేదా, ఆచ మనముచేయుటకు యోగ్యమైన అపాదులకు ప్రాణవాంస్త్వానుసంధానం విధిచేయ బడుచున్నదాయని సంశయము. ఆచామేత్ అని ఆచమన మందు విధిప్రత్యయంయొక్క శ్రవణంవల్ల ప్రాప్తాదాచమనంవల్ల మరోఆచ మనము ప్రాణవిద్యకంగముగా చేయబడుచున్నదని పూర్వపక్షము.

సిద్ధాంతము - "అశిత్వాచాచామేత్" అని ఆచమనమిచ్చుటచెప్పబడుచు న్నది. ఆచమనమునకు యోగ్యమైన అపాదులకిచ్చుట ప్రాణవాససత్వము యొక్క అనుసందానమైతే "ఏతమేవతదన మనగ్నంకురుత" అనితోచుచు న్నది ఇచ్చుట ఆచమనమైతే స్మృతిచేత ఆచారప్రామైనది. "అనగ్నం కురుత" అని అనువాదరూపంగా తోచుచున్నది అచ్చుట ఆచమనాంతర మునకు కల్పనంవల్ల ఆచమనంచేసేయోగ్యమైన జలమునకు ప్రాణవాస స్త్వంయొక్క అనుసంధానము అప్రాప్తమని విధిచేయబడుచున్నదనియు క్తము "తదనమనగ్నంకురుత" అనెడువాక్కులు అపూరత్వమువలన, "విధి ర్వాస్యాదపూర్వత్వాత్" యనే న్యాయముచే విధివచనమౌచున్నది.

సూత్రార్థము - అపూర్వం - అప్రాప్తమైన జలమునకు ప్రాణవాసస్త్వా నుసందానం చేయ దగినది ప్రాప్తమైన ఆచమనము చేయదగినదికాదు, ఎందుకంటే [కార్యాఖ్యానాత్] కార్యస్య - అప్రాప్తార్థమైనయర్థము ఆఖ్యా నుచేయడము శాస్త్రమునకు స్వభావమౌటచేయని తెలియును. అధికరణ సంగ్రహము - ఛాందోగ్యవాజసనేయముల్లో శ్రుతమైనప్రాణవిద్యయందు స్మృత్యాచార ప్రాప్తవచనముకంటే విద్యాగతయా ఆచమనానంతరంవిధిం చబడుచున్నదనిశంకించి ఆచమనీయ జలాదుల్లో ప్రాణవాసస్త్వానుసం దానం అంగతయా విధించబడుచున్నదేగాని ఆచమనానంతర విధానపర ముగాదని నిర్ణయించబడినది.

373. సమానఏవంచాభేదాత్ (3-3-19)

అర్థము - సమాన - మనోమయత్వంమొదలైనవిసమానమౌచుండగా విద్యకు ఏకత్వము, ఏవంచాభేదాత్ - వశిత్వాదులుమొదలైనగుణము లచే అభేదమువల్ల, వాజసనేయమందు అగ్ని రహస్యములో బృహదార ణ్యకమందు శాండిల్యవిద్యచెప్పబడినది. అగ్నిరహస్యంధైతే "స ఆత్మాన ముపాసీత మనోమయం ప్రాణశరీరం భారూపం సత్యసంకల్పమాకాశమా త్మానమ్" అని. బృహదారణ్యకమందును "మనోమయోయం పురుషోభా స్సత్యంతస్మిన్నంతర్హృదయే యథావ్రీహిర్వాయువోవాస ఏష సర్వస్యేశా నస్సర్వస్యాధిపతిస్సర్వమిదం ప్రశాస్తీతి". ఇచ్చట విద్యలకు భేదమా లేదాయని సంశయము. ఒకస్థలమందు సత్యసంకల్పత్వమధికంగా వినబ డినది. మరోచోట వశిత్వాదులు మొదలైన గుణములు వినబడినవిగనుక రూపభేదంవల్ల విద్యాభేదముచెప్పదగినదనిపూర్వపక్షము.

సిద్ధాంతము - ఉభయత్రను మనోమయత్వంసమానమౌచుండగా వశిత్వా నికి సత్యసంకల్పత్వం యొక్క విస్తారరూపత్వంచే దానితోయుభయభేదం వల్ల రూపభేదంవలె లేదని విద్యైక్యము.

సూత్రార్థము - మనోమత్వాదులు మొదలైనవి సమానమౌచుండగా విద్య లకైక్యము. ఏవంచ అభేదత్వాత్ - వశిత్వాదిగుణాలచే అభేదంవల్ల వశి త్వమనగా సత్యసంకల్పత్వంయొక్క వితతి.

అధికరణ సంగ్రహము - వాజసనేయకాగ్నిరహస్యమందును, బృహదార ణ్యకమందును శ్రుతమైన శాండిల్యవిద్యయొక్క స్థలమందు సత్యసంకల్ప త్వముశ్రుతమై స్థలాంతరమందు వశిత్వాదులు శ్రుతమౌటచే రూపభేదా ద్భిన్నమని శంకించి వశిత్వాదులు సత్యసంకల్పత్వ విచ్ఛిత్తియై రూపభే దములేనందున విద్యైక్యమని నిర్ణయించబడినది.

89. సంబంధాధికరణము (3-3-6)

374. సంబంధాదేవమన్యత్రాపి (3-3-20)

అర్థము - ఏవం - ఈ ప్రకారం, అన్యత్రాపి - మరోచోట, సంబంధాత్ - స్థానసంబంధంచే రూపభేదంలేదు, విద్యైక్యము. బృహదారణ్యకమందు "య ఏష ఏతస్మిన్మండలే పురుషో యశ్చాయం దక్షిణేక్షిన్" అనియుపక్ర మించి సూర్యమండలమందు నేత్రమందును ఆ పరబ్రహ్మకు వ్యాహృతి శరీరత్వంచే ఉపాస్యత్వంచెప్పి "తస్యోపనిషదహమిత్యధ్యాత్మం" అని రెండు రహస్యనామాలున్ను ఉపాసనశేషత్వంచే చెప్పబడుచున్నది. అవి యథాశ్రుతస్థానంలో నియతములా లేక రెండుస్థానములందు ఒక్కరూ పంకే ఉపాస్యత్వంవల్ల విద్యకైక్యమని నియమంలేకనే నామములని పూర్వపక్షము అక్ష్యాదిత్యస్థానసంబంధరూపమైన ఆకారభేదంచే రూపభే దమని విద్యాభేదంవల్ల రెండునామధేయములు నియమమని సిద్ధాంతము.

సూత్రార్థము - ఏప్రకారం మనోయమయత్వంమొదలైన గుణవిశిష్టునికొక నికేయుపాస్యత్వంచేత రెండుచోట్లను విద్యకేకత్వమో అదేప్రకారం వేరో చోట అక్ష్యాదిత్యాధారంగాగల ఒకవస్తువుకే స్థానద్వయసంబంధంచే రూప భేదంలేదని విద్యైక్యంవల్ల రెండునామములని నియతములు.

తాత్పర్యము - శ్రుతియందు అధిదైవతాధ్యాత్మనామాలు పరబ్రహ్మయం దుచెప్పబడుచున్నవి. దు అవి స్థానద్వయమందును ఏకరూపమునకేయు పాస్యత్వంచెప్పుటచే విద్యైక్యమనిశంకించి అక్ష్యాదిత్యస్థానరూపాకారభే దంచే రూపభేదమని రెండునామములు నియతములనిసిద్ధాంతము.

375. నవావిశేషాత్ (3-3-21)

అర్థము - విశేషాత్ - రెండుచోట్లను రూపమునకు విశేషంచెప్పుటచే, నవా - ఇది యుక్తంగాదు. విద్యైక్యంవల్ల రెండుచోట్లను రెండునామములు నియతములుకావు. ఎట్లన్న విశేషాత్ - రెండుచోట్లలరూపంవివక్షచేయ బడుచున్నది. ఒకచోట సూర్యాదిరూపస్థాన సంబంధియనియు ఇతరత్ర అక్షిస్థానసంబంధంగల్గినది బ్రహ్మయని రూపభేదంవల్ల విద్యాభేదం అని నామధేయములు నియతములు కావుయను అర్థము సమీచీనముకాదు.

ఎందువల్లనంటే విశేషాత్ - రెండుచోట్లను రూపము వివక్షచేయబడుచున్నది. ఒకస్థలమందు సూర్యాదిరూపస్థాన సంబంధియనియు ఇతరత్ర అక్షిస్థానసంబంధంగల్గినది బ్రహ్మమని రూపభేదంవల్ల విద్యాభేదం అని నాయధేయములు నియతములు.

376. దర్శయతి చ (3-3-22)

అర్థము - శ్రుతియందు ఇదేయర్థము దర్శనమౌచున్నది. విద్యాభేదంచేత గుణములయొక్క అనుపసంహారమును చూపించుచున్నది. "తస్యైతస్య తదేవంరూపం యదముష్యరూపం" ఇత్యాదుల్లో రూపములకు అతిదేశంచేస్వత:అప్రాప్తియందును అతిదేశంచేత ప్రాప్తియందపేక్ష. అధికరణ సంగ్రహము - ఆదిత్యమండలమందును, అక్షియందును, శ్రుతమైన సత్యశబ్దవాచ్య బ్రహ్మయొక్క వ్యాహృతిశరీరత్వోపాసనం తుల్యమౌటచే అహం అహ: అను రహస్యనామాలు రెండుచోట్లను అనియమేన అన్వితములౌచున్నవని శంకించి అక్ష్యాదిత్యస్థానసంబంధిత్వాకార - భేదంచేత రూపము భిన్నమైవిద్యభేదించుటచే ఉభయనామములు విద్యాద్వయనియతములని నిర్ణయించబడినది.

90. సంభృత్యధికరణము (3-3-7)

377. సంభృతిద్యువ్యాప్త్యపిచాత: (3-3-23)

అర్థము - అత: - ఆకారణంవల్ల, ద్యువ్యాప్తి - అంతరిక్షము మొదలైనవానియందు వాప్తి రూపమైనగుణసమూహంవల్ల నియతమైనది. తైత్తిరీయకములో నారాయణానువాకంలో కొన్ని మంత్రాలందు "బ్రహ్మజ్యేష్ఠావిర్యాసంభృతాని బ్రహ్మాగ్రేజ్యేష్ఠందివమాతతానబ్రహ్మభూతానాం ప్రథమోతజజ్ఞే తేనార్హతి బ్రహ్మణాస్పర్థితుంక:" అని బ్రహ్మయందు జ్యేష్ఠమైన గుణములకు అంతరిక్షవ్యాప్తియనెడు గుణసమూహములుచెప్పబడినవి. ఈ గుణసమూహాలకు సమస్తవిద్య లయందు ఉపసంహారమా లేక స్థానవిశేషో

పాసనలయందునియమమాయనిసంశయం. ఆరంభంచేయకనే చెప్పు టచే ఆగుణాలకుసమస్తములందు ఉపసంహారమని పూర్వపక్షము.
సిద్ధాంతము - ఎట్లైనను స్థానవిశేషసంబంధంగల ఉపాసనమును ఆరంభించి ఇవి చెప్పబడలేదు. అల్పస్థానములందు ఉపసంహారముసంభవించకపోవుటచే దానిసాహచర్యంవల్ల ఇతరములకును అల్పస్థానమందు చేయబడిన విద్యలయందు ఉపసంహారములేదు.
సూత్రార్థము - సంభృతిద్యువ్యాప్తీతి - సమాహారద్వంద్వముచేత ఏకవద్భావము. సంభృతి మొదలైన గుణసమూహము ఈ కారణంవల్ల స్థానవిశేషసంబంధనియమంచే నియతమైనవి. సమస్త స్థలములందుపసంహారమునకు యోగ్యంకాదు. అంతరిక్షమందు వ్యాప్తియైతే స్వసామర్థ్యంకంటే అల్పస్థానానర్హంబుగ దానికి ఇతరస్థానానికి నియతమైనది. సంభృతిరూప గుణమున్ను దాని సాహచర్యంవల్ల అటులనే.
అధికరణ సంగ్రహము - తైత్తిరీయమందు అనారభ్యాధీతమైన సంభృతి ద్యువ్యాప్త్యాదిగుణాలు సర్వవిద్యలందును ఉపసంహార్యంబులని శంకించి అల్పస్థానగోచరాలైన విద్యలందుద్యువ్యాప్తి గుణములు ఉపసంహర్తుం అవశ్యంబులౌటచే అల్పస్థానవిషయములైన దహరాది విద్యలందు అనుప సంహార్యములని నిర్ణయించబడినది.

91. పురుషవిద్యాధికరణము (3-3-8)

378. పురుషవిద్యాయామపి చేతరేషామనామ్నానాత్ (3-3-24)

అర్థము - పురుషవిద్యాయామపి - పురుషవిద్యయందు రెండుచోట్లను రూపభేదంవల్ల విద్యాభేదమున్ను, ఇతరేషాం - ఇతరశాఖలయందు చెప్పబడినదానికి, అనామ్నానాత్ - ఇతర శాఖలందు కథనంలేకపోవుటచే. తైత్తిరీయకమందు పురుషవిద్యచెప్పబడినది."తస్యైవం విదుషో యజ్ఞస్యాత్మా యజమానశ్శ్రద్ధాపత్నీశరీరమ్"ఇత్యాదుల్లో ఛాందోగ్యమునందును "పురుషోవావయజ్ఞస్తస్య యాని చతుర్వింశతి వర్షాణి" అనియా

రంభించి వినబడుచున్నది. ఇక్కడ విద్యభేదమా లేదాయని సంశయము పురుషవిద్యయని ఏకనామముండుటవల్ల తైత్తిరీయకమందు పలసంబంధంచెప్పకపోవుటచే విద్యైక్యమని పూర్వపక్షము.

సిద్ధాంతము - పరమపురుషవిద్యయనే నామధేయమొక్కటైనను యజ్ఞత్రయకల్పనయొక్క ప్రకారభేదంచేత యజమానుడు పత్న్యాదికల్పనభేదంవల్ల తైత్తిరీయకమందు పూర్వానువాకంను పొందిన "బ్రహ్మణో మహిమానమాప్నోతి" అని బ్రహ్మపలమునకే సన్నిధానముండుటచే ఆ ఫలమునకు తదంగతయా తత్ఫలముచేత ఫలభేదంవల్ల విద్యాభేదము

సూత్రార్థము - పరమపురుషవిద్యయందు రెండుచోట్ల రూపభేదంవల్ల విద్యలకు భేదమున్నది ఎట్లన్న ఇతరేషామనామ్నానాత్ - ఇతరశాఖలయందు చెప్పబడినవానికి మరోశాఖయందు చెప్పకపోవుటచే ఛాందోగ్యమందు, తైత్తిరీయకమందు చెప్పబడినయజమానుడు పత్నీమొదలైనవానిని సవనముల్లో చెప్పకపోవుటచే తైత్తిరీయకమందును, ఛాందోగ్యమందును చెప్పబడిన యజ్ఞావయవములను చెప్పకపోవుటవల్లననియర్థము తైత్తిరీయకమందు "ఆత్మా యజమాన శ్రద్ధాపత్నీ" అని యజమానాది కల్పనము "యత్సాయం ప్రాతర్మధ్యందినంచ తాని సవనాని" అని సవనత్రయకల్పనమును, ఛాంధ్గోగ్యమందు అపేక్షత్వాదులకు దీక్షత్వాదికల్పనమున్ను పురుషాయుస్సుకు మూడువిభాగములుగాభాగించి సవనత్రయమును కల్పనముచేసియున్నది. కనుక యజ్ఞావయవకల్పనముయొక్క ప్రకారంభేదంవల్ల రూపభేదంస్పష్టము. ఆ ప్రకారమే ఫలము ఇతరేషాం అని ఫలమునకు గ్రహణము.

అధికరణ సంగ్రహణము - తైత్తిరీయమందు, ఛాందోగ్యమందును శ్రుతమైన పురుషవిద్య సంజ్ఞైక్యంచే ఏకమని శంకించి సవనత్రయ యజమానపత్న్యాదికల్పనప్రకారభేదప్రయుక్తరూప భేదంచేతను శతాయుష్ట్వమోక్షప్రాప్తిరూపఫలభేదంచేతను భిన్నమని నిర్ణయింపబడినది.

92. వేదాద్యధికరణము (3-3-9)

379. వేదాద్యర్థభేదాత్ (3-3-25)

అర్థము - వేదాద్యర్థభేదాత్ - వేదాదులయొక్క అర్థభేదంవల్ల. అథర్వణులు, తైత్తిరీయులు, ఐతరేయణులు మొదలగువారు ఉపనిషదారంభమందు "శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య", "శన్నో మిత్రశ్శంవరుణ:", "సహనావవతు" ఇత్యాదిమంత్రములను మహా వ్రతములందు అధ్యయనము చేయుదురు దీనికి విద్యాంగత్వం గలదా లేదాయని సంశయము. సన్నిధి చెప్పుటచే విద్యాంగత్వమని పూర్వపక్షము.

సిద్ధాంతము - "శుక్రం ప్రవిధ్య హృదయం ప్రవిధ్య" ఇత్యాది మంత్రసామర్థ్యంవల్ల మహా వ్రతాదులైన కర్మలకు శ్రుత్యాదులతోగూడ అభిచారము, ద్వాదశాహము మొదలైనవానియందు వినియోగమువలె "శన్నోమిత్రశ్శంవరుణ", "సహనావవతు" ఇత్యాదుల్లో మంత్రములకు "ఋతంవదిష్యామి సత్యం వదిష్యామి", "తేజస్వినావధాతమస్తు" అని మంత్రసామర్థ్యంవల్ల దానియొక్క అధ్యయనమందు వినియోగమేగాని విద్యాంగత్వం లేదు

సూత్రార్థము - [వేదార్యర్థభేదాత్] వేదాద్యర్థభేదంవల్ల "సత్యం వదిష్యామి", "తేజస్స్వినా - వధీతమస్తు" ఇతి, "శంనో మిత్ర" ఇత్యాది మంత్రములకును అధ్యయనసంబంధరూపమైన అర్థభేదంవల్ల విద్యాంగత్వంలేదని అభిప్రాయము. అందువల్ల "శంనో మిత్ర" మొదలైన మంత్రములే అధికరణమునకు విషయము.

అదికరణ సంగ్రహము - ఉపనిషదారంభంలో అధీతములైన "శంనో మిత్ర:" ఇత్యాదిమంత్రములును ప్రవర్గ్యాది కర్మలును విద్యాసన్నిధిసమామ్నానముచే విద్యాంగములని శంకించి అర్థసామర్థ్యంచేత అభిచారాధ్యయనాదుల్లో వినియుక్తములౌటచే విద్యాంగములు కావని నిర్ణయించబడినది.

93. హాన్యధికరణము (3-3-9)

380. హానౌతు ఉపాయనశబ్దశేషత్వాత్కుశాశ్ఛందస్స్తుత్యుపగానవత్తదుక్తమ్ (3-3-26)

అర్థము - హానౌ - కేవలమోచనము, కేవలోపాయనము వినబడుచుండగా, ఉపాయనశబ్ద - ఉపాయనశబ్దమునకు, శేషత్వాత్ - హానివాక్య శేషత్వంవల్ల పరస్పరంసముచ్చయంకాదగినది, కుశా: - కుశాయనెడివాక్యము, స్తుతి - స్తుతివాక్యము, ఛంద: - ఛంద. అనెడిశబ్దము, ఉపగాన - ఉపగానవాక్యము, వత్ - వీటివలె పరస్పరసముచ్చయము కాదగినదని, తదుక్తం - అటులచెప్పబడినది. బ్రహ్మను పొందెడు విద్వాంసునికి పుణ్యపాపములత్యాగము రెండు శాఖలందు వినబడినది. విడువబడిన పుణ్యపాపములకు మరోచోట ప్రవేశము ఒకశాఖయందు వినబడినది. విమోచనము, ప్రవేశము ఈ రెండున్ను ఒకశాఖయందు వినబడినది. "తదా విద్వాన్ పుణ్యపాపేవిధూయ నిరంజన: పరమం సామ్యముపైతి",

"అశ్వ ఇవ రోమాని విధూయ పాపం
చంద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య।
ధూత్వా శరీరమకృతం కృతాత్మా
బ్రహ్మ లోకమభిసంభవాని"

అని కేవలమోచనము "తస్య పుత్రాదాయ ముపయంతి సుహృదస్సాధు కృత్యాం ద్విషంత: పాపకృత్యామ్" అని కేవలము ప్రవేశము "తత్సుకృత దుష్కృతే విధూనుతే తస్య ప్రియాజ్ఞతయస్సుకృతముపయంతి అప్రియా దుష్కృతమ్" అని రెండు చెప్పబడినది. కేవలము హానిచింతనమున్ను ఉపాయచింతనమున్ను ఈ యుభయచింతనము సమస్తవిద్యలయందు వికల్పముచేత అనుష్ఠానమునకు యోగ్యమా లేక సముచ్చయముచేతనా అని సంశయము. ఆయా ప్రకారం చెప్పబడినదానికి ప్రయోజనముకొరకు వికల్పమని పూర్వపక్షము

సిద్ధాంతము - పుణ్యపాపప్రవేశమునకు విమోచనాపేక్షచేత మరియొకశాఖయందుండెడు ప్రవేశ వాక్యమునకు శాఖాంతరమందుండెడు విమోచన వాక్యశేషత్వంవల్ల వాక్యద్వయంచే ఏకార్థము చేయుటవల్ల సముచ్చయము ఒకశాఖయందు రెండుచెప్పుట ప్రతిపత్త్రుభేదముచేత పరిహరింపబడుచున్నది.

సూత్రార్థము - [హానౌత్వితి] తు శబ్దము పక్షవ్యావృత్తిచేయుచున్నది హానాయని ప్రదర్శనార్థము. కేవలవిమోచనము, కేవలోపాయనము వినబడినదైనను ఈ రెంటికి పరస్పర సముచ్చయము అవశ్యముకాదగినది. ఎట్లన్న ఉపాయశబ్దశేషత్వాత్ - ఉపాయశబ్దమునకు హానివాక్యశేషత్వం వల్లయని అర్థము. విడువబడిన పుణ్యాపాపములకు ప్రవేశస్థానవాచిత్వం వల్ల ఉపాయనవాక్యమునకు హానివాక్యశేషిత్వంతెలియబడినది. ప్రదేశాంతరమందు చెప్పబడిన వాక్యానికి ప్రదేశాంతరమందు ఆమ్నాతమైన వాక్యశేషత్వంగా దృష్టాంతమును చెప్పినారు. [కుశాచ్ఛందస్స్తుత్యుపగానవదితి] ఏ ప్రకారం "వానస్పత్యా: కుశా " అని ప్రదేశాంతరంలో ఆమ్నాతమైన వాక్యమునకు "ఔదుంబర్య: కుశా" అని తద్విశేషవాచకమైన ప్రదేశాంతరమందు ఉండెడిదానిని ఏ ప్రకారము "దేవాసురాణాం ఛందోభి:" అని ప్రకరణాంతమందు సామాన్యంగా చెప్పబడినదానికి "దేవచ్ఛందాంసి పూర్వమ్" అని తత్క్రమవిశేషవాచియైన మరియొక దేశమందుండెడిదానిని ఏ ప్రకారము "హిరణ్యేన షోడశినస్తోత్రముపాకరోతి" అని స్థలాంతరం సందుండెడి దానికి తత్కాలవిశేషవాచకంగా "సమయావిషితే సూర్యే షోడశినస్స్తోత్రముపా - కరోతి"అని మరియొకచోట ఉండెడుదానివలె "ఋత్విజముపగాయంతి" అని మరోచోటుండెడి దానికి "నాధ్వర్యురుపగాయేత్" అని దానిపర్యుదాసరూపమైన మరోచోటుండెడుదానిని ఈ ప్రకారం ఉపాయనవాక్యమునకు వాక్యశేషత్వంచే గతిసంభవిస్తుండగా

వికల్పము యుక్తంగాదు. ఈ యర్థం పూర్వకాండలో చెప్పబడినది. "అపితు వాక్యశేషస్స్యాదన్యాయ్యత్వాదివికల్పస్య" ఈ యర్థాలచేత.

అధికరణ సంగ్రహము - పుణ్యపాపములయొక్క హానిచింతనయు ఉపాయనచింతనయు విద్యాంగత్వేన అన్వయించునపుడు వికల్పేన అన్వయించవలెననిశంకించి హాన్యుపాయనములు రెండు ఏకవిషయములౌట చేత సముచ్చయించవలసినదని నిర్ణయించబడినది

94. సాంపరాయాధికరణము (3-3-10)

381. సాంపరాయేత్తర్తవ్యాభావాత్తథాహ్యన్యే (3-3-27)

అర్థము - సాంబరాయే - దేహవియోగకాలమందు, తర్తవ్యాభావాత్ - దాటదగినకర్మ లేకపోవుటచే చింతించదగినదని, తథాహ్యన్యే - కొన్ని శాఖలాప్రకారం చెప్పెను. సుకృత దుష్కృతములకు హానిచింతనము దేహవియోగకాలమందు ఏకదేశక్షయమును పొందును. మార్గమందు మిగిలినదని ఉభయస్థలములందును చేయతగినదా లేక దేహవియోగకాలమందే సర్వనాశనమును పొందునాయని సంశయము. ఉభయస్థలములందును శ్రుతివల్ల దేవయాన మార్గముచేత పోవడానికి అన్యథాయుపపత్తిలేనిదానివల్ల రెండుచోట్లను అని పూర్వపక్షము. "అశ్వ ఇవ రోమాని విధూయపాపం చంద్ర ఇవ రాహోర్ముఖాత్ప్రముచ్య ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకం" అని దేహవియోగకాలమందు "స ఆగచ్ఛతి విరజాం నదీం తత్సుకృత దుష్కృతే విధూనుతే" ఇతి మార్గమందు హాని చెప్పుటచేత. దేహవియోగకాలంనందుసర్వకర్మ క్షయమైన అనంతర మందే దేవయానంచేత గమనసాధనమైనకర్మ సంభవించదు.

సిద్ధాంతము - "తస్య తావదేవచిరం యావన్నవిమోక్ష్యే అథ సంపత్స్యే" దేహవియోగాత్ ఊర్ధ్వముఖబ్రహ్మప్రాప్తివ్యతిరేకంచే అనుభవించుటకు యోగ్యమైన పుణ్యపాపాలు లేకపోవుటచే "అశ్వ ఇవ రోమాని విధూయపాపం" ఇత్యాదులచే ఏకార్థత్వం సంభవించుటచే మార్గమందు చెప్పబడి

నద్దైనను "తత్సుకృదుష్కృతే విధూనుత" అనువాక్యము దేహవియోగకాల మందే సంగమంచేయుటకు యోగ్యమని దేహవియోగకాలమందే త్యాగ హానిచింతనంసర్వకర్మక్షయము ఐనను విద్యయొక్క సామర్థ్యంవల్ల దేవ యానంగలమార్గంచేత గమనముయుపపన్నమౌను. విద్య స్వత: సూక్ష్మశ రీరమునకు ఆరంభం కాకపోయినను సుఖదు:ఖాదులయనుభవమునకు సాధనమైనస్థూలశరీరంయొక్క సమస్తకర్మలకు నిశ్శేషక్షయమైనయనం తరం తనకుఫలభూత మైన బ్రహ్మప్రాప్తిచేయుటకొరకు దేవయానంగల మార్గంచేత పొందించుటకొరకు సూక్ష్మశరీరమును స్థాపనచేయుచున్నది.

సూత్రార్థము - సాంబరాయే - దేహవియోగకాలమందే, చింతనీయం - చింతచేసుకొనుటకు యోగ్యమైనటువంటిది. ఎట్లన్న, తర్తవ్యాభావాత్ - దేహవియోగమునకంటే అనంతరమందు బ్రహ్మప్రాప్తియొక్క వ్యతిరేకం చేత దాటదగినభోగములేపోవుటవల్ల ఇదేప్రకారం కొన్నిశాఖలు చెప్పు చున్నవి. "తస్య తావదేవచిరం యావన్నవిమోక్ష్యే అథ సంపత్స్య" అని. "అశరీరం వా వసంతం న ప్రియాప్రియే స్పృశత" అని.

తాత్పర్యము - శ్రుతుల్లో సాంబరాయమందు సుకృతదుష్కృతములు నశించునా లేక మార్గమందు నశించునాయని సంశయము. దేహవియోగ మునకంటే తరువాత బ్రహ్మప్రాప్తి వ్యతిరిక్తపుణ్యపాపఫలాభావంవల్ల దేహ వియోగకాలమందే సర్వకర్మక్షయమౌను.

382. ఛందత ఉభయావిరోధాత్ (3-3-28)

అర్థము - ఉభయ - రెండుశ్రుతులకు, అవిరోధాత్ - విరోధంలేకపో వుటచే, ఛందత: - ఇష్టా నుసారం సుకృతదుష్కృతేయనెడి వాక్యమున యించతగినది. ఈ ప్రకారం అర్థంయొక్క స్వభావంచేత దేహవియోగ కాలమందే నిశ్శేషకర్మక్షయముధరింపబడినదౌచుండగా "తత్సుకృత దుష్కృతే విధూనత" అని వాక్యఖండం ఇవిరెంటికి విరోధంకానట్టుగా బుద్ధివల్లనయించదగినది "అశ్వ ఇవ రోమాని విధూయ పాపంధూత్వా

శరీరమకృతమ్", "తస్య తావదేవచిరం యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే" అని ఉభయశ్రుతులకు విరోధంలేకపోవుటచే అనంతరశ్రుతి లోనూ "ఏవం దేవయానం పంథానం" అని ప్రథమశ్రుతిఖండనమువల్ల పూర్వానుగమము చేయదగినదని అర్థము. ఇచ్చట విధించుచున్నారు.

383. గతేరర్థవత్త్వముభయథాన్యథాహి విరోధ: (3-3-29)

అర్థము - గతే: - దేవయానంచే గమనశ్రుతికి, ఉభయథా - దేహవి యోగకాలమందు రెండు విధములైన కర్మక్షయమందు, అన్యథాహి - సూక్ష్మశరీరమునకారంభము, విరోధ: - విరోధం అగుటచే, అర్థవత్త్వం - ప్రయోజనవత్త్వమౌను. దేవయానంచేత గతిశ్రవణంవల్ల ప్రయోజనం గల దేహవియోగకాలమందు మార్గమందుభయథా కర్మమక్షయమైయుండినను అన్యథా దేహ వియోగకాలమందే సర్వకర్మక్షయమైనపక్షము సూక్ష్మశరీర మునకారంభం లేకపోవుటచేత స్థితికి అనుపపత్తిసంభవించును. కనుక దేవయానముచేత గమనముచెప్పేది శ్రుతివిద్ధమౌను. పరిహరించుచు న్నారు.

384. ఉపపన్నస్తల్లక్షణార్థోపలబ్ధేర్లోకవత్ (3-3-30)

అర్థము - తల్లక్షణ: - అకర్మలబ్ధమైన అర్థప్రయోజనమునకు, ఉపలబ్ధే: - ప్రాప్తివల్ల, లోకవత్ - లోకమందువలె, ఉపపన్న: - దేవయానమార్గముప పన్నమౌను. భగవానుని ఉపాసనచేసినవారికి దేహవియోగకాలమందు సమస్తకర్మక్షయమైనతరువాత దేవయానమార్గం ఉపపన్నమగును. ఎందు వల్లనంటే [తల్లక్షణార్థోపలబ్ధే:] తల్లక్షణార్థ: - తజ్జాతీయమైనయర్థం అకర్మ లభ్యమైన అర్థంయొక్క ప్రాప్తియని అర్థము అకర్మలబ్ధమైనయర్థము బ్రహ్మోపాసన చేసినవారికి లభ్యమౌచున్నది. "ససర్వాద్భవతి తస్య సర్వేషు లోకేషు కామచారోభవతి" ఇత్యాదుల్లో. [లోకవత్] ఎట్లు లోక

మందు రాజులననుసరించుచు సామాన్యపురుషులకు అసాధారణము అతి రమణీయమైన అనేకవస్తువులయొక్క ప్రాప్తిగల్గునో అదేప్రకారం సర్వజ్ఞుడై సత్యసంకల్పముగల మహోదారియైన పరబ్రహ్మను ఉపాసనచేసెడి వారికి సమస్తముపపన్నంబగుననియర్థము.

తాత్పర్యము - భగలవదుపాసనచేయువారికి దేహవియోగకాలమందు సర్వకర్మక్షయమందే దేవయానము ఉపపన్నమగును. ఎట్లన్న అకర్మలభ్యమైన అర్థంయొక్క ప్రాప్తివల్ల పొందబడు చున్నది. ఎట్లన్న రాజాశ్రయులైనవారికి ఇతరపురుషాసాధారణమైన అతిరమణీయార్థసిద్ధివలెనే. పరబ్రహ్మోపాసనచేసినవారికి దేహపాతసమయంలో సర్వకర్మక్షయంకల్గుటచే దేహపాతమున కంటే అనంతరమందు కర్మఫలానుభవంలేదని చెప్పుటయుపపన్నముకానేరదు. జ్ఞానులైనను వశిష్ఠాదులకు కర్మఫలరూప దేహాంతరంయొక్క సంయోగమున్నను పుత్రజన్మవిపత్త్యాదులందు సుఖదు:ఖానుభవం చూడబడుచున్నదని ఆశంకచేసి చెప్పుచున్నారు.

385. యావదధికారమవస్థితిరాధికారిణామ్ (3-3-31)

అర్థము - అధికారిణాం - అధికారిపురుషులకు, యావదధికారం - అధికారసమాప్తివరకు, అవస్థితి - అధికారమందుండడంగల్గును. ఏ జ్ఞానులకు దేహపాతముకంటే అనంతరమర్చరాది మొదలైనగతిప్రాప్తమౌనో ఆ జ్ఞానులకు దాహపాతమునకంటే తర్వాత దాటదగినకర్మఫలభోగము లేకపోవుటవల్ల దేహపాతమయమునందే సర్వకర్మక్షయమని చెప్పబడినది. ఆ అధికారులైన విశిష్టాదులకధికారసమాప్తియందు అర్చరాదిగతియెన్నడుగల్గునో అంతవరకు అధికారం ఉండడమే. అధికారమునకు హేతుభూతమైన కర్మకు ఫలదానముకొరకు ఆరబ్ధముండుటచే జ్ఞానికిన్నారంభింపబడిన కర్మఫలానుభవంచేతనే క్షీణమౌను.

తాత్పర్యము - వశిష్ఠాదులు అధికారపురుషులౌటచే అధికారసమాప్తి పర్యంతం అర్చరాదిగతిలేదు.

మరేమన్న అధికారమందే స్థితి. జ్ఞానులకైతే ఆరబ్ధకర్మ ఫలానుభవంచేతనే క్షీణమౌను

అధికరణ సంగ్రహము - చింతనీయమైన సుకృతదుష్కృతహానోపాయములు దేహవియోగ కాలమందు నియమేన రావడంలేదని శంకించి దేహవియోగనంతరం అనుభావ్యసుఖదు:ఖాలు లేనందున దేహవియోగకాలమందు నియమేన వచ్చుచున్నదని నిర్ణయించబడినది

95. అనియమాధికరణము (3-3-11)

386. అనియమస్సర్వేషామవిరోధశ్శబ్దానుమానాభ్యామ్ (3-3-32)

అర్థము - సర్వేషాం - సమస్తులకు అర్చిరాదిగతిచేతనే బ్రహ్మప్రాప్తి గనుక, అనియమః - నియమములేదు ఎందువల్లననగా శబ్దానుమానాభ్యాం - శ్రుతిస్మృతులవల్ల, అవిరోధ - విరోధంలేదు ఏయుపాసనలయందు ఉపకోసలాదులకు అర్చిరాదికమైన గతిచెప్పబడియున్నదో దానియందున్నవారికి దానిచేత బ్రహ్మప్రాప్తియా లేక బ్రహ్మోపాసననిష్ఠులందరికీ సంభవించునాయని సంశయము తన్నిష్ఠులకేనని పూర్వపక్షము ఇతరులకు ఆ గతిచేత బ్రహ్మప్రాప్తి యందు ప్రమాణంలేకపోవుటవల్ల. పంచాగ్నివిద్యయందు సాధారణమైన ఏ వాక్కుగలదో ఆ వాక్కు ఉపకోసలాదివిషయమేనని నిశ్చయింపబడుచున్నది. లేనియెడల ఉపకోసలాదులందు చెప్పడానికి వ్యర్థత్వంసంభవించును.

సిద్ధాంతము - పంచాగ్నివిద్యయందు "య ఏవం ఏతద్విదు, యేచ ఇమేఽరణ్యే శ్రద్ధాముపాసతే తే అర్చిషమభిసంభవంతి" అని సామాన్యంగా సర్వవిషయకమైన గతిశ్రవణము ఉపకోసలాదులకు చెప్పబడినదానిని బాధపెట్టుటకు సమర్థంగాదు. సంకోచపెట్టుటయులేదు. విద్యలస్తుతికొరకై అనువాదనచేత ఉపపత్తిగల్గును. అందుచే సమస్తులు ఆ మార్గంచేతనే బ్రహ్మప్రాప్తిగల్గును.

సూత్రార్థము - అనియమస్సర్వేషాం - సమస్తులకు అవిశేషముచే అదే మార్గంచేత బ్రహ్మప్రాప్తి కలదు ఎందువల్లనంటే, అవిరోధానుమానాభ్యాం - ఆ ప్రకారంచెప్పినపక్షము శ్రుతిస్మృతులకు విరోధంలేదు. శ్రుతులు "యేచేమేంరణ్యే" ఇవి మొదలైనవి పంచాగ్నివిద్యయందు దృష్టాంతం చెప్పబడినవి స్మృతులు "అగ్నిర్జ్యోతిరహశ్శుక్లః" ఇవి మొదలైనవి.

అధికరణ సంగ్రహము - ఏ ఉపాసనసన్నిధానమర్చిరాదిగతిశ్రుతమైయున్నదో తన్నిష్ఠునకే అర్చిరాదిమార్గం నియతమనిశంకించి సర్వోపాసననిష్ఠులకున్ను అర్చిరాదిమార్గం సాధారణంగా శ్రుతివిహితమగుటచే సమస్తులకున్ను నియతమని నిర్ణయము.

96 అక్షరధ్యధికరణము (3-3-12)

387. అక్షరధియాం త్వవరోధస్సామాన్యతద్భావాభ్యాం ఔపసదవత్తదుక్తమ్ (3-3-33)

అర్థము - అక్షర - అక్షరసంబంధమైన, ధియాం - అక్షరత్వాదిబుద్ధులను, అవరోధః - సర్వ విద్యలయందనుసరణం, సామాన్యం - బ్రహ్మకు సమానత్వంవల్ల, తద్భావాభ్యాం - గుణస్వరూపంవల్ల, ఔపసదవత్ - ఉపసదర్థమైన మంత్రమువలె, తదుక్తం - ప్రథమకాండలో చెప్పబడినది. బృహదారణ్యకమందు "ఏతద్వై తదక్షరం గార్గి బ్రాహ్మణా అభివదంత్య స్థూలమణస్వహ్రస్వమ్" అన వినబడుచున్నది. అట్లే అథర్వణమందును "అథ పరా యయా తదక్షరమధిగమ్యతే యత్తత్ అద్రేశ్యమగ్రాహ్యమ్" శ్రుతులు ఈ అస్థూలత్వము మొదలైన గుణాలకు సమస్తమైన బ్రహ్మ విద్యలందుపసంహారమూ లేక ఎచ్చటవినబడినవో అచ్చటేనాయని సంశయము విద్యావిశేష రూపముగా వినబడినవానికి సర్వవిద్యాసాధాణత్వము లేదా పూర్వపక్షం ఎచ్చటవినబడినవో అచ్చటనే నియతముగానుండునని పూర్వపక్షము

సిద్ధాంతము - అస్థూలత్వాదిగుణాలకు ఆనందాదులవలె బ్రహ్మస్వరూపలక్షక అనుసంధాన అంతర్భావంవల్ల అన్నిచోట్లనూ ఉపసంహారము.

కేవలమానందాదులచేతనే బ్రహ్మస్వరూపము ప్రత్యగాత్మకంటె వ్యావృత్తంగాదు. ఆజీవునికదే స్వరూపముండును అస్థూలత్వాదులతోగూడిన ఆనందాదులే బ్రహ్మకు ప్రత్యగాత్మవ్యావృత్తమైనయాకారము ఎట్లైనను స్వభావంగా జీవాత్మ స్థూలత్వాద్యచేతనధర్మములకు సంబంధిగాకపోయినను తత్సంబధిత్వమునకర్హత్వముండనే యున్నది. దానికర్హుడౌటచే పూర్వమందు దానిసంబంధంగల్గియుండెను. అందువల్ల బ్రహ్మకు దానికనర్హ మైన స్వరూపానుసంధానతయా అస్థూలత్వాదులు అన్నిచోట్లను అనుసంధానమునకు యోగ్యము.

సూత్రార్థము - అక్షరధియాం - అక్షరసంబంధమైన అస్థూలత్వాదిబుద్ధులకు సర్వవిద్యలందును, అవరోధ: - సంగ్రహణము ఎందుచేతనన్న [సామాన్యతద్భావాభ్యామ్] బ్రహ్మకు అంతటను సమానత్వంచేత బ్రహ్మనుసంధానమందంతర్భావమువల్ల ఈ సామాన్యతద్భావగుణములకు ప్రధానముగాననుసరించియుండడమే స్వభావము. [ఔపసదవత్] ఎట్లజామదగ్న్యచతూరాత్రపురోడాశములకు గుణభూతమైన ''అగ్నిర్హోత్రం వేత్వి" అనేమంత్రం సామవేదముందుండగా సామవేదస్వరంచే నియతమైనను ప్రధానభూతమైనయుపసదనువర్తియౌటచే యాజుర్వైదికత్వంవల్ల ఉపసత్తుకు యాజుర్వైదికమైన ఉపాసుత్వంయొక్కసంబంధంగలదో తద్వదక్షరవిద్యలో సంబంధిత్వంచే చెప్పబడినదౌటచే యావిద్య నియతమైనను ప్రధానముగననుసరించిచెప్పడి స్వభావంగలదౌటచే సర్వవిద్యలందు సంబంధియైనదానికి ప్రథమకాండయందు చెప్పబడినది "గుణముఖ్యవ్యతిక్రమే తదర్థత్వాత్" అని ఇచ్చట చెప్పబడెను

388. ఇయదామననాత్ (3-3-34)

అర్థము - ఆమననాత్ - బ్రహ్మనుసంధానరూపహేతువువల్ల, ఇయత్ - అస్థూలత్వాది విశేషితమైన ఆనందాదులేయనుసంధానముచేయదగినది. ఇయత్ - అస్థూలత్వాదులచే కూడిన ఆనందాదులే అన్నిచోట్లను

అనుసంధానమునకు యోగ్యము. ఎట్లన్న ఆమననాద్ధేతో: - ఆమననం - అభిముఖ్యంచేత, మననము - బ్రహ్మానుసంధానము. బ్రహ్మస్వరూప అనుసంధానము దేనిచేతవినా ఉపపన్నముకానేరదోదాన్నే సర్వత్రానుసంధానం చేయదగినది అన్యమైనది అచ్చటచ్చట ఉండుననియర్థము.

అధికరణ సంగ్రహము - ప్రపంచప్రత్యనీకతారూపములైన అస్థూలత్వాది ధర్మములు విద్యాంతరరూపభూతగుణములకు విద్యాంతరరూపత్వేప్రమాణములేనందున ఆనందత్వాదుల వలె స్వరూపనిరూపకంకానందున సర్వవిద్యానుయాయిరూపంకాదు. అక్షరవిద్యారూపమాత్రం అయుండునని శంకించి ఆనందత్వాదులవలె చిదచిదాత్మకప్రపంచధర్మభూతస్థూలత్వాది విపరీతమైన అస్థూలత్వాదులున్ను స్వరూపనిరూపకమౌటచేత సర్వవిద్యానుయాయులని నిర్ణయించబడినది.

97. అంతరత్వాధికరణము (3-3-13)

389. అంతరాభూతగ్రామవత్స్వాత్మనోన్యథాభేదానుపపత్తిరితి చేన్నోపదేశవత్ (3-3-35)

అర్థము - అంతరా - సర్వాంతర: అనెడిఉషస్తిప్రశ్న, భూతగ్రామవత్స్వాత్మన - జీవునికి అని అంగీకరించదగినది, భేదానుపపత్తి: - లేకపోయిన పక్షము బేదమునకనుపపత్తియని, ఇతి చేన్న - ఇట్లనగూడదు, ఉపదేశవత్ - ఉపదేశమువలె ప్రతివచనభేదమునకనుపపత్తిగల్గును. బృహదారణ్యకములో ఉషస్తిప్రశ్నకు ప్రతివచనమందు "య: ప్రాణేనప్రణితిసత ఆత్మా సర్వాంతరోయోపానెవాపానితి సతఆత్మా" ఇత్యాదులు. "అతోన్యదార్త"అనువరకు చెప్పబడినది.

అట్లేయనంతరం హోళప్రశ్నప్రతివచనము "యోశనాయాపిపాసే శోకం మోహం జరాం మృత్యుం అత్యేతి ఏతం హైతమాత్మానంవిదిత్వ" ఇత్యాది, "అతోన్యదార్తం" అనువరకు ఈ రెండు చోట్లను విద్యకేకత్వామా లేక విద్యాభేదమాయని సంశయము పూర్వస్థలమందు ప్రాణాదు

లకు హేతువు ప్రత్యగాత్మా ఉత్తరస్థలమందు అశనాయాదులనతిక్రమిం చిన పరమాత్మయని ఉపాస్యమునకు భేదంవల్ల విద్యలకు భేదమని పూర్వపక్షము.

సిద్ధాంతము - యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ యఆత్మాతర్వాంతర: తన్మే వ్యాకక్షస్వ" అని రెండుచోట్లను ప్రశ్నకు పరమాత్మవిషయత్వముండుట వల్ల ఏకరూపంగలదౌటచే సమస్తమైన ప్రాణులయొక్క ప్రాణము అపా నము. దీనియందు హేతుత్వంకు అసనాయాదులనతిక్రమించిన భావము నకు ప్రతివచనద్వయంచే తెలియబడినయర్థానికి పరమాత్మయొకని యందే ఉపాస్యం సంభవించుటవల్ల విద్యకు భేదంలేదు.

సూత్రార్థము - నడుమ "య ఆత్మా సర్వాంతర ఆత్మా" అని ఉషస్తిప్రశ్న యందు భూతగ్రామం వలె ఆత్మకు ప్రత్యగాత్మకని అంగీకరించదగినది. లేనియెడల ప్రశ్నప్రతివచనభేదంవల్ల అనుపపత్తియనిన ప్రత్యగాత్మ పర మాత్మవిషయకమైనది. ఈ ప్రశ్నద్వయంగాదు. ఈ రెండు ఉత్తరముల చేత పరమాత్మయొక్కనియందే ముఖ్యోపాస్యం సంభవించుచున్నది. [ఉపదేశాత్] "స్థబ్ధోస్యుత తమాదిదేశమప్రాక్ష్య" అనిప్రసక్తమైన సద్విద్య లోనే "భగవాంస్త్వేవమేతద్బ్రవీతి" అని "భూయ ఏవమా భగవాన్విజ్ఞాప యత్" మొదలైన ఆవృత్తిప్రతివచనములభేదము. మునకు మాహాత్మ్యవిశే షము ప్రతిపాదనచేయుచున్నది. ఇచ్చటనదేప్రకారము. అడుగబడిన వారికి భేదపూర్వకప్రతివచనముయొక్క ప్రకారభేదంవల్ల విద్యాభేదంవర్ణన చేయుటకవశ్యమనే శంకకు సమాధానంచెప్పుచున్నారు.

390. వ్యతిహారో విశింషంతి హీతరవత్ (3-3-36)

అర్థము - వ్యతిహార: - ప్రతివచనమునుపొందునబుద్ధిసంబంధంచేయదగి నది, ఇతరవత్ - సద్విద్యయందువలె, విశింషంతి హి - రెండుచో ట్లను యాజ్ఞవల్క్యప్రతివచనంబ్రహ్మనే స్తోత్రం చేయును. "యదేవసాక్షా దపరోక్షాద్బ్రహ్మ య ఆత్మాసర్వాంతర" అనిప్రశ్నించు వారిద్దరి ప్రశ్న

లకు ఏకరూపత్వంచేత ఏకవిషయత్వంనిశ్చయింపబడినదౌచుండగా ఈ ఉషస్తికహోళులకు ప్రతివచనంనుపొందినబుద్ధికి పరస్పరక్రియనుచేయదగినదీ ప్రాణనాదిహేతుత్వబుద్ధిసర్వాంతర విషయమని హోళునికార్యము. అశనాయాదులనతిక్రమించినవాడనెడిబుద్ధి ఉషస్తిచేత చేయ బడినది. రెండుచోట్లను యాజ్ఞవల్క్యులవాక్యము ఏకమాన సర్వాంతర ఉపాస్యమని విశేషంగా చెప్పుచున్నది. [ఇతరవత్] ఏప్రకారం భిన్నమైన సద్విద్యయందు సమస్తములైనప్రత్యుత్తరాలు అధికకరుణాశాలియైన బ్రహ్మవిషయంలో ఆప్రకారము సద్విద్యయందును ఉపాస్యమునకు ప్రశ్నప్రతివచనావృత్తియౌచుండగా ఏ ప్రకారం తెలియబడుచున్నదనగా చెప్పుచున్నారు.

391. సైవహి సత్యాదయః (3-3-37)

అర్థము - సైవ - ఆ పరదేవతయే అనువర్తించును, హి - ఏ కారణంవల్ల, సత్యాదయ. - సత్యత్వాదులు సమస్తములందు సంహారంచేయబడునో "సేయం తదైక్షత" ఇత్యాదుల్లో అపర దేవతయొకటే అనువర్తించును. "ఐతదాత్మ్యమిదంసర్వం తత్సత్యం స ఆత్మా తత్వమసి" అని అవేసత్యం సమస్తప్రతివచనమందు ఉపసంహారం చేయబడుచున్నది.
అధికరణ సంగ్రహము - ఉషస్తికహోళప్రశ్నప్రతివచనముల్లో ప్రాణనాదిహేతుత్వాశయనాద్యతీతత్వరూపోపాస్యాకారభేదంచేత విద్యాభేదమంనిశంకించి ఉభయపప్రశ్నమునకు పరమాత్మ విషయమందు భేదంలేనందున ప్రతివచనద్వయగతమైన ఆకారద్వయమున్ను పరమాత్ముని యందుపపన్నమౌటచేత విద్యాభేదంలేదని నిర్ణయించబడినది.

98. కామాద్యధికరణము (3-3-14)

392. కామాదీతరత్ర తత్రచాయతనాదిభ్యః (3-3-38)

అర్థము - ఇతరత్ర - వాజసనేయకమందు, తత్రచ - ఛాందోగ్యమందు, కామాది - సత్యకామత్వంమొదలైనదేరూపము, ఆయతనాదిభ్య: - హృయాయతనత్వంమొదలైనగుణాలవల్ల ఛాందోగ్యమందు "అథ యదిద మస్మిన్ బ్రహ్మపురేదహరం పుండరీకంవేశ్మ దహరోస్మిన్నంతర ఆకాశస్త స్మిన్యదంతస్తదన్వేష్టవ్యమ్" అనుయుపక్రమించి "తద్య ఇహాత్మనమను విద్య ప్రజంతి ఏతాంశ్చ సత్యాన్కామాంస్తేషాం సర్వేషు లోకేషుకామ చారో భవతి" అని, వాజసనేయకమందు "య ఏషోంతర్హృదయ ఆకాశస్త స్మన్శేతే సర్వస్యవశీ సర్వస్యేశాన:" ఇత్యాదులు. రెండుచోట్లను విద్యకై క్యమా లేక భేదమాయని సంశయము. రూపభేదంచే విద్యలకు భేదమని పూర్వపక్షము. ఎట్లైనను రెండుచోట్లను పరమాత్మేయుపాస్యనయోగ్యుడు. ఐనను ఒకచోట ఆకాశశబ్దవాచ్యుడు ఐనపరమాత్మఉపాస్యుడు, ఇతరత్ర ఆకాశమందు శయనించియుండెడు పరమాత్మయని రూప భిన్నమగు చున్నది.

సిద్ధాంతము - హృదయమే ఆయతనంగాగల సత్యసంకల్పత్వసత్యకామ త్వాదులచే అభేదంవల్ల రెండుచోట్లను తద్విశిష్టుడైన పరమాత్మేయుపా స్యుడని రూపభేదంలేకపోవుటచే విద్యలకు ఏకత్వము. ఛాందోగ్యమందు "దహరోస్మిన్నంతర ఆకాశస్తస్మిన్యదంతస్తదన్వేష్టవ్యమ్" అని అరంభించి "కిం తదత్రవిద్యత" అని పరిచోదనంచేసి "తస్మిన్కామాస్సమమా హితా:", "ఏష ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యు:" అనియారం భించి "సత్యకామస్సత్యసంకల్ప:" అనిచెప్పి తద్య ఇహాత్మానమనువిద్య ప్రజంత్యేతాంశ్చ సత్యాన్కామాన్" అని ఆకాశశబ్ద నిర్దిష్టుడుపరమాత్మ, అతనియంతర్గములైనవి సత్యకామత్వసత్యసంకల్పత్వాపహతపాప్మత్వం మొదలైనగుణములు . అందువల్ల హృదయాయతనుడైనపరమాత్మసత్యకా మత్వాదివిశిష్టుడుగా ఉపాసనచేయదగినవాడని వాక్యంచేత నిర్ణయిచబడి నది. వాజసనేయకమందు "యఏషోంతర్హృద య ఆకాశస్తస్మిన్ శేతే సర్వ స్యవశీ" అనిచెప్పినయెడల వశిత్వమునకు సత్యసంకల్పత్వరూప విశేష

తయా ఆ పరమాత్మే హృదయాయతనసత్యసంకల్పత్వవిశిష్టుడుగా ఉపాసనచేయదగినది. ఆ కారణాన్నిబట్టి దహరవిద్యయొక్క పత్యభిజ్ఞానము వల్ల ఆపరమాత్మే సత్యసంకల్పత్వాది గుణాష్టకావిశిష్టముగా ఉపాసనచేయదగినదని నిశ్చయింపబడినది. ఈ విధంగా నిశ్చయించిన అనంతరం ఆకాశమందు శయానమని ఆకాశశబ్దహృదయపుండరీకవర్తియైన ఆకాశవాచకమని రూపమునకభేదంవల్ల విద్యకేకత్వము.

సూత్రార్థము - [కామాదీతరత్ర తత్రచ]వాజసనేయఛాందోగ్యములందుసత్యకామత్వంమొదలైనదే రూపము. ఎట్లన్న ఆయతనాదిభ్య: - హృదయాయతనత్వసత్యసంకల్పత్వవిశేషరూపములైన వశిత్వాదులవల్ల దానికి సహచారిణులైన సత్యాకామదులకు జ్ఞానంకల్గుటచే "పరంజ్యోతి: ఉపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యే", "అభయం వై బ్రహ్మభవతి" అని బ్రహ్మప్రాప్తి రూపమైనఫలమొక్కటని విద్యకేకత్వము.

"మనసైవానుద్రష్టవ్యంనేహనానాస్తికించన" ఇత్యాదుల్లో పూర్వప్రకృతమైన "స ఏష నేతి నేతి" అని ముందుచెప్పబోవుటవల్ల "సర్వస్యవశీ సర్వస్యేశాన " ఇత్యాదుల్లో తెలియబడిన విశేషణములకు బ్రహ్మస్వరూపం సంభవించదుగనుక ఎట్లు సత్యసామత్వం మొదలైనవానికి మోక్షసాధనోపాసనరూపత్వమనగా చెప్పచున్నారు.

393. ఆదరాదలోప: (3-3-39)

అర్థము - ఆదరాత్ - ఆదరంచే చెప్పటవల్ల, అలోప: - వశిత్వంమొదలైన గుణలోపంలేదు. వశిత్వంమొదలైనవానికి మరియొప్రమాణంచేత తెలియబడని రూపంగలదానికి శ్రుతియొకటిచేత సమధిగమ్యమైన దానికి ఆదరంచే చెప్పటచే లోపంలేదు. అనగా అప్రతిషేధం అనియర్థము. దానికిని బ్రహ్మగుణత్వం ఆవశ్యంగా ఆశ్రయించదగినది. విశేషరహితమైన నిషేధమైతే సకలేతరప్రాకృవిశేషరూపములైన వస్తువిశేషక

ములు నానాత్వమునకు నిషేధము సమస్తమునకు బ్రహ్మకార్యత్వంచేత బ్రహ్మాత్మకత్వముండుటవల్లయని అభిప్రాయము

సగుణోపాసనకు "స యది త్రిలోకకామో భవతి" అని సాంసారిక మైన ఫలముగోచరించుటచే మోక్షఫలత్వము సంభవించదనెడి పూర్వపక్ష మునకు సమాధానం చెప్పుచున్నారు.

394. ఉపస్థితేఽతస్తద్వచనాత్ (3-3-40)

అర్థము - ఉపస్థితే - బ్రహ్మ ఉపసంపత్తియగుచుండగా, అత: - అకార ణంవల్ల, తద్వచనాత్ - పితృలోకప్రాప్తిచెప్పబడును.

ఉపస్థితి: - ఉపస్థానము బ్రహ్మోపల్యసంపత్తి ఉపస్థితే బ్రహ్మోప సంపన్నుడైనవాడు అగుచుండగా అత' - ఆ హేతువువల్ల, తద్వచనాత్ - పితృలోకాది ప్రాప్తివచనముండుటవల్ల అది సాసారికఫలంకానేరదు. మరేమనగా సాక్షాత్తు ముక్తునుఫలమే "తస్మాచ్ఛరీరత్ సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేనరూపేణాభినిష్పద్యతే స ఉత్తమ:పురుష: స తత్ర పర్యేతి జక్షన్క్రీడనితమమమాణ: స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా నేప జనంస్మరన్నిదం శరీరమ్" అని "సస్వరాడ్భవతి సత్య సర్వేషు లోకేషు కామచరో భవతి" అనియు నివృత్తావిద్య గలజీవునికి స్వేరూపంచేత అభి నిష్పన్నునికే చెప్పబడుచున్నది అకారణంవల్ల బ్రహ్మసంపత్తి హేతుక త్వము క్రీడాదులుగా తెలిబడుచున్నది.

అధికరణ సంగ్రహము - ఛాందోగ్యమందు వాజసనేయములందు శ్రుత మైన దహరవిద్య అపహతపాప్మత్వవశిత్వాద్యపాస్యాకారభేదంచేతభిన్న మనిశంకించి వశిత్వాదిగుణములు సత్య సంకల్పత్వాంతర్గతమౌటచేత ఉపాస్యాకారభేదంలేనందునవిద్య అభిన్నమని నిర్ణయించబడినది.

99. తన్నిర్ధారణా నియమాధికరణము (3-3-15)

395. తన్నిర్ధారణా నియమస్తద్దృష్టే: పృథగ్ఘ్యప్రతిబంధ: ఫలమ్ (3-3-41)

అర్థము - తత్ - ఉద్గీథంయొక్క, నిర్ధారణ - ఉపాసనకు, అనియమ: - నియమంలేదు, తద్దృష్టే - నియమంలేదనే ప్రత్యక్షంవల్ల, పృథక్ - ప్రత్యేకంగా, అప్రతిబంధ - ప్రతిబంధరూపరహితమైన , ఫలం - దానికి ఫలమగును:

చాందోగ్యమందు - "ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత" అని కర్మాంగాశ్రయమైన ఉద్గీథ ఉపాసనము వినబడుచున్నది. అది ఆ కర్మ యందు పర్ణతాదువవలె నియమంచేత ఉపాదేయమా లేక గోదహనము వలె అనియమంచేత చేయదగినదాయని సంశయము. కర్మాంగాశ్రయ త్వంచేత పర్ణమొదలైనవానివలె అద్వారంగా నిరూఢమైన కార్యంగాగలదౌ టచే "యదేవ విద్యయాకరోతి శ్రద్ధయోపరనిదాతదేవ వీర్యవత్తరం భవతి" అని వర్తమాననిర్దేశానికి భిన్నఫలప్రతిపాదకత్వం సంభవించదుగనుక క్రత్వర్థంకొరకు నియమంచేత అంగీకరిచదగినది అని పూర్వపక్షము.

సిద్ధాంతము - "తేనోభౌకురుతోయశ్చైతదేవం వేద యశ్చ న వేద" అని ఉద్గీదోపాసనం అవిద్వాంసునికి క్రత్వనుష్ఠానము కనబడుటచే క్రతుఫల మైన స్వర్గాదులకంటే భిన్నమైన వీర్యసామర్థ్యవత్త్వఫలముకల్గినది ఈ ఉపాసనమని గోదోహనాదులవలె అనియమము. వర్తమాననిర్దేశమందును అధికారాంతరము నిశ్చయమౌతుండగా రాత్రిసత్రమువలె క్రతువుకధిక వీర్యవత్తరత్వము ఈ యుపాసనకును ఫలమని కల్పించదగినది.

సూత్రార్థము - తన్నిర్ధారణా నియమ. - నిర్ధారణం నిశ్చయముచే బుద్ధి దారణము, ఉపాసనమనియర్థము, తస్య - ఉద్గీథోపాసనకు నియమము లేదు ఎందువల్లనంటే తద్దృష్టే తేనోభౌకురుత: అని అనియమదర్శనము వల్ల దీనిఫలము ప్రత్యేకమైనది అది అప్రతిబంధ రూపము వీర్యవత్త రము. అనగా ప్రబలమైన మరియొక కర్మయొక్క ఫలంచేత ఈ కర్మఫ లంకు ప్రతిబంధకము లేకపోవుట అవిలంబబితత్వమని అర్థము.

అదికరణ సంగ్రహము - ఉద్గీథాద్యుపాసనములు కర్మాంగభూతోద్గీథాద్యా శ్రయములౌటచేత కర్మల్లో నియమేన ఉపసంహార్యములని శంకించి గోదో

హనాదులవలె కామ్యములగుటచేత నియమేన అనుపసంహార్యములని నిర్ణయించబడినది

100. ప్రదానాధికరణము (3-3-16)

396. ప్రధానవదేవ తదుక్తమ్ (3-3-42)

అర్థము - ప్రధానవదేవ - దానమువలె ఆవృత్తిచేయదగినది

సూత్రార్థము - సర్వపరవిద్యోపాస్యములయొక్క నిర్ధారణమునందు లింగ భూయస్త్వమువల్ల ఆయా చిన్నభూతములైన వాక్యములకు ఆధిక్యంపక్షి యని అర్థము. ఆ వాక్యములు ప్రకరణముకంటే బలీయమైనవి అదియు పూర్వకాండయందు "శ్రుతిలింగవాక్యప్రకరణస్థానసమాఖ్యానామ్" సమవాయమందు పరమునకు దౌర్బల్యము అర్థవిప్రకర్షాత్ అనువాక్యంచేతగూడా చెప్పబడినది. ఇట్లు సర్వోపాస్యనిర్ధారణము నిశ్చయింపడినదైనను దహర విద్యయందు ఇతడే ఉపాస్యుడని పద్మకోశప్రతీకాశం అని హృదయాదులను చెప్పుటయుక్తమని అభిప్రాయము.

అధికరణ సంగ్రహము - నారాయణానువాకము పూర్వశ్రుతదహరవిద్యోపాస్యవిశేషనిర్ధారకం అని శంకించి ప్రకరణముకంటే బలవత్తరమైన లింగ భూయస్త్వముచేత సర్వవిద్యోపాస్యవిశేష నిర్ధారణమని నిర్ణయించబడినది.

101. లింగభూయస్త్వాధికరణము (3-3-17)

397. లింగభూయస్త్వాతద్ధిబలీయస్తదపి (3-3-43)

అర్థము - లింగ - హేతువాక్యములు, భూయస్త్వాత్ - ఆధిక్యంవల్ల, తత్ - ఆవాక్యము, బలీయ: - ప్రకరణముకంటే బబబలవత్తరము, తదపి - అదియు పూర్వకాండయందు చెప్పబడినది. తైత్తిరీయమందు చెప్పబడిన "సహస్రశీరర్షం దేవం విశ్వాక్షం విశ్వసంభువమ్। విశ్వం నారాయణం దేవమక్షరం పరమం పదమ్" అని మొదలుకొని "సోఽక్షరర: పరమ:

స్వారట్" అనువరకూ ఈ ఉపాసనచేత నిశ్చయింపబడినది. ఇది పూర్వానువీకమందు చెప్పబడిన దహరవిద్యయందుపాసనచేయతగిన విశేషనిర్ధారణార్థమా లేకస సర్వవేదాంతముల యందు చంప్పబడిన సమస్తపరవిద్యలనుబట్టి ఉపాస్యమైన విశేష్యార్థముగానున్నదాయని సంశయము. దహరవిద్యకానంతర్యంవల్ల దానియందుపాస్యమైన విశేషనిర్ధాణమని పూర్వపక్షము. "సహస్రశీర్షం దేవం" అని ద్వితీయయొక్క నిర్దేశమునకు అనంతరమందు చెప్పబడిన ఉపాసనముయొక్క సంబంధమునకే యుక్తత్వమువల్ల

సిద్ధాంతము - పరంబ్రహ్మపరతత్త్వపరంజ్యోతి: పరమాత్మాక్షరశివశంబుశబ్దములచే సమస్త పరవిద్యలందుపాసనచేయతగిననవాడని అనువాదముజేసి వాక్యముచేతనే వానికి నారాయణత్వ విధానంవల్ల దానికి ప్రకరణమువల్ల బలీయమౌటచే విద్యోపాస్యనిర్ధారణార్థమనినిశ్చయింపబడును. "సహస్రశీర్షమ్'' అని ద్వితీయయొక్క నిర్దేశము పూర్వమందుంటే ఉపాసనజేసెడు వానితో సంబంధము పొందుచున్నదని కాదు. "తస్మిన్యదంత తదుపాసితవ్యమ్" అని కృత్యప్రత్యయముచే కర్మచెప్పబడిన దని అచ్చట ద్వితీయమునకు నిర్దేశము రానేరదు. "నారాయణ: పర:", "వ్యాప్య నారాయణ స్థిత:", "పరమాత్మా వ్యవస్థిత:" ఇత్యాదులచే ఏకార్థత్వంచే ప్రదమార్ధమందు ద్వితీయ వచ్చినది

సూత్రార్థము - సర్వపరవిద్యోపాస్యములయొక్క నిర్ధారణమందు లింగభూయస్త్వమువల్ల ఆయా చిహ్న భూతములైన వాక్యములకు ఆధిక్యంవల్ల యుక్త అర్థము ఆ వాక్యములు ప్రకరణం కంటే బలీయమైనవి. అది పూర్వకాండమందు "శ్రుతిలింగవాక్యప్రకరణస్థానసమాఖ్యానామ్" అని సమవాయమందు పరమునకు దౌర్బల్యము అర్థవిప్రకర్షాత్ అనేవాక్యంచే చెప్పబడినది ఇట్లు సర్వోపాస్యనిర్ధారణము నిశ్చయింపడినదైనను దహరవిద్యయందు ఇతడేయుపాస్యుడని "పద్మకోశప్రతీకాశమ్" అని హృదయాదులన చెప్పటయుక్తమౌనని అభిప్రాయము

అధికరణ సంగ్రహము - నారాయణానువాకం పూర్వశ్రుతదహరవిద్యోపాస్య విశేషనిర్ధారకమని శంకించి ప్రకరణాద్బలవత్తరమైన లింగభూయస్త్వము చేత సర్వవిద్యోపాస్యవిశేషనిర్ధారణమని నిర్ణయింపబడినది.

102. పూర్వవికల్పాధికరణము (3-3-18)

398. పూర్వవికల్పః ప్రకరణాత్స్యాత్క్రియామానసవత్ (3-3-44)

అర్థము - స్యాత్క్రియా - మనశ్చితాదులు క్రియామయక్రత్వంగభూతము లగును. ప్రకరణాత్ - ప్రకరణమువల్ల, మానసవత్ - మానసగ్రహణ మువలె, పూర్వవికల్పః-పూర్వఇష్టకచితము తో వికల్పము. వాజసనేయ మందు అగ్నిరహస్యంలో "మనశ్చిత్తోవాక్చితః ప్రాణచితశ్చక్షుశ్చిత" ఇత్యా దుల్లో మనశ్చితాదులైన అగ్నులు విద్యారూపములుగా వినబడుచున్నవి. ఇవి క్రియా రూపమైన క్రతువుకంగములా విద్యారూపములైన క్రతువుకంగ ములాయని సంశయము ఈప్రకరణమందు విద్యామయమైన క్రతువుకు సంబంధియైన గ్రహస్తోత్రము మొదలైనవానికి దర్శనముండినను క్రతు వుకు విధానములేకపోవుటచే మరోఫలప్రతీతిలేకపోవుటచే పూర్వంలో "అసద్వా ఇదమగ్ర ఆసీత్" ఇత్యాదులచే ఇష్టమైన అగ్నికి ప్రకృతత్వంవల్ల మనశ్చితాదులందు వానియొక్క "తేషామేకైక ఏవతావాన్యా వానసౌపూ ర్వమ్" అని ఆయా కార్యములయొక్క అతిదేశంచే ఇష్టకచితమైన అగ్నిచే వీనికి వికల్పప్రతీతివల్ల శేషభూతమైన క్రియాస్వరూపమైన క్రత్వనుప్రవేశ ముచే దానికంగభూతములని పూర్వపక్షము.

సిద్ధాంతము - "తే హైా తే విద్యాచిత ఏవ విద్యయా హైా వై తఏవం విద శ్చితాభవంతి" అని మనశ్చితాదులకు సంపాదకమైన అగ్నిభావముచే విద్యారూపత్వమైనను "తే హైా తే విద్యాచిత ఏవ" అనియవధారణశ్రుతి విద్యామయమైన క్రతువుకంగములేయని వీనికి విద్యారూపత్వజ్ఞానమే అర్థ ముగాగలదని నిశ్చయమువల్ల సమీపస్థములైన మానసములకు గ్రహ స్తోత్రంవల్ల క్రతువందనుబద్ధైన వాక్యములచేత చెప్పబడువీనిచే క్రతుద

ర్శనమౌచుండగా "వచనానిత్వ పూర్వత్వాత్" అను న్యాయమునుబట్టి మనస్సు మొదలైనవానికి శేషభూతము విద్యాస్వరూపమైన క్రతువు యొక్క విధికల్పనం చేయబడుచున్నది. "తేషామేకైక ఏవ తావాన్యావా నసౌ పూర్వ" అని అతిదేశేన ఇష్టకచితాగ్నికి స్వశేషిభూతమైన క్రతుద్వార ముచే యేది ఫలమో అదే వీనికి స్వశేషిభూతమైన విద్యాస్వరూపమైన క్రతుద్వారముగా ఫలమని నిశ్చయింపబడుచున్నది గావున విద్యమయ క్రతువుకు అంగభూతములే మనశ్చితాదులుగదా.

సూత్రార్థము - మనశ్చితాది: క్రియాస్యాత్ - క్రియామయమైన క్రతువు కంగభూతమనియర్థం. ఎట్లన్న ప్రకరణాత్ - పూర్వమందుప్రకృతమైన ఇష్టఖచితమైన అవ్యభిచరితక్రతుసంబంధియైన దానిచే గృహీతమౌటచే దానకంగభూతములైన వీనికి అగ్నిత్వంవల్ల ఆ ఇష్టఖచితమైన దానిచేత వికల్పము. విద్యారూపమైన వీనికి క్రియారూపమైన కర్మకు భావమందు విరోధము కాదు ద్వాదశాహమునకు అంగమైన మానసగ్రహమువలే.

399. అతిదేశాచ్చ (3-3-45)

అర్థము - అతిదేశాచ్చ - ఇష్టచితకారర్యాతిదేశమువల్ల. "తేషామేకైక ఏవతావాన్యావానసౌ పూర్వ" అని వీనియందు ఇష్టకచితకార్యాతిదేశంవల్ల వీనికి విద్యావికల్పము తోచుచున్నది. దానిచేత అవికల్పము చెప్పబడినదై దానికి శేషభూతమైన క్రత్వంగముచేత వినా ఉపపన్నం కానేరదు. ఆ కార ణంచే దానికి అంగభూతములగును.

400. విద్యైవతు నిర్ధారణాద్దర్శనాచ్చ (3-3-46)

అర్థము - నిర్ధారణాత్ - నిశ్చయమువల్ల, దర్శనాచ్చ - ప్రత్యక్షము వల్ల, విద్యైవ - మనశ్చితాదులు విద్యామయక్రత్వంగభూతములు. తు శబ్దము పక్షవ్యావృత్తి చేయుచున్నది. మనశ్చితాదులు విద్యయయే. విద్యామ యమైన క్రత్వంభూతములనియర్థము. ఎట్లన్న నిర్ధారణాత్ - వానికి

విద్యారూపత్వము సిద్ధించపోయినను. "తే హైా తే విద్యాచిత ఏవ" అని నిర్ధారణము విద్యామయమైన క్రత్వంగభావముచే వీనికి విద్యామయత్వం ఖ్యాపనముకొరకు అచ్చటనే విద్యమయమైన క్రతువుకు దర్శనమువల్ల దానికంగత్వమే వీనికి చూడబడుచున్నది. విద్యామయమైన క్రతువు " మనసైషు గ్రహా అగృహ్యంత మనసాऽస్తువంత మనసా సంశన్" ఇత్యాదుల్లో. ఇచ్చట విద్యామయమైన క్రతువుయందు విధిపదమునకు శ్రవణం లేకపోవుటచే, ఫలసంబంధప్రతీతి లేకపోవుటచే ప్రకరణంచేత ఇషేటకచితాగ్నినిబట్టి ఉపస్థాపితమైన క్రత్వంగము తోచకపోవుటచే, విద్యామయక్రత్వంగము బాధపెట్టుచున్నదని శంకించి చెప్పచున్నారు.

401. శ్రుత్యాది బలీయస్త్వాచ్చ న బాధః (3-3-47)

అర్థము - శ్రుత్యాది - శ్రుతిమొదలైనవానికి, బలీయస్త్వాత్ - ప్రకరణం కంటే బలవత్తరంచే, న బాధః - బాధలేదు. శ్రుతిమొదలగువానికి ప్రకరణం కంటే బలీయస్త్వముచే శ్రుతిచే తెలియబడిన విద్యామయమైన క్రతువు యందన్వయమునకు ప్రకరణంచే బాధ రానేరదు. శ్రుతి ఐతే "తే హైా తే విద్యాచిత ఏవ" అని వానిని వివరించుచున్నది. "విద్యయా హైా వైత ఏవం విదశ్చితా భవంతి" అని లింగవాక్యములు భాష్యమందు చూపించబడినవి. ఈప్రకారం తెలిసినవారు మనశ్చక్షురాది వ్యాపారమందు అగ్నిత్వం సంపాదనచేయువారికి మనశ్చిదాదులు విద్యచేత ప్రధానముగా అగ్నికి కల్గుచున్నదని అర్థము. "మనసైషు గ్రహా అగృహ్యన్త" ఇత్యాదుల్లో విధిపదమునకు శ్రవణంలేకపోవుటచే విద్యామయమైన క్రతువుకు విధిసంభవించదనియు అందుచే అన్వయంసంభవిచదనుఆశంకకు సమాధానం చెప్పచున్నారు.

402. అనుబంధాదిభ్యః ప్రజ్ఞాంతరపృథక్త్వవద్దృష్టశ్చ తదుక్తమ్ (3-3-48)

అర్థము - అనుబంధాదిభ్య: - యజ్ఞానుబంధులు మొదలైనవానివల్ల, ప్రజ్ఞాంతరపృథక్త్వవత్ - దహరవిద్యలు మొదలైనవానికి పృథక్త్వ మందు భేదము నిశ్చయింపబడుచున్నది దృష్టశ్చ - చూడబడువాని యందును, తదుక్తం - చెప్పబడియున్నది. గ్రహస్తోత్రశస్త్రములచేత యజ్ఞాను బంధులైవానిబట్టి ఇష్టకచితాన్వయంగల క్రతువుకంటే అచ్చటవి ధింపబడు విద్యామయమైన యాగానికి భేదము తెలియబడుచున్నది. ప్రజ్ఞాంతరపృథక్త్వవత్ - ఏ ప్రకారం ప్రజ్ఞాంతరాల్లో దహరవిద్యమొద లైనవానికి పృథక్త్వహేతువునుబట్టి పృథక్త్వమో ఆదిశబ్దంవల్ల పూర్వం చెప్పబడిన శ్రుత్యాదులు గ్రహింపబడుచున్నవి. శ్రుత్యాదులనుసంబంధం చేత విద్యామయమైన క్రతువిధికల్పించతగినదనియర్థము. అనువాదస్వ రూపమైనదానియందు కల్పనచేయబడెడి విధి చూడబడినది. "యదేవ విద్యయా కరోతి" ఇత్యాదుల్లో చెప్పబడినది. "వచనానిత్వపూర్వత్వాత్" అని ఎచ్చట అతిదేశంవల్ల ఇష్టకచితయజ్ఞమునకు శేషీభూతమైన క్రతువు యొదు అన్వయం అంగీకరించతగినదని చెప్పబడినదో అచ్చట చెప్ప చున్నారు

403. న సామాన్యాదప్యుపలబ్ధేర్మృత్యువన్నహి లోకాపత్తి: (3-3-49)

అర్థము - సామాన్యాత్ - సామాన్యశబ్దంవల్ల, ఉపలబ్ధే: - ప్రత్యక్షము నకు, న - కాదు, మృత్యువత్ - మృత్యుశబ్దంవలె, లోకాపత్తి: - లోక ప్రాప్తియు, న హి - లేదు. అవశ్యంగా అతిదేశంచేత ఇష్టకచితమైన అగ్నితుల్యదేశత్వమందున్ను ఆశ్రయించదగినదికాదు. సామాన్యమైన ఏదో ఒకదానిచేత అతిదేశమునకు ప్రాప్తికల్గుటచే "స ఏష ఏవ మృత్యుర్వ ఏష ఏతస్మిన్మండలే పురుష" అన్నట్లు ఫలసామాన్యంచే అతి దేశమౌచున్నది. మృత్యులోకాపత్తిని అతిదేశముచేయబడేదిలేదు. మరే మంటే మృత్యువువలే సంహారకత్వమే.

404. పరేణ చ శబ్దస్య తాద్విధ్యం భూయస్త్వాత్వనుబంధ: (3-3-50)

అర్థము - పరేణ - బ్రహ్మణముచే, శబ్దస్య - మనశ్చితాద్యభిధాయి శబ్దమునకు, తాద్విధ్యం - విద్యామయప్రతిపాదకత్వంతెలియబడును. అనుబంధ: - సంబంధము, భూయస్త్వాత్ - ఆధిక్యంవల్ల, క్రియతే - చెయబడును. పరేణ చ - బ్రాహ్మణముచేతను దీనికి మనశ్చితాదులు చెప్పెడి శబ్దమునకు తాద్విధ్యం - తద్విధత్వము విద్యామయప్రతిపాద కత్వము తెలియబడుచున్నది. ఇతరబ్రాహ్మణంచే "అయం వాపలోక ఏషోఽగ్నిచితస్తస్యాప ఏవ" ఇత్యాదులచేత విద్యప్రత్యేకఫలంగలదని విధిం చబడుచున్నది. అగ్నిరహస్యమందు క్రియామయములే విధింపబడుచున్న దను నియమములేదనియర్థము. క్రియాప్రకరణమందు ఈ మనశ్చితాదు లకు సంబంధం సంపాదనీయములైన అగ్ని అంగములకు ఇచ్చుటాధిక్యం వల్ల చేయబడుచున్నది. ఆ కారణంచే విద్యమయక్రతువుకు అంగభూత ములైనవే మనశ్చితాదులైన అగ్నులు.

అధికరణ సంగ్రహము - మనశ్చితాదులైన సాంపాదికాగ్నులు క్రియామయ క్రతువులు ప్రకృతం అగుటచే తదన్వయులై క్రియామయపలములని శంకించి విద్యామయక్రతువున్ను ప్రకృతమౌటచే విద్యామయక్రత్వన్వయు త్వేన విద్యామయములని నిర్ణయింపబడినవి.

103. శరీరేభావాధికరణము (3-3-19)

405. ఏక ఆత్మనశ్శరీరేభావాత్ (3-3-51)

అర్థము - ఏకే - కొన్నిశాఖలు, ఆత్మన: - ఆత్మస్వరూపంను అనుసం ధానం చేయదగినదని తెలియజేయును. శరీరే - దేహమందుండెడి ఆత్మను, భావాత్ - ఆ ప్రకారం భావించుటచే. ప్రత్యాగాత్మకు ఆత్మగా పరమాత్మ ఉపాస్యుడని చెప్పబడుచున్నది. "ఆత్మతితూపగచ్ఛంతి" అని అచ్చట ప్రత్యగాత్మశరీరమందుండెడి వానియొక్క కర్తృత్వభోక్తృత్వాము లతో కూడిన రూపానుసంధానానికి యోగ్యమా లేక ప్రజాపతివాక్యమందు

చెప్పబడిన అపహతపాప్మత్వాది గుణాలుగల యథాస్థితమైన రూపాను సంధానంచేయదగినదా యని సంశయము. శరీరమందు ఉండెడివానిరూప మెటువంటిదో దాన్నే అనుసంధానం చేయదగినదని పూర్వపక్షము. కర్మవిధులందున్నట్లు ఉపాసనాదివిధులందును అంశంతమాత్రంచేతనే సాధనానుష్ఠానఫలానుభవానికి సంభవముండుటచే "యథా క్రతురస్మిన్ లోకే పురుషో బవతి" అనుయు, "తం యథా తథోపాసత" అనేదానిచే ఏకార్థంగలదౌటచే పరమాత్మవిషయమగును.

సిద్ధాంతము - "తత్త్వమసి", "స త ఆత్మాఽన్తర్యామ్యమృత:" అని ప్రత్యగాత్మకు ఆత్మగా పరమాత్మయుపాసనచేయదగినవాడని ప్రత్యగాత్మస్వరూపమున్ను ఉపాస్యమందతర్గతమైనది "పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత" అని యథావస్థితమైన ఆత్మస్వరూపం గలవానికే బ్రహ్మానుభవంపలమనెడిదానివల్ల "యథాక్రతురస్మిన్ లోకే పురుషో భవతి" అనునది పరమాత్మవిషయమైనదికాదు. మరేమంటే ప్రత్యగాత్మభూతోపాస్యవిషయం అని ప్రజాపతివాక్యమందు చెప్పబడిన యథావస్థితమైన స్వరూపమే అనుసందానానికి యోగ్యము. లేనిపక్షమున ప్రాప్యోపాస్యములకు ప్రకారభేదంచే "యథాక్రతురస్మిన్" అనెడి శ్రుతి విరుద్ధమగును. "యజేత స్వర్గకామ" ఇత్యాది కర్మవిధియందు కర్తృస్వరూపం యొక్క అనుసందానం సాధనాంతర్గతము కాదని విశేషము.

సూత్రార్థము - కర్తృత్వాదివిశిష్టమైన ఆత్మస్వరూపమే అనుసంధానం చేయదగినదని కొన్ని శాఖల్లో తెలియబడుచున్నది. ఎందుకంటే శరీరమందుండెడు ఉపాసనార్థమైన ఆత్మకు అట్టి భావం కలిగియుండుటచే.

406. వ్యతిరేకస్తద్భావభావిత్వాన్నతూపలబ్ధివత్ (3-3-52)

అర్థము - బ్రహ్మప్రాప్తివలె, తద్భావభావిత్వాత్ - వ్యతిరిక్తస్వరూపప్రాప్తవల్లయునిభావం, న - కర్తృత్వవిశిష్టము అనుసంధానంచేయతగినది

కాదు. కర్తృత్వాదివిశిష్టమైన వస్తువున అనుసంధించతగినదికాదు మరే మంటే సాంసారికస్వరూపంవల్ల ముక్తస్వరూపంగలవానికి ఏది వ్యతిరే కమో అది అనుసంధానం చేయతగినది. ఎందుకంటే ఆ ప్రకారం ఉపాస నాభావభావిత్వం వల్ల వ్యతిరిక్తమైన స్వరూపప్రాప్తివల్ల "యధా క్రతుర స్మిన్ లోకేపురుషో భవతి" అని చెప్పబడినది. ఉపలబ్ధివత్ - ఎట్లైతే బ్రహ్మోపలబ్ధి యథావస్థితమైన బ్రహ్మానుసంధానంతో కూడినవానికగునో ఆప్రకారమే ఆత్మ యొక్క ప్రాప్తియు.

అధికరణ సంగ్రహము - పరవిద్యల్లోనూ ఉపాస్యకోట్యనుప్రవిశ్య మైన జీవస్వరూపమందు జ్ఞాతృత్వకర్తృత్వాంశముమాత్రము ఉపాస్యకారకమని శంకించి ప్రాప్యదశలోనుండెడు వాటినంతయు అనుసంధేయమౌటచే అప హతపాప్మత్వాదులున్ను ఉపాస్యాకారమని నిర్ణయించబడినది.

104. అఙ్గావబద్ధాధికరణము **(3-3-20)**

407. అఙ్గావబద్ధాస్తు న శాఖాసు హి ప్రతివేదమ్ **(3-3-53)**

అర్థము - అఙ్గావబద్ధాస్తు - అఙ్గబద్ధములైన ఉపాసనలైతే, న శాఖాసు - అదే శాఖలయందు ఉండెడికావు, ప్రతివేదం - అన్నిశాఖలయందు ఉండెడివికావు. "ఓమిత్యేదతక్షరముద్గీథముపాసీత" అని ఉద్గీథది క్రత్వంగా శ్రయములైన ఉపాసనలు వినబడుచున్నది. అవి ఏ శాఖలందు వినబడు చున్నవో వానియందే నుండెడివా లేక సమస్తశాఖలందు సంబంధములా యని సంశయము. శాఖలందు స్వరభేదంవల్ల ప్రతిశాఖయందును ఉద్గీథ భేదంచేత ఎచ్చట వినబడుచున్నవో అచ్చటనుండునది ఉద్గీథాదులసాన్ని ధ్యమువల్ల దానితో అన్వితములైయుండునని పూర్వపక్షము.

సిద్ధాంతము - ఎట్లైతే ఉద్గీథవ్యక్తికి భేదముండినను అట్లు అచ్చటచ్చట ఉద్గీథజాతీయత్వముచే సంబంధంవల్ల సమస్తములకు ఉద్గీథజాతీయత్వ మందు విశేషము లేకపోవుటవల్ల ఉద్గీథ ఉపాసనయనెడి శ్రుతియే సర్వ సంబంధమని సర్వశాఖలయందును కన్పడుచున్నది.

సూత్రార్థము - అంగావబద్ధాదులైన ఉపాసనలు ఆ శాఖయందు వ్యవస్థిత ములు కావు. మరేమనిన ప్రతివేదం - సమస్తశాఖలందును కట్టబడుచున్న దనియర్థము. హి - హేతు వాచకము. ఏ కారణమువలన ఉద్గీథజాతీయ త్వమందు విశేషంలేకపోవుటచే సర్వబంధమో అందువల్ల యని అర్థము.

408. మంత్రాదివద్వావిరోధ: **(3-3-54)**

అర్థము - మంత్రాదివత్ - మంత్రమువలె, అవిరోధ: - విరోధములేదు. వా శబ్దము చకారార్థకము. ఒక్కొక్కశాఖయందు చెప్పబడిన క్రత్వంగభూ తములైన మంత్రాదులు ఏ ప్రకారమో సర్వశాఖలందును క్రతువొకటియౌ టచేత సమస్తస్థలమందు సంబంధవిరోధం పొందదో ఆ ప్రకారమే విరోధం లేదు.

అధికరణ సంగ్రహము - ఉద్గీథాద్యుపాసనములు స్వరభేదంచేత ఉద్గీథా దులు వేదభిన్నంగా నుండుటవల్ల వ్యవస్థితములని శంకించి భిన్నస్వర వంతనులైన సర్వోద్గీథములున్ను "ఉద్గీథముపాసీత" అనుచోట సామా న్యత ఉపాసనావిషయంగా చెప్పుటచే ఉపాసనములకు వ్యవస్థలేకనే సర్వోద్గీథసంబంధమున్నదని నిర్ణయించబడినది.

105. భూమ్న: జ్యాయస్త్వాధికరణము **(3-3-21)**

409. భూమ్న: క్రతువజ్జ్యాయస్త్వం తథా హి దర్శయతి **(3-3-55)**

అర్థము - భూమ్న: - సమస్తోపాసనమునకు, జ్యాయస్త్వం - ఆధిక్యముం డును, క్రతువస్త్వం - క్రతువువలె, తథా - ఆప్రకారము, దర్శయతి - శ్రుతిచూపించును. వైశ్వానర విద్యయందు స్వర్గలోక ఆదిత్యవాయువు ఆకాశభూములే అవయవములుగాగల వైశ్వానర స్వరూపమైన ఆత్మ ఉపా సన చేయతగినవాడని వినబడినది. అచ్చట వ్యస్తునియొక్క ఉపాసన చేయతగినదా లేక వ్యస్తవస్తువుయొక్క వ్యస్తసమస్తులయొక్క ఉపాసన చేయతగినదా లేక సమస్తులయొక్కనాయని సంశయము. "ఔపమన్యవకం

త్వమాత్మానముపాస్సె ఇతి దివమేవ భగవో రాజన్" ఇత్యాదుల్లో స్వర్లోకమునుండి పృథివికొనయైనవానికి వైశ్వానరస్వరూపపరబ్రహ్మ యొక్క శిరస్సునుండు పాదముకొనవరకు అవయవత్వముచెప్పిఆయా స్థలమందు వ్యస్తమునకే ఉపాసనఫలము విహితమని చెప్పినపిమ్మట "యస్త్వేతమేవం ప్రాదేశమాత్రం అభివిమానమాత్మానం వైశ్వానరముపాస్త" అని పూర్వము చెప్పబడినదానికి సమానముగా ఉపసంహారమనడము యుక్తము. అందువలన వ్యస్తమునే ఉపాసనము చేయతగినదని మొదటి పక్షము. సమస్తోపాసనకు "సర్వేషు లోకేషు సర్వేషు భూతేషు సర్వేష్వాత్మస్వన్నమత్తి" అని వ్యస్తోపాసనఫలంకంటే ఫలాంతరం చెప్పటనుబట్టి వ్యస్త సమస్తపదములకు ఉపాసనచేయతగినదని రెండవపక్షము.

సిద్ధాంతము - "ఆత్మానం వైశ్వానరం సంప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహి" అనియారంభించి వైశ్వానరాత్మ స్వర్గాది పృథివ్యంతవస్తువులకు మూర్ధాది పాదాంతావయవత్వంనుచెప్పి "యస్త్వేతమేవం ప్రాదేశమాత్రమభివిమానమాత్మానం వైశ్వానరముపాస్తే" అని ఉపసంహారంవల్ల ఒక్కడై త్రిలోకశరీరకుడై వైశ్వానరాత్మస్వరూపుడైన పరబ్రహ్మ యొక్క ఉపాసనము విధించి ఫలమున్ను "సర్వేష్వాత్మస్వన్నమత్తి" అనియు, తద్యథేషీకతూలమగ్నౌ ప్రోతం ప్రదూయేతైవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయంత" అనియు సమస్తాత్మలకు విశేషంలేకనే భోగ్యభూతుడైన పరబ్రహ్మను అనుభవింపచేయుచున్నది. తద్విరోధులైన సమస్త పాపములను దహింపచేయుచున్నదని చెప్పియున్నదని తెలియబడుచున్నది. అందుచే ఏకవాక్యంసంభవించుటచేత సమస్తంయొక్క ఉపాసనచేయతగినది, వ్యస్తవాదములైతే స్వర్లోకాదులకు మూర్ధాది అవయవత్వజ్ఞాపనార్థం ఆయా స్థలమందు ఫలవాదం "వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపేత్పుత్రో జాతే యదష్టాకపాలో భవతి" అని చూడదగినది.

సూత్రార్థము - భూమ్నోజ్యాయస్త్వం - సమస్తోపాసనకు శ్రేష్ఠత్వము ప్రామాణికత్వమని అర్థము. ఏకవాక్యత్వావగతే: - వ్యస్తవాదము క్రతువు వలె చూడదగినది. "వైశ్వానరం ద్వాదశకపాలం నిర్వపేద్యదష్టకపాలమ్" అని క్రతువన్నట్లు అర్థము. అవిధ్ంగా తెలియజేయుచున్నది. సమస్తోపాసనమునకు శ్రేష్ఛముగలదని శ్రుతి చెప్పుచున్నది. "మూర్ధా తే వ్యపతిష్యద్యన్మాంనా గమిష్య" ఇత్యాదులచే వ్యస్తోపాసనకర్థను చెప్పుచున్నది.

అధికరణ సంగ్రహము - వైశ్వానరోపాసనమందు స్వర్లోకాదిత్యవ్వాయ్వాకాశపృధివ్యవయవుడు అయిన వైశ్వానరుడు ఉపాస్యతయా శ్రుతుడైయంటున్నాడు. అచ్చోటు ఔపమన్యవాదులను గురించి కేకయుడు స్వర్లోకాదులలో నైకమునే ఉపాస్యముగా చెప్పుటచే వ్యస్తమే ఉపాస్యంగా సమస్తోపాసనకు సర్వాత్మవర్తియైన బ్రహ్మానుభవమును ఫలంగా చెప్పుటచేత సమస్తవ్యస్తములు రెండున్నూకూడా ఉపాస్యములని శంకించి ఉపక్రమోపసంహారముల్లో సమస్తోపాసనమువిధించుటచేత వ్యస్తోపాసనమందు తద్విధికి తాత్పర్యంలేనందున సమస్తమే ఉపాస్యమని నిర్ణయించబడినది.

106. శబ్దాది భేదాధికరణము (3-3-22)

410. నానాశబ్దాది భేదాత్ (3-3-56)

అర్థము - నానా - సద్విద్యలు మొదలైనవి అనేకములు, శబ్దాదిభేదాత్ - శబ్దాదులకు భేదంవల్ల. సద్విద్య, దహరవిద్య, శాండిల్యవిద్య, భూమవిద్య మొదలైన బ్రహ్మోపాసనరరూపములై బ్రహ్మప్రాప్తిఫలములైనవి ఏకవిద్యయా లేక అనే విద్యలాయని సంశయము. బ్రహ్మోపాసనకు ఫలమేకముగాయుండుటచే "వేద", "ఉపాసీత" యని పర్యాయపదములుండుటచే ఏకవిద్యయని పూర్వపక్షము. బ్రహ్మకు ఏకత్వముండినను జగదేకకారణత్వాపహతపాప్మత్వాది అనుబంధభేదహేతువువల్ల పూర్వకాంటయందు చెప్పబడిన అనుబంధభేదహేతువులనుబట్టి శబ్దాంతరములనుబట్టి అనుబంధభేదములని సిద్ధాంతము. శబ్దాంతరములచేత అచ్చుట చెప్పబడినవా

నిచేత విద్యాభేదం సిద్ధమైనను తిరిగి ఇక్కడచెప్పట బ్రహ్మప్రాప్తిహేతువు లైన వేదాంతమందు చెప్పబడినజ్ఞానము విధేయంకాదనే కుదృష్టులనిరా సముకొరకు.

సూత్రార్థము - సద్విద్య, దహరవిద్య, భూమవిద్య మొదలైనవి నానా భూతములు బ్రహ్మకు ఏకత్వముండినను సద్భూమపహతపాప్మత్వాది శబ్దములకు భేదముండుటచే ఆదిశబ్దంచే అభ్యాసము సంఖ్యగుణప్రక్రియ నామధేయములను గ్రహింపబడుచున్నవి.

అధికరణ సంగ్రహము - దహరశాండిల్యాది విద్యలకు భేదంలేదు. ఉపాస్య బ్రహ్మమున్ను తత్ ప్రాప్తిఫలరూపమున్ను ఏకరూపమౌటచేతననిశంకించి జగదేకకారణత్వాపహతపాప్మత్వాది అనుబంధభేదమువల్ల విద్య అనేకము లని నిర్ణయింపబడినది.

108. వికల్పాధికరణము (3-3-23)

411. వికల్పో విశిష్టఫలత్వాత్ (3-3-57)

అర్థము - వికల్పః - సమస్తవిద్యలకు వికల్పము, అవశిష్ఠఫలత్వాత్ - అఖండబ్రహ్మఫలకం వలన. సద్విద్యభూమవిద్యాదులకు బ్రహ్మప్రాప్తిజన కము ఏకపురుషునియందు సముచ్చయం అగుచున్నదా లేదాయని సంశ యము. అగ్నిహోత్రము దర్శపూర్ణమాసజ్యోతిష్టోమాదులకు స్వర్గైకఫల ముగా అచ్చట అధికాపేక్షగా ఏకపురుషునియందే సముచ్చయమెట్లుచూ డబడునో ఆ ప్రకారమచ్చట బ్రహ్మానుభవమునకు భూయస్త్వాపేక్షచేత ఒకపురుషునియందే సముచ్చయము సంభవిస్తున్నదని పూర్వపక్షము. దేశ మువలన కాలమువలన స్వరూపమువలన అవచ్ఛిన్నము కాని ఆనందస్వ రూపమైన బ్రహ్మానుభవమే సమస్తములైన పరవిద్యకు ఫలము. అట్టి ఏక విద్య చేతనే పొందబడుచుండగా ఒకపురుషునియందు మరియొకవిద్యకు సముచ్చయములేదు. ప్రయోజనం లేకపోవుటచే సమస్తములకు వికల్ప మని సిద్ధాంతము.

412. కామ్యాస్తు యథా కామం సముచ్చీయేరన్న వా పూర్వహేత్వభావాత్ (3-3-58)

అర్థము - కామ్యాస్తు - కామ్యకర్మలైతే, యథాకామం - కామమున తిక్రమించనట్టుగా, సముచ్చయేరన్ - వికల్పసముచ్చయములను పొందును, పూర్వహేత్వభావాత్ - చెప్పబడిన హేతువులేకపోవుటచే. బ్రహ్మప్రాప్తికంటే వ్యతిరిక్తఫలజనకములైన విద్యలు కామ్యములు. అవి యైతే యథా కామముగా సముచ్చయము పొందును. వికల్పమును పొందును. పూర్వకారణములేనిదానివల్ల. ఆ ఫలమునకపరిమితత్వము లేక పోవుటచే భూయస్త్వాపేక్షచేత సముచ్చయము సంభవిస్తుందనియర్థము.

అధికరణ సంగ్రహము - అగ్నిహోత్రదర్శపూర్ణమాసాదులు స్వర్గైకఫలము లుగానుండినను తద్భూయస్త్వాపేక్షగల పురుషునియందు సముచ్చయ ముగలిగియుండినటుల బ్రహ్మానుభవ భూయస్త్వాపేక్షయుండిన పురుషుని యందు బ్రహ్మవిద్యలకు సముచ్చయము గూడునని శంకించి బ్రహ్మాను భవమందు తారతమ్యములేనందున తారతమ్యముగల స్వర్గసాధనీభూత జ్యోతిష్టోమన్యాయమిచ్చట ప్రసరించనందున సముచ్చయముకూడదని పరి హరింపబడినది

108. యథాశ్రయభావాధికరణము (3-3-23)

413. అంగేషు యథాశ్రయభావః (3-3-59)

అర్థము - అంగేషు - ఉద్గీథాదులందాశ్రితములైన ఉపాసనలకు, యథా - ఏ ప్రకారం, ఆశ్రయభావ. - అంగత్వమో. కర్మాంగమునకాశ్రయములైన ఉద్గీథాదులయుపాసనకు గోదోహనాదులవలె అధికారాంతరత్వంచేత పూర్వంచెప్పబడిన ఉపాదాననియమము సంభవించుచున్నదా లేదాయని సంశయము. సంభవించదని పూర్వపక్షము. "ఉద్గీథముపాసీత" అనేది ఉపాసనవిధియందు ఫలాంతరమునకు శ్రవణంలేకపోవుటచే తెలియబడిన ఉద్గీథసంబంధమైన క్రతువుకంగత్వం చెప్పడమందు విరోధంలేకపోవుట

చేతను. ఈ ప్రకారం విధివాక్యంచేతనే క్రత్వంగభావం తెలియబడుచుం డగా "యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదాతదేవ వీర్యవత్తరం భవతి" తేనోభౌ కురుత" అనియు వర్తమాన నిర్దేశము "న స పాపం శ్లోకం శ్రుణోతి" అన్నట్లు అర్థవాదమాత్రమేయగును.

సిద్ధాంతము - "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" అని విద్యలకు క్రతువుయొక్క వీర్యవత్తరంగురించి సాక్షాత్తుగా సాధనత్వభావం తెలియబడుచున్నది. ఈ ప్రకారం ఫలసాధనత్వంచేత తెలియబడిన విద్యనాశ్రయించి ఫలమును చేయుచున్నదా లేదాయను అపేక్షయందు "ఓమిత్యేతదక్షరముద్గీథముపాసీత" అని ఉద్గీథమునాశ్రయించి కుర్యాత్ - అని క్రత్వంగమైన ఉద్గీథకు ఆశ్రయత్వంమాత్రమే తోచుచున్నది. ఆ కారణంచే ఫలాంతరహేతువుచే తెలియబడినదానికి క్రత్వంగము ఉపప న్నంకాదని గోదోహనాదులవలె ఉపాదానమునకు నియమము విధించదు. "యస్య పర్ణమయీ జుహూర్భవతి న స పాపం శ్లోకం శ్రుణోతి" అనుచోట పర్ణతకు జుహూసంబంధంకంటే పూర్వం పాపశ్లోకశ్రవణంగురించి సాక్షా త్తుగా సాధనాభావం వినబడేదిలేదు. పర్ణతాసంబంధంగల పురుషుని యొక్క సంబంధం మాత్రమే వినబడినది. అది "పర్ణమయీజుహూ" అను శ్రుతిచే ప్రథమమందు తెలియబడిన క్రత్వంగమును అడ్డగించదు. అర్థ వాదమాత్రమని విశేషము.

సూత్రార్థము - అంగేషు - ఉద్గీథాదులందాశ్రితములైన ఉపాసనలకు ఏ రీతిన ఆశ్రయత్వమో అట్లే ఉద్గీథాదులవలె అంగత్వం గోదోహనాదుల వలె ఆ వాక్యమందు ఫల సంబంధమునకు శ్రవణం లేకపోవుటచే అంగ భావంవిరుద్ధం కాదనియర్థము.

414. శిష్టేశ్చ (3-3-60)

అర్థము - శిష్టేశ్చ - శాసనమువలన. శిష్టి: - శాసనము, విధానమని యర్థము. "ఉద్గీథముపాసీత" అని విధానమందు వర్తమాననిర్దేశంవల్ల తెలి

యబడినసంబంధంకంటే పూర్వమందు ఉద్గీధసంబంధం తెలియబడినదని దాని అంగభావము విరోధమును పొందదు. అందువలన ఉపాదానమునకు నియమములగును.

415. సమాహారాత్ (3-3-61)
అర్థము - సమాహారాత్ - సమాహరతి యనెడు వాక్యమువలన. ఈ కారణంవలన "హోతృషదనాద్దేవాపి దురుద్గీథమనుసమాహరతి" అని ఉద్గీధవేదనముయొక్క త్యాగమందు అన్యంచేత సమాధానంచెప్పినదై వేదనమునకు ఉపాదాననియమమును చూపుచున్నది. దురుద్గీథం వేదవిహీనమైన ఉద్గీధము.

416. గుణసాధారణ్యశ్రుతేశ్చ (3-3-62)
అర్థము - గుణ - ప్రణవగుణత్వంచేత తెలియబడినదానికి, సాధారణ్య - సాధారణ్యత్వము, శ్రుతేశ్చ - శ్రవణంవల్ల. దీనివల్ల ఉపాదానం యొక్క నియమంతెలియుచున్నది. ప్రణవ గుణత్వంచేత తెలియబడిన యుపాసనకు సాధారణ్యం వినబడుచున్నది. "తేనేయం త్రయీ విద్యావర్తతే ఓమిత్యాశ్రావయత్యోమితి శంసత్యోమిత్యుద్గాయతి" అని. తేన - ప్రకృతమైనదానికి బోధకల్గుటవల్ల ఉపాసనసహితమైన దానియందు ప్రణవము అన్నిచోట్లనూ సంచరిస్తుంది. అందువలన ప్రణవమునకు సహభావనియమదర్శనమువల్ల ఉపాదాననియమం నిశ్చయింపబడుచున్నది.

417. న వా తత్సహభావశ్రుతేః (3-3-63)
అర్థము - నవా - అంగీకారనియమంలేదు, తత్సహభావ - క్రత్వంగభావమునకు, అశ్రుతేః - వినబడకపోవుటచే. ఉపాదాననియమములేదు. తత్సహభావశ్రుతేః - క్రత్వంగభావమునకు శ్రవణం లేకపోవుటచే అని యర్థము. క్రత్వంగభావమనగా సహభావము. "యదేవ విద్యయా కరోతి

తదేవ వీర్యవత్తరం భవతి" అని వీర్యవత్తరమునకు సాధనముగా తెలియబడినవిద్యకు క్రత్వంగంచేత వినియోగం సంభవించును. అట్టి అంగభావము వినబడేదిలేదు. ఏ స్థలమందు సాక్షాత్తుగా ఫలసాధనత్వము ప్రతిపాదనచేయబడుచున్నదో అచ్చట ఫలసాధనత్వము ప్రధమంగా తోచుచున్నది. వానికి క్రత్వంగంచేత వినియోగం సంభవించదని అభిప్రాయము.

418. దర్శనాచ్చ (3-3-64)

అర్థము - దర్శనాచ్చ - వేదనాభావప్రత్యక్షమువలన. "ఏవం విద్ధ వా బ్రహ్మయజ్ఞం యజమానం సర్వాంశ్చర్త్వింజోఽభిరక్షతి" అని బ్రహ్మయొక్క వేదనముచే యజ్ఞమునకు, యజమానునికి ఋత్విక్కులకు సంరక్షణమును చెప్పుచూ ఇతరులకు వేదనాభావమును చూపించుచున్నది. అది ఉద్గీథోపాసనకు అంగత్వము లేకపోవుటయందే ఉపపన్నమగును. కనుక ఉపాదానంయొక్క అనియమము విదితము.

అధికరణ సంగ్రహము - నిరూపించిన ఉద్గీధాద్యుపాసనయొక్క కామ్యతయా అనియతికి హేతువైన ఫలసాధనత్వము నిరూపణచేయబడినది. ఇట్టు షడ్వింశత్యధికరణాత్మకమైన ఈ పాదమందు ద్వితీయతృతీయ పంచమ, సప్తదశ, వింశషడ్వింశాధికరణములలో సంగతిని విశేషంవల్ల క్షుద్రోపాసనలు నిరూపింపబడినవి. అవశిష్టాధికరణవింశతియందు బ్రహ్మోపాసనప్రకారము నిరూపణమైనది. ఇందునను ధర్మిస్వరూపమువలే స్వరూపనిరూపకములైన జ్ఞానానందాదులు ప్రపంచప్రత్యనీకతారూపమైన అస్థూలత్వాదుగుణములు సర్వవిద్యానుయాయుపాసనములు చతుర్దశాధికరణములో నిర్ణయమైన ఏకోనవింశతియందు లింగభూయస్త్వమువలన నారయణానువాకప్రతిపాద్యుడయిన దేవతా విశేషమే తత్త్వవిద్యా ప్రతినియతా గుణవిశిష్టుడై సర్వవిద్యావేద్యుడౌతాదని నిర్ణయించబడినది. అవశిష్టసప్తదశ అధికరణములలోనూ గుణోపసంహారావు ఫలక విద్యాభేదాభేదములు నిరూపింపడదినది.

తృతీయాధ్యాయమున తృతీయపాదము ముగిసినది.

తృతీయాధ్యాయము - చతుర్థపాదము

109. పురుషార్థాధికరణము (3-4-1)

419. పురుషార్థోఽతశ్శబ్దాదితి బాదరాయణః (3-4-1)

అర్థము - అత - విద్యవల్ల, పురుషార్థోఽతశ్శబ్దాత్ - వేదంవల్ల, ఇతి - అని బాదరాయణ -బాదరాయణుడు చెప్పుచున్నారు.విద్యవల్ల పురుషార్థమా లేక కర్మవల్లనాయని సంశయము. విద్యకు కర్మాంగత్వముండుటచే కర్మనుబట్టి సంభవించునని పూర్వపక్షము. కర్మలయందు కర్తృభూతమైన ప్రత్యగాత్మనో యాధాత్మ్యప్రతిపాదనపరములు వేదాంతవాక్యములు. విద్యకు కర్మాంగత్వమెట్లన్న "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం" అని శ్రుతియందవగతమౌచున్నది. ఈ శ్రుతికిప్రకృతమైన ఉద్గీథోపాసనము విషయమని చెప్పట శక్యంకాదు. "యదేవ విద్యయా కరోతి" అనే శ్రుతిచే సర్వకర్మలయందును విద్యకు వినియోగం సంభవింంంచును. శ్రుతిప్రకరణముకంటే బలీయమైనది. విద్యర్కకు కర్మాంగత్వమే ప్రకారంసంభవించునంటే "తత్వమసి", "అయమాత్మా బ్రహ్మ" అని సామానాధికరణ్యంచేత, కర్మాంగభూతమైన కర్తృయధాత్మ్యానుసంధానం ద్వారా విద్యకు కర్మాంగత్వమని తెలియుచున్నది. అందువల్ల కర్తృవుయొక్క సంస్కారరూపత్వమువలన బ్రహ్మవిద్యకు కర్మవలనే పురుషార్థము అచ్చటచ్చట పలశ్రుతి అర్థవాదమగును. విద్యకు కర్మాంగత్వంచేత అనేతలింగములు వేదాంతములందు చూడబడినవి.

సిద్ధాంతము - కర్మలయందు కర్తయైన ప్రత్యగాత్మకర్థాంతరభూతుడై తనసంకల్పంవలన చేయబడిన జగదుత్పత్తివిభవలయలీలలే వినోదంగాగల నిఖిలహేయప్రత్యనీకకల్యాణైకతా అనంతజ్ఞానానందైకస్వరూపంగల సర్వేశ్వరుడై సత్యసంకల్పుడై కరణములకధిపుడై ప్రత్యగాత్మకు ప్రభువై తెలియుటకు యోగ్యుడైనవాని జ్ఞానరూపమైన విద్యకు "బ్రహ్మవిదాప్నోతి

పరమ్" ఇత్యాదులందు బ్రహ్మప్రాప్తియేఫలమని చెప్పుటవల్ల అదే ఫలము సంభవించును. "యదేవ విద్యయా కరోతి" అని శ్రుతియందు ప్రసిద్ధంగా నిర్దేశించుటచేత ప్రసిద్ధియందు ప్రకృతమైన ఉద్గీథోపాసనవిశేషనిష్ఠా "తత్వమసి" అని సామానాధికరణ్యము తచ్ఛబ్దముచేత చెప్పబడిన స్వసంకల్పమువలన చేయబడిన జగజ్జన్మ స్థితిధ్వంసములుగల పర బ్రహ్మమునకు జీవస్వరూపపరత్వమును లేదు. మరేమంటే జగత్కారణ బ్రహ్మమునకు జీవశరీరకత్వముచే జీవుని ఆత్మత్వపరమైనదని "అధికం తు భేదనిర్దేశాత్" అను సూత్రమందు స్ఫుటంగా చెప్పబడినది. య ఆత్మని తిష్ఠన్", "యస్యాత్మా శరీరమ్" అనియు ప్రత్యగాత్మకాత్మత్వము పరబ్రహ్మమని శ్రుత్యంతరములందు వ్యక్తము.

సూత్రార్థము - పురుషార్థోఽత: - విద్యవలన, ఎట్లన్న "బ్రహ్మవిదాప్నోతి పరమ్" ఇత్యాది శబ్దములవలన.

420. శేషత్వాత్పురుషార్థవాదో యథాన్యేషితి జైమిని: (3-4-2)

అర్థము - శేషత్వాత్ - కర్మశేషత్వంవల్ల, పురుషార్థవాద: - పురుషార్థ మునుచెప్పట అర్థవాదము, యథా - ఏ ప్రకారం, అన్యేషు - ద్రవ్య సంస్కారములందని, జైమిని: - జైమిన్యాచార్యులు చెప్పుదురు. "తత్త్వ మసి" ఇత్యాది సామానాధికరణ్యముచేత బ్రహ్మమునకు కర్మలందు కర్తృ స్వరూపత్వముతెలియుటచే విద్యకు కర్తృత్వసంస్కారద్వారా కర్మశేషత్వ మువలన అచ్చట పురుషార్థముయొక్క వాదము అర్థవాదంమాత్రమే. ఏ ప్రకారమన్యములైన ద్రవ్యసంస్కారము మొదలైనవానియందని జైమిన్యా చార్యులు చెప్పుదురో.

421. ఆచారదర్శనాత్ (3-4-3)

అర్థము - ఆచారదర్శనాత్ - కర్మప్రధానంగా బ్రహ్మవేత్తలయాచార ప్రత్యక్షమువలన. ఈ కారణమువలన విద్యకర్మాంగము. బ్రహ్మవేత్త

లయాచారము కర్మప్రధానంగా చూడబడుచున్నది. ఏ ప్రకారం బ్రహ్మ వేత్తలలో శ్రేష్ఠుడైన అశ్వపతియైన కేకయుడు "యక్ష్యమాణో హ వై భగ వన్తోహమస్మి" అని చెప్పెనో "కర్మణైవ హి సంసిద్ధిమాస్థితా: జనకా దయ:" అనియు స్మరింపబడెనో. ఈ హేతువుల్ల ప్రాప్తి చంప్పబడినదని చెప్పుచున్నారు

422. తచ్ఛ్రుతే: (3-4-4)

అర్థము - తచ్ఛ్రుతే: - ఈ అర్థమును శ్రుతిచెప్పుచున్నది. "యదేవ విద్యయా కరోతి" ఇత్యాది శ్రుతులచే విద్యకు కర్మాంగత్వము తెలియబడు చున్నది. దుర్బలప్రకరణముచే శ్రుతివిద్యావిషయమైన ఉద్గీథవిషయోపాస నమందు వ్యవస్థాపనచేయబడేదిలేదు.

423. సమన్వారమ్భణాత్ (3-4-5)

అర్థము - సమను - సమన్వారభతే యని శ్రుతియందు చెప్పబడిన సామానాధికరణ్యమును, ఆరమ్భణాత్ - ఉపక్రమమువలన. "తం విద్యా కర్మణీ సమన్వారభతే" అని విద్యాకర్మలు ఒకపురుషునియందు సాహిత్య మున్నందున విద్యకు కర్మాగత్వమేయౌచున్నది.

424. తద్వతో విధానాత్ (3-4-6)

అర్థము - తద్వత: - విద్యావంతునికే, విధానాత్ - కర్మవిధానంచెప్ప బడును. విద్యావంతునికి కర్మవిధానంవల్ల విద్య కర్మాగమగును. "ఆచార్య కులాద్వేదమధీత్య యథా విధానం గురో: కర్మాతిశేషేణాభిసమావర్త్య కుటుమ్బ:" ఇత్యాదులచేత అధ్యయనవంతునకు కర్మను విధించినదై అర్థ ముయొక్క అవబోధపర్యంతము అధ్యయనమునకు విద్యవల్లనే కర్మలను విధించుచున్నదని తెలియుచున్నది.

425. నియమాచ్చ (3-4-7)

అర్థము - నియమాచ్చ - కర్మయందే నియమప్రత్యక్షములన. "కుర్వ న్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతం సమా:" అని ఆత్మవేత్తల ఆయుస్సు వరకు కర్మలయందే నియమదర్శనముండుటచే పురుషార్థము సంభవించును. విద్యవల్ల సంభవించదని తెలియుచున్నది. అందువలన విద్యకు కర్మ అంగము.

426. అధికోపదేశాత్తు బాదరాయణస్యైవం తద్దర్శనాత్ (3-4-8)

అర్థము - అధికోపదేశాత్ - జీవునికంటే అధికుడైన బ్రహ్మమునకేఫళ సాధనత్వోపదేశంవల్ల, బాదరాయణస్య - బాదరాయణులయొక్క మతము, ఏవం - విద్యవలన పురుషార్థమని, తద్దర్శనాత్ - ఈ అర్థము శ్రుతుల యందు ప్రత్యక్షమగును. తుశబ్దము పక్షమును వ్యావృత్తి చేయుచున్నది. బాదరాయణస్యైవం విద్యవల్లనే ఫలమని బాదరాయణుని మతము. ఎట్లన్న అధికోపదేశాత్ - కర్మలయందు కర్తయైన ప్రత్యగాత్మకంటే అధికుడై అర్థాన్తరభూతుడైన బ్రహ్మకే వేదనభూతమైన విద్యకు ఫలసాధన త్వోపదేశమువలన, దర్శనాత్ - విద్యకు అధికవిషయత్వము వేదాంత వాక్యములయందు చూడబడుచున్నది. ఇదే ప్రకారమే "తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి", "సోకామయత బహుస్యాం ప్రజాయేయేతి" ఇత్యాదుల్లో బహుభవనసంకల్పపూర్వకస్సృష్ట్యాదులకు కర్తయైన సర్వే శ్వరునికి కరణాధిపుడైన జీవునికి అధిపతియైనవానికి అనవధికాతిశ యమై జ్ఞానానందస్వరూపమై నిఖిలహేయప్రత్యనీకమైన వేద్యునకు బ్రహ్మవిద్యాప్రాప్తిఫలముగా గలదని విధానంచేయబడినది.

427. తుల్యం తు దర్శనమ్ (3-4-9)

అర్థము - దర్శనం - బ్రహ్మవేత్తలాచారప్రత్యక్షము, తుల్యం - సమానమైనది. విద్యకు ప్రధానత్వము చెప్పినపక్షము బ్రహ్మవేత్తల

యాచారప్రత్యక్షము సమానముగానుండును కర్మలకు అనాచారదర్శన మున్నూ ఉన్నదనియర్థము. "ఋషయ: కావషేయా: కిమర్థావయ మధ్యే ష్యామహే కిమర్థావయం యక్ష్యామ" ఇత్యాదులందు కర్మానుష్ఠానప్రత్యక్ష మైతే ఫలాభిసంధిరహితమైన కర్మకు విద్యాంగత్వముండుటవలన త్యాగ మైతే ఫలాభిసంధియుక్త కర్మకు విద్యయందు విరేధిత్వముండునని అభి ప్రాయము

428. అసార్వత్రికీ (3-4-10)

అర్థము - అసార్వత్రికీ - సర్వత్ర సంభవించచెడిది కాదు. "యదేవ విద్యయా కరోతి" అను శ్రుతి సర్వవిద్యకు కర్మాగత్వమును విధించు చున్నదనడము అసంగతము. ఇచ్చట విద్యాశబ్దముచేత చెప్పబడుచున్న దంటే సార్వత్రికము కాదు. మరేమనిన ఉద్గీథవిద్యయే. దేనిని చేయు చున్నదదో అది విద్యచేతనేయని పదములకు అన్వయముకాదు. మరేమ నిన ఏది విద్యచేత చేయునో అదే వీర్యవత్తరము విద్యచేత తెలియబడి నది మరియొకస్థలమందు తెలియ బడినదానియొక్క బలిష్ఠత్వమునుగు రించి కారణత్వము తెలియబడుచున్నది. "యదేవ" అని ప్రసిద్ధంగా నిర్దేశ ముండుటచే వేరోచోట తెలియడమంటే "ఉద్గీథముపాసీత" అని సన్నిహిత మైన ఉద్గీథవిద్యా అన్వయము.

429. విభాగశ్శతవత్ (3-4-11)

అర్థము - శతవత్ - నూరురత్నములు ప్రాప్తమగునట్లు, విభాగ: - విభా గము తెలియబడును. "తం విద్యాకర్మణీ సమస్వారభేతే" అనుచోట విద్య యున్ను తనఫలముకొరకు కర్మయును తనసంబంధియైన ఫలముకొరకు, అన్వారభతే - ఉపక్రమింపబడుచున్నదని విభాగము తెలియతగినది. ఎట్లైతే విద్యాకర్మలకు భిన్నఫలత్వము చెప్పబడినదో శతవత్ - ఎట్లైతే భూమిని రత్నమును విక్రయముచేయువానిని రెండుశతములనుసరించున

నిచెప్పి క్షేత్రమైన భూమికి ఒకశతమనియు రత్నముకొరకు ఒకశతమ నియు విభాగము తెలియబడుచున్నదో అట్లేనని తెలియవలయును.
తాత్పర్యము - శ్రుతియందు విద్యాకర్మలకు ప్రత్యేకంగా ఫలవిభాగం చూడబడినది. ఎట్లన్న క్షేత్రరత్నములను విక్రయించెడువానిని శతద్వయ మనుసరించుచున్నదనే స్థలమందు శతము క్షేత్రార్థమనియుప శతముర త్నార్థమనియు విభాగముతెలియబడుచున్నదో అట్లేనని తాత్పర్యము.

430. అధ్యయనమాత్రవత: (3-4-12)

అర్థము - అధ్యయనమాత్రవత. - అధ్యయనమాత్రమే కలవానికి కర్మ చెప్పబడును. "వేదమధీత్య" అని వేదమును అధ్యయనముచేసినవానికి కర్మవిధానంవల్ల దీనిచేత విద్యకు కర్మాంగత్వములేదు అధ్యయనవిధి యైతే న్యాసమువలన నియమపూర్వకముగా అక్షరసమూహముయొక్క గ్రహణమాత్రమే పర్యవసానముపొందును. గ్రహింపబడిన స్వాధ్యాయము నకు ఫలముగల అర్థముయొక్క జ్ఞానప్రత్యక్షమువలన దానినిర్ణయఫలము గల మీమాంసాశ్రవణమందు అధ్యయనముచేయబడిన వేదముగల పురు షుడు తానే ప్రవర్తించును. అర్థమునకు జ్ఞానపర్యంతముండినను అర్థజ్ఞాన ముకంటే అర్థాంతరభూతమైన స్మృతిప్రత్యయముయొక్క ఆవృత్తిరూప మైన "ఉపాసీత" అనే శాస్త్రవిహితవిద్య కర్మకు అంగముకాదు.

431. నావిశేషాత్ (3-4-13)

అర్థము - అవిశేషాత్ - విద్వాంసునుకేయని విశేషములేకపోవుటచే, న - కర్మయందు విద్వాంసునికి నియమము సంభవించదు. "కుర్వన్నేవేహ కర్మాణి" అని బ్రహ్మవేత్తలయొక్క ఆయుస్సుకు కర్మయందు నియమము సంభవించదు.అవిశేషాత్ - విశేషములేకుండుటవలన విద్వాంసునికి అని విశేషము లేకపోవుటవలన. ఎట్లన్న ఆ విద్వాంసునికి కాకపోని

విద్వాంసునికైతే ఆప్రయాణముపరకు ఉపాసననవృత్తి ప్రత్యక్షమువలన అర్థస్వభావమును బట్టి విద్వాంసునికేనని అభిప్రాయము.

432. స్తుతయోఽనుమతిర్వా (3-4-14)

అర్థము - స్తుతయో - విద్యాస్తుతికొరకు, అనుమతిర్వా - కర్మసమ్మతియగును. వాశబ్దము అవధారణార్థము. " ఈ శావాస్యమిదం సర్వమ్" అని విద్యాప్రకరణమువలన విద్యస్తుతికొరకు కర్మసమ్మతియే విద్యా మాహాత్మ్యమువలన సర్వకాలములందును కర్మలను చేయుచూ ఉండి నను వానిచే పూయబడని విద్య స్తోత్రంచేయబడుచున్నది. వాక్యశేషమం దైతే "న కర్మణా లిప్యతే నర:" అని వినబడుచున్నది.

433. కామకారేణ చైకే (3-4-15)

అర్థము - ఏకే - కొన్ని శాఖలు, కామకారేణ - స్వేచ్ఛచేతను. కొన్ని శాఖలు కామకారముచేత విద్యానిష్ఠుడైన పురుషునికి గార్హస్థ్యత్యాగమును చెప్పుచున్నది. "కిం ప్రజయా కరిష్యామో యేషాం నో యమాత్మాయంలోకో" అని గార్హస్థ్యకర్మత్యాగము చెప్పుచుండునని విద్యయే ప్రధానమని చూపించుచున్నది.

434. ఉపమర్దం చ (3-4-16)

అర్థము - ఉపమర్దం చ - సర్వకర్మనాశమున్ను చెప్పుచున్నది. విద్యల చేత సర్వకర్మల నాశమున్ను అధ్యయనము చెప్పుచున్నది. "క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే" అని. అది విద్యకు కర్మాంగత్వ మయి ఉండినను సంగతము కానేరదు.

435. ఊర్ధ్వరేతస్సు చ శబ్దే హి (3-4-17)

అర్థము - ఊర్ధ్వరేతస్సు చ - ఊర్ధ్వరేతాదులైన ఆశ్రమములందును, శబ్దే హి - వైదికశబ్దమందునను బ్రహ్మవిద్యప్రత్యక్షమువలన. ఊర్ధ్వ రేతస్సుగల బ్రహ్మవిద్యప్రత్యక్షంచే ఆశ్రమములందు అగ్నిహోత్రము మొదలైన కర్మరహితమువలన విద్య కర్మకంగముకాదు. ఆశ్రమములు న్నను ఏ కారణంవల్ల వైదికశబ్దమందు అవి చూడబడుచున్నవో "త్రయో ధర్మస్కంధా యత్రోధ్యయనం దానం" అని "యే చేమేరణ్యే శ్రద్ధాతప ఇత్యుపాసతే" అనుచోట "ఏవమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛంత: ప్రవ్రజంతి" అనియు "యావజ్జీవమగ్నిహోత్రం" అను శ్రుతులు అవిరక్తునివిషయము.

436. పరామర్శం జైమినిరచోదనాచ్చాప వదతి హి (3-4-18)

అర్థము - అచోదనాత్ - ప్రేరేపణ చేయకపోవుటచే, పరామర్శం - అనువాదము, జైమిని: -జైమినులు, అపవదతి - నిషేధించుచున్నదని తెలియుదురు. "త్రయో ధర్మస్కంధా" ఇత్యాదుల్లో ఆ ఆశ్రమములకు అచోదనాత్ - ప్రేరణ చేయకపోవుటవలన అవిధానమువలన ఉపాసనా స్తోత్రముకొరకై పరామర్శ చేయుచున్నది. అనువాదము జైమిన్యాచార్యులు తెలియుదురు. మరియు శ్రుతు ఆశ్రమాంతరమును అపవాదమునుపొంది స్తున్నది. "వీరహావా ఏష దేవానాం యోగ్నిముద్వాసయత" ఇత్యాదులు. ఆ కారణంచే అవిలేదని తాత్పర్యము.

437. అనుష్ఠేయం బాదరాయణస్సామ్య శ్రుతే: (3-4-19)

అర్థము - సమానత్వం చెప్పెడిశ్రుతులవలన, అనుష్ఠేయం - అనుష్ఠా నము చేయతగినదని, బాదరాయణ: - బాదరాయణాచార్యులు చెప్పుచు న్నారు. గృహస్థాశ్రమమువలె మరియొక ఆశ్రమమును అనుసరించతగిన దని శ్రేష్ఠులైన బాదరాయణాచార్యులు తెలియుచున్నారు. ఎట్లన్న దానికిని

సామ్యబోధకమాన శ్రుతియుండుటవలన. "త్రయో ధర్మస్కంధ" మొదలైన ఈ సమస్తఆశ్రమమునకు ఏకరూపము సంకీర్తనమగుచున్నది,

438. విధిర్వాధారణవత్ (3-4-20)

అర్థము - ధారణవత్ - సముత్తులయొక్క ధారణవలె, విధిర్వా - విధియే వా శబ్దము అవధారణార్థకము.సమస్తాశ్రమములకు ఇదే విధి ధారణవత్ - ఏ ప్రకారము "అధ స్తాత్సమిధం ధారయన్ననుద్రవేత్ ఉపరి హి దేవేభ్యో ధారయతి" అని అనువాదస్వరూపము ఉండినను ఉపదేశమందు ధారణకు అప్రాప్తత్వముచేత విధియాశ్రయింపబడుచున్నదో ఆ ప్రకారమిచ్చటను ఆశ్రమములనగును. ఆ కారణంచేత ఊర్ధ్వరేతస్సులయందు విద్యాప్రత్యక్షమువలన విద్యచే పురుషార్థము కలుగును.

అధికరణ సంగ్రహము - విద్య కర్మకర్తృభూతాత్మజ్ఞానరూపతయా కర్మాంగము కర్మ మోక్షసాధనమని శంకించి కర్తృభూతాత్మజ్ఞానము కర్మాంగమైనను తద్విలక్షణపరమాత్మ జ్ఞానరూపవిద్య కర్మాంగము కానందునను యజ్ఞదానాదికర్మములు విద్యాంగతయా శ్రుతిసిద్ధమౌటచేత విద్యకర్మాంగముకాదు కర్మమే విద్యాంగమౌటచే విద్య మోక్షసాధనమని నిర్ణయించబడినది

110. స్తుతిమాత్రాధికరణము (3-4-2)

439. స్తుతిమాత్ర ముపాదానాదితిచేన్నాపూర్వత్వాత్ (3-4-21)

440. బావశబ్దాచ్చ (3-4-22)

అర్థము - ఉపాదానాత్ ఇతి చేత్ సమానములు, ఇతరే - ఆనందాది గుణములు, అర్థసామాన్యాత్ - బ్రహ్మస్వరూపసామాన్యంచే సమస్త సకలములందనుర్తించుచున్నది. బ్రహ్మయొక్క స్వరూపనిరూపకములైన ధర్మములుకనుక బ్రహ్మస్వరూపంతో అవిసమానములు. ప్రియస్త్వాదులు మొదలైనదర్మములు బ్రహ్మస్వరూపం నుచెప్పెడివిగాకపోయినను ఎందు

కుచెప్పియదగినదా లేదా ఉద్గీథాదులయొక్క స్తుతినమాత్రమాయని సంశయము. విధిత్వమందు సిద్ధమైనను గోదోహనాదులవలె నగుచున్నది విధిత్వమే సంభవించుటలేదని పూర్వపక్షము. "ఇయమేవ జుహూ స్వర్గలోక ఆహవనీయ" అన్నట్లు కర్మాంగభూతమైన ఉద్గీథాదులసంబంధిత్వంచేత ఉపాదానమువలన రసతమత్వాదులకు దాని స్తుతిమాత్రత్వమే రసతమత్వాదులదృష్టవిధిలేదు

సిద్ధాంతము - జుహ్వాదివిధివలె ఉద్గీథాదివిధికిచ్చట అసన్నిధానమువలన. రసతమత్వమునకు అప్రాప్తినిబట్టి. "ఉపాసీత" అని విధిప్రత్యయముచేత స్తుతిమాత్రముకాదు. దానిదృగ్టివిధియే సూత్రద్వయము వ్యాఖ్యానము చేయబడినది.

అధికరణ సంగ్రహము - కర్మాంగోద్గీథాదులందు రసతమత్వాదిప్రతిపాదక వాక్యములు జుహ్వాదులును పృథివాత్యాదినా స్తుతించు గణనలో ఉద్గీథస్తుతిపరములని శంకించి జుహ్వాదివిధివలె ఉద్గీథాది విధిసన్నిహితముకానందునను, ఉద్గీథాదులకు రసతమత్వాదులు ప్రామాణాంతరప్రాప్తమౌటచేత స్తుతిపపరములుకావు. రసతమత్వాది దృష్టివిధాయకములని నిర్ణయించబడినది.

111. పారిప్లవాధికరణము (3-4-3)

441. పారిప్లవార్థా ఇతిచేన్న విశేషత్వాత్ (3-4-23)

అర్థము - పారిప్లవార్థా: - పారిప్లవప్రయోగము ప్రయోజనంగాగలదని, ఇతి చేన్న - అనగూడదు, విశేషిత్వాత్ - వినియోగమందు విశేషిత్వము వలన.

442. తథాచైక వాక్యోపబంధాత్ (3-4-24)

అర్థము - తథా చ - ఆప్రకారము, ఏకవాక్యోపబంధాత్ - విధివాక్యముచే ఏకవాక్యత్వంచే విద్యర్థమే "ప్రతర్దన మోహావై దేవోదాసి"

ఇత్యాదులైన వేదాంతములందు ఆఖ్యానవిశేషములు పారిప్లవప్రయోగమే ప్రయోజనముగాగలదా లేక అచ్చటచ్చ విద్యావిశేషములప్రతిపాదనమే ప్రయోజనముగాగలదాయని సంశయము. "ఆఖ్యావాని శంసంతి" అని పారిప్లవమందు వినియోగమువలన అదే ప్రయోజనముగా గలిగినదని పూర్వపక్షము.

సిద్ధాంతము - "ఆఖ్యానాని శంసంతి" అనిచెప్పి, "మనుర్వైవస్వతో రాజా" అని మన్వాదులయొక్క ఆఖ్యానమందు వినియోగమునకు విశేషిత్వమువలన "తం మామాయుర మమృతమిత్యుపాస్స్వ" ఇత్యాది విధి వాక్యములచే ఏకవాక్యత్వమవలన "సోऽరోదీత్" ఇత్యాదులవలె విద్యా విధియే ప్రధానముగాగలదని సూత్రద్వమందు వ్యాఖ్యానము చేయబడి నది.

113. అగ్నీంధనాద్యధికరణము (3-4-4)

443. అతఏవ చాగ్నీంధనాద్యనపేక్షా (3-4-25)

అర్థము - అతఏవ చ - విద్యావత్వముచెప్పెడిశ్రుతివలనను, అగ్నీంధనాద్యపేక్షా - అగ్న్యాధానాపేక్షలేదు. ఊర్ధ్వరేతస్సులైన ఆశ్రమములందు బ్రహ్మవిద్యసంభవించునా లేదా అని సంశయము.యజ్ఞాద్యభావమువలన వారికి అదేయంగముగాగల విద్య సంభవించదని పూర్వపక్షము.

సిద్ధాంతము - "యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి", "ఏతమేవ ప్రవ్రాజినో లోకమిచ్ఛంత: ప్రవ్రజంతి" ఇత్యాదిశ్రుతులచే వారియందు విద్యావత్త్వము తెలియబడుటవలన వారికి అగ్నిహోత్రాద్యమపేక్షవిద్యయనిశ్చితమని నిశ్చయింపబడుచున్నది.

సూత్రార్థము - అతఏవ - విద్యయుండునని చెప్పెడు శ్రుతివల్లనే ఆధావాద్యనపేక్ష వారియందుండు విద్యాగ్నీంధనమన అగ్న్యాధానము.

అధికరణ సంగ్రహము -- గృహివ్యతిరిక్తాశ్రమములో యజ్ఞదానాదులు లేనందున తదంగ విద్యానుష్ఠానము వారికినీ లేదనిశంకించి యజ్ఞదానాదిరూ

పాంగములు లేకపోయినను తత్తదాశ్రమోచితకర్మలు అంగమై తత్సాధ్య విద్యకూడునని నిర్ణయించబడినది.

114. సర్వాపేక్షాధికరణము (3-4-5)

444. సర్వాపేక్షా చ యజ్ఞాది శ్రుతేరశ్వవత్ (3-4-26)

అర్థము - అశ్వవత్ - గమనసాధనమైన అశ్వమువలె, యజ్ఞాదిశ్రుతేః - యజ్ఞాదులు చేయదగినదని చెప్పెడిశ్రుతివలన, సర్వాపేక్షా - సమస్త కర్మాపేక్ష గల్గును. కర్మగలగృహస్థులందు యజ్ఞాదుల అపేక్షగలదాలేక అచ్చటను కేవలమైనదే విద్యయని సంశయము. ఊర్ధ్వరేతస్సులందు యజ్ఞాదులైన కర్మాపేక్షలేనదయ్యే అమృతమును సాధించు చున్నదని చెప్పినపక్షము కర్మనిరపేక్షమాన విద్యకే సాధనత్వమంగీకరించతగినది. అట్లైతే గృహస్తులందు కర్మాపేక్షలేనిదయ్యే మోక్షమును సాధించుటకొరకు సమర్థులౌనని పూర్వపక్షము. స్వర్గాదులకుసాధకమైన అగ్నిహోత్రాదికర్మ పురుషభేదంచే నానావిధమైన అంగము గలదిగా చూడబడుచున్నది. "వివి దిషంతి" అనుశబ్దమందును వేదనేచ్ఛచేత కర్మలను వినియోగం పొందు చున్నది.

సిద్ధాంతము - కర్మరులైన గృహస్తులందు యజ్ఞాదిసర్వకర్మాపేక్షగల్గిన నది విద్య. ఎట్లన్న యజ్ఞాదిశ్రవణంవల్ల "తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన" అని యజ్ఞాదులు విద్యయొక్క అంగత్వమచే వినియోగంచేయబడుచున్నది. అందువల్ల గృహస్థులందు కర్మాపేక్షగల్గినది విద్య. ఇచ్ఛకు చెప్పబడునది ప్రధానమగుటచే "వివిది షంతి" అని చెప్పబడినది జ్ఞానమేయని తెలియబడుచున్నది. ఎట్లైతే గమ నసాధనభూతమైన అశ్వమునకు తన పరికరబంధరూపపరికర్మాపేక్షగలదో అట్లే ఊర్ధ్వరేతస్సులందును స్వాశ్రమవిహితమైన కర్మమేపరికరమగునని అట్టిపురుషులందు విద్యాసంబంధము శాస్త్రంవల్ల తెలియబడుచున్నది.

శాస్త్రముచే తెలియుటకు యోగ్యమైనదిగా శాస్త్రమునకతిక్రమించనట్టు అంగీకారము చేయతగినది.
అధికరణ సంగ్రహము - గృహస్థులకున్ను యజ్ఞాదినిరపేక్షముగా విద్యాను ష్ఠానమని శంకించి యజ్ఞాద్యంగకత్వము శ్రుతిసిద్ధమౌటచేత యజ్ఞాపేక్ష విద్యానుష్ఠామని నిర్ణయించబడినది.

115. శమదమాద్యధికరణము (3-4-6)

445. శమదమాద్యుపేతస్స్యాత్తథాపి తు తద్విధేస్తంగతయా తేషామప్యవ శ్యానుష్ఠేయత్వాత్ (3-4-27)

అర్థము - తథాపి - సమస్తకర్మకు యుక్తుడైనను, శమదమాద్యుపేత: - శమదమాదులచే కూ డినవాడును, స్యాత్ - అగును, తదంగతయా - విద్యాగందత్వముచే, తద్విధే: - శమాదివిధివలన, తేషామపి - శాంత త్వాదులకు, అవశ్యానుష్ఠేయత్వాత్ - అవశ్యంగా అనుష్ఠాన యోగ్యత్వం గల్గుటచేత. విద్యపరిసమాప్తికొరకు గృస్థులకు శమదమాదులు ఉపాదే యములా కాదాయని సంశయము. గృహస్థుల ఆంతరబాహ్యములైన ఇంద్రియ వ్యాపారరూపమైన కర్మయే అంగంగా కలదగుటవల్ల విద్యకు దానివిపరీతరూపమైన శమదమాదులపరిగ్రహమందు సామర్థ్యము లేకపో వుటవలన కర్మరహితులైన ఊర్ధ్వరేతస్సులందు శమదమాదులయొక్క వినియోగం కలుగుచున్నది. ఎట్లు యజ్ఞాదులయొక్క వినియోగం కర్మకు యోగ్యులైన గృహస్తులందుండునో అట్లు అనుపాదేయములు శమదమా దులని పూర్వపక్షము.
సిద్ధాంతము - "తస్మాదేవం విచ్ఛాంతోదాంతముపరతస్తితిక్షుస్సమాధా హితో భూత్వా ఆత్మన్యేవాత్మానం పశ్యేత్" అని సామాన్యంగా విద్యాంగ తయా వినియోగమువలన గృహస్థులకున్ను ఉపాదేయము కర్మవంతులైన వారికి శమదమాద్యుపాదానముల పరిగ్రహమందు సామర్థ్యంలేనిదని చెప్పగూడదు. శమదమాదులకు భిన్నవిషయకత్వము ఉండుటచే విహిత

ములైన కర్మలయందు కరణములవ్యాపారముండును అవిహితములైన కర్మములందు శమదమాదులు ప్రయోజనమశూన్యములగును, అందువలన శమదమాదుల వినియోగము యజ్ఞాదులయొక్క వినియోగమువలె సంకోచం పొందదు.

సూత్రార్థము - ఎప్పుడు గృహస్థులు యజ్ఞాదికర్మయుక్తులో అప్పుడే శమదమాదులచే యుక్తులౌదురు. ఎట్లన్న "శాంతోదాంత" ఇత్యాదిశమదమాదివిధివల్ల తదంగతయా విద్యయొక్క అంగత్వముచేత విద్యానిష్పత్తికొరకు వానికొరకు అవశ్యానుష్ఠేయత్వాత్ - అవశ్యం అనుష్ఠాన యోగ్యము చిత్తఏకాగ్రహ్యంచేత నిష్పాదనచేయుటకు యోగ్యమౌటవలన శమదమాదులచేతనే విద్యనిష్పత్తిగల్గునని అర్థము. యజ్ఞాదికర్మలందు పాపనాశన ద్వారా ఏకాగ్రత్వమును ప్రసాదించుచున్నాకరని అభిప్రాయము

అధికరణ సంగ్రహము - గృహస్థులకు కరణవ్యాపారరూపమైన కర్మానుష్ఠానము తదుపరతిరూపమైన శమదమాదులును విరుద్ధమౌటచే వారలకు శమదనాదులు విద్యాగతయా అనుపాదేయములని శంకించి నిషిద్ధవిషయనివృత్తిరూపమైన కర్మలకు విరోధములేనందువల్ల శమదమాదులు విద్యాంగతయా ఉపాదేయములని నిర్ణయింపబడినది.

116. సర్వాన్నానుమత్యధికరణము (3-4-7)

446. సర్వాన్నానుమతిశ్చ ప్రాణాత్యయేతద్దర్శనాత్ (3-4-28)

అర్థము - ప్రాణాత్యయే - ప్రాణావసానకాలమందు, సర్వాన్నానుమతి - సమస్తాన్నభక్షణ సమ్మతి, తద్దర్శనాత్ - ప్రాణాత్యయకాలమందు ప్రత్యక్షమువలన. వాదులకు ఛాందోగులకు ప్రాణవిద్యయందు "నహవా ఏవం విది కించనానన్నం భవతి" అని సర్వాన్నములయొక్క అనుమతి సంకీర్తనముచేయబడుచున్నది. ప్రాణవేత్తలకు సర్వాన్నముల అనుమితి సర్వకాలమందున్నదా లేక ప్రాణాత్యయవిపత్తుయందాయని సంశయము. విశేషములేకపోవుట వలన సర్వకాలముయందని పూర్వపక్షము. అధికప్తై

అతిశయమైనశక్తిగల బ్రహ్మవేత్తలకు ఉచ్ఛిష్టభక్షణల పరిగ్రహము ప్రాణ నాశకమైన ప్రాప్తియందే దదర్శనమువలన అల్పశక్తిగల దేహధారికి మరి యేమని ప్రాణాత్యయకాలమందే అని సిద్ధాంతము.

సూత్రార్థము - చ శబ్దము అవధారణార్థము. ప్రాణవిద: - దేహధారికి, సర్వాన్నానుమతి: - సర్వాన్నములయెగీకారము ప్రాణాత్యయకాలమందే ఎట్లన్న తద్దర్శనాత్ - అతిశయమైనశక్తిగల బ్రహ్మవేత్తలకు ప్రాణాత్య యమందే సర్వాన్నములయొక్క అనుమతియుండును.

తాత్పర్యము - బ్రహ్మవేత్తకు సర్వాన్నానుమతి సర్వకాలమందా యని శంకించి ప్రాణాత్యయాపత్తుయందే సర్వాన్నానుమతిగాని ఇతరకాలమందు కాదునియభిప్రాయము.

447. అబాధాచ్చ (3-4-29)

అర్థము - బాధలేకపోవుటవలన. "ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధి: సత్వశుద్ధౌ ధృవాస్మృతి·" అని ఆహారహారశుద్ధివిధికి బాధలేకపోవుటవలన ప్రాణాత్య యకాలమందేను.

448. అపి స్మర్యతే (3-4-30)

అర్థము - అపి స్మర్యతే - స్మృతియందును చెప్పబడును.

"ప్రాణసంశయమాపన్నో యోऽన్నమత్తి యతస్తత·।
లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంబసా॥"

అని ప్రాణసంశయకాలమందు సర్వాన్నాదులయొక్క అనుమతి స్మరింప బడుచున్నది

449. శబ్దశ్చాతోऽకామకారే (3-4-31)

అర్థము - అత - ఆ కారణమువలన, అకామకారేశబ్ద: - కామకారమునకు ప్రతిషేదకమైన శబ్దమున్ను గలదు. ఏ కారణమువలన సర్వాన్నముల

అనుమతి ప్రాణాత్యయమందో అందువలన అకామకారేశబ్దశ్చ - కామకారశబ్దము ఉపపన్నమగుచున్నదనియర్థము కరవల్లియందు కామకా రమునకు ప్రతిషేధమైన శబ్దమున్నది. "తస్మాద్బ్రాహ్మణస్సురాం న పిబతి పాప్మనా నోత్సృజా" అని. పాపముచేత స్పృశింపబడినవాడు కాకూడదని తలంచి మద్యమునుపానసచేయువాడని ఈ శ్రుతికర్థము

అధికరణ సంగ్రహము - ప్రాణవిద్యానిష్ఠునికి సర్వదా సర్వాన్నానుమతి యని శంకించి సర్వాన్నానుమతి ప్రాణాత్యయాపత్తిలోతప్ప సర్వదా కూడ దని నిర్ణయించబడినది.

117. విహితత్వాధికరణము (3-4-8)

450. విహితత్వాచ్చాశ్రమకర్మాపి (3-4-32)

అర్థము - విహితత్వాత్ - జుహూయాత్ అనే విధివలన ఆశ్రమకర్మాపి - ఆశ్రమాంగభూత కర్మములగును. యజ్ఞములు విద్యకంగములూ చేక ఆశ్రమమునకంగములాయని సంశయము. ఆశ్రమమునకేయనిచెప్పినపక్ష మందు నిత్యానిత్యసంయోగరూపవిరోధము ప్రసక్తమౌనుగనుక అంగ భూతములు కావు. కేవలము ఆశ్రమమునకని పూర్వపక్షము.

సిద్ధాంతము - ఒక్క వినియోగత్వంచేతనే ఉభయాంగత్వముచెప్పినపక్ష మున నిత్యానిత్య సంయోగరూపమైన విరోధము సంభవించును ఇచ్చట "యావజ్జీవమగ్నిహోత్రంజుహూయాత్", "తమేతం వేదానువచ నేన బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానేన" అని వినియోగమునకు భేద ముండుటచేత విరోధము పరిహరింపబడును. ఏ రీతి అగ్నిహోత్రం మొద లైన కర్మలకు జీవనాధికారము కామాధికారము వలె అధికారభేదమునకు స్ఫుటత్వములేకపోవుటచే స్ఫుటీకరణముచేయుటకొరకు తిరిగి ఇక్కడ స్మరింపబడుచున్నది.

సూత్రార్థము - "యావజ్జీవమగ్నిహోత్రం జుహుయాత్" ఇత్యాదులచేత కేవలము గృహస్థాశ్రమంలో ఉండెడువారికి జీవననిమిత్తత్వముగా విధిచేయ బడినదౌటవలన యజ్ఞాదులు కేవలాశ్రమకర్మలగును.
తాత్పర్యము - యజ్ఞాదులు విద్యాంగభూతములా లేక ఆశ్రమాంగభూత ములాయనిశంకించి కేవలాశ్రమాంగభూతములని నిర్ణయించబడినది.

451. సహకారిత్వేన చ (3-4-33)
అర్థము - సహకారిత్వేన చ - విద్యకు సహకారికారణమౌటచేతను. "తమేతం వేదానువచనేన" ఇత్యాదులందు విద్యకు సాధనంగా చెప్పబడి నదౌటవలన విద్యకు సహకారియౌటచేతను యజ్ఞాదికర్మ అనుష్ఠేయమై నది వినియోగంయొక్క భేదంచే విరోధంపరిహరింపబడుచున్నదని అభి ప్రాయము.

452. సర్వదాపి త ఏవోభయలింగాత్ (3-4-34)
అర్థము - సర్వధాపి - ఉభయస్థలములందు వినియోగముండినను, తఏవ - ఆ యజ్ఞాదులే, ఉభయలింగాత్ - ఉభయస్థలములందున్ను, ప్రత్యభిజ్ఞానరూపమువలన. సర్వధాపి - ఉభయస్థలమందు వినియోగ ముండినను, త ఏవ - ఆ యజ్ఞాదులే, ఎట్లన్న ఉభయలింగాత్ - రెండు స్థలములందును ప్రత్యబిజ్ఞానమనెడి హేతువవ్వుటవలన

453. అనభిభవం చ దర్శయతి (3-4-35)
అర్థము - అనభిభవం చ - తిరస్కారాభవమును, దర్శయతి - చూపించు చున్నది "ధర్మేణ పాపమపనుదతి" ఇత్యదులందు యజ్ఞాదిధర్మములను చెప్పి వానిచే విద్యకు తిరస్కారము లేదనిచెప్పి పాపకర్మలనుత్పత్తిప్రతి బంధకాపమును చెప్పుచున్నది. అందువలన ఉభయత్ర వినియోగముం

డుటవలన కేవలాశ్రయణముగలవానికిముముక్షువులకును యజ్ఞాదులు అనుష్ఠానయోగ్యములైనవి.

అధికరణ సంగ్రహము - విద్యాంగకములైన కర్మలు కేవలాశ్రమాంగములు గాదని నిత్యానిత్య సంయోగవిరోధము ప్రసంగించుటచేతనని శంకించి ఏకవినియోగంచేత ఉభయాంగత్వం పుట్టినప్పటికీ నిత్యానిత్యసంయోగవిరోధము ప్రసంగించును. ఇచ్చట వినియోగపృధక్త్వేన జీవనాధికారకామనాధికారములవలె విరోధంలేనందువల్ల కేవలాశ్రమాంగమని నిర్ణయించబడినది.

118. విధురాధికరణము (3-4-9)

454. అంతరాచాపి తు తద్దృష్టేః (3-4-36)

అర్థము - తద్దృష్టేః - విద్యాప్రత్యక్షమువలన, అంతరా చాపి తు - ఆశ్రమములు విడిచిన వారికి అధికారమున్నది. ఆశ్రమములేని విధురాదులకున్ను బ్రహ్మవిద్యయందు అధికారమున్నదాలేదాయని సంశయము. ఆశ్రమధర్మములచే ఈ ప్రకారము చేయతగినది విద్యకు విధియుండుటవలన ఆ ధర్మములేకపోవుటవలన వారికి అధికారములేదని పూర్వపక్షము.

సిద్ధాంతము - ఊర్ధ్వరేతస్సులయందున్నట్లు రైక్వాది అనాశ్రములందును విద్యారు స్థితియుండుటవలన ఆశ్రమశూన్యులైన వారైనను జపము, ఉపవాసము, దానాదులచేత వారికి విద్యానుగ్రహమౌచున్నందువలన అధికారమున్నది.

సూత్రార్థము - తు శబ్దము పక్షమును వ్యావృత్తిచేయుచున్నది. చ శబ్దము అవధారణార్థకము. అంతరాపి - ఆశ్రమములను విడిచిపెట్టియుండెడి ఆశ్రమవాసులకున్ను అధికారమున్నది. ఎట్లన్న తద్దృష్టేః - రైక్వుడు మొదలైనవారియందు విద్యానిష్ఠదర్శనముండుటవలన

455. అపి స్మర్యతే (3-4-37)

అర్థము - అపి స్మర్యతే - స్మృతిచేతనూ చెప్పబడుచున్నది. మరియు ఆశ్రమవిద్యానుగ్రహజపాదులచేతనే విద్యానుగ్రహస్మరణచేయబడు చున్నది. "జప్యేనాపి చ సంసిధ్యేద్బ్రాహ్మణో నాత్ర సంశయః" ఇత్యా దులవలన.

456. విశేషానుగ్రహశ్చ (3-4-38)

అర్థము - విశేషః - విశేషమైన, అనుగ్రహః - అనుగ్రహము వినబడుచున్ది. ఆశ్రమమందు అనియతములైన ధర్మవిశేషముచేతను విద్యానుగ్రహము శ్రుతియందు ప్రసిద్ధమైనది. "తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా విద్యయా త్మానమన్విచ్ఛేత్" అని.

457. అతస్త్వితరజ్జ్యాయో లింగాచ్చ (3-4-39)

అర్థము - అతః - అనాశ్రమిత్వముకంటే, ఇతరత్ - అమిశ్రత్వము, జ్యాయాన్ - శ్రేష్ఠమైనదని, లింగాచ్చ - స్మృతివలనను. అతః అనా శ్రమత్వముకంటే, ఇతరత్ - ఆశ్రమమందుండడము, జ్యాయః - శ్రేష్ఠము, ధర్మములాధిక్యమువలన, లింగాత్ - స్మృతి వలనని, "అనాశ్రమీ న తిష్ఠేత్తు దినమేకమపి ద్విజ" అని స్మృతియందు చెప్పబడుచున్నది. అందువలన ఆశ్రమరహితుడై విద్యయందు నిష్ఠను సంపాదించడము ఆపద్విషయమని అభిప్రాయము.

అధికరణ సంగ్రహము - అనాశ్రములైన విధురాదులకు ఆశ్రమధర్మేతికర్త వ్యతాకమైన బ్రహ్మవిద్యయందధికారములేదని శంకించి అనాశ్రములగు రైక్వభీష్మాదులకు బ్రహ్మవిద్యా అనుష్ఠానముండుటచే విధురాదులకు దానాదులైన కొన్నికర్మలుండుటచే బ్రహ్మవిద్యయందు అధికారముకలదని నిర్ణయించబడినది.

118. తద్భూతాధికరణము **(3-4-10)**

458. తద్భూతస్య తు నాతద్భావో జైమినేరపి నియమాత్తద్రూపాభావేభ్య: **(3-4-40)**

అర్థము - తద్భూతస్య - నైష్ఠికవైఖానసాదులకు, తద్భావ: - అప్రకారం కావడము, న - సంభవించదు, తద్రూపాభావేభ్య: - నైష్ఠాకాద్యాశ్రమధర్మాభావమువలన, నియమాత్ - నియమమువలన, న - సంభవించదని, జైమిని: - ఈ సంగతి జైమినికి ఇష్టము. నైష్ఠికవైఖానసపరివ్రాజకులు మొదలైనవారు తన ఆశ్రమమువలన జారినవారికి విద్యయందు అధికారముకలదా లేదాయని సంశయము. విధురాదులవలె జపాదులచే అనుగ్రహము సంభవించుటవలన అధికారము కలదని పూర్వపక్షము.

సిద్ధాంతము - స్వాశ్రమభ్రష్ఠులైన నైష్ఠికాదులకు ప్రాయశ్చిత్తాభావస్మరణమువలన శిష్ట బహిష్కృతులౌటచే వారికధికారములేదు.

సూత్రార్థము - తద్భూతస్య తు నాతద్భావ: - నైష్ఠాకాది భూతులకు అట్లుండకపోవుట సంభవించదు. ఎట్లన్న శాస్త్రములచేత ఆరూపమభావమగును. తద్రూపాభావా: - నైష్ఠికాది ఆశ్రమధర్మమువయొక్క అభావములు, తేభ్యో నియచ్ఛంతి హి శాస్త్రాణి - వారికొరకు శాస్త్రములు కట్టబడుచున్నవి. "బ్రహ్మచార్యాచార్యకులవాసీ తృతీయోఽత్యంతమాత్మానం ఆచార్యకేలేఽవసాదయన్" అని నైష్ఠులకచ్చటనే నియమము, "అరణ్యమియాత్తతో న పునరేయాత్" అని వైఖానసునికి "సన్యస్యాగ్నిం న పునరావర్తయేత్" అని పరివ్రాజకునికి ఆ కారణంచే వారికి అనాశ్రమిత్వమైన అవస్థాభావమువలన విద్యాధికారము సంభవించదు. జైమినికి సహానిందితతమైనవి

459. న చాధికారికమపి పరనానుమానాత్తదయోగాత్ **(3-4-41)**

అర్థము - అధికారం - అధికారలక్షణమందు చెప్పబడిననదియు, న - సంభవించదు, పతనానుమానాత్ - పరనము చెప్పుటవలన, తదయో

గాత్ - నైష్ఠుకునికి అదిలేకపోవుటవలన. ఆధికారికం - అధికారలక్షణ మందు చెప్పబడిన "అవకీర్ణి పశుశ్చ తద్వత్" అనెడి ప్రాయశ్చిత్తం నైష్ఠి కునికి సంభవించదు ట్లన్న నైష్ఠునికి పతనానుష్ఠాముండుటచేత ప్రాయశ్చి త్తయోగము లేకపోవును. అతనికి ప్రాయశ్చిత్తములేకపోవుటచే తన పత నము స్మరింపబడుచున్నది

"ఆరూఢో నైష్ఠికం ధర్మం యస్తు ప్రత్యవతే ద్విజ॰।
ప్రాయశ్చిత్తం న పశ్యామి యేన శుద్ధేత్స ఆత్మహా"

అని ఆ కారణంవలన ఉపకుర్వాణబ్రహ్మచారి విషయమైనది అధికారిక మని తెలియవలయును

460. ఉపపూర్వమపీత్యేకే భావమశనవత్తదుక్తమ్ (3-4-42)

అర్థము - ఏకే - కొందరు, భావం - ప్రాయశ్చిత్తస్థితిని తెలియు దురు, అశనవత్ - మధ్వశనాది నిషేధమువలె, ఉపపూర్వం - ఏ కారణమువలన ఉపపాతకమో, తత్ - ఈ సంగతి, ఉక్తం - స్మృతి కారులచేత చెప్పబడినది. ఏకే - కొందరు ప్రాయశ్చిత్తభావమును తెలి యుచున్నారు. ఏ కారణమువలన ఇది ఉపపూర్వం ఉపపాతకమో అశన వత్ - అశనమువలె మధ్వనాశాదులయొక్కనిషేధతత్ప్రాయశ్చిత్తము వలె, భవతి - అవుచున్నదని అర్థము. అందువలన ఉపపాతకముచేసిన బ్రహ్మచారికి చెప్పబడిన అధికారం ఇతనికీ సంభవించుచున్నది. స్మృతి కారులచే ఈ అర్థమే చెప్పబడెను. "ఉత్తరేషాం చైతదవిరోధి:" అని ఉప పాతకముచేసిన బ్రహ్మచారియందు చెప్పబడిన ఆశ్రమముగలవానికి తమఆశ్రమమునకు విరోధికాదని అర్థము.

461. బహిస్తూభయథాపి స్మృతేరాచారాచ్చ (3-4-43)

అర్థము - ఉభయథాపి - ఉపపాతకమహాపాతకమైనను, బహి - బహి ర్భూతమేను, స్మృతే: - స్మృతివలన, ఆచారాచ్చ - శిష్టాచారమువలన. ఉభయథాపి - ఉపపాతకమందు మహాపాతకమందును నైష్ఠికమువలన జారినవాడు కర్మాధికారముచే బహిర్భూతుడు. "ప్రాయశ్చిత్తం న పశ్యామి" అని స్మృతియుండుటవలన ఆచారంనుంచీ జారిన ఇతనిని శిష్టులు విద్యోపదేశంనుంచీ వర్జించుచున్నారు ఎట్లైనను పాపనాశంకొరకు కొందరిచేత ప్రాయశ్చిత్తము చెప్పబడినది. ఐనను కర్మయందు అధికా రాపాదనీశుద్ధివారలకు సంభవించదని అభిప్రాయము.

అధికరణ సంగ్రహము - నైష్ఠికవైఖానసపారివ్యాజకాద్యాశ్రమభ్రష్టులకు విధురాదిన్యాయేన బ్రహ్మవిద్యయందధికారమున్నదనిశంకించి ఆశ్రమధ ర్మబహిష్కృతులకు ప్రాయశ్చిత్తాభావ శ్రవణంచేతను శిష్టబహిష్కారం వల్ల బ్రహ్మవిద్యందధికారము లేదని నిర్ణయించబడినది.

120. స్వామ్యధికరణము **(3-4-11)**

462. స్వామిన: ఫలశ్రుతేరిత్యాత్రేయ: **(3-4-44)**

అర్థము - స్వామిన: - యజమానునికి, ఫలశ్రుతే: - ఫళశ్రవణమువలన, ఇతి - ఇట్లని, ఆత్రేయ: - ఆత్రేయులు తెలియుదురు. ఉద్గీథాదులయుపాస నము యజమానునిచేత చేయదగినదా లేక ఋత్విక్కుచేతనాయని సంశ యము. "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం" అని క్రతువీర్యవత్త రత్వరూపమైన ఫలము యజమానునికేనని దహరోపాసనవలె యజమాను నిచేత చేయదగినదని పూర్వపక్షము. ఈఉపాసనకు కర్మాగాశ్రయత్వము వలన కర్మకు ఋత్విక్కు సంబంధంచేత అదియు ఋత్విక్కుచేత అను ష్ఠానము చేయతగినదని గోదోహనాదులవలెయని సిద్ధాంతము.

సూత్రార్థము -- స్వామిన: - యజమానునికి ఉద్గీథోపాసనయందు కర్తృ త్వము, ఎట్లన్న ఫలశ్రుతే: - యజమానునికే ఫలంయొక్క శ్రవణముండుట చేతనని ఆత్రేయులు చెప్పుదురు.

463. ఆర్త్విజ్యమిత్యౌడులోమిస్తస్మై హి పరిక్రియతే (3-4-45)

అర్థము - ఆర్త్విజ్యం - ఋత్విక్కులచే చేయతగినది, ఇతి - ఈ ప్రకారమని, ఔడులోమి: - ఔడులోమాచార్యులు చెప్పుదురు, తస్మై హి - యజమానునికొరకు, పరిక్రియతే - ఋత్విక్ పరికరంగా చేయబడును. క్రత్వంగమునకు ఆశ్రయమౌటచేత క్రతువందధికారముగలవానికే దీనియందధికారముండుటనలన క్రతువుకు ఋత్విక్కు కార్యత్వముచేత ఆ ఉద్గీథోపాసనము ఋత్విక్కు కార్యమని ఔడులోమాచార్యులు తెలియుదురు యజమానునియొక్కఫలసాధనత్వం ఉండినను క్రతువుకు దానియనుష్ఠానముకొరకు ఋత్విక్కులయొక్క అంగీకారమని భావము.

అధికరణ సంగ్రహము - ఉద్గీథాద్యుపాసనము వీర్యవత్తఫలకాముడైన యజమానునివలన దహరాద్యుపాసనములవలె అనుష్ఠేయమనిశంకించి గోదోహనాదులవలె ఈ ఉపాసనము కర్మాంగాశ్రయమౌటవలన కర్మంబులవలె ఋత్విక్కర్తృకమని నిర్ణయించబడినది.

121. సహకార్యంతర విద్యధికరణము (3-4-12)

464. సహకార్యంతరవిధి: పక్షేణ తృతీయం తద్వతో విధ్యాదివత్ (3-4-45)

అర్థము - తద్వత: - విద్యావంతునికి, సహకార్యంతర - మరియొక సహకారికారణమైనవిధి విధ్యాదివత్ - యజ్ఞదానాది ఆశ్రమధర్మమువలె, తృతీయం - మూడవదిగా, పక్షేణ - మునిశబ్దమునకు ప్రసిద్ధివలన విధిచేయబడును. " తస్మాద్బ్రాహ్మణ: పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ బాల్యం పాండిత్యం చ నిర్విద్యాథ ముని:" అని ఇచ్చట మౌనము విద్యాంగత్వముచేత విధింపబడుచున్నదా లేక అనువాదము చేయబడుచున్నదాయని సంశయము. మౌనమునకు మననరూపత్వముండుటచే అనువాదముచేయబడుచున్నదని పూర్వపక్షము.

సిద్ధాంతము - మునిశబ్దమునకు అధికమైన మననశీలునియందే ప్రసిద్ధి కల్గియుండుటచే ప్రకృష్టమైన మననము ఉపాసనకు యోగ్యమైన వస్తువు

యొక్క అభ్యాసరూపమైనది గనుక విద్యానిష్పత్తికొరకు విధించుచున్న దని సిద్ధాంతము.

సూత్రార్థము - తద్వత: - విద్యగలవానికి సహకార్యంతరరూపమైన విధి, మౌనవిధి - విధీయత ఇతి విధి: అనే సమాసంచేత మౌనమే విధించు చున్నదని చెప్పబడినది. విధ్యాదివత్ - ఇచ్చటను విధీయత ఇతి విధి: యజ్ఞము, దానము మొదలైన ఆశ్రమధర్మములు ఆదిశబ్దముచే శ్రవణమన నములు గ్రహింపబడుచున్నవి. ఆశ్రమధర్మములవలె శ్రవణమననముల వలెను పాండిత్యబాల్యములకు మూడవదియు సహకారియైన మౌనం అపూర్వంగా విధించుచున్నది. ఎట్లన్న చెప్పుచున్నారు; (పక్షేణేతి) ముని శబ్దమునకు ప్రకృష్టమైన మననయుక్తునియందు ప్రసిద్ధియుండుటవలనని యర్థము.

465. కృత్స్నభావాత్తు గృహిణోపసంహార: (3-4-46)

అర్థము - గృహిణోపసంహార: - గృహస్థాశ్రమధర్మమంచేత ఉపసంహారము, కృత్స్న - సమస్త ఆశ్రమములందును, భావాత్ - విద్యుండుటవలన. సమస్తమైన ఆశ్రమముగలవారికి విద్యయుండినను ఛాందోగ్యమందు "స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోకం అభిసంపద్యత" అని గృహస్థధర్మముచే ఉపసంహారము చేసినది సమస్తమైన ఆశ్రమధర్మప్రద ర్శనార్థమని అర్థము. ఎట్లన్న కృత్స్నభావాత్ - సమస్తములైన ఆశ్రమా లందును విద్యయుండుటచేతననియర్థము.

466. మౌనవదితరేషామప్యుపదేశాత్ (3-4-47)

అర్థము - మౌనవత్ - మౌనమువలె, ఇతరేషామపి - ఇతరముల కును, ఉపదేశాత్ - ఉపదేశమువలన. "అథ ముని:" అనువాక్యమందు "భిక్షాచర్యం చరతి" అని పారివ్రాజ్యైకాంతధర్మముచేత ఉపసంహారము చేసినదిన్ని సమస్తమైన ఆశ్రమధర్మప్రదర్శనార్థం భిక్షాచర్యమును

మౌనము మొదలైనవానివలె ఇతరధర్మాశ్రమములకును యజ్ఞాదులకును ఉపదేశముండుటచే.

అధికరణ సంగ్రహము - "బాల్యం చ పాండిత్యం చ నిర్విద్యాథ మునిః" అనుచోట మునిశబ్దముచేత చెప్పబడినమౌనము మననరూపమగుట చేతను "మంతవ్యః" అన్నట్లుగా మననము అనువదించబడుచున్నదని శంకించి శ్రవణప్రతిష్ఠార్థమైనమననము ప్రాప్తమైనను శుభాశ్రయసంశీలన రూపమననము ప్రాప్తముకానందున ఏవిధముగా మననము విద్యాసహ కారిగా విధించబడుచున్నదని నిర్ణయము.

122. అనావిష్కారాధికరణము (3-4-13)

467. అనావిష్కుర్వన్నన్వయాత్ (3-4-48)

అర్థము - అన్వయాత్ - అన్వయమువలన, నావిష్కుర్వన్ - బాలుని స్వభావంవలె విద్వాంసుడు ఉండవలెను. "తస్మాద్బ్రాహ్మణః పాండిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ బాల్యం చ పాండిత్యం చ నిర్విద్యాథ మునిః" అనుచోట బాలునికర్మసమస్తకామచారాదులు విద్వాంసునికి ఉపాదేయమా లేక విద్యామాహాత్మ్యముచేత ఆవిర్భావము లేదాయని సంశయము. "బాల్యేన తిష్ఠాసేత్" అని అవిశేషవిధానంవల్ల కామచారాదులు సర్వము ఉపాదేయం అని పూర్వపక్షము. విద్వాంసునికి అవిశేషవిధానంవల్ల విద్యా మాహాత్మ్యముచేత నిషేధ శాస్త్రములు బాధితములుగాకపోనియని.

సిద్ధాంతము - పాండిత్యప్రయుక్తస్వమాహాత్మ్యముయొక్క ప్రకాశనాభా వమే విద్యాన్వయ యోగ్యత్వముచేత ఉపాదేయమైనదని ఇతరకామచారా దులు "నావిరతో దుశ్చరితాత్" ఇత్యాది శాస్త్రంవల్ల విద్యోత్పత్తివిరోధం తెలియబడుటవలన. ఆ కారణంచే ఏ ప్రకారం బాలుడు తన వంశము మొదలైనవాడిని చెప్పకనుండునో ఆ ప్రకారం విద్వాంసుడును ఉండదగి నదని యుక్తము.

అధికరణ సంగ్రహము - "బాల్యేన తిష్ఠాసేత్" అనుచోట ఉపాసకునికి విధించబడు బాలకర్మ కామచారాదులౌటచే అవి విద్యామాహాత్మ్యము వలన ఉపాదేయమనిశంకించి దుశ్చరితము విద్యోత్పత్తివిరోధిగా శ్రుతమౌటచేత పాండిత్యప్రయుక్తస్వమాహాత్మ్యానావిష్కరణము బాల్య శబ్దాదావిష్కరణమౌటచే కామచారాదులు అనుపాదేయములని నిర్ణయించబడినది.

123. ఐహికాధికరణము (3-4-14)

468. ఐహికమప్రస్తుతప్రతిబంధేతద్దర్శనాత్ (3-4-49)

అర్థము - ఐహికం - ఐహికఫలసాధనమైనయుపాసనము, అప్రతిబంధే: - ప్రబలకర్మాంతర ప్రతిబంధంలేకపోయినపక్షం, తద్దర్శనాత్ - అట్లు ప్రత్యక్షమువలన. మోక్షముకంటే అతిరిక్తమైన అభ్యుదయఫలముపాసనము తనకు సాధనభూతమైన పుణ్యకర్మకంటే అనంతరం పుట్టుచున్నదా లేక తర్వాతకల్గక అనియమమాయని పూర్వపక్షము.

సిద్ధాంతము - అప్రస్థుతమందు ప్రబలమైన కర్మాంతరప్రతిబంధమౌటుండగా అనంతరం ప్రస్థుతమైనదానికి ఉత్తరకాలమందే అని నియమము లేదు. ప్రబలకర్మాంతరముచేత ప్రతిబంధఫలము చూడబడుచున్నది. "యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి" అని ఉద్గీథోపాసనకు క్రతువుయొక్క మరియొకకర్మచేత ఫలాప్రతిబంధఫలమని "పృథఘ్య ప్రతిబంధ: ఫలమిత్యభ్యుపగమాత్" అను సూత్రము వ్యాఖ్యానముచేయబడినది. ఐహికం - అభ్యుదయఫలమని అర్థము.

అధికరణ సంగ్రహము - అనాముష్మికఫలోపాసనములు స్వసాధనభూతకర్మానుష్ఠానాంతర నియతోత్పననములౌచున్నవనిశంకించి ప్రతిబంధముండినచో విలంబేనోత్పన్నములగును. ప్రతిబంధకములేనయెడల అవిలంబేనోత్పన్నములగునని నిర్ణయించబడినది.

124. ముక్తిఫలాధికరణము (3-4-15)

469. ఏవం ముక్తిఫలానియమస్తదవస్థావధృస్తదవస్థావధృతే: (3-4-50)

అర్థము - ఏవం - ఈ ప్రకారం, తదవస్థ - ఆ క్రమముయొక్క, అవధృతే. -తెలియుటవల్ల, ముక్తిశలాని - ముక్తిఫలమునకును, అనియమ: - నియమములేదు. ముక్తిఫలములగు ఉపాసనలు స్వసాధనభూతీతిశయ పుణ్యకర్మలకంటే తర్వాత పుట్టుచున్నవా లేక పూర్వంవలె నియమములేదాయని సంశయము. ముక్తిఫలములగు ఉపాసనలకు సాధనభూతమైన కర్మలకు సమస్తకర్మలకంటె బలీయస్త్వముచేత ప్రతిబంధాభావమువలన తర్వాతే పుట్టుచున్నదని పూర్వపక్షము.

సిద్ధాంతము - అచ్చటను బ్రహ్మవేత్తల అపచారము దానికంటే బలవత్తరత్వముచే ప్రతిబంధకము సంభవించుటచేత అనియమమేనని సిద్ధాంతము

సూత్రార్థము - ముక్తఫలములకున్ను ఈప్రకారమే నియమములేదు. ఎందుకంటే తదవస్థావధృతే: - ప్రతిబంధకముండినయెడల ఫలము అనియమము. రెండుమార్లుచెప్పుట అధ్యాయపరిసమాప్తిని సూచనచేయుటకొరకని అర్థము.

అధికరణ సంగ్రహము - బ్రహ్మవిద్యలు మహాతిశయశాలులైనందున స్వసాధనీభూత కర్మానుష్ఠానానంతరం నియమోత్పన్నములాచున్నవనిశంకించి దానికి బ్రహ్మవిదపచారాదులైన అతిక్రూరమైన ప్రతిబంధకములు సంభావితములౌటచే అనియమోత్పన్నములాచున్నవని నిర్ణయించబడినది. ఇందులో ద్వితీయతృతీయైకాదశాధికరణములు ప్రాసంగికములు. అవశిష్టద్వాదశాధికరణమందు దశాధికరణముచే విద్యయే మోక్షసాధనమని తత్తదాశ్రమోచితములైన కర్మలే తత్తదాశ్రమిలవిద్యలకు నియతాంగములనియు అనాశ్రమిలైన విధురాదులకు తపోదానాదులైన కర్మలు విద్యాంగములనియు శమవిశేషణరూపమైన దుష్టాన్నపరిహారము విద్యాంగమనియు విద్యాందములకే ఆశ్రమాంగత్వమున్నదనియు ఆశ్రమభ్రష్టులకు కేవల తపోదానాదులు విద్యాంగముకానందున విద్యయందనన్వయములేదనియు శుబాశ్రయసంశీలనరూపమైన మననమేమి పాండిత్యానావిష్కరణరూప

మైన బాల్యమేమి వీనికి అంగమనియు అంగములను నిరూపించి అవశిష్ట చతుర్దశపంచదశాధికరణములవలన ప్రతిబంధకవిరహితదశయందు అంగములవలన అంగియైన ఉపాసన నిష్పత్తి నిర్ణయించబడినది.

తృతీయాధ్యాయమున చతుర్థపాదము ముగిసెను.

చతుర్థాధ్యాయము - ప్రథమపాదము

125. ఆవృత్త్యధికరణము (4-1-1)

470. ఆవృత్తిరసకృదుపదేశాత్ (4-1-1)

అర్థము - అసకృత్ - పలుమార్లు చేయబడిన, ఆవృత్తి: - ఆవృత్తి, ఉపదే శాత్ - ఉపదేశమువల్ల శాస్త్రోక్తము. "బ్రహ్మవిదాప్నోతి పరమ్", "తమేవం విద్వానమృత ఇహ భవతి" ఇత్యాది వేదాన్తవిహితమైన వేదనము ఒకసారి చేయవలసినది శాస్త్రార్థమా లేక పలుమార్లు ఆవృతమైన వేదనమా అని సంశయము. ఒకసారిచేయబడినదే అనిపూర్వపక్షము. "స యో హ వై తత్పరం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" ఇత్యాదులందు వేదనమునకు ముక్త్యుపాయత్వము చెప్పుటచే ఒకసారి చేయబడిన వేదనమందునూ శాస్త్రార్థనివృత్తివల్ల దానికసకృదావృత్తి యందు ప్రమాణములేకపోవుటచే.

సిద్ధాంతము - "యస్తత్వేద యత్స వేదస్స మయైతదుక్త:" అనియుపక్ర మించి "అనుమ ఏతాం భగవో దేవతాం శాధి యాం దేవతాం ఉపాస్సే" అని ఏకవాక్యమందు వేదనోపాసనమునకు వ్యతికారముగా ప్రయోగముం డుటచే సమానార్థములలో "బ్రహ్మవిదాప్నోతి పరమ్", "ఆత్మా వాఽరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్య:" ఇత్యాదులలో ధ్యానవిద్య లకు భేదముండుటచే ధ్యానయుపాసనాది శబ్దార్థము అసకృదావృత్తమగు స్మృతిసంతానరూపమైన వేదనమే శాస్త్రార్థమని నిశ్చయించబడినది.

సూత్రార్థము - (ఆవృత్తిరసకృత్) బ్రహ్మప్రాప్తికి సాధనమైన వేదనము అస కృదావృత్తమేయని శాస్త్రార్థము. వేదనము ధ్యానశబ్దవాచ్యమనియర్థము. ఎట్లన్న (ఉపదేశాత్) "ఓమిత్యేవాత్మానం ధ్యాయీత", "నిచాయ్య తం మృత్యుముఖాత్ప్రముచ్యతే, "ఆత్మానమేవ లోకముపాసీత", "ఆత్మా వారే ద్రష్టవ్యః" ఇత్యాదులందు ఉపాసనోపసంహారమును ఉపదేశించుట

చేత ఉపాసనము అవిచ్ఛిన్నస్మృతిసంతానరూపమని పూర్వమే చెప్పబడి నది.

తాత్పర్యము - మోక్షసాధనీభూతజ్ఞానము అసకృదావృత్తము.

471. లింగాచ్చ (4-1-2)

అర్థము - లింగాత్ స్మృతివలన

లింగం - స్మృతి. ఈయర్థము స్మృతియందు చెప్పబడును. "మాం ధ్యాయన్త ఉపాసతే । తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్", "యే త్వక్షరమనిర్దేశ్యమవ్యక్తం పర్యుపాసతే", "తద్రూపప్రత్యయే చైకా సంతతిశ్చాన్యనిస్పృహా । తద్ధ్యానం ప్రథమైష్షడ్భిరజ్గైర్నిష్పాద్యతే హి తత్ ।।" యని.

అధికరణ సంగ్రహము - మోక్షసాధనీభూతజ్ఞానమసదావృత్తమని శంకించి నిరంతరధ్యానరూపమే మోక్షసాధనమని శ్రుతిసిద్ధమగుటవలన అసకృత్ కర్తవ్యమని నిర్ణయించబడినది.

125. ఆత్మత్వోపాసనాధికరణము (4-1-2)

472. ఆత్మేతి తూపగచ్ఛంతి గ్రాహయంతి చ (4-1-3)

అర్థము - ఆత్మేతి తు - ఆత్మయని, ఉపగచ్ఛంతి - తెలియుదురు. గ్రాహ యంతి చ - ఈవిధముగా శాస్త్రములు తెలుపుచున్నవి.

ఉపాస్యమైన బ్రహ్మము ఉపాసనకునికంటే వేరుగా అనుసంధిం చవలసినదా లేక ఆత్మయనియా యని సందేహము. "అధికం తు భేద నిర్దేశాత్", "అధికోపదేశాత్", మొదలగువానియందు ఉపాసకునకు ఉపా స్యునకు భేదము చెప్పబడుటవలన యథావస్థితమైన వస్తువునకే భేద ముండుటవలన అనన్యత్వముచేతనే ఉపాసన చేయవలెనని పూర్వ పక్షము.

సిద్ధాంతము - "త్వం వా అహమస్మి భగవో దేవతే అహం వై త్వమసి భగవో దేవతే" అని పురాతనులైన ఉపాసకులు ఉపాస్యమును ఆత్మగా తెలియుచుందురుగాన ఆత్మయే ఉపాస్యము. అటుల ఉపాసనచేయువార లగురించి వేరైనను బ్రహ్మను ఉపాసకుని ఆత్మగా శాస్త్రములు గ్రహింప జేయుచున్నవి. "య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరో యమాత్మా న వేద యస్యాత్మా శరీరం యమాత్మానమన్తరో యమయతి స త ఆత్మాన్తర్యా మ్యమృతః" అని ఆరంబించి ఉపాసకుడు పరమాత్మకు శరీరమనియు, పర మాత్మ ఉపాసకునకు ఆత్మయనియు చెప్పుటచేతను, "సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలానితి", "సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః ఐతదాత్మ్యమిదం సర్వం" యని పరమాత్మాధీనస్వరూపస్థితి ప్రవృత్తిత్వమును ప్రతిపాదించెను. ఇట్లు ఉపాసకును ఆత్మకు ఆత్మగా పర మాత్మయుండుచవలన యధావస్థితస్వాత్మశరీరకుడైన బ్రహ్మానుసంధాన మందు అహం అను అనుసంధానము చేయదగినది. ఎట్లనగా నేను మను ష్యుడనైతిని యనుచోట స్వశరీరమునకు స్వప్రకారత్వమే ముఖ్యస్వభా వము గలదగుటచేత ప్రకారియైన స్వాత్మయందు పర్యవసానమో అటుల ఆత్మయందు అహంప్రత్యయమును, అహంశబ్దమును స్వాత్మవిషయ ములు గావు. పరమాత్మకు శరీరమై తద్విశేషణముగానే తన ఆత్మయుం డుటవలన.

అధికరణ సంగ్రహము - "ఆత్మేత్యేవోపాసీత" మున్నగు వాక్యములచే ప్రతి పాదితమైన ఉపాసనవిశేషమందు అనన్యముగా ఉపాస్యమని శంకించి, ఆత్మగా ఉపాసించవలెనని నిర్ణయింపబడినది.

126. ప్రతీకాధికరణము (4-1-3)

473. న ప్రతీకేన హి సః (4-1-4)

అర్థము - ప్రతీకే - మనోరూపమైనదానియందు, న - ఉపాసింపదగినది కాదు. సః -- ఆ యాత్మ న హి - కాదు.

474. బ్రహ్మదృష్టిరుత్కర్షాత్ (4-1-5)

అర్థము - ఉత్కర్షాత్ - అతిశయమువలన, బ్రహ్మదృష్టిః - బ్రహ్మజ్ఞానము చేయతగినది.

"మనో బ్రహ్మేత్యుపాసీత" ఇత్యాదిలందు ప్రతీకోపాసనములలో ఆత్మత్వముచే అనుసంధానము చేయతగినదా కాదా యని సంశయము "మనో బ్రహ్మేత్యుపాసీత" యని బ్రహ్మోపాసనత్వావిశేషము వలన ఆత్మ యనే అనుసంధానము చేయతగినదియని పూర్వపక్షము.

సిద్ధాంతము - ప్రతీకమందు ఆత్మత్వానుసంధానము చేయతగినది కాదు. ఏమనగా మనస్సు మొదలగునవి ఉపాసకునికి ఆత్మకాదు. అచ్చట బ్రహ్మముపాస్యముకాదు. బ్రహ్మదృష్టిచే మనస్సు మొదలైనవి ఉపాసన చేయదగినవి. భృత్యాదులయందు రాజదృష్టివలే అపకృష్టునియందు ఉత్కృష్టదృష్టి అభ్యుదయముకొరకగుచున్నది.

అధికరణ సంగ్రహము - "మనో బ్రహ్మేత్యుపాసీత" ఇత్యాదిప్రతీకోపాసనలలో బ్రహ్మోపాసనత్వసామ్యముచే ఉపాసకుని ఆత్మగా బ్రహ్మ ఉపాసించదగినదని శంకించి ఆ ఉపాసనలలో ప్రతీకమైన మనస్సు మొదలగునవి ఉపాస్యములగుటచేతనూ బ్రహ్మముపాస్యము కానందునను ఈ చోట్లలో బ్రహ్మము ఉపాస్యముకాదని నిర్ణయించబడినది.

127. ఆదిత్యాదిమత్యధికరణము (4-1-4)

475. ఆదిత్యాదిమతయశ్చాఙ్గ ఉపపత్తేః (4-1-6)

అర్థము - అంగ - కర్మాంగములందు, ఆదిత్యాది - సూర్యుడు మొదలైన వారి, మతయః - బుద్ధులే, ఉపపత్తేః - సంభవించుటచే చేయదగినవి. "య

"ప్రాషా తపతి తముద్గీథముపాసీత" మొదలగు కర్మాంగాశ్రయ యుపాసన లందు ఉద్గీథాదులయందు ఆదిత్యదృష్టి చేయదగినదా లేక ఆదిత్యుని యందు ఉద్గీథదృష్టి చేయదగినదా యని సంశయము. కర్మలకు ఫలసాధ నత్వాతిశయమువలన ఆదిత్యునికి దేవతాత్వముచేత దాని గుణత్వముచ లన ఆదిత్యాదులందు ఉద్గీథాదిదృష్టి చేయదగినదని పూర్వపక్షము.
సిద్ధాంతము - కర్మకు పలసాధనత్వము ఆదిత్యుడు మొదలగు దేవతల యొక్క ఆరాధనమార్గముచేత సంభవించునని ఆదిత్యుడు మొదలగు వారికి ఉత్కర్ష కుదురును గనుక ఆదిత్యాదిజ్ఞానమే కర్మాంగమైన ఉద్గీథా దులయందు చేయదగినది.
అధికరణ సంగ్రహము - పలసాధనముగా ఉత్కృష్టమైన ఉద్గీథాదిదృష్టి ఆదిత్యాదిలలోనని శంకించి, ఆదిత్యాదులే ఫలప్రదులుగా ఉత్కృష్టులగుట చేత ఉద్గీదాదులలో ఆదిత్యదృష్టియే ఉన్నదని నిర్ణయించబడినది.

128. ఆసీనాధికరణము (4-1-6)

476. ఆసీనస్సంభవాత్ (4-1-7)

అర్థము - ఆసీనః - బ్రహ్మోపాసనము కూర్చున్నవాడయ్యే, సంభవాత్ - చేయుటకు కుదురుటవలన

ఈ బ్రహ్మోపాసనమును కూర్చుని చేయవలయునా? లేక పరుం డినవాడై, నిలువబడినవాడై, లేక నియమములేకుండగనే చేయతగునా యని సంశయము. విశేషశ్రవణము లేకపోవుయవలన నియమములేకనే చేయదగినదని పూర్వపక్షము.
సిద్ధాంతము - ఆసీనుడైన వానికే ఏకాగ్రతయుండుట కుదురును గనుక ఏకాగ్రతతో చేయవలసిన ఉపాసనమును ఆసీనుడయ్యే చేయవలయును.

477. ధ్యానాచ్చ (4-1-8)

అర్థము - ధ్యానాచ్చ - ఉపాసనము ధ్యానరూపముగా నుండుటవలనను.

"నిదిధియాసితవ్యః" అని ఉపాసనకు ధ్యానరూపత్వముండుటవలన ఏకాగ్రచిత్తముతో నుండుట అవసరము. ధ్యానమనగా విజాతీయమైన మరియొక జ్ఞానముచేత వ్యవహితముగాని తైలధారవలె విచ్ఛేదములేని స్మరణపరంపర వంటిది.

478. అచలత్వం చాపేక్ష్య **(4-1-9)**

అర్థము - అచలత్వం - నిశ్చలముగానుండుట, అపేక్ష్య - అపేక్షించతగినది. నిశ్చలత్వమును అపేక్షించి ధ్యానవాక్కులయుక్తి పృధివ్యాదుల యందు చూడహడుచున్నది. "ధ్యాయతీవ పృథివీ ధ్యాయతీవాంతరిక్షం ధ్యాయతీవ ద్యౌః" ఇత్యాదులలు. కనుక ధ్యానము చేయువానికి పృధివి వలే కదలకయుండుట ఆసనమునందే కుదురును.

479. స్మరన్తి చ **(4-1-10)**

స్మరన్తి చ - స్మృతులును చెప్పుచున్నవి.

ఆసీనునికే ధ్యానము తెలియబడుచున్నది "ఉపవిశ్యాసనే యుంజ్యాద్యోగమాత్మవిశుద్ధయే" అని.

480. యత్రైకాగ్రతా తత్రావిశేషాత్ **(4-1-11)**

అర్థము - యత్ర - ఏదేశమందు ఏకాగ్రతా - చిత్తైకాగ్ర్యము సంభవించునో తత్ర - ఆదేశమందు, అవిశేషాత్ - విశేషములేకపోవుట వలన చేయదగినది. ఏదేశకాలములందు మనస్సునకు ఏకాగ్రతయో ఆదేశకాలాదుల యందు ఉపాసన చేయదగినది. "శర్కరాదిరహితే మనోనుకూలే శుచౌ దేశే" యని అతిరిక్తవిశేషముయొక్క గ్రహణము లేకపోవుట వలన. ఏ ప్రకారము దేశకాలములందు ఏకాగ్రత్వమందు విశేషమో, ఆ ప్రకా

రము స్థితియందును గతియందును సంభవించును. ఆసీనుడైన వానికి విశేషమున్నదని అభిప్రాయము.

అధికరణసంగ్రహము - ఉపాసనానుష్ఠానము ఆసీనత్వ, శయానత్వ,-స్థితి,గమనాద్యవస్థలలోను విశేషములేక పోవుట వలన కుదురునని ఆసీనత్వావస్థయందుననే ఉపాసనానుష్ఠానమని నిర్ణయించబడినది.

129. ఆప్రయాణాధికరణము **(4-1-7)**

481. ఆప్రయాణాత్ తత్రాపి హి దృష్టమ్ **(4-1-12)**

అర్థము - ఆ ప్రయాణాత్ - ప్రయాణమువరకు, తత్రాపి - అక్కడను, దృష్టమ్ - ఉపాసనము చూడబడినది.

మోక్షమునకు సాధనమైన ఉపాసన ఒకదినము చేయదగినదా లేక ప్రతిదినము ప్రాణప్రయాణమువరకు చేయవలయునా అని సంశయము. ఒకదినముననే శాస్త్రార్థముచేత చేయ బడునది కనుక అంతమాత్రముచేతనే సమాపనీయమౌనని "యావదాయుషం" అనెడి వచనము విధిశబ్దమందు లేకపోవిటవలన విద్యకు ఫలముచేత ఉపసంహారమని పూర్వపక్షము

సిద్ధాంతము - ప్రాణప్రయాణమువరకు ఆవర్తన చేయదగినది. ఎందువలననగా ప్రయాణమందును ప్రసిద్ధముగ చూడబడినది. "స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యత" అని. అప్రాప్తత్వము చేత అనువాదత్వము సంభవించకపోవుటవలన దీనిని విధియని తెలియవలయును

అధికరణ సంగ్రహము - పూర్వము నిర్ణీతమయిన ఉపాసనము ఏకదినసంపాద్యమని శంకించి, "స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం" అనే శ్రుతి చెప్పిన ప్రయాణమువరకు అనువర్తనీయమని నిర్ణయించబడినది.

130. తదధిగమాధికరణము **(4-1-8)**

482. తదధిగమ ఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్ (4-1-13)

అర్థము - తదధిగమ - విద్యాప్రాప్తియందు, ఉత్తరపూర్వాఘయోః -- ముందు వెనుక పాపములకు, అశ్లేషవినాశౌ - అసంబంధనాశములు, తద్వ్యపదేశాత్ - ఆప్రకారము చెప్పుటవలన, సంభవించును.

విద్వాంసునికి పూర్వోత్తరపాపముల అశ్లేషవినాశములు కలుగునా లేదా యని సంశయము. "నాభుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి" అని భోగమువలననే కర్మక్షయమని చెప్పబడుటవలన అశ్లేషవినాశకమైన శ్రుతి ఏదయిననూ విద్యాస్తుతి పర్యవసాయి యని చెప్పదగినదని పూర్వ పక్షము.

సిద్ధాంతము - రెండుశాస్త్రములకు భిన్నవిషయత్వముచేత విరోధములేక పోవుటవలన సంభవించుచున్నది. కర్మలకు ఫలజననసామర్థ్యమును దృఢపరచుచున్నది. నాభుక్తం క్షీయతే కర్మ" యని. "ఏవమేవం విది పాపం కర్మ న శ్లిష్యతే" "ఏవం హాస్య సర్వే పాప్మానః ప్రదూయన్తే" అను శ్రుతి. విద్యకు దాని సామర్థ్యనివారణశక్తి విషయము. ఎటుల జలతేజస్సు లకు శీతజననము శీతనివారణశక్తి విషయమందు చూడవచ్చును. ప్రమాణ ములు విరోధమును పొందును.

అధికరణ సంగ్రహము - విద్యాఫలత్వేన శ్రుతములైన పూర్వోత్తరాఘముల యొక్క అశ్లేషవినాశములు "నాభుక్తం" ఇత్యాదివచనవిరోధంబుచేత విద్యా ప్రశంసార్థములని శంకించి, అశ్లేషవినాశములు విద్యాఫలములుగా శ్రుతు లచే చెప్పబడుటచేత "నాభుక్తం" ఇత్యాదివచనములు ఫలజననశక్తిద్రఢి మప్రతిపాదనపరములగుటచే ప్రశంసార్థములని నిర్ణయింపబడినది.

131. ఇతరాధికరణము (4-1-9)

483. ఇతరస్యాప్యేవమసంశ్లేషః పాతే తు (4-1-14)

అర్థము - ఇతరస్యాపి - ఇతరస్యాపి, పుణ్యమును, ఏవం - ఈ ప్రకారమే, పాతే తు - శరీరపాతమౌతుండగా, అశ్లేషః - సంబంధమభావమగును.

ఈ అశ్లేషవినాశములు పుణ్యకర్మలను సమానములైనవా కాదా యని సంశయము. పుణ్యకర్మఫలము సుఖరూపమగుటచేత విద్వాంసునికి అనిష్టత్వాభావమువలన సమానముకాదని పూర్వపక్షము.

సిద్ధాంతము - ముముక్షువునకు మోక్షవిరోధిత్వముచేత అనిష్టత్వము సమానముగనుక అశ్లేషవినాశములు సమానములే.

సూత్రార్థము - ఇతరస్య - పుణ్యమునకును అనిష్టఫలత్వమందు సామ్యమువలన, ఏవం - అశ్లేష వినాశములు విద్యకు అనుగుణమైన వృష్టి అన్నము ఆరోగ్యాది ఫలమునకు శరీరపాతమునకంటే అనంతరమందు అనిష్టము కనుక అశ్లేషము.

అధికరణ సంగ్రహము - సుకృతము శాస్త్రసిద్ధమగుటవలన విద్యావిరోధికాదనిశంకించి, సుకృతము అధికారాది భేదము చేత విద్యావిరోధి యని నిర్ణయించబడినది.

132. అనారబ్ధకార్యాధికరణము (4-1-10)

484. అనారబ్ధకార్యే ఏవ తు పూర్వే తదవధేః (4-1-15)

అర్థము - తదవధేః - శరీరమోక్షావధిత్వశ్రుతివల్ల, పూర్వే --పూర్వమందు చేయబడిన, అనారబ్ధకార్యే ఏవ - అనారబ్ధకార్యముగలవానియందేనని. విద్యోత్పత్తికంటే పూర్వమందు చేయబడిన పుణ్యపాపములకు అవిశేషమువల్ల వినాశమా లేక అనారబ్ధకార్యములకాయని సంశయము. "సర్వే పాప్మానః ప్రదూయంతే" అని అవిశేషమువల్ల అవిశేషమువల్లనే అని పూర్వపక్షము. "తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యేఽథ సంపత్స్యే' అని ఉత్పన్నవిద్యగలవానికి శరీరమోక్షావధిశ్రుతివలన, సర్వవినాశమందు శరీరస్థితికి అనుపపత్తివలన అనారబ్ధకార్యమునకే వినాశము.

అధికరణ సంగ్రహము - సర్వపూర్వాఘములును విద్యామాహాత్మ్యమువల్ల వినాశములని శంకించి అనారబ్ధకార్యముకే అది ఉంటుందని నిర్ణయించబడినది.

133. అగ్నిహోత్రాద్యధికరణము (4-1-11)

485. అగ్నిహోత్రాది తు తత్కార్యాయైవ తద్దర్శనాత్ (4-1-16)

అర్థము - తత్కార్యాయైవ - విద్యోత్పత్తికొరకు, అగ్నిహోత్రాది - అగ్నిహోత్రము మొదలైనవి అంగీకరించతగినవి, తద్దర్శనాత్ - ఈ ప్రకారం శ్రుతియందు ప్రత్యక్షమగుటవలన అగ్నిహోత్రములైన ఆశ్రమధర్మములు విద్వాంసునికి అనుష్ఠానము చేయతగినదా కాదాయని సంశయము. సుకృతదుష్కృములకు అశ్లేషవినాశములు చెప్పుటచే ఆశ్రమధర్మములకు సుకృతసామ్యముచేత అశ్లేషకార్యమనుష్ఠేయమని పూర్వపక్షము. ఆశ్రమధర్మమునకు విద్యోత్పత్తియే కార్యమని ఆకార్యముకొరకే అనుష్ఠానము చేయతగినది. "తమేవం వేదానువచనేన బ్రహ్మణా వివిదిషంతి" ఇత్యాదులచే విద్యోత్పత్తికార్యత్వమగును. అవిద్యయైతే ప్రయాణమువరకు ప్రతిదినము చేయబడిన అభ్యాసాధేయాతిశయముచేత పుట్టించతగినది. అగ్నిహోత్రాదిసాధుకృత్యములు విద్యోత్పత్తియే ప్రయోజనముగలదైనట్లైతే పూర్వము చేయబడిన సాధుకృత్యము అనుభవింపబడినఫలము ప్రాగబ్ధము కలిగినదని "సుహృదస్సాధుకృత్యామ్" అనుదానికి విషయమేవనిన చెప్పుచున్నారు.

486. అతోఽన్యాపి హ్యేకేషాముభయోః (4-1-17)

అర్థము - అతః - అగ్నిహోత్రము మొదలైన సాధుకృత్యముకంటే, అన్యాపి హి - మరియొక విద్యయున్నది, ఉభయోః - పుణ్యపాపకర్మలసంక్రమణము, ఏకేషాం - కొన్నిశాఖలవాక్యమందు విషయము. అతః - అగ్నిహోత్రాదిసాధుకృత్యముకంటే విద్యాధిగమములైన అన్యమైన పుణ్యకర్మలు

అనగా కారీరి మొదలగుగాగల వృష్ట్యనార్థముగా విద్యాంసులవలన చేయబడినవి. విద్యోత్పత్తికంటే పూర్వము చేయబడిన అనాదికాలమునుంచీ ప్రవర్తించడమున్న ప్రబలకర్మాంతరప్రతిబంధఫలము చేత సాధు కృత్యము ఉంటున్నది. ఆకారణముచే కొన్నిశాఖల్లో "సుహృదస్సాధు కృత్యామ్" అనువాక్యము తద్విషయకమైనది. విద్యచేత అశ్లేషవినాశప్రతిపాదకమైన శ్రుతియును తద్విషయము. చేయబడినకర్మకు ప్రబలకర్మ ప్రతిబంధకసంభవము పూర్వము చెప్పినదానిని విస్మరింపచేయుచున్నారు.

487. యదేవ విద్యయేతి హి (4-1-17)

అర్థము - విద్యయా - విద్యచేతను, యదేవ - ఏదో, ఇతి హి - ఈ ప్రకారము అని తెలియవలయును. చెప్పబడిన ఉద్గీథవిద్యకు క్రతువుయొక్క కర్మాంతరప్రతిబంధకములేకపోవుటయేఫలమని ఆ కారణమువల్ల ప్రబల ప్రతిబంధఫలముగల సాధుకృత్యమే సుహృత్త్వమందు సంక్రమించును.

అధికరణ సంగ్రహము - అగ్నిహోత్రాదినిత్యనైమిత్తికవర్ణాశ్రమధర్మములకును తత్ఫలమునకును అశ్లేషోక్త్యా అనుష్ఠానమప్రాప్తమని శంకించి విద్యోత్పాదకములైన స్వవర్ణాశ్రమోచితకర్మలకు ఫలాశ్లేషములేనందున అనుష్ఠానమప్రాప్తమని నిర్ణయించబడినది.

134. ఇతరక్షపణాధికరణము (4-1-12)

488. భోగేన త్వితరే క్షపయిత్వాஉథ సంపద్యతే (4-1-18)

అర్థము - భోగేన - అనుభవముచేతను, ఇతరే - ప్రారబ్ధఫలపుణ్యాపాపములును, క్షపయిత్వా - నాశనముపొందించి, అథ - అనంతరమందు, సంపద్యతే -- సంపత్తిని పొందుచున్నాడు. ఇతరే - అనారబ్ధకార్యముగల పుణ్యపాపములు విద్యకు కారణమైన శరీరావసానమందే నాశనమును పొందునా లేదా యని సంశయము. "యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే" అని

సంపత్తికి శరీరవిళంబము మాత్రమని శ్రుతియుండుటచే ఆ శరీరావసాన మందే అని పూర్వపక్షము. ప్రారబ్ధఫలముగల కర్మలకు భోగం చేతనే నాశనముచేయగదినదనే అభిప్రాయముచేత "యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే" అని చెప్పబడుచున్నది. శరీరమాత్రమే కాదు కర్మవిషయము కాగలిగినవి బంధమోక్షములు. అందువల్ల ప్రారబ్ధములగు పుణ్యపాపములు తచ్ఛరీరావసానమందైనను శరీరాంతరావసానమందైనను అనుభవముచే సమాప్తియై బ్రహ్మసంపత్తిగల్గును

అధికరణ సంగ్రహము - ప్రారబ్ధకర్మవినాశము విద్యాయోనిశరీరావసానమందు నియముగా వచ్చుచున్నదని శంకించి తచ్ఛరీరావసానమందైనను శరీరఅవసామందైనను నియమముగా వచ్చుచున్నదని నిర్ణయించబడినది.

చతుర్థాధ్యాయమున ప్రథమపాదము ముగిసినది.

చతుర్థాధ్యాయము - ద్వితీయపాదము

135. వాగధికరణము (4-2-1)

489. వాఙ్మనసి దర్శనాచ్ఛ (4-2-1)

అర్థము - వాక్ - వాక్స్వరూపము, మనసి - మనస్సునందు, దర్శనాత్ - ప్రత్యక్షమువలన, శబ్దాచ్ఛ - శబ్దముండుటవలనను. "అస్య సోమ్య పురుషస్య ప్రయతో వాఙ్మనసి సంపద్యతే, మన: ప్రాణే, ప్రాణస్తేజసి, తేజ: పరస్యాం దేవతాయామ్" ఇత్యాదుల్లో ఉత్క్రాంతివిషయము చెప్పబడుచున్నది. అచ్చట వాగింద్రియము మనస్సునందు సంపత్తిని పొందునా లేక వాగ్వృత్తిమాత్రమేనాయని సంశయము. వాక్కుమనస్సుయొక్క ప్రకృతిత్వభావమువల్ల స్వరూపవిలయమక్కడసంభవించదని వాగ్వృత్తిమాత్రమే అభిప్రాయముగలదని పూర్వపక్షము. అకారణమందు సంపత్త్యభావమునకు వాగ్వృత్తియందును సమానముగనుండుటవలన "వాఙ్మనసి" అని వాక్స్వరూపమునకే సంపత్తిశబ్దమువల్లను స్వరూపమే సంపత్తిని పొందును. "వాఙ్మనసి సంపద్యతే" అని వాక్స్వరూపసంపత్తియందే శబ్దమున్నదని వృత్తిమాత్రసంపత్తియందని కాదు. అకారణమందు లయము లేకపోవుటవలన సంపత్తిశబ్దయోగమే అభిప్రాయముగాగలది.

490. అత ఏవ సర్వాణ్యను (4-2-2)

అర్థము - అత ఏవ - ఆకారణమువల్ల, సర్వాణి - సమస్తేంద్రియములు, అను - వాక్కును అనుసరించుననెడు వాదన కుదురును. ఎట్లైతే వాక్కు మనస్సునందు సంయోగము చెప్పబడుచున్నదో లయముచెప్పబడదో అట్లే సమస్తేంద్రియములును వాక్కననుసరించి మనస్సునందు సంపత్తిని పొందుననెడి వచనము "వాఙ్మనసి సంపద్యత" అనువచనమువలే

కుదురును. "తస్మాదుపశాంతితేజా అపునర్భవమింద్రియైర్మనసి సంపద్య మానై" అని.

అధికరణ సంగ్రహము - "వాఙ్మనసి సంపద్యత" అని వాక్కుకు మనస్సం పత్తిని ప్రతిపాదించెడి శ్రుతి వాక్కునకు ఉపాదానముకానందున మనస్సు నందు వాక్స్వరూపసంపత్తిని చెప్పునది కాదు. వాగ్వృత్తిమనోధీనమగుట చేత తద్వృత్తిసంపత్తిని చెప్పుచున్నదని శంకించి మనస్సునందు వాక్స్వ రూపసంపత్తిప్రతిపాదనమైతేనే సంపత్తి శ్రుతిస్వారస్యము సిద్ధించును గావున వాక్కుకు మనస్సునకు ఉపాదానముకానందున లయము కూడక పోయినను మనస్సుతో వాక్సంయోగము చెప్పవచ్చినదైనందున మనస్సునందు వాక్స్వరూపసంపత్తిని ప్రతిపాదించుచున్నదని నిర్ణయించ బడినది.

136. మనోऽధికరణము (4-2-2)

491. తన్మన: ప్రాణ ఉత్తరాత్ (4-2-3)

అర్థము - ఉత్తరాత్ - మన: ప్రాణమనెడిశబ్దముచేత, తత్ - సర్వేంద్రియ సంయుక్తమైన, మన: -మనస్సు, ప్రాణే - ప్రాణమందు సంయోగము పొందును. "మన: ప్రాణ" అనుస్థలమందు ప్రాణశబ్దముచేత జలము చెప్ప బడుచున్నదా లేక ప్రాణమేనాయని సంశయము. ప్రాణమునకు మన:ప్రకృ తిత్వములేకపోవుటవలన "అన్నమయం హి సోమ్య మన:" అని మనస్సు నకు అన్నమయత్వముయొక్క శ్రవణమువలన జలమునకు అన్నప్రకృతి త్వముచేత దానియందు సంపత్తి ఉపపన్నమగునని ప్రాణశబ్దముచేత జలమే చెప్పబడుచున్నదని పూర్వపక్షము. "ఆపోమయ: ప్రాణ:" అని ప్రాణమునకు ఉదకమయత్వమువల్ల ప్రాణశబ్దముచేత ఉదకము చెప్ప దగును. "అన్నమయ: ఆపోమయ: ప్రాణమయ:" అని మన:ప్రాణములకు వాని ప్రకృతిత్వము చెప్పడములేదు. మరేమనిన దానియొక్క ఆప్యాయ నమే మనస్సుకు అహంకారకార్యమగుటవలన ప్రాణమునకు ఆకాశము

ప్రకృతిగాయుండుటవలన, ఆ కారణముచే "వాఙ్మనసి" అన్నట్లు ఉత్తరాత్ దానియుత్తరమందుండెడి "మన:ప్రాణ:" అనుశబ్దమువల్ల తత్ సర్వేంద్రియములచేత కూడినమనస్సు ప్రాణమందు సంయోగమునుపొందును.
అధికరణ సంగ్రహము - "మన:ప్రాణే" అన్నచోట ప్రకృతికముగా చెప్పబడు మనస్సుకు అన్నప్రకృతి భూతాత్ప్రకృతికమైన ప్రాణి కారణముగా కూడుటవలన పరంపరయా స్వకారణమునందు లయరూపసంపత్తిని చెప్పుచున్నదనిశంకించి మన:ప్రాణములు అహంకారాకాశవికారములౌటచే అన్నాద్వికారములు కానందునను పరంపరగా కారణలయసంపత్తిప్రతిపాదనపరముకాదు, ముందు చెప్పినట్లుగా సంయోగమాత్రమని చెప్పుచున్నదని నిర్ణయించబడినది.

137. అధ్యక్షాధికరణము (4-2-3)

492. సోఽధ్యక్షే తదుపగమాదిభ్య: (4-2-4)

అర్థము - స: - ప్రాణము, అధ్యక్షే - జీవునియందు, తదుపగమాదిభ్య: - జీవప్రాప్తిని చెప్పెడి శ్రుతివలన సంయోగమును పొందును. ప్రాణము తేజస్సునందు సంయోగమును పొందునా లేక జీవుని యందాయని సంశయము. "ప్రాణస్తేజసి" అనివాక్యముచే తేజస్సునందేనని పూర్వపక్షము. ఉత్క్రాంతమైన ప్రాణమునకు జీవునియందు ప్రాప్తిశ్రవణమువల్ల ప్రాణము ఇంద్రియములకధిపతి అయిన జీవునియందు సంయోగమును పొందుచున్నది. దీనికి విరోధములేకపోవుటకు జీవునియందు సంయోగమునుపొంది తరువాత తేజస్సునందు సంయోగమును పొందునని పూర్వమందు చెప్పబడిన శ్రుతిని వక్కాణించుచున్నది. ప్రాణమునకు జీవప్రాప్తి వినబడుచున్నది. "ఏవమేవమిమమాత్మానం అంతకాలే సర్వే ప్రాణా: అభిసమాయాంతి", "తముత్క్రామంతం ప్రాణోఽనూత్క్రామతి", "కస్మిన్వా ప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామ్" ఇత్యాదుల్లో.

అధికరణ సంగ్రహము - "ప్రాణస్తేజసి' అనుచోట కేవలతేజస్సులో ప్రాణసంపత్తియని శంకించి జీవునితో కూడ తేజస్సులో ప్రాణసంపత్తియని నిర్ణయించబడినది.

138. భూతాధికరణము (4-2-4)

493. భూతేషు తచ్ఛ్రుతేః (4-2-5)

అర్థము - భూతేషు - భూతాదులయందు, తచ్ఛ్రుతేః - పూర్వోక్తార్థశ్రవణముండుటవలన.

494. నైకస్మిన్ దర్శయతో హి (4-2-6)

అర్థము - ఏకస్మిన్ - తేజస్సు ఒకదానియందు సంస్పృష్టము, న దర్శయతో హి - చూపించదో. "ప్రాణస్తేజసి" అని తేజోమాత్రమందే ప్రాణసంయోగము పొందునా లేక భూతాంతరములచేత సంయోగముగలదాయని సంశయము. "తేజసీ" అనువచనముండుటవలన తేజోమాత్రమందేనని పూర్వపక్షము. "పృథివీమయ" ఇత్యాదులచేత సంచరించుచుండెడి జీవునికి సర్వభూతమయత్వశ్రవణమువల్ల త్రివృత్కరణశ్రుతిచేత తేజస్సొయొక్కటికే కార్యమందు సామర్థ్యములేకపోవుటచే భూతాంతరసంస్పృష్టుడని సిద్ధాంతము.

అధికరణ సంగ్రహము - తేజశ్శబ్దమాత్రశ్రవణమువలన జీవసంయుక్తప్రాణునికి కేవలతేజస్సంపత్తియేనని శంకించి తేజ ఉపలక్షితసర్వభూతములలోనూ సంపత్తియని నిర్ణయించబడినది.

139. ఆసృత్యుపక్రమాధికరణము (4-2-5)

495. సమానా చాసృత్యుపక్రమాదమృతత్వం చానుపోష్య (4-2-7)

అర్థము - ఆసృత్యుపక్రమాత్ - గతియుపక్రమము, అమృతత్వం చ - మోక్షమును, అనుపోష్య - పోషించుకుని, సమానా చ - సదృశమైయుం

డును ఈయుత్క్రమణము విద్వాంసావిద్వాంసులకు సమానమైనదా లేక విద్వాంసునికేనా యని సంశయము. విద్వాంసునికి అచ్చట అమృతత్వ ప్రాప్తివినబడుచున్నది. "యదా సర్వే ప్రముచ్యంతే కామా యే஽స్య హృది స్థితా:। అథ మర్త్యో஽మృతో భవత్యత్ర బ్రహ్మ సమశ్నుతే" అని. విద్వాంసునికి అర్చిరాది మార్గముచేతనే బ్రహ్మప్రాప్తి. అర్చిరాదిగమనముయొక్క ఉపక్రమమునకు పూర్వము ఈ ఉత్క్రాంతిసమానమైనది. ఆ గతియు మూర్ధన్యమైన నాడిచేత "శతం చైకా చ హృదయస్య నాడ్యస్తాసాం మూర్ధానమభినిస్సృతైకా। తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి" అని శ్రుతియు, " యదా సర్వే ప్రముచ్యంతే" అనుదానిచేత గతిశ్రుత్యవిరోధముచేత అమృతత్వమునకు సాధనమైన ఉపాసననిష్పత్తిచెప్పబడుచున్నది. హృయమందుండెడి కామములు ఎప్పుడు విడువబడుచున్నదో అప్పుడేయుపాసనారంభమువలన మనుష్యుడు మృతుడౌనని అచ్చట కామవిమోచనపూర్వముగా ఉపాసనమందుండెడివాడు అర్చిరాదిమార్గముచేత బ్రహ్మను అనుభవించునని అర్థము.

సూత్రార్థము - సృతి: - అనగా గతి, ఆసృత్యుపక్రమాత్ - ఉత్క్రాంతి విద్వాంసునికి అవిద్వాంసునికి సమానమైనది. విద్వాంసునికి అర్చిరాదిశ్రవణముండుటవలన "అథ మర్త్యో஽మృతో భవతి" అని చెప్పబడిన అమృతత్వముపోషించి దగ్ధముకాని శరీరేంద్రియాదులయొక్క సంబంధము ఉపాసనారంభపరికరరూపమని యర్థము.

తాత్పర్యము - ఈయుత్క్రాంతి విద్వాంసునకు అవిద్వాంసునకు సమానమా లేక విద్వాంసునికేనా అనిశంకించి శ్రుతియందమృతప్రాప్తివిద్వాంసునికి అర్చిరాదిమార్గముచేత బ్రహ్మప్రాప్తియనియు అర్చిరాదిగతియు పక్రమమునకంటే పూర్వముత్క్రాంతి అందరికీ సమానమని చెప్పబడినది.

496. తదాపీతేస్సంసారవ్యపదేశాత్ (4-2-8)

అర్థము - తత్ - అమృతత్వము చెప్పబడినప్రకారము కలదు ఎట్లన్న, అపీతే: - బ్రహ్మప్రాప్తివరకు, సంసారవ్యపదేశాత్ - సంసారమును చెప్పుటవలన. తత్ - పూర్వముచెప్పినట్లే. ఎట్లన్న (అపీతేస్సంసారవ్యపదేశాత్) అపీతి: - బ్రహ్మప్రాప్తి అర్చిరాదిగతిచేత దేశవిశేషమును పొంది ఎంత వరకు బ్రహ్మమును పొందునో అంతవరకు సంసారః - శరీరసంబంధవ్యపదేశము చేయబడుచున్నది.

తాత్పర్యము - అమృతత్వము ఉక్తప్రకారమే బ్రహ్మప్రాప్తి అర్చిరాదిమార్గముచేత దేశవిశేషమును పొంది అంతపర్యంతమును బ్రహ్మప్రాప్తివరకు సంసారసంబంధము చెప్పబడుచున్నది. గతివ్యపదేశము వలన శరీరము నుండి ఉత్క్రాంతుడైన వానికి ఏవిధముగా శరీరసంబందమన్న చెప్పుచున్నారు.

497. సూక్ష్మం ప్రమాణతశ్చ తథోపలబ్ధే:(4-2-9)

అర్థము - సూక్ష్మం - సూక్ష్మశరీరము, ప్రమాణతశ్చ - ప్రమాణమువలన, తథా - ఆప్రకారము, ఉపలబ్ధే: - తెలియుటవలన.

సూక్ష్మశరీరము అనుసరించుచున్నది గతివ్యపదేశమువలన. గతివ్యదేశ మాత్రముచేతనేకాదు, ప్రమాణాంతరమువలనను అట్లే తెలియబడుచున్నది. సూక్ష్మశరీరముతో అర్చిరాదిగతిచేత పోయినవిద్వాంసునికి చంద్రునితోగూడ సంవాదము చెప్పబడుచున్నది. "తం ప్రతి బ్రూయాత్ సత్యం బ్రూయాత్" ఇత్యాదులయందు.

తాత్పర్యము - గతివ్యపదేశమువలన శరీరమును విడిచి వెళ్ళినవానికి తిరిగి ఎటుల శరీరసంబంధమని శంకించి సూక్ష్మశరీరమనువర్తించుచున్నది. ప్రమాణాంతరము వలన విద్వాంసునికి అర్చిరాదిమార్గముచేతనే పోయి చంద్రునితో కూడ సంవాదము చెప్పబడుచున్నది.

498. నోపమర్దేనాతః (4-2-10)

అర్థము - అతః - ఈ హేతువువలన, ఉపమర్దేన - దేహసంబంధోపమర్ద ముచేత, న - అమృతత్వమును చెప్పుటలేదు.
అతః - చెప్పబడిన కారణములవలన "అథ మర్త్యోఽమృతో భవతి" యను వచనము దేహసంబంధ ఉపమర్దముచేత అమృతత్వమును చెప్పుట లేదు. మరేమనిన చెప్పబడిన ఉపాసనారంభరూపమును చెప్పుచున్నదని యర్థము.
తాత్పర్యము - శ్రుతియందు అమృతుడగుచున్నాడను వచనము దేహసం బంధోపమర్దమైన ఉపాసనారంభమును చెప్పుచున్నది.

499. అస్యైవ చోపపత్తేరూష్మా (4-2-11)
అర్థము - అస్య - ఈ సూక్ష్మశరీరమునకు, ఉపపత్తేశ్చ - సంభవించుట వలన, ఊష్మా - సూక్ష్మదేహగుణమైన ఊష్మయును యుపపన్నమగును.
అస్య - సూక్ష్మశరీరము ఉండడము కుదురుటవలన దేహసంబంధోపమర్ద ముచేత కాదు తరలిపోతూ ఉండెడి విద్వాంసునికి సూక్ష్మదేహగుణమైన ఊష్మ పొందబడుచున్నది. ఇది స్థూలదేహగుణంబు కాదు. మరియొక స్థల మందు ప్రత్యక్షము లేకపోవుటవలన విద్వాంసుడు సూక్ష్మశరీరముతో పోవుచున్నాడు.

500. ప్రతిషేధాదితి చేన్న శారీరాత్ స్పష్టో హ్యేకేషామ్ (4-2-12)
అర్థము - ప్రతిషేధాత్ - విషేధమువలన, ఇతి చేన్న - ఇట్లనకూడదు. శారీరాత్ - విద్వాంసుడైన జీవునివలన ఈసంగతి ఏకేషాం - కొన్ని శాఖల యందు స్పష్టం - స్పష్టము.

"స ఏతాస్తేజో మాత్రాః" యని ఆరంభించి, "ఇతి తు కామయ మానాః" అనువరకు విద్వాంసునికి ఉత్క్రాంతిక్రమమును లోకాంతరగమ నమును తిరిగి ఆవృత్తి చెప్పి "అధాకామయమాన" ఇత్యాదివాక్యముచేత

అతని ప్రాణములు ఉత్క్రమణము పొందవనెడి అర్థము చెప్పబడి "న తస్య ప్రాణా ఉత్క్రామంతి బ్రహ్మైవ సన్ బ్రహ్మాప్యేపి" అని విద్వాంసునికి ఉత్క్రాంతి నిషేధము వలన ప్రాణముల అశ్లేషము దీనిచే చెప్పబడుచున్నది. సత్య - ఆ అపేక్షించిన విద్వాంసునికి ప్రాణములు శరీరమును విడిచి ఉత్క్రామమును పొందవు. దేవయానమున పోవుటకొరకు మాత్రమే ఉంటున్నవి. కొన్ని మాధ్యందిన శాఖలపాఠములందు ఈ అర్థము స్పష్టమైనది. "యో కామో నిష్కామ ఆప్తకామ ఆత్మకామో న తస్మాత్ ప్రాణా ఉత్క్రామన్తి" యని. కొన్ని శ్రుతులందు ఆ విద్వాంసునికి ఉత్క్రాంతి విషయములో లోకాంతరగమనము ఉత్క్రాంతులను చెప్పి కొన్ని శ్రుతులయందు విద్వాంసునకు ఉత్కాంతిప్రతిషేధమువలన పూర్వోక్తప్రకారయుపపత్తిని చెందదని శంకించి, కామరహితుడయిన విద్వాంసునకు దేవయానగమనము కొరకు ప్రాణములు వెంటనే ఉంటున్నవని శ్రుత్యర్థము గాని ఇతరము లేదు. ఈ అర్థమే కొన్ని శాఖలయందు చెప్పబడినది.

501. స్మర్యతే చ **(4-2-13)**

అర్థము - స్మర్యతే చ - స్మృతిచేతనే సంగతి చెప్పబడుచున్నది.

విద్వాంసునకు మూర్ధన్యనాడిచే ఉత్క్రమణము స్మరించబడుచున్నది. "ఊర్ధ్వమేకస్స్థితస్తేషాం యో భిత్వా సూర్యమండలం । బ్రహ్మలోకమతిక్రమ్య తేన యాతి పరాం గతిమ్ ।।" యని.

తాత్పర్యము - బ్రహ్మనిష్ఠునకు ఇక్కడనే అమృతత్వము చెప్పబడుటవలన ఉత్క్రాంతి లేనందున ఆ బ్రహ్మనిష్ఠునికే ఉత్క్రాంతి యని శంకించి, బ్రహ్మనిష్ఠునికి నాడీవిశేషమువలన ఉత్క్రమణము శ్రుతియందు చెప్పబడుటవలన వానికిని యది కలదని నిర్ణయించబడినది.

140. పరసంపత్త్యధికరణమ్ **(4-2-6)**

502. తాని పరే తథా హ్యాహ (4-2-14)

అర్థము - తాని - భూతములని, పరే - పరదేవతయందు, తథా - ఆ ప్రకారముగ, ఆహ - శ్రుతి చెప్పినది.

"ప్రాణస్తేజసి" అని తేజశ్శబ్దముచేత చెప్పబడిన భూతములు జీవపరిష్వక్తములై పరదేవతయందు సంపత్తిని పొందుచున్నవా లేక కర్మననుసరించి పోతూనున్నవా యని సంశయము ఆ కాలమందు సుఖదుఃఖాల యనుభవము లేకపోవుటచేత పరదేవతసంపత్తియందు ప్రయోజనము లేకపోవుటవలన కర్మననుసరించి విద్యననుసరించి యని పూర్వపక్షము. సమస్తము పరదేవయొక్క కార్యముచేత తదాత్మకముగా నుండుట చేత పొందదగిన స్థానమిదే "పరస్యాం దేవతాయాం" అని చెప్పబడుచున్నది.

సిద్ధాంతము - అవి పరబ్రహ్మయందు సంపత్తిని పొందుచున్నవి. "తేజః పరస్యాం దేవతాయాం" యని శ్రుతి చెప్పినది. శ్రుతిననుసరించి విశ్రమ స్థానముచేత కార్యము కల్పించతగినదని యర్థము.

అధికరణ సంగ్రహము - జీవసంపరిష్వక్తములైన భూతసూక్ష్మములలో సుఖదుఃఖోపభోగరూపకార్యము కనపడనందున వానికి పరమాత్మసంపత్తి లేదని శంకించి, సుషుప్తి ప్రళయదసలలో వలె పరమాత్మసంపత్తివలన సుఖదుఃఖోపభోగాయాసవిశ్రామరూపకార్యము ఉత్క్రమణదశయందు ఉండుటవలన "తేజః పరస్యాం దేవతాయాం" యని శ్రుతిప్రతిపన్నంబయిన జీవసంయుక్తభూతసూక్ష్మములకును పరమాత్మసంపత్తిలేనట్లు చేయకూడదని నిర్ణయించబడినది.

141. అవిభాగాధికరణము (4-2-7)

503. అవిభాగోపవచనాత్ (4-2-15)

అర్థము - అవిభాగః - విభాగము లేకపోవటము, వచనాత్ - చెప్పుటవలన నిశ్చయించతగినది.

ఈ పరమాత్మయందు సంపత్తి ప్రాకృతప్రళయమందువలెనే కారణాపత్తి రూపమయినదా లేక మనస్సు మొదలయిన వాటియందు సంపత్తివలే విని యోగములోకపోవుటము మాత్రమా యని సంశయము. "పరమాత్మకు కారణత్వమువలన ఆ పరమాత్మ సంపత్తిని చెప్పుటవలనను కారణాప త్తియే యని పూర్వపక్షము.

సిద్ధాంతము - "వాఙ్మనసి సంపద్యతే" యని వినబడిన సంపత్తివచనము నకు సమస్తస్థలములయందు అనుషంగమునకు ఇచ్చుటనుండే అనుషక్త మయిన అభిధానవైరూప్యము సంభవించకపోవుటవలన ఇచ్చటను అవి భాగమే . అశ్లేషమునే చెప్పబడుచున్నది.

అధికరణ సంగ్రహము - పూర్వోక్తమయిన సంపత్తి కారణాపత్తియని శంకించి, "వాఙ్మనసి సంపద్యతే" యను స్థలమందు "సంపద్యతే" యను పదము సంసర్గవిశేషవాచియగుటవలన అనుషక్తమయిన ఆ పదమునకు అభిదానవైరూప్యమందు ప్రమాణంబు లేనందునను సంసర్గవిశేషాపత్తిని చెప్పుచున్నదని నిర్ణయించ బడినది.

142. తదోకోధికరణము (4-2-8)

504. తదోకోఽగ్రజ్వలనం తత్ప్రకాశితద్వారోపవిద్యాసామర్థ్యాత్ తచ్ఛేషగత్య నుస్మృతియోగాచ్చ హార్దానుగృహీతశ్శతాధికయా (4-2-16)

అర్థము - విద్యాసామర్థ్యాత్ - బ్రహ్మవిద్యాసామర్థ్యమువలన, తచ్ఛేషగ త్యనుస్మృతియోగాచ్చ - దానికి అంగమయిన గతిచింతన చేతను, హార్ద - బ్రహ్మచే, అనుగృహీతః - అనుగ్రహింపబడినవాడై, తదోకః - జీవస్థా నము, అగ్రజ్వలనం - ప్రకాశితమైన అగ్రముగలదౌటను, తత్ప్రకాశిత ద్వారః - దానిచే ప్రకాశింపజేయబడిన మార్గము గలవాడై, శతాధికయా - సుషుమ్నా నాడిచేత, పోవును.

"శతం చైకా చ హృదయస్య నాడ్యః తాసాం మూర్ధానమభినిస్సృతైకా ।

తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి విష్వఙ్జన్యా ఉత్క్రమణే భవంతి" అని నూటికంటే అధికమయిన మూర్ధన్యమనెడినాడిచేత విద్వాంసునికి గమనము అని నియమము సంభవించుచున్నదా లేదా యని సంశయము. నాడులకతిసూక్ష్మముచే వివేచనముచేయుటకు అశక్యమగుటవలన నియమము సంభవించదు. హఠాత్తుగా ప్రాప్తంబయిన గమనమును ఆ నాడిచే అనువాదము చేయుచున్నదీ వచనమని పూర్వపక్షము.

సిద్ధాంతము - భగవదారాధనస్వరూపమయిన ఈవిద్యచేత దానికంగమైన గమనముయొక్క ఆలోచనచేత సంతోషమునుపొందిన భగవందునివలన అనుగ్రహింపబడిన జీవుడు భగవానుని ప్రసాదముచే చూపబడిన ద్వారముగల ఆ మూర్ధన్యనాడిద్వారా పోవుచున్నాడు.

సూత్రార్థము - హృదయమందుండెడి పరమపురుషునియొక్క ఆరాధనస్వరూపమయిన విద్యాసామర్థ్యమువలన విద్యాశేషభూతమయిన గతి మనన యోగమువలన ప్రీతుడైన హార్దునిచే జీవుడు అనుగ్రహింపబడినవాడగుచున్నాడు. అనంతరము తదోకః జీవుని స్థానము హృదయమగ్రజ్వలనము - ప్రకాశితాగ్రజ్వలనమగుచున్నది. ఆవిధముగా భగవంతునిచే ప్రకాశింపజేయబడిన ద్వారముగలవాడై ఆనాడి నుండి పోవుచున్నాడు. "తస్యాః శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః" "సర్వస్య చాహం హృది సన్నివిష్టః" యని హార్దశబ్దముచేత పరమాత్మ తెలియతగినది.

అధికరణ సంగ్రహము - శతాధికమైన మూర్ధన్యనాడియందు నిష్క్రమణమనెడు నియమము లేదు. తోచిన యొక నాడి ద్వారా నిష్క్రమణము కలదని శంకించి, "తయోర్ధ్వమాయాన్నమృతత్వమేతి" అని మూర్ధన్యనాడిలో నిష్క్రమణమని శ్రుతి చెప్పుటచేత నియమేన మూర్ధన్యనాడిద్వారా నిష్క్రమణమని నిర్ణయించబడినది.

143. రశ్మ్యనుసారాధికరణము **(4-2-9)**

505. రశ్మ్యనుసారీ **(4-2-17)**

అర్థము - రశ్మి - సూర్యకిరణములను, అనుసారీ - అనుసరించినవాడై పోవును. "అథ యత్రై తదస్మాచ్ఛరీరాదుత్క్రామతీత్యథైతైరేవ రశ్మిభి రూర్ధ్వమాక్రమత" అని సూర్యకిరణములను అనుసరించే విద్వాంసుడు పోవుచున్నడని నియమము సంభవించునా లేదాయని సంశయము. రాత్రి మృతుడైన విద్వాంసునికి సూర్యకిరణముల అనుసారము సంభవించకపో వుటచే నియమము లేదని పూర్వపక్షము. ఆ వచనమైతే పక్షప్రాప్తమైన అర్థమును అనువాదము చేయుచున్నది. ఆవచనమునకు పక్షప్రాప్తియొక్క అనువాదపరత్వమునుచెప్పినచో "అథైతైరేవ" అను అవధారణమునకు విరోధముకలుగును. రాత్రికిరణములులేవని చెప్పరాదు. గ్రీష్మఋతువులో రాత్రులందు వేడిమికి ప్రత్యక్షముండుటచే సూక్ష్మముగాకిరణములు ఉన్నవి. వానిననుసరించి పోవును. హేమంతఋతువందు ప్రత్యక్షములేక పోవుటకు దుర్దినమువలె మంచుచేత తిరస్కారమగును

అధికరణ సంగ్రహము - ఉత్క్రమణానంతరము రశ్మ్యనుసారేణగతి అనుని యమము లేదు. నిశిమృతుడైన బ్రహ్మనిష్ఠునికి అదిలభించనందున అని శంకించి నిశియందునను రశ్మిసంభవప్రతిపాదకశ్రుతి ఉండుటచే నిశిమృ తుడైనను బ్రహ్మనిష్ఠునికి రశ్మ్యనుసారేణ గమనము నిర్ణయము.

144. నిశాధికరణము **(4-2-10)**

506. నిశి నేతి చేన్న సంబంధస్య యావద్దేహభావిత్వాద్దర్శయతి చ **(4-2-18)**

అర్థము - నిశి - రాత్రిమృతునకు, న - బ్రహ్మప్రాప్తిలేదు, ఇతి చేన్న - అన కూడదు, సంబంధస్య - అనారబ్ధకార్యకర్మసంబంధమునకు, యావద్దేహ భావిత్వాత్ - దేహపాతమువరకు ఉండుటచే, దర్శయతి చ - అని శ్రుతి ఈ ప్రకారము చెప్పెను. నిశిమృతుడైన విద్వాంసునికి బ్రహ్మప్రాప్తి ఉన్నదా లేదాయని సంశయము. "దివా చ శుక్లపక్షశ్చ ఉత్తరాయణమేవ చ। ముమూర్షతాం ప్రశస్తాని విపరీతం తు గర్హితమ్॥" అని రాత్రిమరణము

నకు నిందవల్ల అధోగతిహేతుత్వమువల్ల బ్రహ్మప్రాప్తికలుగదని పూర్వపక్షము విద్యామాహాత్మ్యమువల్ల ఉత్తరపూర్వాఘమువల్ల అశ్లేషవినాశముల వినికిడివల్ల ప్రారబ్ధకర్మకు చరమేదేహమే అవధియగుటచే దేహమందు హేతువులేకపోవుటవల్ల రాత్రిమృతుడైనవానికి బ్రహ్మప్రాప్తియుండునని రాత్రిమరణమందు అవిద్వాంసులవిషయమని తెలియవలయును.

సూత్రార్థము - రాత్రిమరణనిందచేత రాత్రియందు మృతుడైనవానికి బ్రహ్మప్రాప్తిలేదనరాదు. (సంబంధస్య యావద్దేహభావిత్వాత్) అనారబ్ధమైనకార్యముగల కర్మసంబంధానికి విద్యచేతచేత నాశముసంభవించుటచేత ప్రారబ్ధకార్యముగల కర్మసంబంధానికి చరమదేహముచేతనే నాశము సంభవించుటచే సంబంధహేత్వభావమువలన బ్రహ్మప్రాప్తియున్నదని అర్థము. ఈ అర్థాన్నే శ్రుతి చెప్పుచున్నది. "తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే" అని

అధికరణ సంగ్రహము - నిశామరణము శాస్త్రగర్హితమగుటచే నిశి మృతునికి బ్రహ్మప్రాప్తిలేదని శంకించి కర్మసంబంధము యావద్దేహభావియగుటచే కర్మవినాశానంతరం సంసారముకూడదుగనుక నిశామరణగర్హణము అవిద్వద్విషయమగుటవలన నిశామృతునకు బ్రహ్మప్రాప్తికలదని నిర్ణయించబడినది.

145. దక్షిణాయనాధికరణము (4-2-11)

507. అతశ్చాయనేऽపి దక్షిణే(4-2-19)

అర్థము - అత: - ఈ కారణమువల్ల, దక్షిణాయినేऽపి - దక్షిణాయనమందు మృతిపొందినవానికి బ్రహ్మప్రాప్తికలదు. దక్షిణాయనమందు మృతుపొందిన విద్వాంసునికి బ్రహ్మప్రాప్తియున్నదా లేదాయని సంశయము. "అథ యో దక్షిణే ప్రమీయతే పితౄణామేవ మహిమానం గత్వా చంద్రసాయుజ్యం గచ్ఛతి" అని దక్షిణాయనమందు మృతిచెందిన విద్వాంసునికి చంద్రసాయుజ్యముండుటచే చంద్రునిపొందినవానికి "అథైతమేవాధ్వానం

పునర్నివర్తంత" అనువచనముచే దక్షిణాయనమందు మృతుడైనవానికి బ్రహ్మప్రాప్తిసంభవించదని పూర్వపక్షము పూర్వముచెప్పబడిన సంబంధ రూపమైన హేత్వభావమువలన విద్వాంసునికి చంద్రప్రాప్తియందు పునరావృత్తిలేదు. ఆ చంద్రసాయుజ్యముచెప్పెడిశ్రుతి బ్రహ్మమును పొందెడి విద్వాంసునికి మార్గాయసనివృత్తికొరకు విశ్రమస్థానముగా చెప్పబడుచున్నది. పునరావృత్తిచెప్పెడిశ్రుతి అవిద్వాంసుని విషయము

సూత్రార్థము - యత: - ఏ హేతువువల్ల రాత్రిమృతుడైనవానికి బ్రహ్మప్రాప్తి గలదో ఆకారణముచే సంబంధహేత్వభావమువలన దక్షిణాయసమందు మృతినొందినవానికి బ్రహ్మప్రాప్తియున్నది "యత్ర కాలే త్వనావృత్తిం ఆవృత్తిం చైవ యోగిన:" అని మరణకాలవిశేషము స్మరింపబడుచున్నదని పక్షమందు చెప్పుచున్నారు.

508. యోగిన: ప్రతిస్మర్యేతే స్మార్తేచైతే (4-2-20)

అర్థము - యోగిన: ప్రతి - బ్రహ్మవిద్యనిష్ఠులనుగురించి, స్మార్తే - స్మృతి విషయములైన, ఏతే - దేవయానపితృయానగతులు, స్మర్యేతే - స్మరింపబడుచున్నవి. యోగిన: - బ్రహ్మవిద్యానిష్ఠులనుగురించి ఏతే - దేవయాన పితృయానగతులు, స్మార్తే - స్మృతియందు స్మరింపబడుచున్నవి, ప్రతిదినమూ స్మరింపబడుచున్నవని అర్థము. "యత్ర కాలే త్వనావృత్తిం ఆవృత్తిం చైవ యోగిన:" ఇత్యాదులచే "నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన । తస్మాత్ సర్వేషు కాలేషు యోగయుక్తో భవార్జున।।" అను వరకూ ముముక్షువులనుగురించి కాలవిశేషము యొక్క ఉపాదానము స్మరింపబడుచున్నది. మోక్షప్రాపకములగు ఆతివాహకగణమునకు కాలాభిమాని దేవతావిశేషాధిక్యముండుటవలన "యత్ర కాలే" అని చెప్పబడుచున్నది.

అధికరణ సంగ్రహము - దక్షిణాయనమృతునకు చంద్రప్రాప్తిశ్రవణముచేత చంద్రప్రాప్తికల్గినవారికి పునరావృత్తి శ్రుతమౌటచే ఆ కాలమందు మృతులై

నవారికి బ్రహ్మప్రాప్తిలేదనిశంకించి పితృయానపథముచేత చంద్రప్రాప్తిగ ల్గినవారికే పునరావృత్తియేగాక చంద్రప్రాప్తిగల్గినవారందరికిని పునరావృత్తి ఉంటుందను నియమము లేనందున బ్రహ్మప్రాప్తియున్నదని నిర్ణయించ బడినది

చతుర్థాధ్యాయమున ద్వితీయపాదము ముగిసెను.

చతుర్థాధ్యాయము - తృతీయపాదము

146. అర్చిరాద్యధికరణము (4-3-1)

509. అర్చిరాదినా తత్ప్రథితే: (4-3-1)

అర్థము - అర్చిరాదినా - అర్చిరాదిమార్గములోనే విద్వాంసుడు పోవును, తత్ప్రథితే: - దానిప్రసిద్ధివలన. విద్వాంసుడు అర్చిరాదిమార్గమందే పోవునా లేదాయని సంశయము సమస్తవిద్యలందు అర్చిమాదిమార్గమే చెప్పబడుచున్నదా లేక అచ్చటచ్చట భిన్నముగా యున్నదాయని సంశయము. ఎప్పుడు అర్చిరాదిమార్గమొక్కటే సర్వవిద్యలందు చెప్పబడునో అప్పుడు ఆ మార్గమందే పోవుచున్నాడు. ఎప్పుడు మరికొన్నిచెప్పబడుచున్నవో అప్పుడు అన్యముచేతనా దానిచేతనా యనునియమములేదని. ఛాందోగ్య వాజసనేయములందు అనేకవిధములైన గతిప్రకారములు వినబడుచున్నవి. ఛాందోగ్యమందు "యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యంతే" అని ఉపక్రమించి "సర్వాణి నయతి సర్వేషు లోకేషు భాతి య ఏవం వేద అథ యదు చాస్మిన్ కించిచ్ఛవ్యం కుర్వంతి యదు చ నార్చిషమేవాభిసంభవంతి అర్చిషోఽహరహ్న ఆపూర్యమాణపక్షాపూర్యమాణపక్షాద్యాన్ షడుదజ్జేతి మాసాన్మాసేభ్యస్సంవత్సరం సంవత్సరాదాదిత్యమాదిత్యాచ్చంద్రమసం చంద్రమసో విద్యుతం తతపురుషో మానవస్స ఏనాన్ బ్రహ్మ గమయత్యేష దేవపథో బ్రహ్మపథస్తేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తంత" అని, బృహదారణ్యకమందు "య ఏవమేతద్విదుర్యేచామీ అరణ్యే శ్రద్ధా సత్యమిత్యుపాసతే తేఽర్చిషమభిసంభవంత్యర్చిషోఽహరహ్న ఆపూర్యమాణ పక్షమాపూర్యమాణపక్షాద్యాన్ షణ్మాసానుదఙ్ఙాదిత్య ఏతి మాసేభ్యో దేవలోకం దేవలోకాదాదిత్యమాదిత్యాద్వైద్యుతం వైద్యుతాత్పురుషోఽమానవస్స ఏతాన్ బ్రహ్మలోకాన్గమ

యతి" అని. అట్లే మరోచోట "యదా వై పురుషోఽస్మాల్లోకాత్ప్రైతి స వాయులోకమాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథా రథచక్రస్య ఖం తేన స ఊర్ధ్వమాక్రమతే స ఆదిత్యమాగచ్ఛతి తస్మై స తత్ర విజిహీతే యథాడంబరస్య ఖం తేన స ఊర్ధ్వమాక్రమతే స చంద్ర మసమాగచ్ఛతి స తత్ర విజిహీతే యథా దుంధుభేః ఖమ్" ఇత్యాదులందు వారికి బ్రహ్మ ప్రాప్తియందపేక్షలేదని వినికిడిచే వానిచేతనో అర్చిరాదిచేతనో వికల్పమని పూర్వపక్షము. అన్నిచోట్లను అర్చిరాదులందతర్భూతుడైన ఆదిత్యుని పఠ్ఠనముచే అదేయని ప్రత్యభిజ్ఞ కల్గుటచే మరోచోట చెప్పినదానికి వేరే చోట ఉపసంహారమువల్ల అన్నిచోట్లను అర్చిరాదిమార్గము ఒక్కటేయని, వానిద్వారానే విద్వాంసుడు వెంచేయుచున్నాడని సిద్ధాంతము.

సూత్రార్థము - అర్చిరాది మార్గముచేతనే విద్వాంసుడు వెళ్ళిపోవుచున్నాడు ఎట్లన్న (తత్ప్రథితేః) ప్రథితిః - ప్రసిద్ధి, అన్నిచోట్లను దాని ప్రత్యభిజ్ఞపలనని అర్థము.

అధికరణ సంగ్రహము - బ్రహ్మప్రాప్తియందర్చిరాదిమార్గమును మరికొన్ని మార్గాంతరములు నైరపేక్ష్యేణ ఛాందోగ్యవాజసనేయాదులలో శ్రుతమగుటచేత మార్గములు వికల్పేన వస్తున్నవని శంకించి అన్నిచోట్లను అర్చిరాదిభూతములైన ఆదిత్యాదిపురుషులే మార్గమునడిపించెడివారుగా అగుపడుటవలన అర్చిరాదిమార్గమే ప్రత్యభిజ్ఞాతమగుటచేత మార్గమొక్కటే ప్రసిద్ధమగుటచే వాటివల్ల అన్యత్రోక్తములకు అన్యత్రోపసంహారము ప్రామాణికమగుటవలన అర్చిరాదిమార్గేణైవ ముక్తునకు బ్రహ్మప్రాప్తిగమనమని నిర్ణయించబడినది.

147. వాయ్వధికరణము (4-3-2)

510. వాయుమబ్దాదవిశేషాభ్యామ్ (4-3-2)

అర్థము - అబ్దాత్ - సంవత్సరముకంటే తర్వాత, వాయుం - వాయువా ...శగినది, అవిశేషవిశేషాభ్యాం - అవిశేషవిశేషములైన దేవలోక

త "తేఽర్చిషమభిసంభవంత్యర్చిషోఽహరహ్న" అని

యారంభించి "మాసేభ్య: సంవత్సరం సంవత్సరాదాదిత్యమ్" అని ఛాందోగ్యమందు శ్రుతమైనది. అచ్చట సంవత్సరసూర్యునిమధ్యమందు దేవలోకము వాయులోకము మరియొకశ్రుతియందు వినబడినది. రెండైన ప్రమాణాలుగల ప్రకరణమునకు దేవలోకము వాయువు అంతర్భూత ములా లేక వాయువొక్కటేనాయని సంశయము. శబ్దభేదమువల్ల అర్థాంతర భూతములని పూర్వపక్షము. అర్థాంతరత్వముచెప్పినపక్షమందు "దేవలో కాదిత్యమ్" అని దేవలోకమునకు "తేన స ఊర్ధ్వమాక్రమతే స ఆది త్యమ్" అని వాయువుకు సూర్యునికంటే పూర్వత్వముచేత శ్రౌతక్రమ మందు చెప్పుటచే దేవలోకవాయు యథేష్టమైన క్రమముచేత నిర్దేశముచే యతగినది. వాయువొక్కటే దేవలోకశబ్దముచేత చెప్పబడినదని దానికంటే వేరుకాదు. దేవానాం లోక: దేవలోకః అని దేవతలకావాసస్థానము అని విశే షములేక నిర్దేశము చేయుటచే "యోఽయం పవత ఏష ఏవ దేవానాం గృహా" అని వాయువున్ను దేవతలలో దేవతావిశేషముగనుక ఆవాసముగా చెప్పుటచే అవిశేషముగా నిర్దిష్టమైన దేవలోకశబ్దము వాయువేనని నిశ్చ యింపబడుచున్నది. సంవత్సరమునకంటే పైన వాయువున్నదని వాయు వుకంటే ఊర్ధ్వమందు సూర్యుడని క్రమము.

సూత్రార్థము - అబ్దాత్ - సంవత్సరమునకంటే పూర్వము ఆదిత్యునికంటే పూర్వము వాయువొక్కటే నివేశించతగినది. దేవలోకవాయులోకశబ్దము లచే అవిశేషవిశేషములైనవానిచే వాయువొక్కటే చెప్పుటచే. దేవతలకు ఆవాసస్థానమని అవిశేషముచేత దేవలోకశబ్దము వాయుదేవతకు ఆస్థాన మని చెప్పుచున్నది. వాయుశబ్దము రెండిటిచేత విశేషింపబడుచున్నది. ప్రకరణద్వయమందు చెప్పబడిన రెంటికి ఏకత్వమున్నదని అర్థము.

అధికరణ సంగ్రహము - అర్చిరాదిపురుషప్రతిపాదనమధ్యే శాఖాభేదేన శ్రుతములైన దేవలోకవాయులోకశబ్దములు అభిన్నార్థములౌటచేత దేవలో కశబ్దవాచ్యమును వాయువున్ను అర్థాంతరముకాదని నిర్ణయించబడినది.

148. తటిదధికరణము (4-3-3)

511. తటితోఽధి వరుణస్సంబంధాత్ (4-3-3)

అర్థము - తటితోఽధి - తటిత్తు కంటే తర్వాత, వరుణ: - వరుణుడు, సంబంధాత్ - లోకవేదములందు సంబంధమువలన. ఛాందోగ్యవాజసనేయక కౌషీతకీమొదలైన వానియందు చెప్పబడిన అర్చిరాదిమార్గమందు అర్చిస్సు పూరణచేయబడెడి పక్షము ఉత్తరాయణము, వాయువు, సంవత్సరము, ఆదిత్యుడు, చంద్రుడు, విద్యుత్తు, వరుణుడు, ఇంద్రుడు, ప్రజాపతిరూపమైన వాయుపర్యంతములకు శ్రుత్యాదులవల్ల ఉపసంహారము యొక్క క్రమప్రకారం చెప్పబడినది. వరుణేంద్రప్రజాపతులకు విద్యుత్తు కంటే ఉపరిభాగమందు నివేశమా లేక వాయువు ఉపరిభాగమందు నివేశమాయని సంశయము. "స వాయులోకం స వరుణలోకమ్"అని కౌషీతకీపాఠక్రమముచే వాయువుమీదుగా వరుణునికి నివేశము. ఇంద్రాదులకును వరుణనివేశము కొరకు వాయ్వాదిత్యులయొక్క క్రమమునకు బాధసంభవించుటచేత అచ్చట వరుణుడేనని పూర్వపక్షము. విద్యుత్తుకు మేఘోదరస్థితిచేత విద్వద్వరుణులకు లోకమందును వేదమందును సంబంధమువల్ల పాఠక్రమముకంటే అర్థక్రమము బలీయమగుటచే వరుణునికి విద్యుత్తు కంటే ఉపరిభాగమందు నివేశకార్యము ఇంద్రాదులకును వరుణుని నివేశముకొరకు విద్యుత్తుకు అవ్యవధానసహత్వముయొక్క ప్రత్యక్షమువలన వరుణుని ఉపరిభాగమందు నివేశము.

అధికరణ సంగ్రహము - పాఠక్రమముచే వరుణేంద్రప్రజాపతులకు వాయ్వనంతరనివేశము యుక్తమని శంకించి పాఠక్రమాపేక్షయా అర్థక్రమము బలిష్ఠమైనందుచే మోఘోదరవర్తిత్వరూపసంబంధమువల్ల విద్యుతోపరి వరుణేంద్రాదులకు నివేశము యుక్తమని నిర్ణయించబడినది.

149. ఆతివాహికాధికరణము (4-3-4)

512. ఆతివాహికాస్తల్లింగాత్ (4-3-4)

అర్థము - ఆతివాహికా: - అర్చిరాద్యభిమానిదేవతలు, తల్లింగాత్ --బ్రహ్మ మును పొందించే చిహ్నములు గలవారగుటచే. బ్రహ్మనుపొందుటకు నిశ్చయించిన విద్వాంసునికి అర్చిరాదుల మార్గములు గుర్తులా లేక పొందించెడి వారాయని సంశయము. ఈ వృక్షమును, ఈ నది, ఈ పర్వత పార్శ్వములనుపొంది ఈ గ్రామమును పొందుమని ఆతిదేశికమైన ఉపదే శముయొక్క ప్రకారప్రత్యక్షమువల్ల మార్గమునకు గుర్తులని పూర్వపక్షము "స ఏనాన్ బ్రహ్మ గమయతి" అని వైద్యుతపురుషునికి గమయితృత్వద ర్శనమువల్ల అవిశేషముగా చెప్పబడిన ఇతరములకును అదే సంబంధ మని నిశ్చయింపబడినది "అగ్నిలోకమ్" ఇత్యాది లోకశబ్దమును మధ్యకా లమందు భోగములేకపోవుటవలన పొందింపచేయుచున్నారని సిద్ధాం తము.

సూత్రార్థము - ఆతివాహికా: - విద్యాంసులయొక్క అతివహనమందు పర మపురుషునియందు నియోగింపబడిన అర్చిరాద్యభిమానిదేవతావిశేష ములు పొందింపచేయుచున్నారని అర్థము. "స ఏనాన్ బ్రహ్మ గమయతి" అని లింగమువలన.

తాత్పర్యము - బ్రహ్మను పొందతగినవిద్వాంసుని అర్చిరాదులు మార్గచి హ్నములా బ్రహ్మను పొందించేవారా యని శంకించి శ్రుతియందు విద్వ త్సంబంధితపురుషునికి గమయితృత్వదర్శనమువల్ల ఇతరులైన అర్చిరా ద్యధిష్ఠానదేవతలకును ఇదే సంబంధమని నిశ్చయింపబడుచున్నది

513. వైద్యుతేనైవ తతస్తచ్ఛ్రుతే: (4-3-5)

అర్థము - తత: - విద్యుత్తకంటేపైన, వైద్యుతేన - వైద్యుతపురుషునిచేత, తచ్ఛ్రుతే: - ఆప్రకారం శ్రుతులుండుటచే. తత: - విద్యుత్తు ఉపరిభాగ మందు వైద్యుతునిచేత విద్వాంసునికి గమనము, తచ్ఛ్రుతే: - "స ఏనాన్ బ్రహ్మ గమయతి" అని శ్రుతియుండుటచే. వరుణుడు మొదలగువారికి

వాని అనుగ్రాహకప్రమాణమునుబట్టి గమయితృత్వమే నిశ్చయింపబడు చున్నదని అర్థము

అధికరణ సంగ్రహము - అర్చిరాదులు మార్గచిహ్నములని శంకించి గమయి తృత్వము శ్రుతమౌటచే అర్చిరాదులు ఆతివాహికపురుషులని నిర్ణయించ బడినది

150. కార్యాధికరణము (4-3-5)

514. కార్యం బాదరిరస్య గత్యుపపత్తేః (4-3-6)

అర్థము - కార్యం - హిరణ్యగర్భునిపొందిస్తున్నదని, బాదరిః - బాదర్యాచా ర్యులు చెప్పుదురు. అస్య - హిరణ్యగర్భుని ఉపాసనచేసినవారికే, గత్యు పపత్తేః - గమనమునకు ఉపపత్తిగల్గును. అర్చిరాదిగణకార్యము హిరణ్యగ ర్భుని ఉపాసించెడివారలను పొందింతురా లేక పరబ్రహ్మను ఉపాసించు వారిలో ప్రత్యగాత్మను బ్రహ్మాత్మకముగా ఉపాసించువారిని పొందించునా యని సంశయము. చతుర్ముఖబ్రహ్మనుపాసించువారని పూర్వపక్షము. వారికే గత్యుపపత్తియగును. పరిపూర్ణమై సర్వగతమైన పరబ్రహ్మను ఉపా సించు వారికి తత్ప్రాప్తికొరకు గత్యుపపన్నము కానేరదు. నిత్యప్రాప్తుడగు టవలన అవిద్యానివృత్తియే చేయతగినది. పరబ్రహ్మని ఉపాసనచేయువా రికి పొందించునని రెండవపక్షము. "స ఏనాన్ బ్రహ్మ గమయతి" అని పరబ్రహ్మశబ్దమునకు అచ్చటనే ముఖ్యత్వమువలన విద్యానిష్పత్తికి ఫలా భిసంధిలేని యజ్ఞాపేక్షవలె శ్రవణాపేక్షవలె గతిశ్రుతివలన దేశవిశేషము యొక్క అపేక్ష ఉన్నదని నిశ్చయింపబడుచున్నది. పరమపురుషుని ఉపా సించువారికి అన్యులను పొందుచున్నది. "తద్య ఇత్థం విదుర్యే చేమేఽరణ్యే శ్రద్ధాతప ఇత్యుపాసతే తేఽర్చిషమభిసంభవంతి" అని ఉభయ విధములైనవాని భేదముచేత తీసుకొని అర్చిరాదిగతులచేత అపునరావృత్తి శ్రుతివలనను నిశ్చయింపబడునని సిద్ధాంతము.

సూత్రార్థము - కార్యం - హిరణ్యగర్భుని ఉపాసనచేసినవారిని ఆతివాహిక సమూహము తీసుకుపోవుచున్నదని బాదరాచార్యులు చెప్పుదురు. గత్యు పపత్తివల్ల అర్థము తెలియుచున్నది. పరబ్రహ్మను ఉపాసనచేసినవారికి అతని ప్రాప్తికొరకు గత్యుపపన్నము కానేరదు. పరబ్రహ్మకు స్వగతత్వ ముండుటవలన.

తాత్పర్యము - పరమపురుషోపాసకులకు తత్ప్రాప్తికొరకు పరబ్రహ్మ సర్వ గతుడౌటవలన గత్యుపపత్తిని చెందదని బాదరాచార్యులు చెప్పుదురు.

515. విశేషితత్వాచ్చ (4-3-7)

అర్థము - విశేషితత్వాచ్చ - ప్రాప్యమైన స్థానమునకు విశేషముండుటవ లన. "పురుషోఽమానవ ఏత్య బ్రహ్మలోకాన్ గమయతి" అని "ప్రజాపతే స్సభాం వేశ్మ ప్రపద్యే" అని ఉపాసనకు విశేషణముండుటవలన హిరణ్య గర్భుని ఉపాసనచేసినవారిని తీసుకుపోవుచున్నారు. ఈ ప్రకారము నిశ్చ యము చేయబడినయెడల "స ఏనాన్ బ్రహ్మ గమయతి" అని హిరణ్య గర్భునికి బ్రహ్మశబ్దముచేత కథనము ఏ ప్రకారంబనగా చెప్పుచున్నారు.

516. సామీప్యాత్తు తద్వ్యపదేశః (4-3-8)

అర్థము - సామీప్యాత్ - బ్రహ్మసామీప్యమువలన, తద్వ్యపదేశః - బ్రహ్మ శబ్ద ప్రయోగము చేయబడును. " స ఏనాన్ బ్రహ్మ గమయతి" అని హిర ణ్యగర్భునికి బ్రహ్మశబ్దవ్యపదేశము బ్రహ్మసామీప్యమువలన కలిగెను "యో బ్రహ్మణం విదధాతి పూర్వమ్" అని మొదటపుట్టినవాడుగనుక బ్రహ్మసామీప్యముండును.

517. కార్యాత్యయే తదధ్యక్షేణ సహాతః పరమభిధానాత్ (4-3-9)

అర్థము - కార్య - హిరణ్యగర్భలోకము, అత్యయే - నాశమందు, తదధ్య క్షేణ సహ - దానియధిపతియైన బ్రహ్మతో, అత: - వానికంటే, పరం - పర బ్రహ్మను పొందునని, అభిధానాత్ - చెప్పుటవలన. హిరణ్యగర్భునిప్రాప్తి యందును అపునరావృత్తియుపపన్నమౌచున్నది. కార్యమనగా హిరణ్యగ ర్భలోకమునకు, అత్యయే - నాశకాలమందు, తదధ్యక్షేణ - అధిపతియైన హిరణ్యగర్భునితో కూడా అనగా హిరణ్యగర్భుడగు అధికారిపురుషునితో కూడా విద్వాంసునికి పరబ్రహ్మ ప్రాప్తిచెప్పుటచేత "తే బ్రహ్మలోకే తు పరాంతకాలే పరామృతాత్ పరిముచ్యంతి సర్వే" అని.

518. స్మృతేశ్చ (4-3-10)

అర్థము - స్మృతేశ్చ - స్మృతులవలన. "బ్రహ్మణా సహ తే సర్వే సంప్రాప్తే ప్రతిసంచరే। పరస్యాంతే కృతాత్మాన: ప్రవిశంతి పరం పదమ్" అను స్మృతిచే ఈ అర్థము తెలియబడుచున్నది.

519. పరం జైమినిర్ముఖ్యత్వాత్ (4-3-11)

అర్థము - పరం - పరంబ్రహ్మేయని, జైమిని: - జైమినులు చెప్పుదురు, ముఖ్యత్వాత్ - బ్రహ్మశబ్దమునకు ముఖ్యత్వముండుటవలన. ఈ ఆతివా హికసమూహము పరబ్రహ్మను ఉపాసనచేసినవారినే పొందించు చున్నా రని జైమిన్యాచార్యులు చెప్పుదురు. "బ్రహ్మ గమయతి" అని బ్రహ్మశబ్ద మునకు పరబ్రహ్మశబ్దమందే ముఖ్యత్వముండుటవలన "బ్రహ్మలోకాన్" అనుశబ్దము బ్రహ్మైవ లోకో బ్రహ్మలోక: అను కర్మధారయ సమాసపరిగ్ర హమునకే యోగ్యత్వముండుటవలన ఉపపన్నమౌను. ఈ ప్రకారము నిశ్చయము చేయబడిన తర్వాత బహువచనమెందుకనగా "అదితి: పాశాన్" అన్నట్లు ఉపపన్నమగును.

520. దర్శనాచ్చ (4-3-12)

అర్థము - దర్శనాచ్చ - పరబ్రహ్మప్రాప్తికి ప్రత్యక్షముండుటవలన. "అస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్యత స్వేన రూపేణాభినిష్పద్యత" అని అర్చిరాదిమార్గమందు పోయినవారికి పరబ్రహ్మప్రాప్తి స్ఫుటమైనది.

521. న చ కార్యే ప్రత్యభిసంధి: (4-3-13)

అర్థము - కార్యే - కార్యభూతమైన హిరణ్యగర్భలోకమందు, ప్రత్యభిసంధి: - అభినివేశము, న చ - లేదు. "ప్రజాపతేస్సభాం వేశ్మ ప్రపద్యే" అని ప్రత్యభిసంధియు కార్యముకాదు. "ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోకమభిసంభవామి" అని అకృతమైన బ్రహ్మలోకమని అచ్చటనే విశేషించినందున "యశోకహం భవాని బ్రాహ్మణానామ్" అని సర్వాత్మభావముచెప్పుటవలన.

522. అప్రతీకాలంబనాన్నయతీతి బాదరాయణ ఉభయథా చ దోషాత్తత్క్రతుశ్చ (4-3-14)

అర్థము - ఉభయథాచ - రెండుపక్షములందును, దోషాత్ - దోషమువలన, అప్రతీకాలంబనాన్ - సత్యసంకల్పము మొదలైన గుణములుగల బ్రహ్మను ఉపాసనచేసినవారిని, నయతి - పొందించుచున్నదని, తత్క్రతుశ్చ-- యథాక్రతున్యాయానుసారంగా, బాదరాయణ: - బాదరాయణులు చెప్పుచున్నారు. కార్యమును ఉపాసనచేసినవారలనేయని నియమము సంభవించదు. పరబ్రహ్మను ఉపాసనచేసినవారిని పొందించుచున్నదని నియమము సంభవించదు. ఎట్లన్న, (ఉభయథా చ దోషాత్) కార్యమును ఉపాసనచేసినవారినేయని నియమము చెప్పినపక్షము "అస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యత", "యే

చేమేఽరణ్యే శ్రద్ధాతప." ఇత్యాదిశ్రుతులు పరబ్రహ్మోపాసకులకే అని నియమముచెప్పినపక్షము "తద్య ఇత్థం విదు:" అనేశ్రుతి కోపము పొందును. ఆ కారణమువల్ల అప్రతీకాలంబనలను పొందుచున్నదని బాదరాయణాచార్యులు చెప్పుదురు. ప్రతీకాలంబనులనగా అచిన్మిశ్రములైన కేవల అచిద్వస్తువు అనగా దేవదత్తునియందు సింహదృష్టువలె బ్రహ్మదృష్టిచేతనైనను స్వరూపముచేతనైనను ఆ వస్తువును ఎవరు ఉపాసనచేయుదురో వారు అప్రతీకాలంబనులు వారికి వ్యతిరిక్తులైనవారు సర్వజ్ఞుడై సర్వకారణుడై అనేకగుణవిశిష్టుడై సత్యసంకల్పుడై నిఖిలహేయప్రత్యనీకానవధికాతిశయానందస్వరూపుడైన బ్రహ్మను ఎవరు ఉపాసనచేయుదురో ప్రత్యగాత్మయై భూతసూక్ష్మములచేత సంపరిష్వక్తుడై సర్వత్రవర్తమానమై భూతసూక్ష్మములకు వ్యతిరిక్తుడై జ్ఞానైకస్వరూపుడై నిత్యుడై నిర్వికారుడై "య ఆత్మని తిష్ఠన్" ఇత్యాదులచే అవగతమైన బ్రహ్మభావముగా ఎవరు పంచాగ్నివిద్యయందు చెప్పబడిన క్రమముచే ఉపాసనచేతురో ఈ ఇద్దరిని పొందించుచున్నది. "తద్య ఇత్థం విదుర్యేచేమేఽరణ్యే" అని ఉభయవిధశ్రుతులుండుటవలన (తత్క్రతుశ్చ) "యథా క్రతురస్మిన్ లోకే పురుషో భవతి" అని వీరిద్దరికినీ పునరావృత్తి సంభవించదు. అచిన్మిశ్రమైన అచిద్వస్తువును ఉపాసనచేయువారికి తత్క్రతున్యాయముచేత పునరావృత్తి అవర్జనీయము

523. విశేషం చ దర్శయతి (4-3-15)

అర్థము - విశేషం - పరిమితఫలవిశేషము, దర్శయతి - శ్రుతిచూపుచున్నది చెప్పబడినలక్షణములుగల ప్రతీకాది విద్యావిరోధియని నిర్ణయించబడినది

అచిన్మిశ్రములైన కేవల అచిద్వస్తువునే ఉపాసనచేయు అందరికీ గత్యపేక్షమును పరిమితపలవిశేషమును చెప్పుచున్నది శ్రుతి. "యావన్నామ్నో గతం తత్రాస్య యధా కామచారో భవతి" ఇత్యాదులు. అందు

వలన "బ్రహ్మణా సహ తే సర్వ" అనువచనము అర్చిరాదిమార్గమందు పోయినవారిగతిప్రకారమైన విషయముకాదు. అర్చిరాదిమార్గముచేతపోయి నవారికి దేహావసానసమయమందే సుకృతదుష్కృనాశమువలన హిరణ్య గర్భలోకప్రాప్తియు అచ్చట ఉండడము అచ్చట భోగములను అనుభవిం చుటయందు హేత్వభావమువలన తత్క్రతున్యాయవిరోధమువలన తత్క్షణమే బ్రహ్మప్రాప్తి కల్గునని చెప్పెడి శ్రుతివిరోధమునుబట్టి "బ్రహ్మణా సహ తే సర్వే" అనువచనము పుణ్యకర్మచేత హిరణ్యగర్భ లోకమునుపొంది "తదుపర్యపి బాదరాయణ." అనున్యాయముచేత అచ్చట నిష్పన్నమైన విద్యగల్గినవారి గతిప్రకారకవిషయము. "తే బ్రహ్మ లోకమ్" అనుచోట బ్రహ్మలోకశబ్దానికి కర్మధారయసమాసముచేత బ్రహ్మ విషయత్వము సంభవించుటవలన బ్రహ్మోపాసనమందుండెడివాడు పరాంతకాలే - చరమదేహావసానసమయములో, పరామృతాత్ - ఉపాసన వలన ప్రీతుడైన పరబ్రహ్మరూపహేతువువలన, పరిముచ్యంతి సర్వే - సమస్తబంధమువలన విడువబడుదురని "వేదాంత విజ్ఞానసునిశ్చితార్థా:" అని ప్రకరణములయందవగతమౌచున్నది. "తద్య ఇత్థం విదుర్యే చేమేऽరణ్యే" అని పంచాగ్నివేత్తలకు బ్రహ్మప్రాప్తి అపునరావృత్తి వినిశ్రవణ మువలన తత్క్రతున్యాయముచేత అచిద్వియుక్తబ్రహ్మాత్మకభూతసూ క్ష్మవ్యతిరిక్తాత్మస్వరూపోపాసనము వివక్షచేయబడినదని నిశ్చయింపబడి నది. ఆ ప్రకారమే అచ్చటశ్రుతియు "ఇతి తు పంచమ్యామాహుతా వాప: పురుషవచసో భవంతి" అని "రమణీయచరణా·" అని కర్మహేతుకకర్మమ నుష్యాదిభావము భూతాంతరసంసృష్టమైన జలమునకే అని చిదచిద్వివేక మునుచెప్పి "తద్య ఇత్థం విదు:" అని భూతసూక్ష్మ వ్యతిరిక్తాత్మస్వరూ పోపాసనము చేయబడుచున్నది.

అధికరణ సంగ్రహము - బ్రహ్మోపాసకునకు పరిపూర్ణప్రాప్త్యర్థము దేశాంత రగమనము అపేక్షితమగుటవలన బ్రహ్మోపాసకులకు అర్చిరాదిమార్గము లేదు. ప్రతీకోపాసకులకే అర్చిరాదిమార్గమున్నదని శంకించి దేశవిశేషావ

చ్చిన్నబ్రహ్మప్రాప్తిగల్తినవానికే అవిద్యానివృత్తి శ్రుతమగుటచే నిష్కృష్ట బ్రహ్మ శరీరజీవోపాసకులకున్ను జీవశరీరబ్రహ్మోపాసకులకున్నే అర్చిరాది మార్గము ఉన్నదని నిర్ణయించబడినది.

చతుర్థాధ్యాయమున తృతీయపాదము ముగిసెను.

చతుర్థాధ్యాయము - చతుర్థపాదము

151. సంపద్యావిర్భావాధికరణము **(4-4-1)**

524. సంపద్యావిర్భావస్వేనశబ్దాత్ **(4-4-1)**

అర్థము - సంపద్య - పరంజ్యోతినిపొంది, ఆవిర్భావ: - స్వరూపావిర్భావము కల్గును, స్వేనశబ్దాత్- స్వసంబంధివాచకశబ్దంవల్ల. "ఏవమేవైషసంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్యత స్వేనరూపేణాభి నిష్పద్యత" అని పరంజ్యోతినిపొందిన ప్రత్యగాత్మకు స్వరూపావిర్భావము చెప్పబడుచున్నదా లేక సాధ్యమైన అన్యరూపంచేత సంబంధమాయని సంశయము. స్వస్వరూపమునకు సుషుప్తియందు నిరానందత్వ ప్రత్యక్షము వల్ల స్వరూపమాత్రమునకు నిత్యావిర్భూతముండుటవలన సాధ్యమైన సుఖైకతానరూపంచేత సంబంధంపొందును. ఇప్పుడు అభినిష్పద్యత అనువాక్యము ఉపపన్నమగును. పరంజ్యోతిని పొందినవారికి ఆనందం వినబడుచున్నది. "రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి", "స ఏకో బ్రహ్మణ ఆనంద: శ్రోత్రియస్య చాకామహతస్య" ఇత్యాదులందు. అందువల్ల సాధ్యరూపముచేతనే. "స్వేనరూపేణాభినిష్పద్యత" అని విశేషణముండుటచే స్వస్వరూపావిర్భావమే. స్వరూపమునకు అపహత పాప్మత్వాదులుండును కనుక ప్రజాపతివాక్యమందు చెప్పబడిన కర్మకృత దేహసంబంధము దానిచేత సూక్ష్మదేహమువలన వినబడువానికి అసంకుచిత జ్ఞానానందాదులుగల స్వరూపావిర్భావము సంభవించుటవలన స్వస్వరూపయాథాత్మ్యానుభవపూర్వకంగా అనవధికాతిశయానందబ్రహ్మా-నుభవము సంభవించును. అభినిష్పత్తియు కల్గుననుట ఉపపన్నతరము

సూత్రార్థము - పరంజ్యోతినిపొంది స్వస్వరూపావిర్భావము ప్రతిపాదించుచున్నది. ఎట్లన్న (స్వేనశబ్దాత్) సాధ్యమైనరూపానికి తనకసాధారణత్వం లేకపోవుటవలన స్వేనయను విశేషణము వ్యర్థమగును. స్వస్వరూపమాత్ర

మునకు అహం జానామి = నేను తెలియుదును అని నిత్యంగా ఆవిర్భూత మగును. "పరంజ్యోతిరుపసంపద్యత" అనువాక్యము వ్యర్థమగుననగా చెప్పుచున్నారు.

525. ముక్త: ప్రతిజ్ఞానాత్ (4-4-2)
అర్థము - ప్రతిజ్ఞానాత్ - ప్రతిజ్ఞవలన, ముక్త: - ముక్తునిరూపం తెలియుచున్నది. కర్మబంధతత్కృదేహముచే విడువబడినస్వరూపమాత్రం అచ్చట "స్వేనరూపేణాభినిష్పద్యత" అని చెప్పబడుచున్నది. ఇది ఎట్లు తెలియుననగా ఏతం త్వేవతేభూయోఽను వ్యాఖ్యాసామ్" అని కర్మమే హేతువుగా గల దేహసంబంధమున్ను తత్కృతజాగరాద్యవస్థలచేతను వినిర్ముక్తుడైన స్వరూపమును ఇచ్చట చెప్పుటచే తెలియును. ఇట్లు స్వస్వరూపమాత్రావిర్భావమునకు పురుషార్థముసంభవించదనెడి సందేహానికి సమాధానం చెప్పుదున్నారు.

526. ఆత్మా ప్రకరణాత్ (4-4-3)
అర్థము - ప్రకరణాత్ - ప్రకరణమువలన, ఆత్మా - ఆత్మ సత్యసంకల్పాదులు గలవాడే. దేహాదులచేత వినిర్ముక్తమైన స్వరూపముచేత స్థితుడైన ఆత్మ అపహతపాప్మత్వాది సత్యసంకల్పత్వపర్యంతగుణములుగలవాడు. అతనికి ఎట్లన్న "ఏష పాప్మా అపహతపాప్మా" అని ప్రకృతముచేసుకుని "ఏతం త్వేవ భూతే భూయోఽనువ్యాఖ్యాసామ్" ఇత్యాదులందు చెప్పబడును. ఆ కారణముచే అపహతపాప్మత్వాదిగుణస్వరూపునికి కర్మమను అవిద్యచే తిరోహితునికి పరంజ్యోతిసంపత్తిచేత నివృత్తమైన తిరోధానము గలవానికి ఆవిర్భావము చెప్పబడుచున్నది.
అధికరణ సంగ్రహము - బ్రహ్మసంపత్తిగల్గినవానికి స్వరూపము నిత్యావిర్భూతముగా ఉండుటవలన దానికి ఆవిర్భావము చెప్పగూడదు. అపూర్వముగా నుండొక ఆకారనిష్పత్తియే నున్నదని శంకించి అపహతపాప్మ

త్వాది గుణాత్మస్వరూపము అవిద్యాతిరోహితమౌటవలన తన్నివృత్త్యా ఎప్పుడు ఉండు ఆత్మస్వరూపావిర్భావమే గలదని నిర్ణయించబడినది.

152. అవిభాగేన దృష్టత్వాధికరణము (4-4-2)

527. అవిభాగేన దృష్టత్వాత్ (4-4-4)

అర్థము - అవిభాగేన - నేను బ్రహ్మయను విభాగములేకనే ముక్తుడు బ్రహ్మను అనుభవించును, దృష్టత్వాత్ - యథావస్థితమైన స్వరూపము నకు దర్శనముండుటవలన. ఈ ముక్తుడైన ఆవిర్భూతస్వరూపముగల ప్రత్యగాత్మ స్వాత్మకంటే అవిభక్తుడైన పరబ్రహ్మను అనుభవించుచు న్నాడా లేక స్వాత్మకును ఆత్మగా అవిభాగేన "అహం బ్రహ్మాస్మి" అని అనుభవించుచున్నాడాయని సంశయము. "నిరంజన పరమం సామ్యము పైతి", "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా", "ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః" ఇత్యాది శ్రుతిస్మృతులచేత విభక్తుడైనవానినే అనుభవించునని పూర్వపక్షము. "సర్వం ఖల్విదం బ్రహ్మ", "ఐతదాత్మ్యమిదం సర్వమ్", "తత్త్వమసి" ఇత్యాదులచే సామా నాధికరణ్యముచే అభేదమును బోధించుటవలన "య పృథివ్యాం తిష్ఠన్ యస్య పృథివీ శరీరమ్", "య ఆత్మని తిష్ఠన్ యస్యాత్మా శరీరమ్" ఇత్యా దుల్లో సమస్తచిదచిద్వస్తువులకు బ్రహ్మశరీరత్వ రూపమైన బ్రహ్మప్రకార ముచేత ఆయా వస్తుబుద్ధిశబ్దములు తత్పర్యంతవిషయములుగాగలవని తెలిసి "ఆత్మేతి తు ఉపగచ్ఛంతి" అనున్యాయముచేత స్వాత్మకున్నా త్మగా "అహం బ్రహ్మాస్మి" అనెడు ఉపాసనచేత యథావస్థితపరమాత్మే ఆత్మగాగల తనకు దృష్టత్వమువలన ముక్తుడు తనకున్న ఆత్మభూతుని బ్రహ్మహం బ్రహ్మాస్మి అని అవిభాగముగానే అనుభవించుచున్నాడు.

సూత్రార్థము - "అహం బ్రహ్మాస్మి" అని ముక్తుడవిభాగముచేత బ్రహ్మ అనుభవించుచున్నాడు. స్వాత్మకు ఆత్మగా ఉపాసనందు యథావస్థిత పరమాత్మస్వరూపమునకు దర్శనముండును. సాధర్మ్యశ్రుతిపరమాత్మశరీ

రకుడైన ప్రత్యాగాత్మకు అపహతపాప్మత్వాదిగుణాలతోకూడా అతని గుణా నుభవము చెప్పుచున్నది. "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా" అని బ్రహ్మశరీరత్వమై బ్రహ్మప్రకారభూతుడౌటవలన స్వాత్మ భూతుడైన బ్రహ్మతోకూడా అతనికి గుణానుభవము చెప్పబడుచున్నది. కామ్యంత ఇతి కామా . కల్యాణగుణములు కల్యాణగుణవిశిష్టుడైన బ్రహ్మ మును అనుభవించుచున్నాడని అర్థము.

అధికరణ సంగ్రహము - ముక్తుడు బ్రహ్మానుభవదశలో బ్రహ్మను విభక్తంగా అనుభవించుచున్నాడని చెప్పుటచే శ్రుతిశతములచేత తద్దశయందు భేదము కనబడుచున్నదని శంకించి ప్రకారిప్రకారభేదముచే వచ్చినభే దాన్ని శ్రుతిశతములు చెప్పినవేగానీ "తత్త్వమసి" ఇత్యాదిశ్రుతిసిద్ధవిష యైక్యమును బాధించవచ్చినది కాదుగనుక తత్ప్రకారతయా అవిభక్తము గానే అనుభవించుచున్నాడని నిర్ణయింపబడినది.

153. బ్రాహ్మాధికరణము (4-4-3)

528. బ్రాహ్మేణ జైమినిరుపన్యాసాదిభ్యః (4-4-5)

అర్థము - ఉపన్యాససాదిభ్యః - ఉపన్యాసము మొదలైనవానివలన, బ్రాహ్మేణ - అపహతపాప్మత్వాదిగుణములచేత స్వరూపావిర్భావమని జైమినిః - జైమినులు చెప్పుదురు. జీవునికి స్వాభావికరూపము అపహతపా ప్మత్వము మొదలగు గుణములు గలదా లేక చైతన్యమాత్రమా లేక రెండునాయని సంశయము. అపహతపాప్మత్వాదులు గలదని మొదటి పక్షము "య ఆత్మా అపహతపాప్మా" అని ప్రతిపాదనమువలన. చైతన్య మాత్రమని రెండవపక్షము. "ఏవం వా అరేఽయమాత్మాఽనంతరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ విజ్ఞానఘన ఏవ" అని ఏవకారమువలన. జ్ఞాన స్వరూపునికే అపహతపాప్మత్వాది గుణములుగలవాడని చెప్పుటవలన అవిరోధముచే ఉభయము స్వరూపమే. "విజ్ఞానఘన ఏవ" అని ఏవకా రము గుణాంతరమును సహించదని చెప్పకూడదు. ఎట్లైతే ఉప్పుగడ్డకు

"రసఘన ఏవ" అను అవధారణముండిననను ద్రవ్యరూపస్పర్శాదిగుణాంత రములను సహించదని చెప్పగూడదు. "రసఘన ఏవ" అను అవధారణ మైతే రసవత్తైన ద్రవ్యాంతరస్వభావముయొక్క వ్యావృత్తిపరమైనది ద్రవ్యాతరములకైతే స్వేతరదేశమందు భిన్నమైన రసవత్తములేదు సైంధవ ఘనమునకైతే అంతటా ఏకరసము దృష్టమైనది. ఈ ప్రకారమి చ్చటను అచిద్వస్తువ్యావృత్తిచేత స్వస్వభావముతో గుణములతోగూడిన తనయొక్క స్వప్రకాశర్థముగా "విజ్ఞానఘన ఏవ" అని ఏవకారము వచ్చెను.

సూత్రార్థము - బ్రాహ్మేణ అపహతపాప్మత్వాది గుణములచేత స్వరూప ఆవిర్భావము అపహతపాప్మత్వాదులు బ్రహ్మగుణములుగా దహరవాక్య ములో వినబడినది. (ఉపన్యాసాదిభ్య:) ఆ బ్రహ్మగుణములకు ప్రత్యగాత్మ యందును "య ఆత్మా అపహతపాప్మా' ఇత్యాదుల్లో ఉపన్యాసమువలన ఆదిశబ్దమువల్ల "జక్షత్క్రీడన్ రమమాణ:" ఇత్యాదులందును సత్యసంక ల్పత్వాదులు తెలియబడుచున్నదని జైమిన్యాచార్యులు చెప్పుదురు.

529. చితి తన్మాత్రేణ తదాత్మకత్వాదిత్యౌడులోమి: (4-4-6)

అర్థము - చితి - చైతన్యమందు, తన్మాత్రేణ - చైతన్యమాత్రముచేతనే స్వరూపావిర్భావము, తదాత్మకత్వాత్ - తత్స్వరూపత్వనిశ్చయమువల్ల నని ఔడులోమి: - ఔడులోములు చెప్పుదురు. చైతన్యమాత్రముచేత స్వస్వరూపావిర్భావము "విజ్ఞానఘన ఏవ" అని తదాత్మకత్వముయొక్క అవధారణవల్లయని ఔడులోమ్యాచార్యులు చెప్పుదురు

530. ఏవముపన్యాసాత్పూర్వభావాదవిరోధం బాదరాయణ: (4-4-7)

అర్థము - ఏవముపన్యాసాత్ - విజ్ఞానఘనపూర్వమునకే అపహతపాప్మ త్వాదులు చెప్పుటవలన, పూర్వభావాత్ - రెండు అంగీకరించుటచే, అవి

రోధం - విరోధాభావమును, బాదరాయణ: - బాదరాయణులు చెప్పుదురు. ఈ ప్రకారం విజ్ఞానఘనస్వరూపుడైనవానికే స్వప్రకాశస్వరూపుడైనవానికే పూర్వముండెడి అపహతపాప్మత్వాది సత్యసంకల్పత్వపర్యంతము "య ఆత్మాఽపహపాప్మా" అని ఉపన్యాసమువలన సద్భావమంగీకరించుటచే స్వరూపములైన రెంటికినీ భేదములేదని బాదరాయణులు చెప్పుదురు. ఉభయశ్రుతులచేత తెలియబడిన అర్థములకు పరస్పరమవిరోధమువలన రెంటనొటికి బాధచెప్పుటయందు ప్రమాణములేదని అభిప్రాయము.

అధికరణ సంగ్రహము - ముక్తునికి అపహతపాప్మత్వాది గుణవత్త్వమున్ను జ్ఞానమున్ను స్వరూపమని మతభేదముచేత శంకించి ఉభయమున్ను శ్రుతిసిద్ధమౌటవలన ఉభయమున్ను స్వరూపమని నిర్ణయించబడినది.

154. సంకల్పాదికరణము **(4-4-4)**

531. సంకల్పాదేవ తచ్ఛ్రుతే: **(4-4-8)**

అర్థము - సంకల్పాదేవ - ముక్తునికి సంకల్పమువలన ఇష్టములు సిద్ధించును, తచ్ఛ్రుతే. - ఆ ప్రకారము శ్రుతియుండుటవలన. "పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యే స ఉత్తమ: పురుష: స తత్ర పర్యేతి జక్షత్క్రీడన్ రమమాణస్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా" ఇత్యాదులు చెప్పుచున్నవి. ఈ జ్ఞాతులు మొదలైనవారు ముక్తుని సంకల్పమువల్ల కల్గుచున్నారా లేక ప్రయత్నాంతరముయొక్క అపేక్షగల సంకల్పమువల్లనాయని సంశయము లోకమందు రాజులకు సత్యసంకల్పత్వముండునను ఒకకార్యమందు ప్రయత్నాంతరాపేక్షసంకల్పమువల్లనేయని పూర్వపక్షము. "సంకల్పాదేవ" అని అవధారణము "విజ్ఞానఘన ఏవ" అన్నట్లు ఉపపన్నమగును.

సిద్ధాంతము - సంకల్పాదేవాస్య పితరస్సముత్తిష్ఠంతి" అని అవధారణముచే అన్యాపేక్షలేదు. సత్యకామత్వాదుల ఉపన్యాసమువలె దానికి అన్యాపేక్షయందు ప్రమాణములేదు. లోకంలో సత్యసంకల్పత్వాది అభావము

వల్లే మరో ప్రయత్నమందు అపేక్షయున్నది. పరమపురుషునికంటే అతిరిక్తుడైన ఒక సత్యసంకల్పపురుషుడు లేడు. ముక్తుడైతే బ్రహ్మప్రసాదము వల్ల అతని సామ్యమునుపొంది అతనివలె ఉండును

532. అత ఏవ చానన్యాధిపతి: (4-4-9)

అర్థము - అత ఏవ చ - ఆకారణమువల్ల, అనన్యాధిపతి: - ముక్తుడు కర్మకు అధీనుడుకాడు. ఆ కారణమువలన శ్రుతివల్లనే ముక్తుడు మరోప్రభువులేని వాడు. అనన్యాధిపతిత్వమునగా కర్మ అనధీనుడు "అపహత పాప్మా సత్యసంకల్ప:" అని తెలియును గనుక అనన్యాధిపతి.
అధికరణ సంగ్రహము - ముక్తునికి శ్రుతమైన జ్ఞాత్యాదిప్రాప్తియందు ప్రయత్నాంతర సాపేక్షమునని శంకించి ఈశ్వరునివలె ప్రయత్నానిరపేక్షముగానే జ్ఞాత్యాది ప్రాప్తియున్నదని నిర్ణయించబడినది.

155. అభావాధికరణము (4-4-5)

533. అభావం బాదరిరాహ్యేవమ్ (4-4-10)

అర్థము - అభావం - శరీరాభావమును, బాదరి - బాదర్యాచార్యులు, మేనే - తెలిసెను, ఏవం - ఈ ప్రకారంగా, ఆహ - శ్రుతి చెప్పినది. ముక్తునికి శరీరేంద్రియాదులు కలవా లేక వాని యొక్క సంకల్పానుసారముగా కల్గుచున్నదాలేదాయని సంశయము. "న హ వై సశరీరస్య సత: ప్రియాప్రియయోరపహతిరస్తి అశరీరం వా వసంతం న ప్రియాప్రియే స్పృశత' అని ముక్తునికి శరీరములేదని ఒకపక్షము. "స ఏకధా భవతి త్రిధా భవతి" అని శరీరముకలవాడని శ్రుతియుండుటచే అశరీరత్వశ్రుతి కర్మకృతశరీరవిషయము. శరీరేంద్రియాదులు గలవని రెండవపక్షము.
సిద్ధాంతము - "మనసైతాన్కామాన్పశ్యన్రమతే య ఏతే బ్రహ్మలోకమ్" అని అశరీరమునకే భోగశ్రుతియుండుటవలన వీనిసంకల్పానుసారముగా

"స ఏకధా భవతి త్రిధా భవతి" అనుశ్రుతివల్ల ఉండనూ ఉన్నది లేనిదీ లేదు.

సూత్రార్థము - శరీరాభావమును బాదర్యాచార్యులు చెప్పెదురు. "అశరీరం వా వసంతమ్" అని దీనినే శ్రుతిచెప్పుచున్నది.

తాత్పర్యము - ముక్తునికి శరీరేంద్రియాదులు కలవా లేదాయని శంకించి కర్మకృతశరీరములేదుగానీ ఇచ్ఛాధీనశరీరముకలదని బాదరి తలతురు.

534. భావం జైమినిర్వికల్పామననాత్ (4-4-11)

అర్థము - భావం - శరీరస్థితిని, జైమిని: - జైమిన్యాచార్యులు చెప్పెదురు, వికల్ప - అనేకవిధములైన కల్పనలయొక్క, ఆమననాత్ - చెప్పుటవలన. శరీరస్థితిని జైమినులు చెప్పుచున్నారు. ఎట్లన్న వికల్పామననాత్ - వివిధ: కల్ప: వికల్ప: అని "స ఏకధా భవతి త్రిధా భవతి" ఇత్యాదులచేత ముక్తునికి నానావిధవికల్పనము చెప్పబడుచున్నది. ఏకరూపుడైతే అచ్ఛేద్యుడైన ఆత్మకు వైవిధ్యము సంభవించదుగనుక శరీరద్వారముచేతనే అనేక వైవిధ్యత్వము తెలియును

535. ద్వాదశాహవదుభయవిధం బాదరాయణోऽత: (4-4-12)

అర్థము - ద్వాదశాహవత్ - ద్వాదశాహమువలె, అత: - రెండువిధములైన శ్రుతులుండుటవలన, ఉభయవిధం - రెండువిధములున్ను, బాదరాయణ: - బాదరాయణులు చెప్పెదురు. అత: - ఈ ఉభయశ్రుతివలన ఇచ్ఛచే ఉభయవిధమైన, అనగా శరీరవత్త్వమును శరీరాభావమును బాదరాయణులు చెప్పుచున్నారు. (ద్వాదశాహవత్) ఎట్లైతే రెండుశ్రుతుల్లో చెప్పినప్రకారం సంకల్పభేదంచేత చేయబడే ద్వాదశాహమువలె "ద్వాదశాహమృద్ధికామా ఉపేయు:" అని సత్రమైనది. "ద్వాదశాహేన ప్రజాకామం యాజయేత్" అని అహీనమైనది.

తాత్పర్యము - ఉభయవిధశ్రుతివలన ఉభయవిధశరీరవత్త్వాశరీరవత్త్వములు ఇచ్ఛవల్లనేయౌనని బాదరాయణులు చెప్పుదురు.

536. తన్వభావే సంధ్యవదుపపత్తే: (4-4-13)

అర్థము - తన్వభావే - దేహాభావమందు, సంధ్యవత్ - స్వప్నమందువలె, ఉపపత్తే: - కుదురుటవలన. తనచేతనే నిర్మాణముచేయబడిన దేహాదులైన ఉపకరణములు అభావమైనప్పుడు పరమపురుషునిచేత నిర్మాణంచేయబడిన ఉపకరణములవలన భోగములకు ఉపపత్తిగల్గుటచేత సత్యసంకల్పుడైనను తాను సృష్టిచేయడు. (సంధ్యవత్) ఏ ప్రకారం స్వప్నమందు "అథ రథార్థయోగాత్ పథసృజ్యతే" అని ఆరంభించి "అథ వేశాంతాన్ పుష్కరిణ్య: స్రవ్యంత: సృజతే స హి కర్తా" అని, "య ఏవ సుప్తేషు జాగర్తి కామం కామం పురుషో నిర్మిమాణ:। తదేవ శుక్రం తద్బ్రహ్మ తదేవామృతముచ్యతే। తస్మిన్ లోకాశ్శ్రితాస్సర్వే తదు నాత్యేతి కశ్చన" అని ఈశ్వరసృష్టములైన ఉపకరణములచేతనే జీవుడు సుఖముపొందునో ఆప్రకారమే ముక్తుడున్ను లీలాప్రవృత్తమైన ఈశ్వరుని చేత సృష్టములైన పితృలోకాదులవలన లీలారసమును అనుభవించుచున్నారు.
తాత్పర్యము - తనచే సృజింపబడిన దేహప్రభృతి ఉపకరణాభావమందును పరమపురుషసృష్టములైన ఉపకరణములచేత లీలారసమును అనుభవించుచున్నారు.

537. భావే జాగ్రద్వత్ (4-4-14)

అర్థము - భావే - దేహాదుల ఉనికినయందు, జాగ్రద్వత్ - జాగ్రత్పురుషునివలె. తన సంకల్పముచేత నిర్మాణముచేయబడిన దేహాదులైన ఉపకరణములయునికియందు జాగరూకుడైన పురుషునిభోగమువలె ముక్తుడును లీలారసమును అనుభవించుచున్నాడు. సాక్షాద్భగవానుడు దశరథవసుదేవాది పితృలోకమును తానే సృష్టిచేసి మనుష్యధర్మలీలను అనుభవించు

చున్నాడు. ఆ ప్రకారమే ముక్తుడును సత్యసంకల్పుడౌటవలన పరమపురుషలిలాంతర్గతమైన స్వపితృలోకాదులను తానే నిర్మాణముచేసి లీలారసమును అనుభవించుచున్నాడు
తాత్పర్యము - జీవునకు సత్యసంకల్పత్వమువలన స్వసంకల్పసృష్టదేహ ప్రభృతులసద్భావమందు జాగ్రత్పురుషభోగమువలె లీలారసమును ముక్తుడనుభవించుచున్నాడు ఎటులననగా పరమపురుషుడు దశరథవసుదేవప్రభృతిపితృజనమును తనవల్లనే సృష్టింపజేసి వారివలన మనుష్యధర్మలీలారసమును అనుభవించునటులు

ఆత్మకు అణుపరిమాణమును చెప్పినట్లయిన అణువుగానుండు ఒక ఆత్మకు అనేకశరీరములయందు అభిమానము ఎట్లు సంభవించును అనిన చెప్పుచున్నారు -

538. ప్రదీపవదావేశస్తథా హి దర్శయతి (4-4-15)
అర్థము - ప్రదీపవత్ - దీపమువలే, ఆవేశః - వ్యాప్తి, తథా - ఆప్రకారముగా, దర్శయతి హి - శ్రుతి చూపుచున్నది గదా.

ఏ విధముగా ఒక ప్రదేశముననున్నదీపము తన ప్రభచేత అనేక ప్రదేశములయందు ప్రవేశించునో అదే విధముగా ఒక ప్రదేశముననుండు ఆత్మ తన ప్రభారూపమైన జ్ఞానముచేత సమస్తదేహములందు సంకల్పమునతిక్రమించనట్టుగా ఆత్మాభిమానమునకు అనుగుణమైన వ్యాప్తి సంభవించుచున్నది. ఏవిధముగా ఒకదేహమున హృదయమందుండెడి ఆత్మ అణువైనప్పటికి దేహమందంతటను అహమనెడి అభిమానమునకు అనుగుణమైన వ్యాప్తి స్వప్రభావరూపచైతన్యముచేతనో, ఆప్రకారముగానే శ్రుతి ఈ అర్థమును చెప్పుచున్నది. "వాలాగ్రశతభాస్య శతధా కల్పితస్య చ । భాగో జీవస్స విజ్ఞేయస్స చానన్త్యాయ కల్పతే ॥" యని ప్రత్యగాత్మకు అణుత్వమే స్వరూపమని సూత్రకారులమతము. "నాణురతచ్ఛ్రుతేరితి

చేన్నేతరాధికారాత్" యని పరమపురుషునకే మహత్త్వవచనముండుట వలన.

ఇంకనూ పరబ్రహ్మప్రాప్తిపొందినవానికి బాహ్యాంతరజ్ఞానములేదని "ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో న బాహ్యం కించన వేద నాన్తరమ్" అని చెప్పుచుండగా ఏవిధముగా ముక్తునకు జ్ఞానానన్త్యము చెప్పబడుచున్నదనగా చెప్పుచున్నారు.

539. స్వాప్యయసంపత్త్యోరన్యతరాపేక్షమావిష్కృతం హి (4-4-16)

అర్థము - స్వాప్యయసంపత్త్యోః - సుషుప్తిమరణముల, అన్యతర - రెండింట నొకటి, ఆపేక్షాం - అపేక్షను, ఆవిష్కృతం హి - శ్రుతి తెలుపుచున్నది కదా.

ఇది ముక్తవిషయము కాదు సుషుప్తిమరణములయందు ఒకటికలవాని విషయము. అవిష్కృతమైతే శ్రుతులందు సుషుప్తిమరణములలో జ్ఞానములేకపోవుట, మోక్షదశయందు సర్వజ్ఞత్వమును, సుషుప్తియందంత పర్యంతము "నాహ ఖల్వయమేవం సంప్రత్యాత్మానం జానాత్యయమహమస్మీతి నో ఏవేమాని భూతాని వినాశమేవాపీతో భవతి" అని నశించడము చూడడములేదని అర్థము. మోక్షమందైతే "స వా ఏష దివ్యేన చక్షుషా మనసైతాన్ కామాన్ పశ్యన్ రమతే య ఏతే బ్రహ్మలోకే" అని "సర్వం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశః" యనియు.

తాత్పర్యము - బ్రహ్మనుపొందినవానికి శ్రుతియందు అంతరబాహ్యజ్ఞానలోపముచెప్పుటవలన జ్ఞానానంత్యము ఎటులచెప్పబడినదని శంకింటె, ఇది ముక్తవిషయము కాదు, సుషుప్తిమరణములలోపల ఒకదానికి రెండవదాని అపేక్ష తెలుపబడినది.

అధికరణ సంగ్రహము - కర్మసంబంధము లేనందున ముక్తుడు శరీరములేకనే యుండుననియు, కర్మసంబధము లేకపోయిననూ కేవలేచ్ఛచే సశరీ

రుడయి ఉన్నాడని శంకించి, సంకల్పముండినచో శరీరముగలిగి యుండును, సంకల్పములేనిచో శరీరములేనివాడుగానుండునని నిర్ణయించబడినది.

156. జగద్వ్యాపారవర్జాధికరణము (4-4-6)

540. జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ (4-4-17)

అర్థము - ప్రకరణాత్ - ప్రకరణమువలన, అసన్నిహితత్వాచ్చ - ముక్తునకు సాన్నిధ్యములేదని చెప్పుటవలనను జగద్వ్యాపారవర్జం - జగత్సృష్టి మున్నగునవి లేవు.

ముక్తునకు భోగము నిఖిలహేయప్రత్యనీక కల్యాణైకతాన సకలేతరవిలక్షణ అనవధికాతిశయ ఆనంద మహదైశ్వర్యములు గల పరబ్రహ్మానుభవమేనా, లేక జగత్సృష్ట్యాది జగన్నియమనరూపమయిన లీలయు సంభవించునా యని సంశయము. "నిరంజనః పరమం సామ్యముపైతి" అను శ్రుతివలన జగన్నియమనరూపలీలయు సంభవించునని పూర్వపక్షము.

సిద్ధాంతము - "యతో వా ఇమాని భూతాని జాయంతే యేన జాతాని జీవంతి యత్ప్రయంత్యభిసంవిశంతి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి, "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయం తదైక్షత బహు స్యాం ప్రజాయేయ తత్తేజోఽసృజత", "బ్రహ్మ వా ఇదమేకమేవాగ్ర ఆసీత్" తదేకం సన్నవ్యభవత్ తచ్ఛ్రేయోరూపమత్యసృజత తత్క్షత్రం యాన్యేతాని దేవక్షత్రాణి ఇంద్రోవరుణస్సోమోరుద్రః పర్జన్యో యమో మృత్యురీశానః", "ఆత్మా వా ఇదమేకమేవాగ్ర ఆసీత్ నాన్యత్కించనమిషత్ స ఈక్షత లోకాన్నుసృజా ఇతి స ఇమాల్లోకానసృజత", "ఏకో హ వై నారాయణ ఆసీన్నబ్రహ్మ నేశానో నేమేద్యావా పృథివీ న నక్షత్రాణి నాపో నాగ్నిర్న సోమో న సూర్య స ఏకాకీ న రమేత తస్య ధ్యానాంతస్థస్యైకా కన్యా దశేంద్రియాణి" ఇత్యాదులందు పరబ్రహ్మసంకల్పముచేతనే జగ

ద్వ్యాపారము వినబడుచున్నది. అచ్చటచ్చట ప్రకరణమందు ముక్తునికి సన్నిధి చెప్పలేదు అందుచే జగన్నియమనరూపమైన భారములేదు "సోఽశ్నుతే సర్వాన్ కామాన్సహ బ్రహ్మణా విపశ్చితా", "స ఏకో బ్రహ్మణ: ఆనంద: శ్రోత్రియస్య చాకామహతస్య" అని అనవధికాతిశయా నందబ్రహ్మానుభవమే ముక్తునికి సామ్యము. బ్రహ్మకైతే తనకి పరునికి అనుభవవిషయము అవిశేషముచే అనవధికాతిశయానందముగా ఉంటుం దని ఆనందస్వరూపమందు విశేషములేకపోవుటచేత.

తాత్పర్యము - ముక్తునికి భోగము బ్రహ్మానుభవమా లేక జగత్స్రష్టి మొదలుగాగల విలాసమాయని శంకించి శ్రుతులయందు పరబ్రహ్మకే జగ ద్వ్యాపారము వినబడుచున్నది. ముక్తునికి సాన్నిధ్యము వినబడదు అందుచే జగన్నియమనరూపమైన భారరహితముగా ముక్తుడు భోగ మాత్రము అనుభవించును.

541. ప్రత్యక్షోపదేశాదితి చేన్న అధికారికమణ్డలస్థోక్తే: (4-4-18)

అర్థము - ప్రత్యక్ష - శ్రుతిచే, ఉపదేశాత్ - ఉపదేశమువలన, సోకపి - జగ ద్వ్యాపారవర్గము ముక్తునికి కలదు, ఇతి చేన్న - అని అనకూడదు, ఆధికా రికమండల - బ్రహ్మచే ఆయా అధికారములందు నియమింపబడిన వారి సమూహములో, స్థ - ఉండుటను, ఉక్తే: - చెప్పుటవలన. ప్రత్యక్షం - శ్రుతి "తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి", "ఇమాల్లోకాన్కామాన్నీకామ్య రూపమసంచరన్" ఇత్యాదిశ్రుతులందు ముక్తునికి జగద్వ్యాపార ఉపదేశ ముండుటవలన అది కలదని చెప్పినట్లైతే అట్లు చెప్పరాదు. (ఆధికారికమ ణ్డలస్థోక్తే:) ఆధికారికులనగా పరమపురుషునిచేత లోకనియమన రూప మైన అధికారమందు నియోగింపబడిన హిరణ్యగర్భాదులు. మండలం అనగా వారిలోకములు అచ్చటనుండు భోగములందు ముక్తునికి ఇచ్ఛ కలదే అచ్చట యథాకామముగా పరమపురుషానుగ్రహముగా వర్తించుచు అచ్చటనుండు భోగములను అనుభవించుచుండునని శ్రుతిచే చెప్పబడి

నది. "కామచారో భవతి" అనిగదా వినబడుచున్నది నియోగింపబడినవాడు కాదు. ఉత్పత్త్యాదివికారములుగల హేయమిశ్రాద్యల్పములగు భోగములు ఎట్లు ముక్తునికి భోగమౌచున్నది, యథేచ్ఛగా సమస్తలోకములందు కామ చారము చెప్పబడుచున్నదంటే చెప్పుచున్నారు.

542. వికారావర్తి చ తథా హి స్థితిమాహ (4-4-19)

అర్థము - వికారావర్తి - ఉత్పత్త్యాదివికారావర్తిలోకములకు, స్థితి - ముక్తభో గ్యత్వము ఉండును, తథా - ఆవిధముగా, ఆహ - చెప్పుచున్నదిగదా. చ శబ్దము అవధారణార్థకము. ఉత్పత్తిమొదలైన వికారములందుండెడువాడు కాడుగనుక వికారావర్తియనగా పరబ్రహ్మమే. నిర్ధూతనిఖిలవికారమై నిఖిల యహేయప్రత్యనీకకల్యాణైకతానమై, నిరతిశయానందమైన పరబ్రహ్మ సవిభూతికసకల కల్యాణగుణములతో ముక్తునికి భోగ్యము. అతని విభూ త్యంతర్గతమౌటచే వికారావర్తియైన లోకములకు ముక్తభోగ్యత్వముగలదు. అదే ప్రకారం పరబ్రహ్మయందు ముక్తునికి అనుభవితృత్వమైన స్థితిని శ్రుతిచెప్పినది. "యదా హ్యేవైష ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిల యనేఽభయం ప్రతిష్ఠాం విందతేఽథ సోఽభయం గతో భవతి", "రసో వై సః రసం హ్యేవాయం లబ్ధ్వానందీ భవతి" బ్రహ్మనిష్ఠుడు బ్రహ్మనుపొంది ఆనందించుచున్నాడని అర్థము. బ్రహ్మ నిరతిశయానందస్వరూపుడు. నిర తిశయకల్యాణానంతగుణకుడు అనంతమహావిభూతికలవాడు అచ్చట సవి భూతికబ్రహ్మనుభవము విభూతి ఏకదేశములైన లోకములందు సంచరిం చెడి ముక్తునికి అచ్చటచ్చట కామచారము కలుగుచున్నదని చెప్పబడు చున్నది

తాత్పర్యము - ఉత్పత్త్యాదులందు వర్తించువాడు పరబ్రహ్మమే. వాని విభూత్యంతర్గతమైన లోకాలకు ముక్తభోగ్యత్వము చెప్పబడుచున్నది.

543. దర్శయతశ్చైవం ప్రత్యక్షానుమానే(4-4-20)

అర్థము - ఏవం - ఈ ప్రకారం, ప్రత్యక్షానుమానే - శ్రుతిస్మృతులు, దర్శయతి - చెప్పుచున్నది ఈ ముక్తుడైన నియామ్యభూతప్రత్యగాత్మకు నియంతృభూతపరమపురుషాసాధారణమగు జగద్వ్యాపారరూపనియమనం సంభవించదని చెప్పబడినది. నిఖిలజగన్నియమనరూపమైన వ్యాపారము శ్రుతిస్మృతులందు పరమపురుషాసాధారణమని తెలియుచున్నది. "భీషాస్మాద్వాత: పవతే భీషోదేతి సూర్య:। భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ మృత్యుర్ధావతి పంచమ:", "ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠత." ఇత్యాదులు. అట్లే "ఏష సర్వేశ్వర ఏతభూతాధిపతిరేష భూతపాల ఏష సేతుర్విధరణ ఏషాం లోకానామసంభేదాయ" అనుశ్రుతులు. స్మృతులున్ను "మయాధ్యక్షేణ ప్రకృతిస్సూయతే సచరాచరమ్ । హేతునానేన కౌన్తేయ జగద్ధి పరివర్తతే।", "విష్టభ్యాహమిదం కృత్స్నం ఏకాంశేన స్థితో జగత్" అని. ఆవిధముగా ముక్తునికి సత్యసంకల్పత్వాది పూర్వకముగాకలిగే ఆనందమునకు పరమపురుషుడే హేతువని శ్రుతిస్మృతులు చూపించుచున్నవని "ఏష హ్యేవానందయాతి, "మాం చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే। స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే। బ్రహ్మణో హి ప్రతిష్ఠాహమమృతస్యావ్యయస్య చ। శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ।।" అని . ఎప్పుడు ప్రత్యగాత్మకు అపహతపాప్మత్వాదులు సత్యసంకల్పపర్యంతమైన గుణములు స్వాభావికముగా ఆవిర్భవించుచున్నవో అప్పుడు జీవునికి తథావిధత్వము పరమపురుషాయత్తము వానియొక్క నిత్యస్థితిన్ని తదాయత్తము పరమపురుషుని సత్యసంకల్పమువల్లనే నిత్యముగాను నిత్యేష్టముగాను ముక్తునికి స్వరూపరూపగుణాలు వర్తించుచున్నదనుటలో సందేహములేదు. ఈ ప్రకారము పరమపురుషభోగోపకరణమునకు లీలోపకరణమునకు నిత్యముగాను శాస్త్రమువలన అవగతమైన పరమపురుషుని నిత్యేష్టమువలననే ఆ రీతి ఉంటుందని శాస్త్రముచేత తెలియబడుచు

న్నది అందువల్ల ముక్తునికి సత్యసంకల్పత్వము ఉన్నది. సామ్యమున్నూ జగద్వ్యాపారము లేదు.

544. భోగమాత్రసామ్యలింగాచ్చ (4-4-21)

అర్థము - భోగమాత్ర - భోగమాత్రముచేత, సామ్యలింగాచ్చ - సామ్యము చెప్పెడి హేతువువలన "సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విప శ్చితః" అని ముక్తునికి బ్రహ్మానుభవభోగమాత్రముచేత సంభవించిన బ్రహ్మసామ్యవచనమువలన జగద్వ్యాపారవర్జములేదని నిశ్చయింపబడు చున్నది.

అధికరణ సంగ్రహము - పరమసామ్యాపత్తి శ్రుతివలన జగదీశ్వరత్వం ముక్తునికిగలదని శంకించి అది ఉండుట జగత్కారణభూతబ్రహ్మమాత్ర మునకే అగుటవలన భోగమాత్రసామ్యమే ఉన్నదని నిర్ణయించబడినది. పరబ్రహ్మకే నియంతృత్వముచెప్పినపక్షమందు స్వతంత్రుడౌటచేత ముక్తునికి పరబ్రహ్మ తిరిగి ఎప్పుడైనా పునరావృత్తి కలుగచేయునా అని శంకించి సమాధానం చెప్పుచున్నారు.

545. అనావృత్తిశ్శబ్దాత్ అనావృత్తిశ్శబ్దాత్ (4-4-22)

అర్థము - శబ్దాత్ - శ్రుతివలన, అనావృత్తి: - ముక్తునికి పునరావృత్తిలేదు. రెండుమార్లుచెప్పుట శాస్త్రపరిసమాప్తిని తెల్పును. ఏవిధముగానైతే నిఖిల హేయప్రత్యనీకమై, కల్యాణైకతానమై, జగజ్జన్మాదికారణమై, సమస్తవస్తువి లక్షణమై, ఆశ్రితవాత్సల్యైకజలధియై, సర్వజ్ఞసత్యసంకల్పమై, పరమకారు ణికమై, నిరస్తసమాభ్యధికసంభావనమై, పరబ్రహ్మాభిధానమైన పరమపురు షుడున్నాడని శ్రుతులచేత అవగతమౌచున్నది. ఆ ప్రకారం ప్రతిదినమూ అనుష్ఠీయమానవర్ణాశ్రమధర్మానుగృహీతతదుపాసనరూపతత్సమారాధన ప్రీతుడై ఉపాసించువారియొక్క అనాదికాలప్రవృత్తానంతదుస్తరకర్మసంచ యరూపమైన అవిద్యాదులను నివర్తింపచేసి స్వయాథాత్మ్య- అనుభవరూ

పములగు అనవధికాతిశయానందమును ప్రాప్తింపచేసి పునరావృత్తిని కలుగజేయడనియు శ్రుతులచేతనే తెలియబడుచున్నది. శ్రుతులున్ను "స ఖల్వేవం వర్తయన్యావదాయుషం బ్రహ్మలోకమభిసంపద్యతే న చ పునరావర్తత" ఇత్యాదులు. ఆ ప్రకారము భగవానులు స్వయంగా సాయించినారు. "మాముపేత్య పునర్జన్మ దు:ఖాలయమశాశ్వతమ్। నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతా:।। ఆ బ్రహ్మభువనాల్లోకా: పునరావర్తినోఽర్జున । మాముపేత్య తు కౌంతేయ పునర్జన్మ న విద్యతే" అని. ఉచ్ఛిన్నకర్మసంబంధముగలవానికి, అసంకుచితజ్ఞానము గలవానికి పరబ్రహ్మానుభవైకస్వభావునికి తదేక ప్రియునికి అనవధికాతిశయ ఆనందమైన బ్రహ్మానుభవునికి అన్యాపేక్షయు దాని అర్థారంభములు సంభవించనందున పునరావృత్తిశంకలేదు. సత్యసంకల్పుడైన పరమపురుషుడు మిక్కిలి ప్రియుడైన జ్ఞానినిపొంది ఎప్పటికైనను పునరావృత్తికలుగచేయడు. ఈ ప్రకారము గీతయందు చెప్పెను. "ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమహం స చ మమ ప్రియ:। ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్।। ఆస్థితస్స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ । బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే। వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభ:।।" అని.

అధికరణ సంగ్రహము - చరమసూత్రము అధికరణాంతరమైన పక్షము సప్తమాధికరణమైన దానియందును స్వతంత్రుడైన ఈశ్వరుడు కదాచిత్పునరావృత్తిని సహ చేయ గూడునని శంకించి అనావృత్తిశ్రుతిసిద్ధమౌటచేత సత్యసంకల్పవిరుద్ధముగా పునరావృత్తిని చేయడు కనుక పునరావృత్తిరాదని నిర్ణయించబడినది. సూత్రావృత్తి శాస్త్రముయొక్క సమాప్తినితెలియచేయుచున్నదని సమస్తము సమంజసమైనది.

చతుర్థాధ్యాయమున చతుర్థపాదమును ముగిసెను.

చతుర్థాధ్యాయము ముగిసెను.

సర్వం శ్రీకృష్ణార్పణమస్తు ।